HISTORY

MODERN INDIA

T/M

UPSC CSE MAINS

VOLUME-III

NOTES OF

PALLAVI AKURATHI, IAS

AIR-55 (CSE-2008)

SRINIVASA XEROX

PROP: M.CHENCHI REDDY

ASHOKNAGAR X ROADS, HYD-20.

9246577890,9949833833

రేపటి విజేతలందరికీ శుభాకాంక్షలతో...

ఏ విజయాన్నైనా చాలా మంది కలిసికట్టుగా ప్రయత్నించినప్పుడే సాధించడం వీలవుతుంది. నేను కూడా ఐ.ఏ.ఎస్. సాధించడానికి మా అమ్మ నాన్నలు (శ్రీమతి ఆకురాతి భోగేశ్వరి, డా॥ ఆకురాతి కోదండరామయ్య) ఎంతగానో తోడ్పడ్డారు వారి కృషితో నా కృషిని కలుపుకుని ఈ విజయం సాధించాను. - **ఆకురాతి పల్లవి**

గత 8 సంవత్సరాల నుంచి ఎనలేని కృషితో పట్టుదలతో శ్రమించి ఇంగ్లీష్‌లో ఉన్న ఎన్నో పుస్తకాలను చదివి తనదైన శైలిలో తెలుగులోకి తర్జుమా చేసి తెలుగులోనే సివిల్స్ వ్రాసి విజయకేతనం ఎగురవేసిన **ఆకురాతి పల్లవి** ఎంతో కష్టపడి తయారు చేసి సంపాదించిన జ్ఞానాన్ని ఆమె వరకే పరిమితం కాకుండా మెటీరియల్ ద్వారా అందరికీ అందుబాటులోకి తెచ్చినందుకు వారికి కృతజ్ఞతలు.

అనువాదం చేసేటప్పుడు చాలా సమస్యలు ఎదురవుతాయి. ఎందుకంటే ఒక భాషా నిర్మాణం మరో భాషా నిర్మాణంతో పూర్తిగా సరిపోదు. అటువంటి ఎన్నో సమస్యలను ఎదుర్కొని ఇంగ్లీషు నుండి తెలుగులోకి అతి సులభ పద్ధతిలో తర్జుమా చేసి ఆ మెటీరియల్‌ను తెలుగు మీడియం విద్యార్థులకు అందుబాటులోకి తేవాలనే నా కోరికను మన్నించినందుకు నా హృదయపూర్వక కృతజ్ఞతాభివందనాలు.

ప్రతి మనిషిలో అనంతమైన శక్తి దాగి ఉంటుంది. దానిని వినియోగంలోకి తెచ్చుకోవడంలోనే మనిషి విజయం ఆధారపడి ఉంటుంది. ఆ శక్తిని ఎవరైతే పూర్తిగా సద్వినియోగం చేసుకోగలుగుతారో వారే ఆకాశమే హద్దుగా విజయాలవైపు అడుగులు వేయగల్గుతారు.

అసహనంతో జరిగే ప్రయోజనమేమీ లేదు. ఓర్పువహించండి. విజయం మిమ్మల్ని తప్పక వరిస్తుంది. కావున మీ లక్ష్యానికి తగ్గట్టుగా పట్టుదలతో నిరంతరం శ్రమించండి. విజయం మీదే !

మంచి స్నేహితునిలా ఈ మెటీరియల్ ఎందరి మనసుల్లో తట్టి లేపి విజయపథం వైపు నడిపిస్తుందని ఆశిస్తున్నాను.

గమనిక: గత 8 సంవత్సరాల నుండి ఎంతో శ్రమ పడి తయారుచేసుకోబడ్డ ఈ మెటీరియల్‌ను అందరికీ అందుబాటులోకి తేవాలనే సంకల్పంతో ఉచితంగా ఈ మెటీరియల్‌ను **శ్రీనివాస జిరాక్స్ సెంటర్‌**లో ఇవ్వడం జరిగింది. కేవలం జిరాక్స్‌కైన మొత్తమునే చెల్లించి ఈ మెటీరియల్ పొందవచ్చు.

మీ ఉన్నతిని ఆశిస్తూ....

ఎ. మధుసూదన్ రెడ్డి, Civil Aspirant

Books that I referred to prepare this material

MODERN INDIA

1. Grover & Grover***
2. Bipin Chandra NBT "స్వాతంత్ర్య సమరం"
3. Bipin Chandra & Others Penguin Publications
4. Sarkar***
5. Bipin Chandra
   ఆధునిక భారతదేశ చరిత్ర for Economic History
6. Datta & Sundaram for Economic History
7. తెలుగు అకాడమి వైదేహి, అల్లాడి
8. తెలుగు అకాడమి ఆధునిక భారత ఆర్థిక చరిత్ర
9. అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీ ***
10. NCERT ***
11. IGNOU ***
12. Brilliant Material
13. Spectrum History
14. కృష్ణారెడ్డి బుక్స్
15. తెలుగు అకాడమి "రాజనీత తత్త్వవిచారము"
16. Hanumantha Rao

→ 121 open Uni B.A.

పల్లవి. ఆకురాతి

The Pakistan Movement

కవి, రాజనీతివేత్త అయిన మహమ్మద్ ఇక్బాల్ ప్రత్యేక ముస్లిం రాజ్య ఆలోచన కు మూలరూపకుడుగా ఉంటాడు. (originator).

"-- పంజాబు, వాయువ్య సరిహద్దు రాష్ట్రం, సింధ్, బెలూచిస్తాన్ లు ఒకే రాజ్యం గా మిళితం చేయబడటాన్ని నేను చూడాలనుకుంటున్నాను. స్వయం పాలన బ్రిటిష్ సామ్రాజ్యం లో భాగం గా గాని లేదా దాని వెలుపలైనా గాని, ఒక గట్టి వాయువ్య భారత ముస్లిం రాజ్యం ఏర్పడడమే ముస్లింల కనీసం వాయువ్య భారత ముస్లింల చివరి భాగ్యం గా నాకు తోస్తున్నది."

అని 1930 అలహాబాదు లీగ్ సమావేశం లో ఇక్బాల్ అన్నారు. అయితే ఇక్బాల్ ఉపన్యాస సందర్భం ద్వారా ఆయన నిజంగా కోరుకున్నది విభజన కాదని, వాయువ్యం లోని ముస్లిం మెజారిటీ ప్రాంతాల పునర్వ్యవస్థీకరణ అని అది ఒకే బలహీన భారతీయ సమాఖ్య లో అంతర్భాగంగా ఉండాలని ఆయన కోరి ఉంటారని సుమిత్ సర్కార్ అభిప్రాయపడ్డారు.

కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయానికి చెందిన పంజాబీ ముస్లిం విద్యార్థులు, ముఖ్యంగా చౌదరి రహమత్ అలీ వెలిబుచ్చిన సమూహానికే నిజంగా ఈ ప్రత్యేక ముస్లిం రాజ్య ఆలోచన మూలరూపకర్తల హోదా దక్కుతుందని చెప్పవచ్చు. 1933, 1935 లలో రాయబడ్డ రెండు కరపత్రాలలో

రహమత్ అలీ ప్రత్యేక జాతీయ వాదం డిమాండు చేశాడు. దానికి పంజాబు, ఆఫ్ఘన్ ప్రావిన్సు, కాశ్మీరు, సింద్, బెలూచిస్థాన్ ల నుండి ఏర్పడిన "పాకిస్థాన్" అనే పేరు సూచించాడు. అప్పట్లో దాన్ని ఎవ్వరూ అంతగా పట్టించుకోలేదు. లీగు, కొందరు ముస్లిం నాయకులు దాన్ని రౌండుటేబులు సమావేశాల్లో విద్యార్థుల కల గా కొట్టిపారేశారు.

కానీ 1937 తర్వాత ముస్లిం లీగు కు ధనాత్మక కార్యక్రమం కావాల్సి వచ్చింది. 1935 చట్టం ప్రకారం ప్రత్యేక నియోజక వర్గాల కింద జరిగిన ఎన్నికల్లో లీగు ఘోర పరాజయం పొందింది. అది ఎక్కడా మంత్రిమండలి ఏర్పరిచే స్థాయి లో లేదు. మరో వైపు కేంద్రం లో హిందూ ఆధిక్యత గల ప్రభుత్వం ఏర్పడుతుందని ముస్లిం నేతల్లో భయం మొదలైంది. 1938-39 లలో అనేక ప్రత్యామ్నాయ మార్గాలు లీగు ముందుకొచ్చాయి. 1939 మార్చి లో ఉనికి కోసం వివిధ పథకాల్ని పరిశీలించేందుకు లీగు ఒక ఉపసంఘాన్ని నియమించింది. జఫ్రుల్లాఖాన్ అలీగఢ్ పథకం పాకిస్థాన్, బెంగాల్, హైదరాబాదు, హిందూస్థాన్ లనే నాలుగు స్వతంత్ర రాజ్యాల్ని సూచించగా మిగతా పథకాల్ని దాదాపుగా విభజన కి చాలా దూరంగానే ఉన్నాయి. బలహీన భారతీయ సమాఖ్యలో సుస్థిరమైన ముస్లిం ఆటానమస్ (రిపబ్లిక్) ప్రాంతాల్ని ఉని

సూచించాయి. ప్రత్యేకవ్యవస్థ యోచన చేసిన ఈ ఆకస్మిక పెనుమార్పుల వెనుక బ్రిటిష్ వారి ప్రోత్సాహం గూఢమైయుంగానే ఉంది.

ఇటువలే వెలువరించిన లిన్‌లిత్‌గో, జెట్‌లాండ్ పత్రాలు ఆక్షేపణల పాలని స్పష్టపరుస్తున్నాయి. ఉదాహరణకు లాహోర్ తీర్మానానికి కొద్ది వారాల ముందు జెట్‌లాండ్ జిన్నాకి రాసిన లేఖ లో, వ్యతిరేకించడమే విధానం గా గల పార్టీ ఆక్షేపణల సామర్థ్యాలని అంచనాండు... వారు వారి పథకాన్ని నిర్దిష్టమైనంత త్వరగా రూపొందించుకోవాలి... అని చెప్పడం గమనించ దగింది.

1937 లోని చేదు ఎన్నికల ఫలితాలు లీగ విభిన్న వర్గాల ముస్లిం ప్రజానీకం లో తన ప్రభావాన్ని విస్తరించుకోవాల్సి ఉందని ముఖ్యంగా నగర దిగువ మధ్య తరగతి వారిలో బలపడాల్సి ఉందని తేటతెల్లం చేసింది. అందుకోటం తీవ్ర సాంఘిక, ఆర్థిక, రాజకీయ కార్యక్రమాలు చేపట్టడం కుదరని పని లీగ కు తెలుసు. ఎందుకంటే అప్పటి లీగ సాంఘిక పునాది భూస్వాములు, విధేయుల మీదే ఆధారపడి ఉంది. ఈ కారణం గానే నిజానికి కాంగ్రెస్ యు.పి. లో లీగ తో సంకీర్ణానికి ఒప్పుకోలేకపోయింది. కాంగ్రెస్ యొక్క ఈ నిపుణాయాలను కూడా లీగ ప్రజలకి మతదృష్టి లో వివరించేందుకు ఉపయోగించింది.

తీవ్ర అభివృద్ధి, సంస్కరణా చర్యల ద్వారా ప్రజలకు దగ్గర కాలేనందున లీగ్ 'ఇస్లాం ఆపదలో పడింది' అనే నినాదం ఎత్తుకుంది. 'హిందూరాజ్' నుంచి ప్రమాదం ముంచుకు రానున్నదని చెప్పింది. మొదట అట్టి ప్రమాదాల్నించి తమ మతాన్ని రక్షించుకోవాలని ఇచ్చిన పిలుపు తొందరలోనే ఇతర మతస్థుల మీద ద్వేషంగా మారింది. భయం, ద్వేషం లనే ఈ రాజకీయ విధానాన్ని ముస్లిం లీగ్ 1937 నుంచి అవలంబించింది. దాన్నుంచే పాకిస్థాన్ డిమాండు వెలువడింది. పాకిస్థాను డిమాండు ప్రాచుర్యం పొందడానికి ఆంగ్లేయుల విధానం కూడా ఎంతో తోడ్పడింది, దానికి గుర్తింపును ప్రాముఖ్యతనూ అందించడం ద్వారా ఆంగ్లేయులు దీన్ని సాధించారు.

ఈ విధంగా పాకిస్థాన్ డిమాండు శూన్యం నుంచి రాలేదని, 1937 తర్వాత జరిగిన వివిధ రాజకీయ పరిణామాల ఫలితంగానే అది ఉత్పన్నమైందని అర్థమౌతుంది.

ప్రసిద్ధి చెందిన 1940 మార్చి 23 నాటి 'లాహోరు తీర్మానం' సికందర్ హయత్ ఖాను చేత డ్రాఫ్టు చేయబడి ఫజులుల్ హక్ చేత ప్రతిపాదించబడింది.

"భౌగోళికంగా అనుగుణంగా ఉన్న యూనిట్లు ని ప్రాంతాలుగా ( ) ఏర్పాటు చేయాలి. వాయవ్య, తూర్పు జోన్ల లాగా ముస్లింలు అధిక సంఖ్యాకులుగా ఉన్న ప్రదేశాలు 'స్వతంత్ర రాష్ట్రాలు' అయ్యేట్లుగా వాటిలో అవసరమైన ప్రాదేశిక పునః సర్దుబాట్లు చేయాలి. ఈ 'స్వతంత్ర రాష్ట్రాలు' లోని యూనిట్లు అటానమస్ గా సార్వభౌమత్వం కలిగి ఉండాలి"

అని లాహోరు తీర్మానం డిమాండు చేసింది. నిజానికి ఈ తీర్మానం లో పాకిస్థాను గాని విభజన గాని బహిర్గతంగా వెల్లడి కాలేదు. 1940 ల తొలినాళ్ల లో కొందరు ముస్లిం రాజకీయ వేత్తలు ముస్లింల న్యాయబద్ధమైన డిమాండ్ల ను నిరోధించేందుకే హిందూ ప్రెస్సు, రాజకీయవేత్తలు తీర్మానానికి అప్పుడు వ్యాఖ్యానాలలో పాకిస్థాను అనే పొంచివున్న భయాన్ని (Pakistan bogey) మొదలు పెట్టారని వాదించారు కూడా. తీర్మానం లో 'ప్రాదేశిక పునః సర్దుబాట్లు' నిర్వచించబడలేదు. అలాగే 'స్వతంత్ర రాష్ట్రాలు' (కొటేషన్ల లోపల పెట్టి మరీ) అనేది విభజన ని సూచించేలా ఉన్నా బహుశా అది బలమైన సమాఖ్య లో ప్రాంత అటానమీ కంటే ఎక్కువదై ఉండి ఉండదని సుమిత్ సర్కారు అభిప్రాయం.

1941 మార్చి లో ఒక ఉపన్యాసం లో

సికిందర్ హయాత్ ఖాన్ (లాహోరు తీర్మానం డ్రాఫ్టు రాసిన వ్యక్తి) తన 'బలహీన సమాఖ్య' ఆలోచన ని పునరుద్ఘాటించారు. అంతేగాక లాహోరు తీర్మానం లో కేంద్రం, వివిధ యూనిట్లు కార్యకలాపాల మధ్య సమన్వయం పేర్కొనబడలేదని ఆయన ప్రస్తావించారు. మొదట్లో నిజానికి చాలా తక్కువ ముస్లిం నేతలే పాకిస్థాను ను తీవ్రంగా పరిగణించారు. జిన్నా కూడా ఆశ్రయాలు కాంగ్రెసు పై ఒత్తిడి లాంఛాలు తప్పించడా ముస్లింలకు అదనపు ప్రోత్సాహాలు పొందేందుకు ఒక బేరమాడే కౌంటర్ గా మొదట్లో పాకిస్థాను డిమాండును వాడాడని చెప్తుంది. అయితే సికిందర్ ఉపన్యాసం లాంటి అధికసంఖ్యాక ముస్లిం విద్యా వంతులు ఈ (విభజన) పథకాలపై నమ్మడం లేదని అయితే దానిలోని అస్పష్టత, ద్వేషాల ముస్లిం సామాన్యప్రజానీకాన్ని పెట్టు బోయేందుకు పాకిస్థాను ను ఆకర్షణీయమైన నినాదం గా మారుస్తున్నాయని వెల్లడించారు.

ఈ సమయం లో బ్రిటిషు వారు ఈ పాకిస్థాన్ డిమాండ్ని భారతదేశం లో రాజ్యాంగ స్తంభన (Constitutional deadlock) ని కాపాడడానికి సాధనం గా వాడుకున్నారు. అయితే జిన్నా ని ప్రోత్సహించినా అలాగ కొనసాగుతుంటే వారు దాన్నాహ్వానించలేదు. ప్రావిన్సుల్లో ముస్లిం అనధికారిక సలహాదార్ల నియామకం వంటివాటిని బ్రిటిషువారు తిరస్కరించారు.

రెండవ ప్రపంచయుద్ధం ముగిసే నాటికి 7

కాంగ్రెసు ఆరంభవేళ నుంచి పూర్తి గా అవకాశాన్ని వినియోగించుకొని ముస్లిం లీగ్ వేగంగా పురోగమించడం అన్నది యుద్ధం ముగిసే కాలం లో కళ్ళుచెదిరేట్లు కన్పించే రాజకీయ పరిణామం. లీగ్ పురోగతి కి అసంఖ్యాలుగా ఉన్నట్టే గాక పలు కారణాల వల్ల ముస్లిం ప్రజాజీవనం లో నానాటి కీ పాకిస్తాన్ నినాదాని కి పెరుగుతున్న ఆదరణ కూడా కారణం.

- బెంగాలు, పంజాబు ముస్లిం రైతుల కి హిందూ జమిందార్ల, బనియాల దోపిడీ కి పాకిస్తాన్ చరమగీతం గా చెప్పారు/ చూపారు.
- బెంగాలు ముస్లిం లీగ్ యువ కార్యదర్శి అబ్దుల్ హాషిమ్ తన పార్టీ ప్రమేయాన్ని తీవ్రంగా పెంచేందుకు ప్రయత్నం చేశారు. 1944 మానిఫెస్టో లో rent-receiving interests ని రద్దు చేస్తామని ప్రకటించారు.
- పెరుగుతున్న హిందూ వ్యాపార వర్గాలు, వృత్తివిద్యా వర్గాలు వారి పోటీ నుంచి భారతదేశం లో కొంత భాగం వేరుచేయబడుతుందన్న అంశం పాకిస్తాను కు గొప్ప ఊపు నిచ్చింది. చిన్న ముస్లిం వ్యాపారులకి, కొత్త ముస్లిం మేధావి వర్గాల వారికి ఉద్యోగాల్లో పోటీ తగ్గడం గొప్ప సంతృప్తి నిచ్చే అంశం.

[ఇది యు.పి, బొంబాయి వంటి ముస్లింలు చిన్న మైనారిటీలు గా ఉన్న చోట్ల వారికి ఆనందం కలిగించినా పంజాబు, బెంగాలు లో బహుశా పాలకులు కాబోయే

ప్రాంతీయ పెద్దల సంతసమవడం; [illegible], కలకత్తా వంటి విలువైన ప్రాంతాల్ని కోల్పోవాల్సి రావడం వల్ల ఆ ప్రాంతాల వారికి పాకిస్తాను అంత ఆకర్షణీయం గా అనిపించేదు.]

- ముస్లిం ల వేర్పాటువాదానికి ఆర్థిక మద్దతు కేవలం పాత పద్ధతుల జాగీర్దార్లు, జమిందార్ల నుంచే రాలేదు. ఇస్పహానీ, ఆదంజీ వ్యాపార కుటుంబాలు వీరి ప్రెస్ కు ఫైనాన్సు అందించాయి.
- పంజాబు లో పెద్ద పెద్ద ముస్లిం పారిశ్రామిక వేత్తలు కొద్దిమందే ఉన్నా చిన్న చిన్న ఎంటర్‌ప్రెన్యూర్లు చాలా మంది రూపొందారు. విభజన ద్వారా పేరుపడ్డ భారతీయ పెద్ద వ్యాపార వర్గాల నుంచి పోటీ తప్పిపోవడమన్నది వీరికి గొప్ప ఆర్థిక వరం.

<u>బ్రిటీషు వారి విధానం</u> :

ముస్లిం మతతత్వం వృద్ధి చెందడానికి ఆంగ్ల అధికారుల హృదయపూర్వక మద్దతు, ప్రోత్సాహం ఒక ముఖ్య కారణం. 1937 నాటికి 'విభజించి పాలించు' విధానం హిందూ-ముస్లిం ల మధ్య లోతైన అగాధాన్ని సృష్టించింది. ఈ సమయం లో తక్కిన అన్ని విభజించే సాధనాలు పనికి రాకుండా పోయాయి. అందుకు ముందు జమిందార్లు, వెనుకబడిన మరియు దిగువ కులాల వారిని జాతీయ ఉద్యమానికి వ్యతిరేకం గా ప్రయోగించారు.

కాంగ్రెసు ను రైట్ వింగ్, లెఫ్ట్ వింగ్ గా విభజించాలని తలిచారు, కాని ఇది విజయం కాలేదు. 1937 నాటి ఎన్నికలు భారత జాతీయతను విభజించడానికి బ్రిటిషు వారి అమ్ముల పొదిలో మిగిలున్న బాణం ఒక్క మతతత్వమే నని తెలియచెప్పాయి.

రెండవ ప్రపంచయుద్ధం వచ్చిన తర్వాత

వైస్రాయ్ లిన్లిత్గో ముస్లిం లీగు ను చాలా జాగ్రత్తగా పోషించాడు. బ్రిటిషు వారు భారతదేశానికి యుద్ధం తర్వాత స్వాతంత్ర్యం ఇవ్వాలని వారి విశ్వసనీయత కు నిదర్శనం గా వాస్తవ ప్రభుత్వ నియంత్రణను తక్షణమే భారతీయులకి బదలాయించాలని కాంగ్రెసు చేస్తున్న డిమాండు ను ఎదుర్కోవడానికి పాకిస్తాను డిమాండు ను వాడుతున్నారు. అధికారం ఎలా బదలాయించాలన్న దానిపై నిర్ణయాలు, ముస్లిం లు ఒక ఒప్పందానికి రావాలని అప్పుడే లీగు అజెండా మొదలవుతుందని బ్రిటిషు వారు మెలిక పెట్టారు.

1940 ఆగష్టు ప్రతిపాదనల్లో వైస్రాయ్

బ్రిటిషు ప్రభుత్వం భారత లోని పెద్ద, శక్తివంతమైన వర్గాలు ప్రత్యక్షం గా వ్యతిరేకించే ఎట్టి ప్రభుత్వాన్ని భారత లో ఏర్పడేందుకు అంగీకరించదని మైనారిటీలకు హామీ ఇచ్చాడు. దీన్ని ముస్లిం లీగు ఆహ్వానించింది, పైగా 'భారత భవిష్యత్ రాజ్యాంగ లో క్లిష్ట సమస్య కు కేవలం భారతదేశ విభజన మాత్రమే సమాధానమని' తీర్మానం కూడా చేసారు. ఆగష్టు ప్రతిపాదనల్లోని ఈ అంశం ఒక విధంగా లీగు కు రాజ్యాంగ చర్చల్లో వీటో అధికారాన్ని ఇచ్చినట్లైంది.

క్రిప్స్ రాయబారం : 1942 మార్చి - ఏప్రిల్

క్రిప్స్ ప్రతిపాదనల్లోని 'లోకల్ ఆప్షన్' అంశం పాకిస్తాను ను దొడ్డిదారి లో ఆహ్వానించడం లాంటిది. కొత్త గా రూపొందించబడే రాజ్యాంగాన్ని అంగీకరించలేని ప్రావిన్సులు బ్రిటను లో విడిగా ఒప్పందాలు కుదుర్చుకోవచ్చని అవి కావాలంటే బ్రిటను వాటికి కొత్త రాజ్యాంగాల ద్వారా ఇండియన్ యూనియన్ లో సమాన హోదా కల్పిస్తుందని ప్రతిపాదించారు.

పాకిస్తాన్ ఏర్పాటు స్పష్టం గా లేదని లీగ్ దీన్ని తిరస్కరించింది. క్రిప్స్ రాయబారం విఫలమైనా, పాకిస్తాను డిమాండు ను భారతీయులు అంతా పట్టించుకోని సమయం లో దానికి తమ ప్రతిపాదనల్లో పరోక్ష స్థానం కల్పించి పాకిస్తాను ఉద్యమానికి గొప్పసేవ చేసింది.

యుద్ధానంతర పరిణామాలు :

విభజన కు దారి తీసిన పరిస్థితులు, చివరికి పాకిస్తాన్ అంతిమ స్వరూపం చాలా వరకు ఈ రెండేళ్ల లో జరిగిన పరిణామాల మీద ఆధారపడి ఉన్నాయి.

సిమ్లా సమావేశం, వేవెల్ ప్రణాళిక : 1945 జూన్

1945 జూన్ లో గవర్నరు జనరల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిలు పునర్వ్యవస్థీకరించాలని అందులో కమాండర్ ఇన్ ఛీఫ్ మినహా అంతా భారతీయులే ఉంటారని, అన్ని భారతీయ మతాలు సమాన ప్రాతినిధ్యం పొందాలని నిర్ణయించారు.

లార్డ్ వేవెల్ కాంగ్రెసు, ముస్లిం లీగుల మధ్య అంగీకారం కుదిర్చేందుకు సిమ్లాలో సమావేశాలు జరిపాడు. కాంగ్రెసు తన కోటాలో ఇద్దరు ముస్లింలను చేర్చింది. కాని జిన్నా కేబినెట్ లోని ముస్లిం సభ్యులందరూ లీగు నియమించిన వారే కావాలని పట్టుబట్టడం చేశాడు. వేవెల్ కాన్ఫరెన్సు విఫలమైనట్లు ప్రకటించాడు. దాంతో భారత రాజ్యాంగ/ రాజకీయ చర్చలపై లీగు వీటో అధికారం అంగీకరించినట్లైంది.

1945-46 ల ఎన్నికల్లో లీగు 'లీగు కు పాకిస్తాను కు ఓటు వేయడమంటే ఇస్లాం కు ఓటు వేయడమే' అనే నినాదంతో ముందుకొచ్చింది. మసీదుల్ని ఎన్నికల ప్రచారానికి వాడుకోవడం, ముస్లింలు లీగుకే ఓటేయాలని ఫత్వాలు జారీ చేయించడం చేసింది. ఈ ఎన్నికల్లో లీగు ఘన విజయం పొంది బెంగాలు, సింధ్ లలో అధికారం లోకి వచ్చింది.

క్యాబినెట్ రాయబారం : 1946

1946 ఆరంభం లో భారత్ నుంచి గౌరవంగా తప్పుకోవడమే తమకు మంచిదని ఆంగ్లేయులు తలచారు. స్వతంత్ర భారత్ ఐక్యం గా ఉంటే శక్తివంతం గా ఉండి కామన్వెల్త్ రక్షణ లో తమకు మంచి భాగస్వామిగా ఉండగలదని వారు తలచారు. దాంతో విభజించి పాలించు విధానం ఇకపై నిరుపయోగమైంది. 1946 మార్చిలో అట్లీ 'అధిక సంఖ్యాకుల పురోగతి మీద అల్పసంఖ్యాకులు వీటో చెలాయించడం కొనసాగనివ్వం' అని ప్రకటించడం ఆంగ్లేయుల ధోరణి లోని మార్పుని స్పష్ట పరుస్తుంది.

క్యాబినెట్ రాయబారం దేశ విభజన కు బదులు ఒకే కేంద్రంలోనే ముస్లింల ఆసక్తులు కాపాడేందుకు ప్రయత్నించింది. ప్రావిన్సుల్ని 3 సమూహాలు చేసింది. అవి తమ రాజ్యాంగాల్ని విడిగా రూపొందించుకుంటాయి. మద్రాసు, బొంబాయి, యు.పి, బీహారు, సి.పి, ఒరిస్సాలు గ్రూప్ A గా; పంజాబు, వాయువ్యసరిహద్దురాష్ట్రం, సింధులు గ్రూప్ బి గా; బెంగాలు, అస్సాం లు గ్రూప్ సి గా ఏర్పడాలి. ఉమ్మడి కేంద్రం రక్షణ, విదేశీ వ్యవహారాలు, సమాచారం లను చూస్తుంది. ఒక ప్రావిన్సు దాని గ్రూపు నించి పోవాలంటే మొదటి సాధారణ ఎన్నికల తర్వాత నిష్క్రమించ వచ్చు. పదేళ్ల తర్వాత ప్రావిన్సులు గ్రూపు యొక్క, యూనియన్ యొక్క రాజ్యాంగాల లో మార్పులు కోరవచ్చు.

కాంగ్రెసు కు లీగు కు మధ్య గ్రూపులను సంబంధించి వివాదాలు తలెత్తాయి. ప్రావిన్సులకు ఒక గ్రూపు లో చేరకుండా ఉండే అవకాశం ఆది లోనే ఉండాలి సాధారణ ఎన్నికలయ్యేదాకా ఆగాల్సిన అవసరం ఉండరాదని కాంగ్రెసు కోరింది. అస్సాం, వా.స.రా. ల దృష్టిలో ఉంచుకుని కాంగ్రెసు ఇలా కోరింది. ప్రావిన్సులకు యూనియన్ రాజ్యాంగాన్ని మార్చే హక్కు మొదటనే ఉండాలని కూడా పదేళ్లు ఆగాల్సిన అవసరం ఉండరాదని లీగు కోరింది.

క్యాబినెట్ పథకం లో ప్రావిన్సులు గ్రూపుల్లో చేరడం తప్పనిసరి అవునా కాదా స్పష్టం చేయలేదు. ఇది వివాదాన్ని సద్దుమణిగేలా చేస్తుందని క్యా. మి. ఆశించినా వాస్తవం లో ఇదే వివాదాన్ని మరింత జటిలం చేసింది.

లీగు ఆయా ప్రావిన్సులు తప్పనిసరిగా గ్రూపుల్లో చేరాలన్న స్కీము లో పాకిస్తాను కోసం నిబద్ధత్వమైనాయన్నంత వరకు[17] లీగు ప్రణాళికను ఆమోదిస్తున్నట్లు ప్రకటించింది. నెహ్రూ ఎ. ఐ. సి. సి. సమావేశం లో కాంగ్రెసు రాజ్యాంగ సభ లో పాల్గొనాలని మాత్రమే నిర్ణయించిందని ప్రకటించారు. రాజ్యాంగ సభ సార్వభౌమ సభ కాబట్టి అది విధాన నియమాలు రూపొందిస్తుంది. అంటే క్యాబినెట్ మిషన్ రూపొందించిన నియమాలు మార్పుబడవచ్చని అర్థం. దాంతో లీగ్ మిషను ప్రణాళిక కు తన అంగీకారాన్ని ఉపసంహరించింది.

రాజ్యాంగ సభ ఎన్నికల్లో కాంగ్రెసు 210 సాధారణ స్థానాల్లో 199 గెల్చింది, లీగ్ 78 ముస్లిం స్థానాల్లో 73 గెల్చింది. మొత్తం రాజ్యాంగ సభ బలం 296 లో 211 మంది సభ్యులు కాంగ్రెసు వారే కావడం వల్ల (లీగ) ముస్లింలు కాంగ్రెసు దయాదాక్షిణ్యాల కు వదిలే వేయబడతారని అందువల్ల భారతదేశ ప్రజల కు, పాకిస్తాన్ ప్రజల కి రెండు వేర్వేరు[18] రాజ్యాంగ సభలుండాలని జిన్నా కోరాడు.

ఆంగ్ల ప్రభుత్వం కాంగ్రెసు ను తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటు కు ఆహ్వానించింది. నెహ్రూ వాస్తవ అధినేతగా అది 1946 సెప్టెంబరు 2 నుండి అమలు లోకి వచ్చింది. మొదటినుంచి గా బ్రిటిషువారు లీగ్ కు అంగీకారం లేనిదే ఏ రాజ్యాంగ చట్టం అయినా ఆమోదించమన్న మునుపటి విధానాన్ని విడనాడి

జిన్నా ని ఒప్పుకోలేదు.

దాంతో జిన్నా 1946 ఆగస్టు 16 న 'ప్రత్యక్ష చర్యా దినం' గా పాటించాడు. 'పోరాటం లో పాకిస్తాను ను సాధిస్తాం' అనే నినాదం ఎగసింది. లీగు ప్రోద్బలం లో మతఘర్షణలు చెలరేగాయి. కలకత్తా, నౌఖాలి, బీహారు లలో పెద్ద ఎత్తున మారణకాండ సాగింది. తర్వాత నెల్లో యు.పి, బొంబాయి, పంజాబు, వాయువ్య సరిహద్దు రాష్ట్రం లలో రెండవ మతఘర్షణలు చెలరేగాయి. ఈ మతఘర్షణల్ని అదుపు చేయలేక పోయారు.

లీగు తాత్కాలిక ప్రభుత్వం వెలుపల ఉంటే అంతర్గత యుద్ధం తప్పదని భయపడి బ్రిటిష్ ప్రభుత్వం లీగు ని తాత్కాలిక ప్రభుత్వం లో భాగం చేసింది. 1946 అక్టోబరు 26 న లీగు తా. ప్ర. లో చేరింది. దాన్ని పని చేయనివ్వకుండా కాంగ్రెసు లోపల నుంచి తా. ప్ర. ని విరిచేసేందుకే లీగు అందులో చేరింది.

పాకిస్తాన్ ఆలోచన గాని ప్రత్యక్ష చర్య ప్రణాళిక గాని త్యజించకుండానే లీగు తాత్కాలిక ప్రభుత్వం లో చేరడానికి అనుమతించ బడింది. అది క్యాబినెట్ మిషన్ యొక్క స్వప్నాలకు దీర్ఘకాలిక ప్రణాళికల్ని కూడా ఆమోదించలేదు. జిన్నా బహిరంగంగా తనకే తాత్కాలిక ప్రభుత్వం అంతర్యుద్ధ మార్గం మార్గమన్నాడు. కాంగ్రెసు ఒక్కటే పాలన సాగించడం లీగు కు ఇష్టం లేదు అందువల్ల లీగు అధికారాన్ని

పంచుకోవాలని కూడా ఆశించాడు. ద్వితీయశ్రేణి నాయకుల్ని
నియమించడం ద్వారా ప్రభుత్వ బాధ్యతల లో భాగస్వామ్యానికి
తాను సిద్ధంగా లేను లీగు వెల్లడించింది. మరోవైపు కాంగ్రెసు
లీగు ల మధ్య సహకారం అసంభవమని చూపు దలిచింది.

ప్రభుత్వం లోపలా బయటా లీగు సహాయ
నిరాకరణ స్పష్టమవడం తో కాంగ్రెసు వారు లీగు ప్రత్యక్ష చర్య
విడనాడడమో ప్రభుత్వం వదలడమో చేయాలని కోరింది.
అంతర ప్రభుత్వం గ్రూపుల్లో చేరే విషయమై లీగు కోరిక
మన్నించినా లీగు రాజ్యాంగ సభ లో చేరడాన్ని నిరాకరించింది.
రాజ్యాంగ సభ సరైన ప్రాతినిధ్యం కలిగి లేదని అందువల్ల దాన్ని
రద్దు చేయాలని లీగు కోరడం తో పరిస్థితి పతాక స్థాయి కి
చేరింది. 1947 ఫిబ్రవరి 5 న తాత్కాలిక ప్రభుత్వం లోని
కాంగ్రెసు సభ్యులు లీగు సభ్యుల్ని రాజీనామా చేయమని కోరాలని
వేవెలు కు లేఖ పంపారు.

ఈ పరిస్థితుల్లో 1947 ఫిబ్రవరి 20 న [21]
అట్లీ, బ్రిటను ప్రధాన మంత్రి 1948 జూన్ లోగా బ్రిటన్
భారత దేశాన్ని వదిలేస్తుందని ప్రకటించాడు. ఒకే కేంద్ర ప్రభుత్వానికి
గాని లేదా భారత దేశానికి, కొన్ని ఇతర ప్రావిన్సుల కు గాని
అధికారాన్ని బదలాయించగలమని తెల్పారు. దీనివల్ల విభజన కు
సైతం వారు సిద్ధం గానే ఉన్నట్లు వెల్లడి అయ్యింది.

1947 మార్చి లో లార్డ్ వేవెలు
తర్వాత వైస్రాయి గా వచ్చిన మౌంటుబాటన్ తన
1947 జూన్ 3 [22] ప్రకటన ద్వారా భారత దేశ విభజన

కి ఒక పద్ధతిని రచించారు. దీని ప్రకారం

- వాయువ్యసరిహద్దురాష్ట్రం లో ఓటు ఇండియా లో పాకిస్తాను లో ఎందులో చేరాలనే దానిపై, అస్సాం లోని సిల్హెట్ లో ఓటు అస్సాం లో ఉండటమా లేదా తూర్పు బెంగాలు లో చేరటమా అనే దానిపై రిఫరెండం జరగాల్సి ఉంది.

- బెంగాలు, పంజాబు లలో ముస్లిం మెజారిటీ గల జిల్లాల ; ఇతర ప్రాంతాలలో విడివిడిగా రెండు భాగాలుగా శాసనసభలు సమావేశమై ప్రాంతాలు విభజించబడాలా వద్దా అని సాధారణ మెజారిటీ లో నిర్ణయించాలి.

దీని ఫలితం గా తూర్పు బెంగాలు, పశ్చిమ పంజాబు పాకిస్తాను లో చేరగా పశ్చిమ బెంగాలు, తూర్పు పంజాబు భారత్ లో చేరాయి. అస్సాం లోని సిల్హెట్ పాకిస్థాన్ లో చేరాలని నిర్ణయించింది. అలాగే వాయువ్యసరిహద్దురాష్ట్రం కూడా పాకిస్తాను వైపుకే మొగ్గింది.

భారత స్వాతంత్ర్య చట్టం ను బ్రిటిష్ పార్లమెంటు 1947 జూలై లో ఆమోదించింది. ఫలితం గా భారతదేశం, పాకిస్తాన్ లు రెండు స్వతంత్ర రాజ్యాలుగా ఆవిర్భవించాయి. 1947 ఆగస్టు 15

* భారత విభజన అనివార్యమా ? *

ఈ ప్రశ్న కి సమాధానం రచయిత దేశీయత లేదా జాతీయత ని బట్టి మారుతుంది – భారతీయ, పాకిస్తానీ, బ్రిటిష్.

భారతదేశం లో విభజన ని ఒక దుఃఖం గా భావిస్తారు. అది బ్రిటిష్ వారి దీర్ఘ కాల 'విభజించి పాలించు' విధానం ; ముస్లిం లీగ్ వారి మతతత్వ వేర్పాటువాద భావజాలాల అంతిమ పర్యవసానం గా చిత్రిస్తారు. ఇవి రెండూ కలిసి జాతీయ కాంగ్రెస్ ను దేశ విభజన కి అంగీకరించేలా ఒత్తిడి తెచ్చాయి.

భారతీయ రచయితలు చాలా వరకు దోషాన్ని కాంగ్రెస్ నేతల మీదకే వేస్తారు. వారే గనుక సరైన అవగాహన, యుక్తి, చొరవ, ధైర్యం చూపి ఉంటే మాతృభూమి విభజన జరగకుండా ఉండేదని అభిప్రాయ పడతారు.

పాకిస్తాను లో విభజన ని పోరుబద్ధమైందిగా, అనివార్యం గా భావిస్తారు. ముస్లిం జాతీయత ని భారతీయ చరిత్ర లోతుల్లో చూపిస్తారు.

బ్రిటిష్ చరిత్రకారుల్లో భారతదేశ విభజన వెనుక కారణాలపై ఏకాభిప్రాయం లేదు. చరిత్రకారులకు భారతదేశం లో బ్రిటిష్ రాజ్

కింద పనిచేసిన హిందూలు రాజకీయవేత్తలలో మధ్య
అభిప్రాయాల్లో తేడాలొచ్చాయి.

చరిత్ర తీర్పు ఏదైనా కాని, ఆ
రాజకీయ సందర్భాన్ని అంత నిపుణంగా నడిపినందుకు
జిన్నా ని ఘనత దక్కుతుంది. అతడు చాలా యుక్తిగల
రాజకీయనాయకుడు. అతని రాజకీయ విరోధుల్ని తెలివైన
ఎత్తుగడలతో మాయ చేయగలడు. అతడు బలం నుంచి
బలం దాకా ఎదిగాడు, కైద్-ఇ-ఆజమ్ (గొప్ప
(Great Organiser) అని పేరు పొందాడు. జవహర్‌లాల్
నెహ్రూ ముస్లిం మతతత్వం పెరగడానికి శక్తివంతమైన ముస్లిం
మధ్యతరగతి ఎదగడం అని ఆలస్యంగా గుర్తించారు.
ఇది భావోద్వేగపరమైన ముస్లిం లో మానసికంగా ఒక
భయాన్ని సృష్టించటం లో తోడ్పడింది. 'ఇస్లాం ప్రమాదం
లో ఉంది' అన్న నినాదం ముస్లిం సామూహిక ప్రజలని
బాగా సిద్ధం చేసింది. వారికి జిన్నా రాజకీయ గురువుగా
భాసించాడు. మరోవైపు హిందూమహాసభ చర్యలు ముస్లిం
లీగ్ మార్గాన్ని మరింత రెచ్చగొట్టాయి. మహాసభ అధ్యక్షుడు
వి.డి. సావార్కర్ రాజకీయ హిందూ ఆధిక్యతా సూత్రాన్ని
ప్రతిపాదించాడు. హిందూ-ముస్లిం చీలిక లో వ్యవహరించ
డానికి ఒకే మార్గం ఉంది; భారతదేశమంతా హిందూస్థాన్
ముస్లింలు తాము అల్పసంఖ్యాక మతవాదం లో

సరిపెట్టుకోవాలి, ప్రజాస్వామ్య రాజ్యం లో జీవనం అధిక సంఖ్యాకుల పాలన చేత నిర్దేశించబడుతుంది, అట్టి ప్రజాస్వామ్యం లో తాము అల్పసంఖ్యాకులమని సర్దిచెప్పుకోవాలని సావార్కర్ బహిరంగంగానే సూచించాడు.

కాంగ్రెసు – దేశ విభజన

లీగు పాకిస్తాను ను కోరడం, బ్రిటన్ దాన్ని ఆమోదించడం ఒక సంగతి, అది వాళ్ళ కోరుకున్న రాజకీయాల లో సరిపడేదే. కాని సుదీర్ఘకాలం దేశ విస్తృత కోసం పోరాడిన కాంగ్రెస్సు దేశ విభజన ని ఎందుకు అంగీకరించిందన్న ప్రశ్న తలెత్తడం సహజం. (1) కాంగ్రెసు నేతలు అధికారం పదవుల ఆకర్షణకు లోనయ్యారని, అందుకే బ్రిటిష్ వారితో తప్పకుండా అధికారం దక్కేలా, ఒప్పందం కుదుర్చుకున్నారని దాని కి దేశవిభజన మూల్యం గా చెల్లించారని ఒక అభిప్రాయం ఉంది. ఇది చాలా సరళమైందే కాకుండా పాక్షిక మాత్రం సత్యమైంది కాదు. నిజానికి ఇక్కడ చోటుచేసుకున్నది కాంగ్రెసు నేతల వ్యక్తిగత వైఫల్యం కాదు, మొత్తం సంస్థ యొక్క చారిత్రిక వైఫల్యం ఇందులో ఇమిడి ఉంది.

అనేక సంవత్సరాలు గా సామాన్య ముస్లిం (2) ప్రజానీకాన్ని జాతీయ ఉద్యమ పరిధి లోకి తేలేక పోవడం, 1937 నుంచి వాగసిపడుతున్న ముస్లిం మతతత్వ (3) తరంగాన్ని ఆపలేకపోవడం వల్లనే కాంగ్రెసు దేశవిభజన ని అంగీకరించవలసి వచ్చింది. 1946 ఎన్నికల్లో లీగ్ ముస్లిం స్థానాల్లో 80 శాతం గెల్చుకోవడం వల్ల ముస్లిం ప్రజానీకం (4) లీగ్ ప్రభావంలో ఉందని కాంగ్రెసు లో వారు అందరికీ వెల్లడైంది. అయితే, వెనక్కి మళ్ళలేని

స్థానం మాత్రం ఆ తర్వాత పెద్దది లా కన్పించింది. పాకిస్తాను కోసం చేసే పోరాటం కేవలం బ్యాలెట్ బాక్సు లోకే పరిమితం కాలేదు, అది వీధుల్లో పోరాడుకునేదాకా ఎదిగింది. మతఘర్షణలు దేశాన్ని అతలాకుతలం చేయసాగాయి, కాంగ్రెసు నేతలు అంతర్యుద్ధం కన్నా దేశవిభజనే తక్కువ కీడు అని భావించి విభజన కు తలవంచాల్సి వచ్చింది.

(5) తాత్కాలిక ప్రభుత్వం నడపలేకపోవడం / విఫలం చెందడం అన్నది పాకిస్తాను ఏర్పడడాన్ని అనివార్యం చేసింది. నెహ్రూ తాత్కాలిక ప్రభుత్వం రణరంగం అని అభివర్ణిస్తే సర్దార్ పటేలు 1947 జూన్ 14 నాటి ఎ.ఐ.సి.సి. సమావేశం లో పాకిస్తాను కేవలం పంజాబు, బెంగాలు లో మాత్రమే పనిచేయడం కాక తాత్కాలిక ప్రభుత్వం లో కూడా పనిచేస్తుందని నిశ్చ సత్యాన్ని చాటారు. నెహ్రూ తాత్కాలిక ప్రభుత్వానికి

(6) ప్రావిన్సులలో జోక్యం చేసుకునే అధికారం లేదు. (బెంగాలు లోని లీగు ప్రభుత్వం కలకత్తా, నౌఖలి మతఘర్షణల పట్ల నిర్లిప్తంగా వ్యవహరించిన తీరు స్పష్టంగా కన్పిస్తుంది)

- వీధుల్లో పోరాటాలు కొనసాగిస్తుంటే, హత్యలు - దోపిడీలు అతి క్రూరకాండలకు పాల్పడుతుంటే చూస్తూ ఇంకా పదవి లో ఉండడం అర్థం లేదని నెహ్రూ భావించారు.

(7) తక్షణ అధికార మార్పిడి జరిగితే తమ బాధ్యతల్ని నెరవేర్చ ఉన్న అధికారం గల ప్రభుత్వమైనా సిద్ధిస్తుందని నాటి నేతలు భావించి ఉంటారు.

దేశ విభజన ని అంగీకరించడానికి మరో
ముఖ్య కారణం అది దేశ బాల్కనీకరణ (balkanisation)
ని నిరోధించగలదు (8) కాంగ్రెసు కు వైస్రాయి మద్దతు ఉంది,
అలాగే వెనుక బ్రిటిష్ ప్రభుత్వం ఉంది. అందువల్ల స్వదేశీ సంస్థానాలకి
స్వతంత్రంగా ఉండేందుకు అవకాశాన్ని నిరాకరించారు. ఒప్పించడం
ద్వారా బలప్రయోగం ద్వారా వాటిని యూనియన్ ఆఫ్
ఇండియా లో గాని పాకిస్తాను లో గాని చేరేలా చేశారు.

గాంధీజీ - పాకిస్తాను

దేశవిభజన వాస్తవ రూపం దాల్చుతున్నప్పుడు
గాంధీజీ ఎంత కలతచెందారో అందరికీ తెలిసిందే, మరో 125 ఏళ్ళు
బతకాలనుందని ఒకప్పుడు ఆయన ఇకపై బతక దల్చుకోలేదని వాపోయారు.
గాంధీజీ సలహాలు లేని శిష్యులు నెహ్రూ, పటేల్ లు ఎల్లాగైనా
అధికారం దక్కించుకోవాలనే ఆతృత లో నిర్లక్ష్యం చేశారని, గాంధీజీ
ఈ విశ్వాసఘాతుకాని (1) కి తీవ్ర మనస్తాపం పొందినా వారు తనకి
నమ్మకస్తులైన అనుచరులుగా ఉన్నారు కాబట్టి వారిని బహిరంగంగా
నిందించలేదని ఒక అభిప్రాయం ప్రచారం గా వినిపిస్తుంది.

అయితే గాంధీ గారి సొంత ప్రకటనలు
గమనిస్తే, ఆయన నిస్సహాయతకి ప్రధాన కారణం
హిందూ (2) ప్రజానీకం లో పెరిగిన మతతత్వమని అర్థమౌతుంది.
ముస్లింలు పొరుగువాళ్ళ అనుమానం లో బతకసాగారు.
వారందరూ, శిష్యులు కూడా అహింస పాటించడం

ముదరుల పై తనే నమ్మకానికి వచ్చేశారు. హిందువులు

సిక్కులు కూడా విభజనని కోరుకోవడం వల్ల గాంధీజీ

చేయదల్చిన విస్తృత రకం పోరాటం లో ఆయన ప్రజానీకం

వెనుక తే(3) ప్రజాస్వామికంగా ఒంటరి వాడయ్యాడు.

ముస్లింలు లీగు నుండి ఆయన్ని తమ శత్రువుగా ప్రకటించారు.

ప్రజానీకం లోని వివిధ వర్గాలు విభజనని కోరుతున్నప్పుడు

ఏం చేయగలరు ? కాంగ్రెసు ఆమోదించకపోతే ఏం చేయ

గలరు? గాంధీజీ తన నిత్య ప్రార్థనా సమావేశం లో

1947 జూన్ 4 న

(4)

" దేశాన్ని విభజించాలని కాంగ్రెసు మీద

దాన్ని కోరుతున్నారు. కాంగ్రెసు దాన్ని ఎప్పుడూ

కోరలేదు ---- కానీ కాంగ్రెసు ప్రజల నాడి

ని భావించగలదు. హిందువుల లాగానే

సిక్కులు కూడా దాన్ని కోరుకుంటున్నట్లు కాంగ్రెసు

గ్రహించింది "

అని అన్నారు.

సాధారణ ప్రజలు, గాంధీయవాదులు కాంగ్రెసు నేతల్ని

కాదని విస్తృత రకం ఒక పోరాటాన్ని ఆరంభించాలని

గాంధీజీని కోరారు. కాంగ్రెసు నేతల్ని కాదని తాను ముందుకు

వెళ్లడం సమస్య కాదని (5) గాంధీజీ స్పష్టపరిచారు. నిజానికి

1942 లో క్విట్ ఇండియా లాంటి పోరాటానికి

స్థిరమైన సమయము గాంధీజీ ప్రకారం ఆలోచిద్దామంటే దాన్ని
అంగీకరించారు, కానీ ఆయన తన అనుచర కాంగ్రెసువాళ్ళని
కాదని ముందుకు వెళ్ళడం లేక ఉద్యమాన్ని ఒప్పించి నిరూపించు
కోవడం జరగాలి. 1947 లోని కీలకమైన లోపం
ఆయన ఒక కార్యక్రమాన్ని నిర్మించడానికి కావాల్సిన
(6) మంచి శక్తులని ("forces of good") సృష్టించక పోవడమే.
'ఈ రోజు నాకలాంటి ఆశావహమైన భావనలని సృష్టించడం
లేదు. అందువల్ల సమయం వచ్చేదాకా నేను వేచి ఉండవ
లసిందే' అని ఆయన అన్నారు.

అయితే ఆ సమయం ఎప్పటికీ రాలేదు.
రాజకీయ పరిణామాలు చాలా వేగంగా కదిలాయి.
జూన్ 3 న విభజన ప్రకటించబడింది, 1947 ఆగష్టు 15
న అమలు చేయబడింది. 1947, జూన్ 14 న గాంధీజీ
ఎ.ఐ.సి.సి. కి చెప్పిన సందేశం లో దేశవిభజన ని ప్రస్తుతానికి
ఒక నివారించలేని అవసరం గా మాత్రమే అంగీకరించా
లని, కానీ దాన్ని వారి హృదయాల్లో (7) అంగీకరించక
తర్వాతి కాలం లో సమయం అనువైనప్పుడు విభజన ని
రద్దు పరిచే ప్రజల కోసం పోరాటం సాగించాలని
కాంగ్రెసువారికి సలహా ఇచ్చారు.

పాకిస్తాను ఉద్యమం - కాంగ్రెసు :

1940 లో ప్రత్యేక రాజ్య డిమాండు చేసినప్పటి నుంచి, 1942 క్రిప్సు రాయబార సందర్భంగా గాని, 1946 క్యాబినెట్ రాయబారం మూలంగా గాని కాంగ్రెస్ జిన్నా ను సమాధాన పరచబడాలి / సాంత్వన పరచబడాలి? అనుకొంటున్నట్లయితే దేశ విభజన జరగకుండా ఉండేది గాదని అంటారు. మౌలానా ఆజాద్ తన స్వీయ చరిత్ర 'ఇండియా విన్స్ ఫ్రీడం" లో కూడా ఇలాంటి అభిప్రాయాన్ని వెల్లడించారు. అయితే కాంగ్రెసు తనను హిందూ సంస్థ గా ప్రకటించుకుని ముస్లింల ఏకైక ప్రతినిధి గా ముస్లిం లీగ ని అంగీకరించినట్లయి తేనే లీగు కాంగ్రెసు తో సంప్రదింపులకి సిద్ధమని లీగ ఒక అసంబద్ధమైన షరతుని విధించిందన్న విషయాన్ని ఈ వాదం వారు విస్మరించారు.

కాంగ్రెసు లీగ్ డిమాండును అంగీకరించినట్లయితే అది దాని లౌకిక స్వభావాన్ని వదులుకోవాల్సి వచ్చేది. తన వ్యక్తిగత కట్టుబాట్లతో కాంగ్రెసు వెనుక నిల్చిన జాతీయవాద ముస్లింలను మోసం చేయడమే గాక అలాంటి దేశ ప్రజాస్వామ్యాన్ని వారి భవిత పై వేటు ఇది మోసం చేయడమే అవుతుంది. జిన్నా డిమాండును అంగీకరించడం అంటే ఒక హిందూ సంస్థ గా మారి లక్ష్యాల కు హిందూ ఫాసిస్టు రాజ్యం గా ఆవిర్భవించడమే

అనేది! రాజేంద్రప్రసాదు మాటల్లో చెప్పాలంటే కాంగ్రెసు 'దాని గతాన్ని నిరాకరించి, దాని చరిత్రని అసత్యం చేసుకొని, దాని భవితని మోసం చేసుకోవడమే' అవుతుంది.

కాంగ్రెసు జిన్నా ల దేశ విభజన పై

చర్చలను నిరాకరించినా, అది పరోక్షంగా ముస్లిం లీగు యొక్క కోరికను అంగీకరించింది. 1942 క్రిప్సు రాయబార సమయం లో ముస్లిం మెజారిటీ ప్రావిన్సుల ఆటోనమీని అంగీకరించింది. 1944 లో జిన్నా తో చర్చలప్పుడు గాంధీజీ ముస్లిం మెజారిటీ ప్రావిన్సులకు స్వయం నిర్ణయాధికార హక్కు ఉంటుందని గుర్తించారు. అలాగే 1946 క్యాబినెట్ రాయబార ప్రణాళిక ముస్లిం మెజారిటీ ప్రావిన్సులు (గ్రూపు బి, సి) ప్రత్యేక రాజ్యాంగ సభలు కావాలనుకుంటే విడిపోవచ్చునని ఒప్పుకున్నప్పుడు కాంగ్రెసు దీన్ని వ్యతిరేకించ లేదు. కాంగ్రెసు వాయువ్యసరిహద్దు రాష్ట్రం, అస్సాం లను బలవంతపెట్టడం అనేటువంటి తప్పనిసరి గా గ్రూపుల చేరాలనడాన్ని వ్యతిరేకించింది. కాని 1946 చివర్లో నెహ్రూ గ్రూపుల చేరడం తప్పనిసరి కాదా అనే విషయం పై తమ పార్టీ ఫెడరల్ కోర్టు వ్యాఖ్యానానికి కట్టుబడి ఉంటుందని ప్రకటించారు. అలాగే 1946 డిసెంబరు 6 న బ్రిటిష్ క్యాబినెట్ గ్రూపుల చేరడం తప్పనిసరి అని వివరణ ఇచ్చినపుడు కాంగ్రెసు సరేనని వ్యాఖ్యానాన్ని అంగీకరించింది. బ్రిటిషు ప్రభుత్వం 1947 ఫిబ్రవరి 20 న భారత్ వదిలి వెళ్తుందని జూన్ పరిమితిని తెలియజేస్తూనే

జైత్రం (5) ఆయనతో లీగ్ తోన సహకారం కొనసాగిస్తూ వచ్చారు. కాబట్టి కాంగ్రెసు జూన్ 3 ప్రణాళికని విభజన ని చివరికి అంగీకరించింది. అంటే – అది కేవలం లీగ్ డిమాండు కు తదనంతర గా లొంగిపోయే చర్య మాత్రమే అవుతుంది. లీగ్ సార్వభౌమ ముస్లిం అధికసంఖ్యాక రాజ్యం కోసం మొండిగా ప్రవర్తించి సృష్టించిన కఠిన వాస్తవ పరిస్థితులలో సమాధానపడే చర్య అంతేను పర్యవసానం గా దేశ విభజన ని చెప్పవచ్చు.

ముస్లిములకి వారి ఆసక్తుల పరిరక్షణ ఇవ్వగలమని చెప్పిందువు గనుక అవలంబించిన సముదాయాల విధానం చివరికి వారి వేర్పాటువాద మతతత్వ డిమాండ్ కు లొంగిపోయేలా చేసింది. 'ముస్లింల విభజన ని వాదించి దాన్ని కేవలం వారి భయాన్ని తొలగించేందుకే అనుమతిస్తున్నట్లు' భావించి కాంగ్రెసు విభజన ని అంగీకరించింది. అయితే 1940 ల నాటికి ముస్లిం మతతత్వం హైందవుల భయాన్ని తొలగించే చర్యల కోసం వాదించడం లో కాక కోరుతు ప్రత్యేక సార్వభౌమ రాజ్యం గా 'ముస్లిం రాజ్యాన్ని' కోరే దూకుడు ప్రదర్శిస్తుంది, అందువల్ల కాంగ్రెసు భావన సరి కాదయింది.

(6) కాంగ్రెసు తన పార్టీ ముస్లిముల ప్రాతినిధ్య అది లొంగుతుంది కదా ఓ తుని తర హిందువుల స్థాయి పెంచుకొని పెంచేవారు. మతతత్వవాదుల కుట్రలను నరికివేయుటకు చాలా భిన్నంగా ప్రతి చర్యలు వారి కుటిలత్వ

మరింత బలపడ్డాయి, ఎందుకంటే వారు సఫలం కావడం చూసి మరింత మంది వారి పక్షాన చేరడం మొదలుపెట్టారు.

1940 ల్లో మతవాదాన్ని లక్ష్యం చేసుకోలేక పోవడానికి కారణం కాంగ్రెసు మతతత్వం తో పోరాడడం లో మొత్తంగా వైఫల్యం చెందడమే. కాంగ్రెసు లౌకిక వాదాని కి కట్టుబడి ఉన్న గాంధీజీ హిందూ-ముస్లిం ఐక్యత కి సామరస్యానికి కృషి చేసినా, మతతత్వాన్ని రాజకీయ, ఆర్థిక స్థాయిల్లో దాని భిన్న రూపాల్లో దాన్ని ఎదుర్కోవడాని కి కాంగ్రెసు ఒక దీర్ఘకాలిక వ్యూహాన్ని (7) రూపొందించలేకపోయింది. కాంగ్రెసు నేతలు ఉదార సదుపాయాలు, అనవసర ఒప్పందాలు, (8) రాజీ పడడాని కి సంసిద్ధం గా ఉండడం ఇవే మతతత్వ సమస్యని పరిష్కరించగలవని / ఆశించగలమని తలచారు.

> "నిజాని కి మతతత్వం ప్రాథమికంగా ఒక భావజాలం, అది సంతృప్తిపరచలేనిది. దాన్ని ఎదుర్కొని వ్యతిరేకించాల్సి ఉంది..... అలా చేయడం లో విఫలమవడమే కాంగ్రెసు యొక్క జాతీయ ఉద్యమం యొక్క వాస్తవ బలహీనత"
>
> — బిపిన్ చంద్ర (9)

ముస్లిం సామాన్య ప్రజానీకాన్ని జాతీయోద్యమం లోకి తీసుకురావడం లో, మతతత్వాన్ని సమర్థంగా ఎదుర్కోగల బలమైన వ్యూహాన్ని రూపొందించడం లో కాంగ్రెసు వైఫల్యం చెందింది.

Post- 1945 Upsurge

1945 - 47 ల మధ్య ఉప్పెన

తిరుగుబాట్లు ప్రధానం గా రెండు రకాలు:..

1) సామ్రాజ్యవాద పరిపాలన లో ప్రత్యక్షం గా తలపడినవి

2) భూస్వాములు, కొందరు పెట్టుబడి దారులు, సంస్థానాధీశులు వంటి స్వదేశీయ ఆధారాంశ రకాల్ని ప్రతిఘటించడం ద్వారా పరోక్షం గా వలసవాద సామ్రాజ్యవాదాన్ని కుదిపివేసినవి.

ఈ రెండు రకాల్లోనూ ఆ సంక్షోభ తిరుగుబాట్లు చెలరేగాయి కాబట్టి ముఖ్యమైన ఘటనలు మాత్రమే మనం అధ్యయనం చేయగలం.

ప్రత్యక్ష పోరాటాలు:

ఐ.ఎన్.ఏ విచారణలు

1945 - 46 శీతాకాలాన్ని "పెండెరెల్ మూన్" 'అగ్నిపర్వత కాలం' గా అభివర్ణించాడు. బ్రిటిష్ ప్రభుత్వం మొత్తం గా 20,000 మంది ఐ.ఎన్.ఏ. ఖైదీల్లో అనేక వందల మందిని బహిరంగ విచారణ చేయాలనుకుంది. హిందూ, ముస్లిం, సిక్కు అధికారులైన సెహగల్, షానవాజ్, గురుభక్ష్ సింగ్ థిల్లాన్ లను బోనులో పెట్టి ఎర్రకోట లో తొలి విచారణ చేసి వారి తప్పుని మరింత స్పష్టం చేస్తున్నారు. 1945 నవంబరు లో జరిగిన ఈ విచారణ లో

భూలాభాయి దేశాయ్, తేజ్‌బహదూర్ సప్రూ, నెహ్రూలు ఖైదీల తరఫున వాదించారు.

ఈ సమయంలోనే సుభాష్‌బోస్ కలిసి భారత జాతీయ సేన (ఐ.ఎన్.ఎ.) గొప్పదనం మన ప్రజల్లో బాగా వ్యాపించి పోయాయి. ఫలితంగా ఈ విచారణ కి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా నిరసనలు మొదలయ్యాయి. సమావేశాలు, ఊరేగింపులు, కోపం నిండిన ఆందోళనలు, ఉపన్యాసాలు ప్రతిచోటా ఐ.ఎన్.ఎ. ఖైదీల్ని తక్షణమే విడుదల చేయాలని కోరుతూ సాగాయి.

అయితే కలకత్తాలోని పరిణామాలు ఇతర ప్రాంతాలన్నింటిని మించిపోయి సాయుధ ఉద్యమకేంద్రంగా మారాయి. 1945 నవంబరు 21 న ఫార్వర్డ్‌బ్లాకు జెండాలు అందుకొని విద్యార్థులు డల్హౌసీ స్క్వేర్ వద్దకి నడక సాగించారు. వీరిని మద్దతుగా కమ్యూనిస్టు విద్యార్థి సంఘం వారు, లీగ్ విద్యార్థులు కలిశారు. సామ్రాజ్యవాద వ్యతిరేకంగా ప్రజల ఐక్యతకి చిహ్నంగా జాతీయ, లీగ, ఎర్ర జెండాల్ని కలిపి కట్టారు. ప్రదర్శనల్ని అడ్డగించి పోలీసులు కాల్పులు జరపగా ఒక ముస్లిం ఒక హిందూ విద్యార్థులు మరణించారు. ఈ కాల్పులు మొత్తం కలకత్తా నగరాన్నంతా రగిలించాయి. ప్రజలు ట్రాఫిక్‌ని ఆపివేయడం, కార్లు-లారీలు తగలబెట్టడం, వీధుల్లో బారికేడ్లు పెట్టడం చేశారు. కార్మికులు సమ్మెలు చేశారు. కోపోద్రిక్త ప్రజలు పోలీసులతో నగరం లోని పలు ప్రాంతాల్లో పదే పదే ఘర్షణ పడ్డారు. కాల్పుల్ని ఎదుర్కొన్నారు. నవంబరు 24

నాటికి కలకత్తా తిరుగుబాటుకి వచ్చింది.

దేశవ్యాప్తంగా మరీ ముఖ్యంగా కలకత్తా లో జరిగిన ఘటనలు వృథా కాలేదు. 1945 డిసెంబరు లో కేవలం వాళ్ళు, స్వాతంత్ర్యానికి నిందించబడ్డ వారికి విముక్తినిస్తామని చెప్పారు. 1946 జనవరి లో మొదటి బ్యాచి వారి పై విధించిన శిక్షల్ని తొలగించారు.

పటేలు ప్రజలు స్వల్ప ఘర్షణలకి శక్తి ని వృథా చేస్తున్నారని నిందించారు. గాంధీజీ బెంగాలు గవర్నరు (కలకత్తా) తో స్నేహం గా మాట్లాడారు. కాంగ్రెసు వర్కింగ్ కమిటీ ప్రజలకి అహింస తిరుగుబాటు గుర్తు చేసింది. కాంగ్రెసు, లీగు నేతలు ప్రజా తిరుగుబాట్లు ని ఆపే యత్నం చేశారు. ఆస్తులయితేలో సంప్రదింపుల ద్వారానే నిర్ణయించుకోవాలనుకోవడమో, లేదా కడదాకా పోరాడటానికి బదులు రాజకీయ బేరసారాలు చేసుకుందామనుకోవడమో ఇందుకు కారణం అయి ఉంటుంది. ఐ.ఎన్.ఏ. విచారణ గాని తిరుగుబాటు వేళ విచారణలైనా గాని తిరుగుబాటు వ్యక్తుల్లో దాచ్యుంచి లాభం పొందేందుకు తప్ప తిరుగుబాటు ఎవరిని గురించి పట్టించుకునే దశలో నేతలు లేరు. కుంభాంబు వ్యక్తుల్లో స్వాతంత్ర్య పోరాటం లో తిరుగుతుంటామని ఐ.ఎన్.ఏ. వారిదే దేశ సైన్యం లోకి తీసుకుంటామని కాంగ్రెసు ప్రచారం చేసింది.

1945 చివరికల్లా ఐ.ఎన్.ఏ. ఆందోళన ఏమీ అంతం కాలేదు. అది 1946 ఫిబ్రవరి లో మళ్ళీ మొదలైంది, ఈసారి కలకత్తాకే కేంద్రం.

పి.ఎస్.ఎ. కి చెందిన రహస్య లేఖ కి పోలీస్ ల చేతుల

విధించడాని కి వ్యతిరేకం గా లేగ విద్యార్థులు నిరసనగా

లెక్చరర్ల సమ్మె కి పిలుపిచ్చారు. వాళ్ళతో పాటు వారి

స్టూడెంట్స్ ఫెడరేషన్ కూడా కలిసి చేరింది. ప్రజలు

ఐక్యంగా మత భేదాలు

లేకుండా కలిసిపోయారు నిరసనలో. విద్యార్థులతో

కార్మిక యువత కూడా కలిసిన తర్వాత ప్రదర్శనలు, నిరసనలు

తీవ్ర పోరాటాలు గా పరిణమించాయి. ఫిబ్రవరి 12 న

పెద్ద భారీ ర్యాలీ, సింధూరా సమ్మె నగరంలో నిర్వహించారు

చేశాయి. పర్యవసానం గా పాలిటెక్నిక్‌లలో, సైన్యం తో ఘర్షణలు;

రోడ్ల మీద బారికేడ్లు పెట్టడం, పలు వీధి పోరాటాలు సంభవిం

-చాయి. రెండు రోజుల రక్తపాతం తర్వాత అధికారులు ఉపసం

హరించుకున్నారు. చివరగా లొంగారు. అయితే చిహ్నాలు లేని గాయ ప్రాంతాల్లో

కూడా ఉద్రిక్తత కొనసాగుతూనే ఉంది.

ఈ పి.ఎస్.ఎ. ఉదంతం వల్ల బ్రిటిష్

ప్రభుత్వం చాలా భయపడింది. పి.ఎస్.ఎ. స్ఫూర్తి భారతీయ

సైన్యాన్ని చేరుతుందేమోనని వారు కలవరపడ్డారు. దేశవ్యాప్తంగా

ప్రజలు మత భేదాలు విడిచి మరి వారి గళం చేసిన గొంతులు

సామ్రాజ్యవాద ప్రభుత్వం పై వారి వ్యతిరేకత ని స్పష్టంగా

ప్రకటించాయి.

ఆర్. ఐ. ఎన్ తిరుగుబాటు :

రెండవ ప్రపంచ యుద్ధానంతరం సామ్రాజ్యవాదుల తో జరిగిన అతి ప్రత్యక్ష పోరాటాల్లో అతిముఖ్యమైంది రాయల్ ఇండియన్ నావి తిరుగుబాటు.

విదేశాల్లో పనిచేయడం వల్ల, బయటి ప్రపంచ పద్ధతులు తెలియడం వల్ల నౌకాదళం వారు వారి ఉన్నతాధికారుల జాత్యహంకార ప్రవర్తనను నిరసించారు. వారికి సిద్ధాంత ప్రకటనలు ఎంత వేరుగా ఉంటున్నా దేశంలో పెరుగుతున్న ఆందోళన పట్ల ముఖ్యంగా ఐ.ఎన్.ఎ. విచారణల పట్ల ఆందోళనలు నౌకాదళం వారికి (అవగాహన ఉంది) తెలుసు. పెరుగుతున్న వారి కోపం నిరసనగా మారింది.

1946 ఫిబ్రవరి 18 న బొంబాయి పోర్టులోని 'తల్వార్' నౌకాదళం వారు సరిగాలేని ఆహారం, హీనమైన జాత్యహంకార ప్రదర్శనలకు నిరసనగా నిరాహార దీక్ష చేశారు. మరుసటి రోజు చుట్టుపక్కల గల మరో 22 నౌకలు వారిని అనుసరించాయి. త్వరలోనే ఈ ఆందోళన తీరం మీద గల Castle కు ఫోర్ట్ బ్యారెక్స్ కు కూడా చేరింది. ఈ నిరసనకారులు జాతీయ, లీగ్, ఎర్ర జెండాలన్నింటినీ కలిపి ఎగరేశారు.

ఈ నౌకాదళ రేటింగులు 'నావల్ సెంట్రల్ స్ట్రైక్ కమిటీ' ని ఎన్నుకున్నాయి, దీని అధినేత ఎమ్. ఎస్. ఖాన్. వారు రూపొందించిన డిమాండ్లు

- మంచి ఆహారం

- ఆంగ్ల, భారతీయ నావికులకు సమాన వేతనాలు.
- ఐ.ఎన్.ఎ ఖైదీల్ని ఇతర రాజకీయ ఖైదీల్ని విడుదల చేయడం
- ఇండొనేషియా, ఇండో-చైనా, జావా ల నుంచి భారతీయ సేనను ఉపసంహరించడం
- భారతీయ నౌకాదళ ఉద్యోగుల పట్ల బాహ్యవాంతారం వీడి నాగరికంగా ప్రవర్తించడం.

సమ్మె చేస్తున్న నౌకాదళ ఉద్యోగులు ఆజ్ఞలకు లోబడి వారి నౌకలకు, బ్యారెక్సులకు తిరిగి [ఫిబ్రవరి 20న] వెళ్లారు, కాని వారిచుట్టూ సైనిక గార్డులు చుట్టుముట్టారు. నౌకల్లో ఉన్న వారిని బ్రిటిష్ బాంబర్లు నాశనం చేస్తామని బెదిరించారు. చుట్టుముట్టబడిన రేటింగులు బ్యారెక్సుల నుంచి బయటికి వచ్చేయత్నం లో పోరాటం మొదలైంది. అప్పటికే ఆంగ్లేయుల చే ఆక్రమించబడిన నౌకల్లోని నిరసనకారులు లొంగిపోవడం కన్నా తుపాకి యుద్ధమే నయమనుకున్నారు. 'హిందుస్థాన్' లోని తిరుగుబాటు దార్లు ముందు నిలువగా కరాచీ లో వీరత్వం ఉట్టిపడే పోరాటాలు కూడా సాగాయి. ఫిబ్రవరి 22 కల్లా తిరుగుబాటు దేశంలోని అన్ని నౌకా స్థావరాల కి పాకింది. 78 నౌకలు, 20 తీర స్థావరాలు, 20 వేల రేటింగులూ ఈ తిరుగుబాటు లో పాల్గొన్నారు.

1946 నాటి భావావేశ పరిస్థితుల్లో సహజంగానే తిరుగుబాటుదార్లు మునుపెన్నడూ లేనంతగా ప్రజల స్పందన పొందారు. కరాచీ లో హిందూ ముస్లిం

విద్యార్థులు, కార్మికులు రేటింగులకు మద్దతు గా ప్రదర్శనలు జరిపారు. సైన్యం, పోలీసుల తో పలుమార్లు ఘర్షణ పడ్డారు. ఈ బొంబాయి లో ప్రజల సామ్రాజ్యవ్యతిరేక భావం సముద్రతరంగం లా ఎగసింది. ప్రజలు వారికి ఆహారం అందిస్తుండగా ప్రాణాలు తమ దుకాణాల్లోంచి బయటకు తెచ్చి ఇస్తున్నారు. కమ్యూనిస్టులు కాంగ్రెసు సోషలిస్టుల మద్దతు తో ఫిబ్రవరి 22 న సార్వత్రిక సమ్మె కి పిలుపు ఇచ్చారు. కాంగ్రెసు, లీగు ల వ్యతిరేకత కాదని 3 లక్షల మంది కార్మికులు ఫ్యాక్టరీల్లోంచి బయటికి వచ్చి సమ్మె చేశారారోజు. తర్వాత పోరు ముదిరి గా కలకత్తా లో జరిగింది, ఇక్కడ బాధలు, రక్తపాతం మరింత తీవ్రంగా సాగాయి. ఈ రెండు రోజుల్లోనే 250 వందల మంది చనిపోగా వేలమంది గాయాల బారిన పడ్డారు.

బొంబాయి లో ఏమైనా తిరుగుబాటు దారు వెంటనే సాగలేక పోయింది. బ్రిటిష్ రాజ్ యొక్క ఘనమైన ఆయుధ బలగం తమలో పెట్టబడింది. వల్లభాయి పటేలు, జిన్నా లు రేటింగులు లొంగిపోవాల్సింది గా కోరారు, ఫిబ్రవరి 23 న. కాంగ్రెసు, లీగు లు రేటింగులు బలి కాకుండా కాపాడతామని హామీ ఇచ్చారు, కాని తర్వాత వెంటనే మర్చిపోయారు. ఈ విధంగా నౌకాదళ తిరుగుబాటు ముగిసింది.

ఈ నౌకాదళ తిరుగుబాటు పై నాయకుల స్పందన భిన్నంగా ఉంది. కాంగ్రెసు సోషలిస్టు నాయకురాలైన అరుణా అసఫ్ అలీ, అచ్యుత పట్వర్ధన్ లు బొంబాయి సి.పి.ఐ. ఇచ్చిన సమ్మె పిలుపును సమర్థించారు.

కాని పటేలు ప్రజలు వారి సిద్ధాంతా వ్యవహారాలలో వచ్చేటి లాగానే నడుచుకోవాలని అన్నారు. సైన్యం లో క్రమశిక్షణ పాటింగా పెట్టుకొందని స్వతంత్ర భారతానికి కూడా సైన్యం అవసరమేనని పటేలు భావించారు. నెహ్రూ విపరీతమైన హింసాత్మక తిరుగుబాట్లని [illegible] వ్యక్తుల ఉండవని అభిప్రాయపడ్డారు. గాంధీజీ పటేలు కంటె గట్టిగానే విపులంగా వ్యతిరేకించారు. పైగా భారతదేశానికి ఈ సైనికుల తిరుగుబాటు చెడ్డ ఉదాహరణ అని అన్నారు. (a bad and unbecoming example for India).

అయితే నెహ్రూకి భయపడ్డ ఈ సైనికుల తిరుగుబాటు వల్ల సైన్యానికి ప్రజలకి మధ్య ఉన్న 'ఇనుప గోడ' బద్దలైంది. మొట్టమొదటి సారిగా సర్వీసుల్లో ఉన్న వారి రక్తం వీధుల్లో ఉన్నవారి రక్తం లోకి ఉమ్మడి కార్యం కోసం కలిసి ప్రవహించింది. అది మొత్తంగా బ్రిటిషు వారికి తెలిపి మన దేశంలో జరిగే ప్రజా తిరుగుబాట్లని సైన్యం లాంటి మనవారి చేత అణచి వేయించటం అసాధ్యమని అర్థమయ్యింది. సైన్యం లాంటి పోలీసులు కూడా, తమ సేవలో ఉన్నారనుకుంటున్న సైన్యం లోనూ దేశభక్తి భావాలు మొదలవడం వారిని తీవ్రంగా కలవరపెట్టింది.

పి.ఎస్.ఎ , ఆర్.ఐ.ఎన్ ల రెండూ

తీవ్ర స్థాయిలో కాకపోయినా ఇలాంటివే మరికొన్ని ప్రత్యక్ష సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాలు సంభవించాయి, అందులో కొన్ని :

* ప్రభుత్వం వీర జవానులకు నేషనల్ సభ్యుల్లో శిక్ష విధించారని తెలుసుకున్న విద్యార్థి వ్యతిరేకిస్తూ జరిగిన ప్రదర్శనలు. 1946 ఫిబ్రవరి మధ్యలో హైదరాబాదులో 80,000 మంది ప్రదర్శనలు జరిపారు.

* 1946 ఏప్రిల్ లో జరిగిన విస్తృతమైన పోలీసుల సమ్మె. ఇది మలబారు, బీహారు, తూర్పు బెంగాలు లలో అంతేకాక చివరికి ఢిల్లీ లో కూడా వారంపాటు వారి ఉద్యమం లో సాగింది.

* 1946 జులై లో తపాలా ఉద్యోగులు అధికార్లని వ్యతిరేకించి నెలల కాలం పని నిల్పివేశారు కూడా. వారికి సానుభూతి గాను ఉద్యోగస్థుల పిలుపునందుకొని దేశవ్యాప్త ప్రజలు సంఘాల్నీ, సంఘటితమైన సాధారణ సమ్మె ని 1946 జులై 29 న చేశారు.

* 1946 జులై లో అఖిల భారత రైల్వే ఉద్యోగులు సమ్మె చేస్తామని ప్రకటించడం లో దేశమంతా ఉత్కంఠ నెలకొంది.

నావికుల సమ్మెలు, నిరసన ప్రదర్శనలు 1946 లో రాజు వారికి కృత్యాలయ్యాయి.

పరోక్ష పోరాటాలు

1940 ల్లోని పోరాట తరంగాలు ప్రభుత్వ అధికార్లనే గాక యూరోపియను, భారతీయ పెట్టుబడిదారులు, భూస్వాములు, ప్లాంటర్లను కుదిపేసినాయి. ఫలితంగా వీరు తమ ఆర్థిక తాహతులకు ఉమ్మడిగా పరిమితమయినా, అవి ఎక్కడలా తిరుగుబాటు ధోరణిని ప్రజల్లో ఆత్మ విశ్వాస భావనని కలిగించాయి. ఆ ప్రాంతాల్లో లౌకిక, సామూహిక చర్యల వాతావరణాన్ని సృష్టించాయి. సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా ప్రజా పోరాటాల కి అవకాశం పట్టణాల్లో ఉంటుందనిపిస్తే 1945-47 లలో గ్రామాల్లో పరిణామాలు మరింత వేగంగా లేస్తాయి. రైతులు ముఖ్యంగా వారిలో పేదవారు తమ శత్రువు దోపిడీదారుల వీరోచితంగా ఎదురొడ్డి నిల్చిన తీరు సామ్రాజ్యవాదులని బలహీనపరచిందనటం నిస్సందేహం. అట్టి పోరాటాల్లో ముఖ్యమైన కొన్ని:

వర్లీలు :

బొంబాయి లోని థానా జిల్లా లో వర్లీలనే ఆదివాసి రైతులు అధికంగా ఉండేవారు. వీరిలో చాలామంది పేదరికం లో (50 నుంచి 200% మేర) విపరీత వడ్డీ కి అప్పులు చేసి వాటిని తీర్చలేక వడ్డీ వ్యాపారులకి భూస్వాములకి తమ భూములు కోల్పోయారు. ఆ తర్వాత [illegible] తమ భూముల్లోనే tenants-at-will గానో భూస్వాముల వద్ద పనిచేయు కూలీలు గానో మారి

పోయారు. ఆ తర్వాత వేతనాలకు గడ్డిపోయటం లాంటి మాటలు
గా మారాయి ఇంకాయి. కష్టకాలం లో వారు 'శిస్తు'
(ధాన్యాన్ని అప్పుగా) తీసుకోవాల్సి వచ్చేది, దాన్ని తిరిగి
చెల్లించేక పోతే వెట్టి బిగార్ (ప్రతిఫలం లేని చాకిరి)
చేయాల్సి వచ్చేది. ఫలితంగా వాళ్లు జీవితాంతం బానిసలు
గా మారిపోవాల్సి వచ్చేది.

1945 లో మహారాష్ట్ర కిసాన్ సభ కింద,
గోదావరి పరులేకర్ వంటి వారి నాయకత్వం లో వెట్టి బిగార్
నిరాకరించారు. వేతనాల్లో పెంపు కోరారు. భూస్వాములు
తమ బలగం తో వర్లీల్ని అణచ చూశారు. కాని
ఈ బాధలు వర్లీల్ని మరింత ప్రేరేపించాయి. ఫలితం గా
భూస్వాములు వేతనాల్ని పెంచడానికి అంగీకరించారు. 1946 లో
అడవి పనులు, చెట్లు నరకడం, దుంగల్ని మోయడానికి వేతనాలు
పెంచాలని ఇన్ని నెలల పాటు అడవి పనుల్ని నిలిపి వేశారు.
స్థానిక ప్రభుత్వ [illegible] ఎదుర్కొని చివరికి మహారాష్ట్ర
టింబర్ మర్చంట్స్ అసోసియేషన్ వారు వేతనాల్ని పెంచేలా
అంగీకరింపజేశారు. ఈ వి

ఈ విజయం స్థానిక ప్రభుత్వానికి ఎంతగా కోపం
తెప్పించిందంటే అది వర్లీల నాయకుల్ని
(externing all their leaders)
చాలా మంది కార్యకర్తల్ని అరెస్టు చేసి వారిపై క్రిమినల్ కేసుల్ని
మోపింది. 1947 జనవరి లో పోలీసు కాల్పుల్లో మరో
ఐదుగురు రైతులు మరణించారు. ఆ తర్వాత అందరు వర్లీలు

ఆదివాసులు పారిపోయి మళ్లీ విజృంభించారు. అలక్ష్యంచేసినా మొత్తం మీద వర్లీల ఉద్యమం ఉపశమించింది.

బకాస్త రైతుల ఆందోళన :

బీహారు లో కొందరు జమీందార్లు తమ భూముల్ని tenants-at-will లకు వివిధ శిస్తు లో కౌలు కిచ్చేవారు, ఈ భూముల్ని బకాస్త అనేవారు. కొత్త కౌలుదారు వుంటే ఎక్కువ rent సలామి వస్తుందనీ; 1885 టెనాన్సీ చట్టం ప్రకారం 12 ఏళ్లు ఎడతెగక సాగు చేస్తే కౌల్దారు ఆక్యుపెన్సీ హక్కులు వస్తాయనీ జమీందార్లు తరచూ రైతుల్ని తొలగించేవారు. బకాస్త రైతులు తమ నిష్కాసనాలకు వ్యతిరేకంగా 1937–39 లలో తీవ్ర పోరాటం చేశారు. అలాంటి విరమణ తర్వాత 1946 లో వీరి పోరాటం మళ్లీ రగులుకుంది, కాంగ్రెస్ జమీందారీని రద్దు చేస్తానని చెప్పి ఎన్నికల్లో పోటీ చేసింది. తమ జమీందారీలు పోతాయన్న భయం తో జమీందార్లు తమ బకాస్త భూముల్ని జిరత్ భూములు గా (ఇవి జమీందార్లు తామే స్వయంగా వ్యవసాయ కూలీల చేత సాగు చేయిస్తారు) మార్చేయాలని పెద్ద ఎత్తున బకాస్త రైతుల్ని తొలగించడం చేశారు.

సహజంగానే బకాస్త రైతులు తిరుగుబాటు చేశారు. 1946 వేసవి కల్లా తిరుగుబాటు పూర్తిగా

గయ, షహాబాద్ జిల్లాల్లో వ్యాపించింది. జమీందార్ల బకాస్త్ కౌలుదార్ల ను బలంగా తొలగించే యత్నాలను వారు కిసాన్ సభ నాయకత్వం లో సత్యాగ్రహం చేశారు. తర్వాత తీవ్ర హింసాత్మక ఘర్షణలు జరిగాయి. ఉద్యమం మరిన్ని జిల్లాల కు వ్యాపించింది. అదే సమయంలో పంట కోతలు జరుగుతున్న సమయం లో ఉద్యమం ఉధృతమైంది. స్త్రీలు, పిల్లలు కూడా జమీందార్ల బలాన్ని ఎదుర్కొని పోరాటం చేశారు. బీహారు బకాస్త్ వివాదాల సెటిల్మెంటు చట్టం, 1947 మరియు ప్రభుత్వ నిర్బంధ చర్యలు ఉద్యమాన్ని బలంగా ప్రభావితం చేయలేకపోయాయి. చివరికి కాంగ్రెసు ప్రభుత్వం 1948 లో జమీందారీ రద్దు చట్టం చేయడం తో ఉద్యమం ముగిసింది.

ట్రావెన్కూరు ఆందోళన :

మహారాష్ట్ర, బీహారు ల మాదిరిగా కాక ట్రావెన్కూరు ఆందోళన పూర్తిగా గ్రామ వ్యవసాయ కేవలం వ్యవసాయ సంబంధమైనది కాదు. ఏమైనా ఆర్థిక దోపిడి, భూస్వామ్య కర్నల్ల సాంఘిక ఆచారాల వంటివి 1946 ట్రావెన్కూరు సంఘటనల కు బాగా లోతైనవి. ఈ ఘటనలు కమ్యూనిస్టుల నాయకత్వం లో ట్రేడ్ యూనియన్ మరియు వ్యవసాయ ఉద్యమం బలంగా వృద్ధి చెందిన షేర్తలాయి - అలెప్పి ప్రాంతం లో జరిగాయి. ఉద్యమం గ్రామాలు, చిన్న పట్టణాల్లో వ్యాపించి తన పరిధి లోకి పేద రైతులు, వ్యవసాయ కూలీలు, మత్స్యకారులు, కల్లుగీత కార్మికులు, కాయిర్ ఫ్యాక్టరీ కార్మికుల్ని తెచ్చింది.

రాణి శాస్త్రి కార్మికులు అప్పటికే వారి ట్రేడ్‌యూనియన్
ద్వారా కొన్ని ఆర్థిక విజయాలు పొందడమే గాక నియమాల్లో
వారి మాట కి విలువ ఉండేట్లు, వారి సొంత రీతిన పోరాటాలు
నడుపుకొనేందుకు అవకాశాలు దక్కించుకున్నారు.

రాజకీయం గా కూడా చైతన్యం గల వీరు
ట్రావెన్కూరు దివాను సి. పి. రామస్వామి అయ్యర్ తన
సంస్థాన ప్రజలపై రుద్దజూసి రూపొందించిన "అమెరికన్
మోడల్" రాజ్యాంగాన్ని వ్యతిరేకిస్తూ వీరు భారీ
ప్రచారం మొదలు పెట్టారు. ఈ సాధనం ద్వారా, నిజానికి
బ్రిటిషు వారు భారత్ ను వీడి వెళ్ళటమే తరుణం లో
దివాను, మహారాజు రహస్యం గా స్వతంత్ర ట్రావెన్కూరు
రాజ్యం కోసం పథకాలు పన్నసాగారు. దీని ద్వారా సార్వత్రిక
ఓటు హక్కు తో శాసనసభ ఏర్పరచబడుతుంది,
కాని మహారాజా నియమించే కార్యనిర్వాహకుడు
దివాన్ మీద దీనికి ఏమాత్రం నియంత్రణ ఉండదు.

ఈ ప్రణాళిక కి వ్యతిరేకం గా
కమ్యూనిస్టుల ఆందోళన ప్రచారం ప్రభుత్వాన్ని అప్రమత్తం
చేసింది. అలెప్పీ ప్రాంతం లో ప్రభుత్వం
నిరసనకారుల పై అణచివేత కి పాల్పడింది. పోలీసు
క్యాంపులు ఏర్పడ్డాయి. విచక్షణారహితం గా అరెస్టులు,
నిర్బంధాలు, హింసించడాలు మొదలయ్యాయి.
అణచివేత ఫలితం గా నిరసనకారులు

కార్మికులు క్రమంగా తమ వాలంటీర్ల దళాలు రక్షించే ప్రాంతాల్లో తలదాచుకోవాల్సి వచ్చింది. ప్రభుత్వ హింసకి ప్రతిచర్యగా 1946 అక్టోబరు 22 న అలెప్పీ-షెర్తలాయి ప్రాంతం లో వారు సాధారణ సమ్మెకి పిలుపు ఇచ్చారు. అలెప్పీ దగ్గర గల పున్నప్ర ప్రాంతం లో పోలీసు క్యాంపు పై దాడి చేశారు. ప్రభుత్వాధికారులు మార్షల్ లా విధించి సైన్యాన్ని షెర్తలాయి దగ్గర గల వయలార్ వద్ద గల కార్మికుల స్థావరం పై దాడి చేయమన్నారు. ఫలితంగా 800 మంది హతులయ్యారు. వీరి వీరమరణం రాజ్య స్వాతంత్ర్యం కోసం ప్రజల అభిప్రాయాన్ని కదిలించి వేసింది. స్థానికంగా ఫ్యూడల్ వ్యతిరేక రాజకీయశక్తుల్ని స్ఫూర్తిమంతం చేసింది.

ఆ నిరంకుశ సి.పి. రామస్వామి అయ్యర్ వంటి అంతిమంగా భారత్ లో విలీనం కాకపోతే విప్లవ ఉత్పాతం తప్పదని గ్రహించాడు. ఈ విధంగా చూస్తే పున్నప్ర వయలార్ తిరుగుబాటు ట్రావెన్కోర్ ని భారత్ లో విలీనం చేయడానికి తోడ్పడింది, తద్వారా బాల్కనీకరణ కు మార్గాన్ని మూసివేసింది.

తెభాగ ఉద్యమం :

యుద్ధానంతర వ్యవసాయ ఆందోళనల్లో ఒకటి లో తెభాగ ఉద్యమం చాలా విస్తృతమైంది. బెంగాలు లోని 19 జిల్లాల్లో దాదాపు 6 మిలియన్ల రైతుల లో ఈ ఉద్యమం సాగింది.

బెంగాలు లో ఉత్తర గా రైతుల లో ఉన్న దోపిడీ పద్ధతి కూడా పంటు పాలు విధానం. ఈ ప్రాంతాల్లో జమిందార్ల కి రైతుల కి మధ్య 'జోతెదారులు' అనే దోపిడీ వర్గం ఉంది. వీరు జమిందారుల కు బాడుగ ధన రూపం లో ఇచ్చి ఆ విధంగా పొందిన భూముల్ని రైతులకి 50 : 50 కింద పాలు కి ఇచ్చేవారు. వాస్తవం లో రైతు నజరానా, సలామి లాంటి రుసుము చెల్లించాలి కూడా చెల్లించవలసి వచ్చేది జోతెదారు సొంత భూమి లో బేగార్ కూడా చేయాల్సి ఉండేది. వారి పరిస్థితి నానాటికి కష్టం గా సాగింది.

1946 సెప్టెంబరు లో బెంగాలు రాష్ట్ర కిసాన్ సభ ఫ్లౌడ్ కమిషన్ తెభాగ ప్రతిపాదన — పంట లో $\frac{2}{3}$ వ వంతు రైతుల కి వచ్చేలా చేసిన సూచన ని ప్రజా పోరాటం ద్వారా అమలు పెట్టాలని పిలుపు ఇచ్చింది. కమ్యూనిస్టు కేడర్లు అనేక మంది విద్యార్థులతో సహా గ్రామాల కు వెళ్లి రైతుల్ని వేదా బర్గాదార్లని / భాగచాసి / అధియార్ అని వ్యవస్థీకరించడానికి కృషి చేశారు. 'తెభాగ చాయ్' నినాదం

మిన్న మొట్టమొదటగా భాగచాషీలు చేసిన పంటని జోతేదార్ల వద్ద దింపటం చేయడానికి బదులుగా $\frac{2}{3}$ వంతులు తమ వద్దే ఉంచుకున్నారు. జోతేదార్లు $\frac{1}{3}$ వ వంతు కంటే ఎక్కువ బలవంతంగా తీసుకెళితే రైతులు బలంతోనే తమ $\frac{2}{3}$ వ వంతులు తెచ్చుకున్నారు. సహజంగానే ఇది అసంఖ్యాక ఘర్షణలకు దారి తీసింది. చాలా ప్రాంతాలకి నిరాయుధ పోలీసులు రావడం అరెస్టులు, లాఠీచార్జీలు, కాల్పులు జరిగాయి. జల్పాయిగురి, దినాజ్‌పూర్, రంగపూర్ తదితర ప్రాంతాలుగా మొత్తం ఉత్తర బెంగాలు అంతా ఉద్యమానికి తీవ్రంగా ప్రభావితమైంది.

ఇదే సమయంలో మైమెన్‌సింగ్, హాజాంగ్ లో 1937–38 లో పంట కౌలు లో తగ్గింపు సంపాదించిన రైతులు ఈ ఉద్యమ కాలంలో దాన్ని ధనరూపంగా మార్చాలని (లేకపోతే ఎక్కువ ధరల ద్వారా లాభాలు పొందవచ్చని) పోరాటం చేశారు.

కలకత్తా, నౌఖాలీల్లో మతఘర్షణలు తీవ్రంగా పెచ్చరిల్లినా ముస్లిం రైతులు ఉద్యమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. రైతు మహిళలు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఏదేమైనా ప్రభుత్వ తీవ్ర అణచివేత, కాంగ్రెస్, లీగు పట్టించుకోక పోవడం, మొత్తం బెంగాలు లోని ప్రొఫెషనల్ తరగతుల వారు ఉద్యమాన్ని వ్యతిరేకించడం (వారిలో చాలా మందికి పెద్ద పెద్ద భూకమతాలున్నాయి మరి!) వంటివి ఉద్యమాన్ని నీరుగార్చాయి. గిరిజనులు మరింత తీవ్రంగా జరగాలని కోరుకున్నారు కాని మధ్యతరగతి

పేద రైతుల మద్దతు తగ్గిపోసాగింది.

కమ్యూనిస్టులు మార్చి 28 న సార్వత్రిక సమ్మె చేయాలని ఓటువేశారు కాని ఇంతలో హిందూ మహాసభ బెంగాలు విభజన ప్రచారం ఊపు అందుకుంది. కలకత్తాలో మార్చి 27 నుంచి ఘర్షణలు పునరుద్ధరించ బడడంలో (పట్టణ ప్రాంతంలో అప్పటి నుంచి భారతి చరిత్రలో అవమానం వచ్చింది.) దాని ప్రభావం ఇతర ప్రాంతాలకి వ్యాపించడంలో ఉద్యమం చివరికి నిలిచిపోవాల్సి వచ్చింది

తెలంగాణా పోరాటం:

తెలంగాణా లో 1946 జూలై నుంచి 1951 అక్టోబరు మధ్య అతి పెద్ద రైతుల గెరిల్లా యుద్ధం జరిగింది. దాని తారాస్థాయిలో కనీసం 3000 గ్రామాల్లో 16,000 చ. మైళ్ల లో 3 మిలియన్ల ప్రజలలో జరిగింది. ఆధునిక భారతదేశ చరిత్రలో రైతుల అతిపెద్ద తిరుగుబాటు పోరాటం ఇదేనని పలువురి అభిప్రాయం.

హైదరాబాదు లో అసఫ్ జాహీ నిజాంల పాలన లో భూస్వామ్య మత-భాషా ఆధిపత్యం కొనసాగుతుండేది. పాలితులైన హిందూ తెలుగు ప్రజలకి రాజకీయ, పౌర స్వేచ్ఛలు దాదాపు గా లేవు. అధికారులు జాగీర్దార్లు, జమీందార్లు, దేశ్ ముఖ్ లు, పటేల-

పట్వారీల ద్వారా తీవ్రమైన ఘోరాల దోపిడి కొనసాగేది. 47

జాగీరుదార్లు కందిపప్పులు, గిరిజన క్షేత్రాలు, రూపా-బావుల నుంచి ధాన్య రూపంలో వసూళ్లు చేయడం, వెట్టిచాకిరి చేయించుకోవడం చేసేవారు. వారు భూములు లాక్కోవడ ద్వారా రైతుల్ని బాగా దగాచేశారు. అందువల్ల తెభాగ, ట్రావెన్కూరుల మాదిరిగా గాక కమ్యూనిస్టులు నడిపిన ఉద్యమం 1948 సెప్టెంబరు దాకా సాగింది, అంటే భారత సైన్యం వచ్చేంత వరకూ.

ఈ ఉద్యమాలకి, నిజాం లేదా రజాకార్లకి వ్యతిరేకంగా జరిగిన పోరాటాలకి ఒక కాలిడదు విడుకి పోరాటంలో విస్తృతమైన తేడాలు ఉన్నాయి. అయితే గాఢమైన సంస్థల కార్యకలాపాల సమాజ పట్టణ ముస్లిం ప్రభావం ఈ ఉద్యమాన్ని వ్యతిరేకించడం ఉద్యమాలకి పెద్ద పరిమితి.

హైదరాబాదు రాజ్యం లో ఆయుధాల చట్టం అమలు చాలా వదులుగా ఉండడం తో ఆయుధాలు చాలా సామాన్యంగా వాడబడేవి. 1948 సెప్టెంబరు దాకా ఆయుధాల దిగుమతికి నిషేధాలు ఉన్నప్పటికీ సమకూర్చేవారు - ఎందుకంటే కాంగ్రెసు తో సహా ప్రతి ఒక్కరూ రజాకార్లని వ్యతిరేకించి నిజాం స్వాతంత్ర్య రాజ్య ప్రయత్నాల్ని ఆపాలని కోరుకున్నారు.

కమ్యూనిస్టులు, యుద్ధ కాలం లో తెలంగాణా గ్రామాల్లో బలమైన స్థావరం ఏర్పరచుకున్నారు. నల్గొండ లోని జనగామ తాలూకా లో పేద యువతి భూమి కోసం పోరాడుతున్న దొడ్డి కొమరయ్య ని విసునూర్ దేశముఖ్ మనుషులు హత్య చేయడం తో 1946 జులై 4 న ఉద్యమం మొదలయ్యింది. నల్గొండ నుంచి ఉద్యమం వరంగల్, ఖమ్మం జిల్లాల కు వ్యాపించింది.

రైతులు గ్రామ సంఘాలు గా ఏర్పడి లాఠీలు, కారం లతో పోరాడారు. [illegible] 8 జులై 1947 తెలంగాణా నుంచి సరైన గెరిల్లా పోరాటం మొదలైంది. కమ్యూనిస్టులు స్టేట్ కాంగ్రెస్ నాయకుల నిజాం వ్యతిరేక పోరాటాన్ని [illegible] గా వాడుకున్నారు. రైతాంగ సాయుధ పోరాటాలు రాజకీయాలకి ఇచ్చిన పిలుపు ను రైతన్న, కూలి [illegible] ఉద్యమం చేయడానికి ఉపయోగించారు.

గెరిల్లాల నియంత్రణ లో గల గ్రామాల్లో వెట్టి మాయమైంది. వ్యవసాయ కూలీలు పెరిగారు. భూస్వాముల [illegible] భూమిని రైతులకి [illegible] చేశారు. నీటిపారుదల మెరుగు & ఋణాలు, కలరా తో పోరాటం, గ్రామ వివాదాల్ని సమన్వయం తో పరిష్కరించడం, స్త్రీల స్థాయి లో మార్పు ప్రగతి, [illegible] -

మొదట నమ్మకాల్లో కొంత తగ్గుదల, విప్లవ ప్రాధాన్యత విపరీతంగా కోల్పోవడం ఈ గ్రామాల్లో సాక్షాత్కరించాయి.

1948 సెప్టెంబరు తర్వాత ఒక విధంగా కమ్యూనిస్టుల ఉరగాలు ఆపడానికే పోలీసు చర్య చేపట్టారని చెప్పవచ్చు. రజాకార్లని పారద్రోలడం లో గెరిల్లాలకు మరియు ఆయుధాలు దొరికినా వారిప్పుడు మరింత ప్రమాదకరంగా గల శత్రువు భారత యూనియన్ని ఎదుర్కోవాల్సి ఉండింది. అయితే నిజాం వ్యతిరేక పోరాటానికన్నా సహాయంగానే సాయుధ స్వేచ్ఛ భారత ప్రభుత్వ వ్యతిరేక పోరాటానికి మద్దతు లభించలేదు. తీవ్రమైన నిర్దాక్షిణ్యమైన సైనిక చర్యల వల్ల కమ్యూనిస్టులు తమ పాత స్థావరాలు వదిలి నల్లమల అడవుల్లోకి వెళ్లారు. 1950-1 ల నాటికి గెరిల్లా చర్యలు వ్యక్తిగత గూండాలుగా హత్యలుగా దిగజారాయి.

తెలంగాణా పోరాటం యొక్క ప్రత్యక్ష పరోక్ష విజయాలు గణించదగినవే.

- భారతదేశ అతిపెద్ద స్వదేశీ సంస్థానం లో నిరంకుశ ఫ్యూడల్ పాలనని అంతం చేసింది.
- హైదరాబాదు రాష్ట్రాన్ని నాశనం చేయడం తర్వాత అతి కొద్ది కాలం లోనే తొలి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఆంధ్ర రాష్ట్రం అవతరించడానికి దోహదం చేసింది.
- రైతులు కొన్ని మంచి వరాలు పొందారు. అవి
  - వెట్టి [illegible] అమలు పెట్టబడలేదు.

- అధిక పండిన భూములన్నీ కోల్పోలేదు
- కాంగ్రెస ప్రభుత్వం 1949 లో కొంత సీలింగ్ లో జాగీర్దారీ రద్దు చేసింది.
- వినోబా బావే భూదాన్ ఉద్యమం నిజాం నల్గొండ లో మొదలైంది.

1950 ల నుండి తెలంగాణలో భూముల ధర మెరుగ్గా ఉన్న ఆంధ్ర రైతులు రాజకీయంగా కమ్యూనిస్టులుగా మార్చు నుండి [illegible], కాని ఈ సరహద్దు ఆదివాసి రైతుల తిరుగుబాటు ఉద్యమాలకు సాధారణంగా ఉండేది.

See Telangana in BT also

Set no. ____

page no. ____

Planning and Industrialisation

సామ్రాజ్యవాద పాలకుల చేతిలో

అస్తవ్యస్తమైన భారత ఆర్థిక వ్యవస్థ ను ఎలా ప్రగతి బాట పట్టించాలన్న దానిపై స్వాతంత్ర్యానంతరం అటు అభ్యుదయ జాతీయవాదుల్లోనూ ఇటు భారతీయ పారిశ్రామికవేత్తల్లోనూ అద్భుతమైన ఏకాభిప్రాయం నెలకొంది. సామ్రాజ్యవాదం సృష్టించిన గాయాల్ని మాన్పడం లోనూ భారతీయ ఆర్థికరంగాన్ని & దాని నూతన అభివృద్ధి పథాన్ని నిర్దేశించుకోవడం లో సహాయపడడం లోనూ ప్రణాళికాబద్ధమైన ఆర్థికాభివృద్ధి తోడ్పడగలదని అందరూ అంగీకరించారు.

నేపథ్యం

సామ్రాజ్యవాద పాలన లో ఆర్థిక వ్యవస్థ లో మూడు దశలు కనిపిస్తాయి.

1) EIC వర్తక సంస్థగా భారతీయ ఉత్పత్తుల్ని తయారీ వస్తువులతో సహా యూరోపియన్ మార్కెట్ లో అమ్మిన దశ. ఈ వర్తకం బ్రిటిష్ ఉత్పత్తిదారుల్ని కంటే వర్తకుల కే అధిక లాభాల్ని ఇచ్చింది. ఇట్టి దశ 17 వ శతాబ్దం తొలినాళ్ళ నుంచి 19 వ శతాబ్దం తొలినాళ్ళ దాకా సాగింది.

2) 19 వ శతాబ్దం లో ఎక్కువ భాగం ఈ దశదే. భారతీయ తయారీ వస్తువుల్ని చౌకైన బ్రిటిష్

వస్తువులు స్థానభ్రంశం చెందినాయి. దాంతో భారతీయ హస్తకళలు, చేతివృత్తులు బాగా దెబ్బ తిన్నాయి. ఈ దశలో పారిశ్రామిక రంగంలో పనిచేసేవారు లక్ష్య వ్యవసాయరంగం మీద ఆధారపడేవారు విపరీతంగా పెరిగారు, బలహీనపడ్డారు. ఈ దశను డీ ఇండస్ట్రియలైజేషన్ దశగా పిలుస్తారు. ఈ దశలోనే భారత్ బ్రిటిష్ పెట్టుబడులకు, బ్రిటిష్ పారిశ్రామిక శక్తికి ఆధారంగా ఉపయోగపడింది. ప్రపంచవ్యాప్తంగా అగ్ర పెట్టుబడికి భారతీయులు బ్రిటిష్ పారిశ్రామిక శక్తి గ్రహించారు

3) 20 వ శతాబ్దం తొలినాళ్లలో సామ్రాజ్యవాదుల ఆర్థిక విధానంలో మార్పులు చోటుచేసుకున్నాయి. ఈ మార్పులకు భారతజాతీయోద్యమం వంటి రాజకీయ కారణాలతో పాటు రష్యా విప్లవం; USA, జపాన్ లు పారిశ్రామిక శక్తులుగా ఎదగడం వంటి బాహ్య కారణాలు ఉన్నాయి. ఈ శక్తులు బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని బలహీనపరిచాయి. ఈ మూడవ దశలో రాయితీలు కల్పించడం ఇవ్వడం స్వాతంత్ర్యం వచ్చేదాకా జరుగుతుంది. వీటన్నింటిలో స్టీలు, పంచదార, టెక్స్టైల్స్, సిమెంటు పేపరు వంటి భారత పరిశ్రమలకు 'టారిఫ్ రక్షణ' కల్పించడం ప్రారంభమైంది.

మొదటి ప్రపంచయుద్ధం వరకూ చాలా వరకు తయారీ రంగం జౌళి, పొగాకు, టీ, కాఫీ, రబ్బరు, నీలిమందు వంటి కేవలం ఎగుమతికే ఉద్దేశించిన ఉత్పత్తుల చుట్టూ తిరిగింది. 1920 ల 1930 లలో ఇచ్చిన రక్షణ కారణంగా ఆ తర్వాత కాలంలో టెక్స్టైల్స్, పంచదార,

పేపరు, సిమెంటు, రంగవేసిన వస్త్రాలు వంటి దిగుమతుల్ని స్థానభ్రంశం చెందించే వస్తూత్పత్తి పెరిగింది.

మొత్తం మీద స్వాతంత్ర్యానికి ముందు భారత ఆర్థిక వ్యవస్థ దాదాపుగా స్తబ్దత లోనే ఉందని చెప్పవచ్చు. 20 వ శతాబ్దం తొలిసగం లో తలసరి ఉత్పత్తి సంవత్సరానికి ½ %. లేదా అంతకంటే తక్కువ పెరుగుదల మాత్రమే జరిగి ఉంది. స్వాతంత్ర్యానికి ముందు పారిశ్రామిక అభివృద్ధి మరో స్వభావం గా ఆధునిక పరిశ్రమలు అన్నీ ప్రధానం గా విదేశీయుల చేతనే నియంత్రించబడడం. కేవలం రెండు ప్రపంచ యుద్ధాల మధ్య కాలం లోనే భారతీయ వ్యాపారులు ఈ రంగం లో గణనీయంగా ప్రవేశించగలిగారు.

అయితే రెండవ దశలో చాలావరకు యజమాని ఉద్దేశిత తయారీ రంగం యూరోపియన్, ఆంగ్ల వ్యాపార వర్గాల నియంత్రణ లోనే ఉండేదన్నమాట. కేవలం మూడవ దశ లోనే భారతీయ ఎంటర్‌ప్రెన్యూర్లు వ్యాపారవర్గాలు ఎదగగలిగాయి..

స్వాతంత్ర్యానికి ముందు కనీసం యుద్ధాల మధ్య కాలానికి ముందు ప్రభుత్వం మనవారి పరిశ్రమల రక్షణ కు ఎలాంటి చర్యలూ తీసుకోలేదు. (బ్రిటిష్ ప్రభుత్వం అనుసరించిన విధానాలు మనవారి పరిశ్రమల్ని ఏమాత్రం ప్రోత్సహించలేదు.

స్వాతంత్ర్యానంతరం పారిశ్రామికీకరణ

ప్రణాళికలు & నేపథ్యం

- శాస్త్ర సాంకేతికాభివృద్ధి చాలా తక్కువస్థాయిలో ఉండడం
- చెక్కెర బెల్లు, పంచదార వంటి వినియోగ వస్తువుల పరిశ్రమలకే అధిక వాటా, ప్రాథమిక మస్తూత్పత్తులు దాదాపుగా లేక పోవడం
- తయారీ రంగంలో విదేశీ పెట్టుబడి ఆధిక్యత
- రవాణా, శక్తి, పారిశ్రామిక పెట్టుబడి ఫైనాన్సు సాంకేతిక మానవ వనరుల శిక్షణ వంటి మౌలిక సదుపాయాల వృద్ధి చాలినంత లేకపోవడం
- ప్రైవేటు రంగ పరిశ్రమలకు తగినంత పరిమాణంలో మన దేశీయ మార్కెట్లు ఎదగక పోవడం.

వీటన్నింటిని అధిగమించాల్సిన సమస్యలుగా గుర్తించారు. మన నాయకులు, ప్రణాళికవేత్తలు వేగంగా పారిశ్రామికీకరణ జరగాలంటే కింది వాటిని అవసరాలుగా గుర్తించారు.

- మౌలిక సదుపాయాల కల్పన
- పెట్టుబడి పెట్టదగ్గ వనరులు ఎంటర్‌ప్రెన్యూర్‌ల చేతుల్లోకి మరలించడం

- తయారీ వస్తువుల & సేవల దిగుమతుల పెంపొందించడం.

అయితే వీటిలో ప్రతి రంగం పై ప్రభుత్వం శ్రద్ధ చూపిస్తేనే గాని ఆశయం నెరవేరదు. ఈ సందర్భంలోనే పారిశ్రామికీకరణ కు ప్రణాళికలు ఆవశ్యకమని తేలింది.

ప్రణాళికల పాత్ర పై తొలి అభిప్రాయాలు:

భా. జా. కాం. ఏర్పాటు చేసిన జాతీయ ప్రణాళికా కమిటీ చైర్మన్ జవహర్‌లాల్ నెహ్రూ గా 1938 లో ఏర్పడింది. కాంగ్రెస్ లో పెరుగుతున్న లెఫ్ట్ వింగ్ వర్గం వారు సోవియట్ యూనియన్ లో ప్రణాళికాబద్ధ పారిశ్రామికీకరణ అనుభవాల్యాలు స్ఫూర్తి పొందారు. ఈ వర్గం వారు స్వతంత్ర భారతలో నియంత్రిత, ప్రభుత్వ-ప్రాయోజిత పారిశ్రామికీకరణ ఉండాలని కోరుకున్నారు.

జాతీయవాదులైన 1944 లో ప్రముఖ వ్యాపారవేత్తలు రూపొందించిన 'బాంబే ప్రణాళిక' లో కూడా ఇవే భావాలు వెల్లడయ్యాయి.

అంటే పారిశ్రామికీకరణ కు ప్రాతిక సిద్ధాంతాలు గా

- పరిశ్రమలకు / పారిశ్రామికీకరణకు పరిమిత సదుపాయాలు కల్పించే మహత్తరమైన భారీ కార్యాన్ని వలసవాదులచే బలహీనమైన ప్రైవేటు ఎంటర్‌ప్రైజ్ చేయలేని స్థితి లో ఉండటం
- తయారీ వస్తువుల కు కావాల్సిన దేశీయ మార్కెట్ లేకపోవడం.

ప్రభుత్వం పెట్టుబడి కార్యక్రమాలు చేపట్టడం, వ్యవసాయ రంగాన్ని మార్పుచేయడం చేస్తేనే గాని ఆధునిక పరిశ్రమలు ఎదగవు.

* విశాలమైన భారత్ వంటి వెనుక బడిన దేశాల్లో పారిశ్రామికీకరణ వేగం గా పురోగమించడానికి ఎగుమతి ఆధారిత ఉత్పత్తి ఆధారం కాలేదు. అందులోనూ చాలా వరకు విదేశీ వర్తకం యూరోపియన్ల చేతుల్లోనే నియంత్రించ బడుతుంది కాబట్టి. అందువల్ల పారిశ్రామికీకరణ కు దేశీయ మార్కెట్ ను విస్తరించడమే మార్గం.

భారత రాజకీయ, ప్రణాళిక నాయకులు అందుకే పారిశ్రామిక ఉత్పత్తుల కన్నా ముందు జనం వ్యవసాయ ఆదాయాన్ని, ఉత్పత్తి ని పెంచాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. 'బాంబాయి ప్రణాళిక' దీన్ని ప్రత్యేకంగా గుర్తించింది. భూసంస్కరణల కు, వ్యవసాయం ముఖ్యంగా నీటిపారుదల లో ప్రభుత్వ పెట్టుబడుల కి, పరిశ్రమల సేవల్లో ప్రభుత్వ పెట్టుబడుల కి పెద్దపీట ఇచ్చింది. ఇది

దేశీయ డిమాండు ను పెంచడానికి ఒక మార్గం గా అభిప్రాయపడింది. ఈ సందర్భం లోనే ప్రభుత్వ జోక్యం, ప్రణాళికలు sustained పారిశ్రామికీకరణ కు అత్యావసరం గా భావించడం జరిగింది.

పరిశ్రమలకు ముడి సరుకు అందించడానికి, పనివారికి వేతన వస్తువులు రావడానికి, అధిక సంఖ్యాకులు వ్యవసాయరంగం లో ఉన్నారు కాబట్టి వారి ఆదాయం పెరిగి దేశీయ మార్కెట్టు విస్తరించడానికి ఈ విధంగా పారిశ్రామికీకరణ వృద్ధి కి వ్యవసాయ వృద్ధి చాలా అవసరం.

స్వాతంత్ర్యానంతరం విధాన చర్చలు:

ఈ నేపథ్యం లో 1948 లో స్వాతంత్ర భారత పార్లమెంటు మొదటి 'పారిశ్రామిక విధాన తీర్మానం' (ఐ.పి.ఆర్) చేసింది. చాలా విధాలుగా ఐ పి ఆర్ 1948 ముసాయిదా 1945 లోని పారిశ్రామిక విధాన స్టేట్ మెంటు కు మార్పులు చేసిన రూపం గా చెప్పవచ్చు. ఈ స్టేట్ మెంటు యుద్ధానంతర భారతదేశ పారిశ్రామిక నిర్మాణానికి ఆధారం గా చెప్పబడుతుంది, జాంబారియు

ప్రణాళికల లాంటి పలు అంశాల్ని అది పొందుపర్చుకుంది.

1935 చట్టం కింద పారిశ్రామిక అభివృద్ధి ప్రావిన్షియల్ రంగం. కానీ 1945 విధాన స్టేట్‌మెంట్ కింద ఇనుము-ఉక్కు, భారీ యంత్రాలు, ఎరువులు వంటి 20 పరిశ్రమల్ని కేంద్ర ప్రభుత్వ పరిధి లో చేర్చారు.

1948 ఐ పి ఆర్ ఈ 20 లో పాటు మరికొన్ని పరిశ్రమల్ని కేంద్ర పరిధిలో చేర్చింది. ఆర్థిక శక్తి కేంద్రీకరణాన్ని నిరోధించడం వంటి కొన్ని ధ్యేయాల్ని ఐపిఆర్ 1948 పారిశ్రామిక విధానానికి ఏర్పర్చింది. అంతేగాక 'పరిశ్రమల అభివృద్ధి లో ప్రభుత్వానికి ఉత్సాహకరమైన చైతన్యవంతమైన పాత్ర'ని అభిలషించింది.

ప్రభుత్వం అనుకుంటుంది ఉన్నచోట్ల దాని కార్యకలాపాల్ని విస్తరించడం ద్వారానూ, ఇతర రంగాల్లో కొత్త ఉత్పత్తి యూనిట్ల పై దృష్టి కేంద్రీకరించడం ద్వారానూ (ప్రస్తుతం పని చేస్తున్న యూనిట్ల నే పొందడానికి బదులు గా) జాతీయ సంపద ను పెంచుకోవాలని కాంక్షించింది.

అణుశక్తి, ఆయుధాలు వంటి కొన్ని పరిశ్రమల్ని కేవలం ప్రభుత్వ రంగానికే రిజర్వ్ చేసింది. రెండవ జాబితాలో జాతీయ ఆసక్తి దృష్ట్యా ప్రైవేటు రంగం కూడా పెట్టుబడులకి అనుమతించబడుతుంది, స్టీలు, బొగ్గు, విమానయాన వంటివి ఇందులో

ఉదాహరణలు. మిగిలిన పరిశ్రమలన్నీ

ప్రైవేటు ఎంటర్‌ప్రైజ్ కు తెరవబడ్డాయి.

ఐ పి ఆర్ 1948 ఇది కేవల్లో పరిశ్రమల

లోకీకరణ ఇది మార్గదర్శక సూత్రాలను అనుసరించి

జరగాలని సూచించింది. అలాగే సమాన పారిశ్రామిక

వృద్ధి ని దృష్టి లో ఉంచుకుని కుటీర, చిన్నతరహా

పరిశ్రమల ప్రాధాన్యతలనే ఇది గుర్తించింది.

1956 ఐ. పి. ఆర్

ప్రభుత్వ సాంఘిక - ఆర్థిక విధానాలకి

'సోషలిస్టిక్ పద్ధతి సమాజం' ఆదర్శం గా ఉండాలని

పార్లమెంటు ఆమోదించిన సమయం లో ఇది వెలువడింది.

అలాగే ఇదే సమయం లో రెండవ పంచవర్ష ప్రణాళిక

కూడా మొదలైంది, ఇది అభివృద్ధి వ్యూహం గా

పారిశ్రామిక వృద్ధి ని అందునా ముఖ్యంగా భారీ పరిశ్రమల వృద్ధి

ని ఆకాంక్షించింది.

భారతదేశం లో ప్రణాళికాబద్ధ పారిశ్రామికీకరణ

ను బొంబాయి ప్రణాళిక (1944), పారిశ్రామిక విధాన

స్టేట్‌మెంటు (1945) ఐ పి ఆర్ (1948, 1956) వంటి

అనేక విధాన రూపాల్లో పేపరు మీద ఉంచారు. అయితే

వీటి వాస్తవ కార్యాచరణ పరిశ్రమలు (అభివృద్ధి

మరియు నియంత్రణ) చట్టం, 1951 లేదా రెండవ పంచవర్ష ప్రణాళిక, 1956 లతో మొదలైంది.

పరిశ్రమల చట్టం, 1951 ప్రభుత్వం ఐపి ఆర్ 1948 ద్వారా సాధించాలనుకున్న లక్ష్యాల సాధనకు ఒక సాధనం. ప్రభుత్వం పొందిన లైసెన్సు సాధనం మద్ధతు, భారీ పరిశ్రమల ఏర్పాటుకు లైసెన్సులు మంజూరు చేసే అధికారం. ప్రభుత్వానికి ఉత్పత్తి, నిగమాలు, అమ్మకాల కోటాలు, ధరలు, పేటెంటులు, బిల్లులు నిర్ణయించేందుకు కూడా అధికారం ఏర్పడింది.

స్వాతంత్ర్యం వచ్చిన వెంటనే పారిశ్రామిక విధాన ధ్యేయం చేసే మొత్తం పారిశ్రామిక వృద్ధిలో ప్రభుత్వ రంగం కీలక పాత్ర పోషించాలి. ఇది నియంత్రించబడిన, రక్షించబడుతున్న (బాహ్య పోటీ నుంచి) ప్రైవేటు రంగంతో కలిసి పని చేయాలి. ఆ దేశమయంలో విదేశీ పెట్టుబడులు కఠిన పర్యవేక్షణ లో ఉంటాయి. 1948 1956 ఐపిఆర్ లు అనేక ప్రాంతాల్లో విదేశీయ పెట్టుబడులు ఉండరాదన్నాయి. కాని క్రమంగా మాత్రం జాతీయ ఆసక్తుల పేర కొన్నింటిలో విదేశీ పెట్టుబడులు అనుమతించబడ్డాయి. ప్రభుత్వ మద్దతు, నియంత్రణలు ఉండే రక్షణ గొడుగు కింద పరిశ్రమలు నిగమ నిర్మాణం చెందించే పారిశ్రామికీకరణ ద్వారా స్వావలంబన సాధించాలని ప్రోత్సహించబడ్డాయి.

పారిశ్రామిక విధాన రెండు లక్ష్యాలు :

1) మిశ్రమ ఆర్థిక వ్యవస్థ ఏర్పాటు — ప్రభుత్వ, ప్రైవేటు రంగాల సహజీవనం

2) స్వావలంబన గల పారిశ్రామిక ఆర్థిక వ్యవస్థ వృద్ధి
(విదేశీ పెట్టుబడి, సాంకేతికత, ఇన్‌పుట్ల కోసం
అత్యవసర లేదా ముఖ్యమైన ఆర్థిక పెట్టుబడుల్లో కూడా
వీటి మీద ఆధార పడక పోవడం)

<u>పారిశ్రామిక</u> <u>అభివృద్ధి</u> <u>&</u> <u>ఎదుగుదల</u> <u>&</u> <u>ప్రేరణ</u> :

విశాల భారత్ లో ఇంకా వినియోగం లోకి రాని విస్తృత మార్కెట్లు ఉంది. కాబట్టి ఆర్థికవేత్తలు పారిశ్రామిక వృద్ధి & ప్రేరణ విస్తృతమైనటువంటి దేశీయ మార్కెట్, దిగుమతుల స్థానభ్రంశం చెందించే పరిశ్రమల ఎదుగుదల ల నుంచి రావాలని; బాహ్య మార్కెట్ల మీద ఆధారపడే ఎగుమతి ఆధారిత పరిశ్రమల ద్వారా కాదని అభిప్రాయపడ్డారు.

ప్రణాళికల ఆశయాలు & వాటి అమలు

కింది ప్రణాళికల ఇతర ఆశయాలు తర్వాత 1973, 1978 మరియు 1980 ల ఐ పి ఆర్ లలో కూడా చేర్చబడ్డాయి.

- పారిశ్రామిక ఉత్పత్తిని ఉత్పాదకతని ముఖ్యంగా కీలక రంగాల్లో పెంచడం
- సమతుల్య / సమానమైన ప్రాంతీయ అభివృద్ధి
- చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధి పెంచడం
- గుత్తాధిపత్యాలని నియంత్రించడం ద్వారా ఆర్థిక శక్తి కేంద్రీకరణని నివారించడం
- దేశీయ పరిశ్రమల్లో విదేశీ పెట్టుబడుల్ని పరిమితం చేయడం, నియంత్రించడం
- ఉద్యోగాలు పెంపొందించడం
- ధరల స్థిరీకరణని పెంచడం
- అత్యవసర ఇన్‌పుట్స్, వస్తువుల విషయం లో దిగుమతుల్ని నియంత్రించడం

* ప్రభుత్వం ఈ ఆశయాల సాధనకు నిర్దేశించిన విధానాల అమలు కోసం పరిశ్రమల చట్టం, 1951 ని ఆయుధంగా వాడింది. ప్రభుత్వం పరిశ్రమల స్థాపన కై లైసెన్సులు ఇచ్చే పద్ధతి ను ఏర్పాటు చేసుకుంది.

- పరిశ్రమల యాజమాన్యం, లొకేషను కేంద్రీకృతం కారాదని
- వినియోగదారుల, కార్మికుల ఆసక్తులు పరిరక్షింపబడాలని

ప్రాముఖ్యం ఈ చర్చ తెలుపుతుంది.

[illegible] ఇండస్ట్రియల్ లైసెన్సింగ్

పాలసీ ఎంక్వయిరీ కమిటీ (1969) ప్రభుత్వ నియంత్రణ వ్యవస్థలో ప్రాంతీయ అసమానతల తగ్గింపు [illegible] కొనసాగిందని, పెద్ద వ్యాపార వర్గం వంటి ప్రాంతాల్లో పరిశ్రమల అధికార్ల కొనసాగిందని చెప్పింది.

కొందరు ప్రముఖ విమర్శకులు నియంత్రణల్ని ప్రోత్సహించి నియంత్రణలు పెట్టడమే తప్పని నియంత్రణలు ఎత్తివేయాలని కోరుతారు. మరి కొందరు నియంత్రణలు పెట్టడంలో తప్పు లేదని కాని వాటిని సరిగా అమలు పెట్టక పోవడం తప్పు అని అంటారు.

రెండవ పంచవర్ష ప్రణాళిక

మొదటి పం.వ.ప్ర. పారిశ్రామికీకరణ పై పెద్ద పరిశ్రమల విషయం లేదు. అది ముఖ్యంగా వ్యవసాయం సింధూరం కృషి మీద ఆధారపడింది గాని వివిధ అవసరమైన పరిశ్రమల మీద కాదు.

రెండవ పం.వ.ప్ర. మాత్రం మంచి పారిశ్రామిక వృద్ధి వచ్చింది. గణాంకవేత్త పి.సి. మహలనోబిస్ దీర్ఘకాలిక పారిశ్రామిక ప్రణాళిక ఇచ్చారు. ఇది భారీ పరిశ్రమలకు ప్రాధాన్యత ఇచ్చింది. భారతదేశంలో లోహాలు, యంత్రాలు వంటి మూల వనరులు

విరివిగా ఉన్నాయి గాన మౌలిక పరిశ్రమలైన ఉక్కు, బొగ్గు, భారీ యంత్రాలు, పెట్రోలియం రసాయనాలు, సిమెంటు వంటి పరిశ్రమలపై దృష్టి కేంద్రీకరించాలి. తద్వారా వేగవంతమైన పారిశ్రామిక అభివృద్ధికి ఆధారం ఏర్పడుతుందని భావించారు. వినియోగవస్తు పరిశ్రమలు పారిశ్రామికీకరణను ముందుముందు నడపడం గాక ప్రైవేటుగా, మౌలిక వస్తు పరిశ్రమలు ఆ పని చేయాలి తలచారు. ఇలాంటి పారిశ్రామిక వృద్ధి ద్వారా ఉపాధి పెరుగుదల తర్వాత వినియోగ వస్తు పరిశ్రమలకు ప్రేరణ నిస్తుంది. ఆ సమయంలో కూడా పారిశ్రామికరణం లాగానే మధ్యస్థ ఇన్‌పుట్స్, యంత్రాలు సృష్టించే స్థాయిలో ఉంటుంది.

ఈ వ్యూహం ప్రకారం మౌలిక పరిశ్రమల్లో భారీ పెట్టుబడులు పెట్టాలి. ప్రైవేటు రంగం అలాంటి పెట్టుబడులు పెట్టే స్థితి లో లేదు. పైగా ఈ పెట్టుబడుల ఫలితాలు లాభాలు కూడా దీర్ఘకాలం తర్వాత మాత్రమే వస్తాయి కాబట్టి దానికి ఆసక్తి కూడా ఉండదు. ఇది ప్రభుత్వ బాధ్యత ప్రాధాన్యతను నొక్కి చెప్పింది. రష్యా, జర్మనీ, సోవియట్ యూనియన్ లాగా దేశం నిరంతరంగా భారత్ కూడా మౌలిక పరిశ్రమల్ని వృద్ధి చేసుకోగలిగింది.

ఈ విధంగా పెట్టిన పెట్టుబడుల, వీటి వల్ల కలిగిన ఉత్పాదకత (వాస్తవానికి ఉపాధి

ఉత్పత్తుల (అంటే తలసరి ఆదాయ గతి) మంచి వృద్ధిరేటు ని కనబరచగలిగాయి. పారిశ్రామిక ఉత్పత్తి పెరుగుదల రేటు మొదటి ప్రణాళికలో 5.7% ఉండగా రెండవ ప్రణాళికా కాలంలో 7.2% గా పెరిగింది. 3వ ప్రణాళికలో 9% కుదిరింది. క్యాపిటల్ గూడ్స్ పరిశ్రమలు మంచి పనితీరు చూపాయి. 1960 ల మధ్య వరకూ ఇదే భారత పారిశ్రామిక అభివృద్ధి కి ఆధారం.

పారిశ్రామిక నిర్మాణం, వృద్ధి లో మార్పులు - విధానం

భారత పారిశ్రామిక ఉత్పత్తి నిర్మాణం లో ప్రణాళికా కాలం, ప్రణాళికలు చెరగని ముద్ర వేశాయి. ఆధునిక పరిశ్రమలైన ఇంజనీరింగ్ వస్తువులు, యంత్రాల పరికరాలు, కెమికల్స్, ఎలక్ట్రికల్ మరియు ఎలక్ట్రానిక్ వస్తువులు వంటివి మొత్తం పారిశ్రామిక ఉత్పత్తుల్లో అధిక భాగం వహించాయి. మరోవైపు సంప్రదాయ పరిశ్రమలైన జౌళి, పంచదార, పత్తి నూలు వస్త్రాలు వాటి వాటా తగ్గింది. టెక్స్టైలు పరిశ్రమలో కూడా నూలు వస్త్రాలు, హ్యాండ్లూమ్ ల వాటా తగ్గి సింథటిక్ వస్త్రాల వాటా పెరిగింది.

కాని ప్రణాళికాబద్ధ పారిశ్రామికీకరణ లోని మొదటి 15 ఏళ్ల లో సాధించబడిన అద్భుత వృద్ధిరేటు ఆ తర్వాతి 15 ఏళ్ల లో కొనసాగించలేకపోయారు.

1965-76 లలో పారిశ్రామిక ఉత్పత్తి వార్షిక సంయోజిత వృద్ధిరేటు 4.1% కి పడిపోయింది.

దీని వెనుక గల కారణాల పై రెండు అభిప్రా-యాలున్నాయి.

1) విధాన లోపం తో వాదన: నియంత్రణలు, లైసెన్సులు వంటివి ప్రైవేటు పెట్టుబడుల్ని నిరుత్సాహపరిచాయి. ఈ నియంత్రణల్ని ఎత్తివేస్తే పెట్టుబడిరేటు తద్వారా ఉత్పత్తి వృద్ధిరేటు పెరుగుతాయని వీరు అంటారు.

ఇటీవలి ప్రభుత్వ సరళీకృత విధానాలు ఈ నియంత్రణల్ని తగ్గించేదిశగా సాగుతున్నాయి. అయితే ఈ విధాన విమర్శలు నియంత్రణల్ని ఎత్తివేయడం వృద్ధి నియంత్రణల అమలు లో లోపాల కి సమాధానం కాదని అంటారు. నియంత్రణల్ని ఎత్తివేస్తే ఆర్థిక శక్తి కేంద్రీకరణ పెరిగి సమాన ప్రాంతీయ అభివృద్ధి, ఉద్యోగిత పెంపుదల, అల్పతర పరిశ్రమల వృద్ధిని ప్రోత్సహించడం, విలాస వస్తూత్పత్తుల్ని తగ్గించడం వంటివి సాధ్యం కాదని వీరి అభిప్రాయం.

2) నిర్మాణ పరమైన లోపాలు కారణమనే వాదన: రెండుగా మళ్ళీ భిన్నాభిప్రాయాలున్నాయి. అవి

(a) జనాభా పెరుగుదల కి అనుగుణం గా వ్యవసాయ ఉత్పత్తి లో వృద్ధి లేకపోవడం పారిశ్రామిక వృద్ధి కి అవరోధం గా చూస్తారు. వినియోగ వస్తువుల కి డిమాండు మొత్తంగా తగ్గిపోవడం, పరిశ్రమల కి వ్యవసాయ ముడిసరుకులు తగ్గడం వలన.

(b) ద్రవ్యోల్బణం వృద్ధి పెరగక పోతే ధాన్యం ధర పెరుగుతుంది. ఫలితంగా ప్రజలు ఆహారం మీద ఎక్కువ వెచ్చిస్తారు దాంతో ఆహారేతర (పారిశ్రామిక వస్తువులు) వస్తువుల కి మార్కెట్ తగ్గుతుంది.

(c) ఆస్తులు, ఆదాయాల్లో పెరుగుతున్న అసమానతల కారణంగా కొనుగోలు శక్తి ఎక్కువ మంది ప్రజల్లో తగ్గిపోతుంది.

(d) ప్రభుత్వ పెట్టుబడులు, వ్యయంలో తగ్గుదల వల్ల పారిశ్రామిక వృద్ధి లో తగ్గుదల వచ్చిందని చెప్తారు.

పైవన్నీ డిమాండు కోణం నుంచి ఆలోచించి చెప్పినవి.

సప్లయి కోణం నుంచి కన్పించే ఒకే ఒక్క లోటు విదేశీ మారకం. భారతదేశం విదేశీ సాంకేతికతను ని దిగుమతి చేసుకోకుండా పూర్తిగా ఎదగలేదు. అందువల్ల విదేశీ మారక నిల్వలు కూడా లేవు. దీనికి ముఖ్య కారణం సరిపడా ఎగుమతులు లేకపోవడం. ప్రభుత్వం ఎగుమతుల్ని ప్రోత్సహించేలా దిగుమతుల్ని తగ్గించేలా విధానాలు ప్రవేశపెట్టింది.

పారిశ్రామిక విధానం లాంటి మరో ముఖ్యాంశం గుత్తాధిపత్యాన్ని నిరోధించడం, చిన్నతరహా పరిశ్రమల వృద్ధిని ప్రోత్సహించడం లాంటి ప్రభుత్వ పాత్ర.

గుత్తాధిపత్యం పెరగడానికి కారణాలు :

- దేశీయ మార్కెట్ పరిమాణం చిన్నది కావడాన అది అనేకమంది ఉత్పత్తిదారులకి ప్రోత్సాహకరం కాదు. దాంతో వివిధ ఉత్పత్తి రంగాల్లో అప్పటికే దాదాపుగా గుత్తాధిపత్యం చెలాయించగలిగారు.
- మేనేజింగ్ ఏజెన్సీ విధానం — ఆయా ప్రాంతీయ వర్గాలు ఒక ఫర్మ్ లో తమకు అధికసంఖ్యలో/మెజారిటీ షేర్లు లేకపోయినా ఆ ఫర్మ్ నిర్వహణ (management) మీద ప్రభావవంతమైన నియంత్రణ కలిగి ఉంటారు.

<u>గుత్తాధిపత్యం నియంత్రణకు చర్యలు :</u>

పరిశ్రమల చట్టం (1951) ఉద్దేశం వస్తూత్పత్తికి లైసెన్సు పొందాలని నిబంధన విధించింది, తద్వారా పరిశ్రమల లొకేషన్, యాజమాన్యం, సాంకేతికాల, ఉత్పత్తుల్ని నియంత్రించవచ్చని క్రమబద్ధీకరించవచ్చని ప్రభుత్వం తలచింది.

అయితే పారిశ్రామిక లైసెన్సు విధాన విచారణ కమిటీ, 1969 నివేదిక లో ఆచరణలో బిర్లాల వంటి ప్రాంతీయ పెద్దలు లైసెన్సు విధానాన్ని వారికి అనుకూలంగా వాడుకుని అనేక లైసెన్సులు
Cornered industrial licenses
అనేక పరిశ్రమలపై వారి గుత్తాధిపత్య నియంత్రణని పెంపొందించారు.

విదేశీ పెట్టుబడుల్ని నియంత్రించే మార్గాలు:

- భారతీయ కంపెనీల్లో విదేశీ కంపెనీలు ఎంత మేర ఈక్విటీని సొంతం చేసుకోవచ్చు దానిపై ఆంక్షలు విధించడం ద్వారా
- విదేశీ కంపెనీల సబ్సిడియరీల కార్యకలాపాల్ని నియంత్రించడం ద్వారా

ప్రభుత్వం విదేశీ వ్యాపార సంస్థలు, బహుళ జాతీయ కార్పొరేషన్ల మీద నియంత్రణ చేపట్టింది.

అయితే భారతీయ కంపెనీలు సాంకేతికత పొందడానికి & విదేశీ కొల్లాబరేషన్ & అంగీకరించడం లో విదేశీయులు పాల్గొనడానికి కూడా వారు అంగీకరించాల్సి వచ్చింది. ఇలా సాంకేతిక కొల్లాబరేషన్ ఒప్పందాల ద్వారా వచ్చిన తర్వాత చాలా విదేశీ సంస్థలు స్వాతంత్ర్యం తర్వాత ఇక్కడే ఉండిపోయాయి. ఫలితంగా ప్రభుత్వం భారతీయ వ్యాపార సంస్థల ప్రయోజనం చేకూర్చేలా మద్దతు ఇచ్చినా విదేశీ క్యాపిటల్ గణనీయంగానే ఉండింది.

ప్రభుత్వం ప్రణాళికలు, ప్రభుత్వ నియంత్రణ ప్రైవేటు పరిశ్రమల్లో లైసెన్సింగ్ నియంత్రణ & కూడా ఉపయోగపడతాయని భావించింది. అది గుత్తాధిపత్యాన్ని నిరోధించాలని, విదేశీ క్యాపిటల్ పాత్ర తగ్గించాలని తలచింది. కానీ ప్రభుత్వ కమిటీల నివేదికలో ఈ ధ్యేయం సాధించబడలేదని సూచిస్తున్నాయి. అయినప్పటికీ ప్రభుత్వం గుత్తాధిపత్యం కాని దేశీయ పెట్టుబడిదారీ సంస్థలని అంటే

వృద్ధి చెందసాగింది.

చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధి :

భారత పారిశ్రామిక విధానం లో చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధి ఒక ముఖ్యాంశం. ఇందుకోసం ప్రభుత్వం పలు చట్టాలు, నిబంధనలు ప్రవేశపెట్టి చిన్నతరహా పరిశ్రమలకి రక్షణ కల్పించింది. కొత్త ఎంటర్‌ప్రెన్యూర్లకు ప్రోత్సాహకాలు అందించింది. వీటి ఎదుగుదల కొన్ని నిర్దిష్ట ప్రాంతాలకే పరిమితమైనా అది అసత్యం కాదు.

పంజాబు, హర్యానా, కోస్తా ఆంధ్ర, పశ్చిమ మహారాష్ట్ర లలో హరిత విప్లవం చిన్నతరహా పరిశ్రమల్ని ప్రోత్సహించింది. అలాగే బొంబాయి, ఢిల్లీ, మద్రాసు లలో భారతీయ, NRI ల కొత్త చి.త.ప. లు కొత్త శాటిలైట్ టౌన్లు లో వెలుస్తున్నాయి. ఇవి చాలా మటుకు ప్రభుత్వం అందించిన ఆర్థిక, సాంకేతిక సదుపాయాల మద్దతు వల్ల వెలిసినవే — కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ.

పారిశ్రామిక విధానం లో వివాదాస్పదమైన ప్రాంతాల్లో ఇది ఒకటి, కొత్తమంది తయారీ రంగం లో ప్రవేశించలేకపోతున్నారు. ఇది చాలా వరకూ ప్రభుత్వ రిజర్వేషన్, మద్దతు వల్లే సాధ్యమవుతోంది. పెద్ద పరిశ్రమల ధాటికి ఎన్నో చి.త.ప. లు మూతపడడం మరువరానిది.

ఇటీవల చాలామంది NRI లు, మిగులు ఉత్పత్తి చేయగల రైతులు, కాంట్రాక్టర్లు, టెక్నోక్రాట్లు వంటి కొత్త ఎంటర్‌ప్రెన్యూర్లు ఎదుగుతున్నారు. వీరు తయారీ,

వినియోగ వస్తువుల బహిష్కరణ చేపడుతున్నారు. విదేశీ ఇల్లుపరిశ్రమ లను చేపడుతున్నారు. ఇది భారత పరిశ్రమల్లో కొత్త దశ ను సూచిస్తుంది. ఇటువంటి పారిశ్రామిక విధానాల్లో మార్పులు గమనిస్తే అప్పట్లో వినియోగ వస్తు రంగం వడివడిగా పారిశ్రామిక ఆర్థిక వృద్ధి ని కాంక్షిస్తున్నట్లు అర్థమవుతుంది.

— o —

దాదాబాయి నౌరోజీ కాలం నుంచే భారత ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వం కీలక పాత్ర పోషించాలని కోరుతున్నారు. లెజాఫెయిర్ & ప్రైవేటురంగానికి ప్రభుత్వ జోక్య భావన యుద్ధాల మధ్య కాలంలో ఎక్కువ ప్రాచుర్యం పొందింది. కైనీసియన్ ఆర్థిక ఆలోచనలు, అమెరికా న్యూడీల్ అనుభవం, సోవియట్ ప్రయోగం ఇందుకు కారణాలైనాయి.

" ఇండియా లాంటి వెనుకబడిన దేశానికి ఆర్థిక వ్యవస్థ అన్ని రంగాల్ని పరిగణించే ఒక సంపూర్ణ ఆర్థికాభివృద్ధి ప్రణాళిక రూపొందించబడి జాతీయ ప్రణాళికా కమిషన్ వంటి కేంద్రాధికార సంస్థ చేత సమన్వయం చేయబడాలి. అనగా గత నిర్మాణాన్ని బద్దలుచేసి ఉత్పత్తి ఎదుగుదల శక్తి ని సంపాదించడానికి ఇది చాలా అవసరం "

— N.R. సర్కార్ (1934)
ప్రెసిడెంట్ FICCI

ప్రణాళిక ప్రాధాన్యత గుర్తించి నెహ్రూ అధ్యక్షతన జాతీయ ప్రణాళికా కమిటీ ని 1938 లో జాతీయ కాంగ్రెస్ ఏర్పర్చింది. ఇది అనేక అధ్యయనాలు చేసి అభివృద్ధి కోసం ఒక సమగ్ర ప్రణాళిక ని రూపొందించింది. తర్వాతి ప్రణాళికల కి ఇది పునాదులు వేసింది.

ప్రభుత్వ ప్రణాళిక ఆలోచన లో పాత్ర

ప్రభుత్వ పాత్ర. ఆర్థిక, ద్రవ్య లావాదేవీల విధాన నిర్ణయాల్ని చేయడం, రాజ్య నియంత్రణ, వృద్ధి మీద పర్యవేక్షణాలతో పరిమితం కాకుండా ప్రభుత్వరంగం ద్వారా ఉత్పత్తి లో ప్రత్యక్షం గా పాలు పంచుకోవాలని తలచారు.

జాతీయవాదులూ పారిశ్రామికవేత్తలూ కూడా ప్రభుత్వం సామాజిక పథకాలు చేపట్టాలని అంగీకరించారు. ప్రణాళికాబద్ధ పారిశ్రామికీకరణ ని కోరుకున్నారు. అయితే వారు ప్రభుత్వరంగ వ్యాప్తి, పరిధి విషయాల్లో విభేదించారు. జాతీయవాదులు ప్రభుత్వరంగాన్ని సోషలిజం దిశ లో తొలిమెట్టు గా తలచారు, కాని పారిశ్రామికవేత్తలు దాన్ని స్వతంత్ర ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహించేదిగా సమాంతరంగా వృద్ధి ని కలిపి సాగించడాన్ని అవసరం లేకుండా చేస్తుందని తలచారు.

1947 ఎకనామిక్ ప్రోగ్రాం కమిటీ

AICC, నెహ్రూ అధ్యక్షతన ప్రభుత్వరంగం లో ప్రారంభించాల్సిన రంగాల్ని సూచిస్తూ ప్రస్తుతమున్న పరిశ్రమలు

ప్రైవేటు నుండి ప్రభుత్వ రంగానికి బదిలీ చేయు
ప్రక్రియ 5 ఏళ్ల తర్వాత మొదలౌతుందని ప్రకటించారు.
దాంతో పెట్టుబడిదారులు పెద్ద ఎత్తున నిరసన చేశారు.
1948 ఐ పి ఆర్ లో మాత్రం అప్పుడున్న వి
పరిశ్రమ జాతీయంకరణం లేదు 10 ఏళ్ల వరకు
అప్పటి పరిస్థితులను బట్టి నిర్ణయాలు ప్రకటించారు.

1954 – పార్లమెంటు – సోషలిస్టు పద్ధతి సమాజం
1955 – ఆవడి కాంగ్రెస్ –
1956 – ఐ పి ఆర్ మూడవ
రెం. పం. వ. ప్ర.

అయితే రెం. పం. వ. ప్ర. లో ప్రభుత్వరంగ విస్తరణ / పరిధి పెంచినా జాతీయీకరణ చేపట్టలేదు. పైగా మిశ్రమ ఆర్థిక వ్యవస్థ ప్రకటించారు. ప్రభుత్వ-ప్రైవేటు రంగాలు సమాంతరం మాత్రమే గాక ఒకటి పరస్పర పూరకాలు గానూ ఉండాలని అన్నారు. జాతీయ ప్రణాళిక లక్ష్యాలకు లోబడి ప్రైవేటురంగం (ఎంతగా ఎదగ గలిగితే అంతగా ఎదగడానికి ప్రోత్సహించాలి.) ఎంత వీలయితే అంత స్వేచ్ఛగా ఎదగడానికి ప్రోత్సహించాలి. 1950 మార్చి 15 న నెహ్రూ అధ్యక్షతన జాతీయ ప్రణాళికా కమిషను ఈ ఉద్దేశం తోనే ఏర్పడింది.

నెహ్రూ కాలంలో మూడు పం. వ. ప్ర. రూపొందించారు.

మొ. పం. వ. ప్ర. కాలంలో భారత జాతీయ ఆదాయం సగటున ఏటా 4% చొప్పున పెరిగింది. ఇది గత 50 ఏళ్ల వలస పాలన లో సాధించిన వృద్ధి రేటు కు దాదాపుగా నాలుగింతలు.

మొదటి మూడు ప్రణాళికల కాలంలో పరిశ్రమలు (వ్యవసాయం కన్నా) చాలా వేగం గా వృద్ధి చెందాయి. ఈ పారిశ్రామిక వృద్ధి ప్రధానం గా దిగుమతుల ప్రత్యామ్నాయం మీద ఆధారపడింది — లోగడ వినియోగ వస్తువులు రెండవ ప్రణాళిక కాలం నుంచి స్థాపిత వస్తువులు, మధ్యంతర వస్తువులు. రెండవ ప్రణాళిక లో పరిశ్రమల పై వ్యయం లో 70% లోహ, యంత్ర, రసాయన పరిశ్రమలకే వెచ్చించడం మూడవ ప్రణాళిక లో వీటికి 80% కేటాయించడం భారీ పరిశ్రమల కిచ్చిన ప్రాధాన్యతని తెల్పుతుంది. ఫలితం గా వినియోగ వస్తు పరిశ్రమల్లో 70% వృద్ధి, మధ్యంతర వస్తు ఉత్పత్తి లో నాలుగింతల వృద్ధి, స్థాపిత వస్తు ఉత్పత్తి లో పదింతల వృద్ధి చోటుచేసుకున్నాయి.

ప్రణాళికాబద్ధ పారిశ్రామికీకరణ వ్యూహ

1950 లో తన అవసరాల్లో యంత్ర పరికరాల్లో లో కూడా 89.8% దిగుమతుల ద్వారా తీర్చుకొనాల్సి వచ్చేది. కాని 1974 నాటికి భారత్ తన

ఎక్కువమొత్తం అవసరాల్లో తన పెట్టుబడి రేటు ను నిర్వహించబడాలి. 90% కంటే ఎక్కువే దేశీయం గా పొందగలిగింది. ఇది సామర్థ్య ప్రగతి కాదు.

రెం. పం. వ. ప్ర. ముఖ్య లక్ష్యం భారీ, క్యాపిటల్ వస్తు పరిశ్రమల్లో మహా వృద్ధి పర్చడం. ఇందుకు అది గొప్ప అవలంబన కు తగినం కావడం కారణం. దీర్ఘకాలంలో అవసరమైన క్యాపిటల్ వస్తు, యంత్రాల దిగుమతి కి వీలుగా మన ఎగుమతులు వేగంగా పెరగలేక పోవడమూ కారణమే. మొదట్లో కొంత విదేశీ సాయం, పెట్టుబడి అవసరమని గుర్తించినా వేగంగా దేశీయ పొదుపు పెంచి విలువలతో త్వరగా విదేశీ అవసరాన్ని తగ్గించుకోవడమే ధ్యేయం.

భారీ పరిశ్రమల వృద్ధి ని కార్మికులు అధికం గా కావాల్సిన చిన్నతరహా, కుటీర పరిశ్రమల్ని వినియోగ వస్తూత్పత్తి తో ప్రోత్సహించడం తో కలపాలి. అలాగే కార్మిక శక్తి ని గ్రహించి క్యాపిటల్ ని సృష్టించే ప్రమాణాలు కమ్యూనిటీ ప్రాజెక్టులు చేపట్టాలి. కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం, ప్రమాణాలు కోఆపరేటివ్ ల చే వీటిని ప్రోత్సహించాలి. వీటిలా ప్రభుత్వ పెట్టుబడులు భారీగా లేకుండానే. నిరుద్యోగిత ను ఎదుర్కోవచ్చు.

నెహ్రూ - మహలనోబిస్ వ్యూహం లో సమానత్వం తో కూడిన వృద్ధి ని సాధించారు.

అందువల్ల పరిశ్రమలు - వ్యవసాయం ల మధ్య సంపదం దృష్టి కేంద్రీకరించబడాలి 8 రకాల ప్రాధాన్యతల నిచ్చారు.

ప్రణాళిక ప్రకారం అభివృద్ధి పర్యవేక్షణ, ప్రభుత్వ-ప్రైవేటు రంగాల మధ్య విభజింపబడ్డ. కేంద్రరంగా గుత్తాధిపత్యాల్ని నిర్మూలించడం, చిన్నతరహా పరిశ్రమల రక్షణ, ప్రాంతీయ సమతులత్వ్ సాధించడం, ప్రణాళిక ప్రకారం వనరుల్ని కేటాయించడం - వీటన్నిటి కోసం విస్తృతమైన క్లిష్టమైన నియంత్రణలు, పరిశ్రమల లైసెన్సులు వంటివి అవసరమయ్యాయి. పైగా 1956-7 లో వచ్చిన BOP విపత్తు, విదేశీ మారకద్రవ్య తీవ్ర కొరత వంటివి కఠినమైన దిగుమతులు, విదేశీ మారక నియంత్రణలు విధించేలా చేసింది.

30.5.04 Q. **Transfer of Funds or Drain of Wealth** 79

Refer G&G also ఓ: page: 626.

(1757 to 1857 A.D.)

(1600-1700) (1700-1750)

17వ శతాబ్దము, 18వ శతాబ్దము మొదటి అర్ధభాగములో ఈస్టిండియా కంపెనీ వ్యాపార లెక్కల పుస్తకములను పరిశీలించినట్లయితే, ఆ కంపెనీ వర్తకపు సరుకులనే కాక భారీ మొత్తంలో బంగారము, వెండి లను కూడా ఇండియాకు పంపటం గమనించవచ్చు. ఈ బంగారము, వెండి లను విదేశాలలో (అమ్మ/కొనుగోసం), ఇండియాలో సరుకులు కొనేందుకు వినియోగించేవారు. 1757లో ప్లాసీ యుద్ధము తర్వాత అట్లే 1765 లో బెంగాల్ దివాని అధికారము కంపెనీ చేతులలోనికి వచ్చిన తరువాత అట్లే బంగారము, వెండి ఇండియాలోనికి దిగుమతి అవటంలో విపరీతమైన తగ్గుదల కన్పించింది. అయినా విదేశాలకు ఇండియానుండి ఎగుమతులు మాత్రం యథాతథంగానే కొనసాగాయి. కంపెనీ ~~[illegible]~~కి వున్న మిగులు ఆదాయము (భూమి శిస్తు వసూళ్లలో బెంగాల్ నవాబుకు చెల్లించవలసినది పోగా మిగిలిన (ఆదాయము) ను ఎగుమతి చేసే సరకులను ఇండియాలో కొనటానికి వినియోగించటం ప్రారంభించటంతో ఇది

ఈ కొనుగోళ్లను వారు పెట్టుబడులు (investments) అన్న పేరుతో చూపేవారు.
సాధ్యమైంది. అందువలన కంపెనీ ఇంగ్లాండు
నుండి బంగారము, వెండి ~~[illegible]~~ తీసుకురావలసిన
అవసరం లేకుండా పోయింది. అంటే కంపెనీ,
ప్రభుత్వాధికారాలతో వసూలు చేసిన పన్నులను,
వ్యాపార కంపెనీగా తన వ్యాపారంలో పెట్టుబడి
పెట్టింది. దీనినిబట్టి కంపెనీ, వ్యాపార
ఎగుమతికి ఉద్దేశించిన, ఇండియా సరకులను ఎటువంటి
ఖర్చు లేకుండా ఉచితంగా పొందగలిగింది.
సంక్షిప్తంగా చెప్పాలంటే కంపెనీ ఇండియాలో
తన అధీనంలో నున్న ప్రాంతాలనుండి
కప్పమును సరుకుల రూపంలో పొంది,
యూరోపులో అమ్మకానికి ఆ సరుకులను
తరలిస్తుంది. దీనిని 'రాజకీయ కప్పము' అని
అనవచ్చు - ~~[illegible] సరుకులను [illegible]~~
సరుకులను కొన్నట్లు ఉన్నా ఇండియాకు
ప్రతిఫలంగా ముట్టినది ఏమీ లేదు కనుక
దీన్ని కప్పము అనవచ్చు (సాధారణ వర్తకము
వంటిది కాదు కనుక). రాజకీయ పరమైన
కప్పము ఎందుకంటే కంపెనీ తన
రాజకీయ అధికారము వలన రెవిన్యూ వసూలు చేసి
తన వ్యాపారంలో వినియోగించుకోగలిగింది.

[illegible]

ఈ విధంగా ఇండియా నుండి ఇంగ్లాండుకు 'సంపద తరలింపు' ప్రారంభమైంది. 1765-1770ల మధ్య కంపెనీ బొంబాయి నావికా [illegible] వర్తకుల సహాయాన్ని కంపెనీ పరిధిలో బెంగాల్ నుండి వచ్చే భూమిశిస్తు రెవెన్యూ ఆదాయాలను "ప్రాదేశిక ఆదాయం" (territorial revenue) అని, కంపెనీ వ్యాపారంలో వచ్చే లాభాలను "వ్యాపార ఆదాయం (commercial revenue) అని అనేవారు. ఇండియాలో కంపెనీ ఆధీనంలో ఉన్న ప్రదేశం పెరిగే కొద్దీ ఈ ప్రాదేశిక ఆదాయం పెరుగుతూ ఉండేది. ఒక ప్రాంతం ఉదాహరణకు బెంగాల్ నుండి వచ్చే ప్రాదేశిక ఆదాయాన్ని, ఇతర ప్రాంతాలను కలుపుకొనడానికి అవసరమైన సైనిక వ్యయాలకి కంపెనీ వినియోగించుకోగలిగింది. కాగా, ఈ ప్రాదేశిక ఆదాయం, కంపెనీ వ్యాపారంలో పెట్టుబడి పెట్టడానికి కూడా వినియోగింపబడి తద్వారా కంపెనీ ఎంతో అధిక లాభాలు పొందేది. నిజానికి ఈ సంస్థ కంపెనీ, పాలకుల వలన వినియోగాలు పంపించేదే కాక చైనాలో టీ, సిల్క్ కొనేందుకు కంపెనీకి కావలసిన పెట్టుబడికి కూడా తోడ్పడింది. చైనాలో ఈ వ్యాపారానికి ఇండియా నుండి వెండిని కూడా కంపెనీ వినియోగించుకోవడంలో వారి

ఇంగ్లండుకు తరలించబడిన సంపద విలువ (రూ. [illegible]) ఆదాయంలో సుమారు 33 శాతం ఉంటుంది.

దేశంలో ద్రవ్య సమస్యలు తలెత్తాయి.

1765 నుండి 1813 వరకు (కంపెనీ సర్వాధిపత్యము ప్రారంభం (అప్పటి వరకు) ఈ పద్ధతి బ్రిటిష్ ఆధ్వర్యంలో కొనసాగింది. తదనంతరం తిరుగు రాష్ట్రాలల్లో కంపెనీ వ్యాపారం బాగా పెరిగింది, ప్రాదేశిక ఆదాయాలే ముఖ్య వనరుగా మారింది. ప్రైవేటు వర్తకులది (కంపెనీ ఉద్యోగులు చేసేవారు (అనధికారికంగా) ఏగుమతి వ్యాపారంలో ప్రాముఖ్య ప్రైవేటు అయింది. ఈ ప్రైవేటు వర్తకులు అప్పటి చాలా కాలం నుంచి ఇండియాలో వుంటూ, తమ లాభాలను ఇంగ్లాండుకు తరలించ కంపెనీ ద్వారా ఎగుమతి వస్తువుల రూపంలో పంపే వారు; లేదా ఇంగ్లీషు కంపెనీ ద్వారా ఎగుమతి "బిల్స్ ఆఫ్ ఎక్స్చేంజ్" రూపంలో పంపేవారు. ఈ విధంగా కంపెనీ ద్వారా మాత్రమే కాక ప్రైవేటు వ్యక్తుల ద్వారా కూడా సంపద ఇండియా నుండి ఇంగ్లాండుకు తరలి వెళ్ళింది. ఈ తరలింపబడిన సంపద కేవలం వ్యాపారంపై వచ్చే లాభాలకే పరిమితం కాలేదు. కంపెనీ ఉద్యోగులు ఇండియాలో పాలకుల, జమీందారుల, వ్యాపారుల. కానుకల్ని కుటుంబాల నుంచి బహుమతుల రూపంలో పొందారని

సంపద, ఆస్తులను ఇండియాలో జరిగిన వాణిజ్యంలో లాభాలను పొందడానికి వాడారు. స్థానిక రాజ్యాల (principalities) నుండి గుంజుకున్న లంచాలు, ఇండియన్ వర్తకులతో లాభదాయకంగా ఉన్న సంబంధాల ద్వారా పొందిన లబ్ధి సంపద మొదలైనవి కూడా ఈ సంపద తరలింపులో ఒక భాగమే. విశాలమైన పరిజ్ఞానం గల జి.ఎ. ప్రిన్సెప్ అనే ఇంగ్లీషు వ్యాపారవేత్త 1813 - 1820 కాలంలో (ఏడు సంవత్సరాల) సగటున, ఉత్తర బెంగాల్ నుండి ఇంగ్లాండుకు ఏటా ఒక కోటి 8 లక్షల ప్రైవేటు సంపద తరలింపబడిందని అంచనా వేశారు.

కేవలం వ్యాపారంలో వచ్చిన లాభాలు, ప్రైవేటు వ్యక్తుల సంపాదన మాత్రమే కాక, వేరే విధంగా కూడా ఇండియా నుండి సంపద ఇంగ్లాండుకు తరలింపబడింది. షిప్పింగ్ కంపెనీలకు, బ్యాంకులకు, బీమా కంపెనీలకు (ఇంగ్లాండులోనివి) చెల్లింపబడిన ధనం కూడా ఈ సంపద తరలింపులో ఒక భాగమే. 1813 - 20 మధ్యకాలంలో (సగటు) ఏటా ఈ మొత్తం దాదాపు రూ 57 లక్షలు ఉండేది. ఇవి కాక ఇంగ్లాండులో ఉన్న కంపెనీ ఉద్యోగులకు చెల్లించబడిన జీతభత్యాలు, కంపెనీ ఇంగ్లాండులో

సేకరించిన భూమిశిస్తులను చెల్లించే పద్ధతి, కంపెనీ
యొక్క స్టాక్ హోల్డర్స్‌కు చెల్లింపబడే డివిడెండు
మొత్తాలనివి కూడా సంపద తరలింపులో భాగమే.
ఈ మొత్తము ఒక సంవత్సరం నుండి 3 కోట్ల రూపాయల
వరకు ఉండేది. ఈ మొత్తమును
"హోమ్ ఛార్జీలు" (Home charges) అనేవారు.
1833లో కంపెనీ వ్యాపారమును ఆపివేసిన పిదప,
కంపెనీ యొక్క రుణాలను ఇంగ్లాండుకు పంపే
మొత్తం కూడ ఈ హోమ్ ఛార్జీలకు సమానం.

పైన పేర్కొన్నట్లుగా ఇండియా నుండి
సంపద ఇంగ్లాండుకు తరలింపు జరిగే కాలంలో,
ఇంగ్లాండులో 'పారిశ్రామిక విప్లవము' కొనసాగు-
తుండేది. ఇంగ్లాండులో పారిశ్రామికీకరణకు
అవసరమైన పెట్టుబడులలో ఇండియా నుండి తరలించిన
సంపద కూడ ఒక భాగమైనది.

1765 - 1813 → కంపెనీ ద్వారా

1813 - 1833 → ప్రైవేటు వర్తకుల ద్వారా

1833 + → Home charges

- కంపెనీ వర్తకం : రాజకీయ కప్పం
- ప్రైవేటు < వర్తకం / వర్తకేతర
- హోం ఛార్జీలు — ① EIC షేర్‌హోల్డర్లకిచ్చే డివిడెండ్లు
  ② ప్రభుత్వ రుణాలపై చెల్లించే వడ్డీ
  ③ పౌర, సైనిక ఛార్జీలు (పింఛన్లు) (పెన్షన్లు)
  ④ ఇంగ్లాండులో కొనే స్టోర్
- ఫైనాన్స్ క్యాపిటల్ పెట్టుబడుల మీద చెల్లించే వడ్డీ (20 వ శతాబ్దంలో)
- విదేశీ బ్యాంకింగ్, ఇన్సూరెన్సు, షిప్పింగ్ కంపెనీలు

సంపద తరలింపు ఫలితాలు

1 <u>దాదాభాయి నౌరోజీ</u> 'సంపద తరలింపు'ను 'అన్ని చెడుగులకే మూల చెడుగు' గా అభివర్ణించారు. బ్రిటన్ భారత్‌ను పిప్పి పిప్పి చేస్తుందని వ్యాఖ్యానించారు. మధ్యయుగంలో దోపిడీ దొంగల్లా రాజులు, ధనికుల ఇళ్లకే సంపద దాగి పడిన నిక్షేపాలకే పరిమితం చేస్తే ఈ బ్రిటీష్ సంపద తరలింపు మారుమూల గుడిసెల్లోని బక్కచిక్కిన పేదవాని ప్రాణం చివరిదాకా దోచుకుంటుందని విమర్శించారు.

2 సంపద తరలింపు భారత్‌లో పెట్టుబడుల వృద్ధి జరగకుండా నిరోధించి తద్వారా భారత్‌దేశ పారిశ్రామికీకరణను నిరోధించింది.

3 బ్రిటీష్ ఘోరమేమిటంటే భారత సంపదని బయటకి తీసుకెళ్ళి మళ్లీ ఆ సంపదని మనదేశం లోకి అప్పులుగా తీసుకొస్తున్నారు. ఈ అప్పుల మీద భారత్ మళ్లీ వడ్డీల రూపంలో ధనాన్ని ఇంగ్లాండు తరలించాల్సి ఉండేది. ఈ విషచక్రం నిరంతర వలయంగా తిరిగేది.

4 నౌరోజీ '<u>నైతిక తరలింపు</u>' (moral drain) గురించి వివరించారు. భారతీయులను వారి సొంత గడ్డ మీదే నష్టం, బాధ్యత కావాల్సిన పదవుల్లోంచి తొలగించడాన్ని ఈవిధంగా చెప్పారు.

5 <u>మోరిస్-డి. మోరిస్</u> వంటి విదేశీ చరిత్రకారులు ఆంగ్లేయులు భవిష్యత్ ఆర్థిక ప్రగతికి భారతీయ కాపలాదారుల్లాగా తోడ్పడ్డారని వారి <u>gestation సిద్ధాంతాన్ని</u> చెప్పారు.

కానీ భారతీయ జాతీయవాద చరిత్రకారులు ఆంగ్లేయులు అభివృద్ధి చెందకుండా మన ఆర్థికవ్యవస్థ అభివృద్ధి మొదలవకుండానే ఉండేందుకు మార్గదర్శకత్వం వహించారని చెప్పారు.

6 'సంపద తరలింపు' ప్రతిపాదనలు లని విదేశీయుల దోపిడీ స్వభావాన్ని ఎత్తిచూపింది

సింహాసనాలకి లక్ష్యమైనట్లుగా ఎవరినీ చూడలేకపోయింది. 87
మన స్వాతంత్ర్య సమర కాలంలో కాంగ్రెసువాల వలన బాపూజీ
సిద్ధాంతానికి ఈ సంపద లేకుండా సిద్ధాంతం పెద్ద
ప్రమాదంగా ఏర్పడింది.

✓ చేనేత పరిశ్రమ క్షీణించడానికి కారణాలు :

1) ముడి ప్రత్తి అధిక ధరలకు కొనాల్సిరావడం
2) తమ తయారీ వస్త్రాలను ఉత్పత్తుల్ని అతి చౌకగా నష్టానికైనా అమ్మాల్సిరావడం
3) అతి తక్కువ వేతనాలకి పనిచేయాల్సి రావడం
4) ఆంగ్లేయ వారిచే నిర్మూలించబడం... కంపెనీ సర్కారు
5) చేనేత కార్మికుల్ని 20గంటల [illegible] గురి చేయడం
6) ఇంగ్లాండులో విపరీతంగా దిగుమతి సుంకాలు.. విదేశీ మార్కెట్ కోల్పోవడం
7) మన దేశంలో దిగుమతుల పట్ల స్వేచ్ఛా వాణిజ్య విధానం... సొంత దేశ మార్కెట్ కూడా కోల్పోవాల్సి రావడం
8) పెట్టుబడులు పొందే అవకాశం లేదు... ఆధునిక సాంకేతికాల ఆధునిక వస్త్రపరిశ్రమ అవకాశం లేదు...

De-industrialisation డి-పారిశ్రామికీకరణ 89

Some Quotations

"The misery hardly finds a parallel in the history of commerce. The bones of the cotton-weavers are bleaching the plains of India."

— William (1) Bentinck, the Governor-general reported in 1834-35

"The armour of the isolated self sufficient village was pierced by the steel rail, and its life blood ebbed away"

— D.H. Buchanan (2), an American writer

"The decline of handicraft industries was inevitable and was a world-wide phenomenon and was a logical outcome and integral part of the Industrial Revolution and coming of the factory system"

— western scholars like Morris (3) D. Morris and D. and A. Thorner

"This company has in various ways, encouraged and assisted by our

great manufacturing ingenuity and skill, 3 ...
succeeded in ~~conv~~ converting India from a manufacturing country into a country exporting raw produce ..."

— an extract (4) from a petition of the East India company before the select committee in 1840.

"It was british intruder who broke up Indian handloom and destroyed the spinning wheel" (5) Karl Marx

Q: De-industrialisation

జ: ప్రాచీన భారత హస్తకళల పరిశ్రమల
ఉత్పత్తులు ఉదాహరణకు నూలు, ఉన్ని, పట్టు వస్త్రాలు,
నూలు వస్తువులు, ఇత్తడి మరియు ఇతర లోహ వస్తువులు
చెక్క ఉత్పత్తులు, ఆభరణాలు మొదలైన వంటి
వస్తువులకు విదేశాలలో మంచి పేరున్ని
దేశాలలో మంచి గిరాకీ ఉండి, ఈ పరిశ్రమలు
మన దేశంలో మంచి అభివృద్ధి చెందాయి. అయితే
భారత దేశాన్ని బ్రిటిష్ వారు ఆక్రమించుకోవడంతో
భారతీయ పరిశ్రమలకు చెడ్డ రోజులు దాపురించాయి. ఈ పరిణామానికి ఈస్ట్ ఇండియా
కంపెనీ అనుసరించిన విధానం ప్రధాన కారణమని
చెప్పవచ్చు. పారిశ్రామిక విప్లవం ఇంగ్లాండును
పారిశ్రామిక దేశంగా మార్చినప్పటినుంచి కంపెనీ
వాణిజ్య విధానం మారిపోతూ వచ్చింది. ఇంగ్లాండులో
కొత్తగా నెలకొల్పిన పరిశ్రమలకు, వాటి ఉత్పత్తులకు
ప్రోత్సాహం కల్పించే నిమిత్తం
కంపెనీ భారత హస్తకళల పరిశ్రమలను దెబ్బతీసేందుకు
తీవ్రమైన విధానాన్ని అనుసరిస్తూ వచ్చింది.
ప్రత్యేకమైన వైఖరితో కంపెనీ ఈ విధానాన్ని
అనుసరించి చివరికి విజయం సాధించగల్గింది.
భారతదేశ హస్తకళల పరిశ్రమలు క్రమంగా

యాదిరి వెళ్ళుతరు ~~వి~~ పోయినప్పటికీ, అవి కొలుకోలేనంతగా దెబ్బతిన్నాయి.]

1757లో ప్లాసీ యుద్ధంలో విజయానంతరం

బెంగాల్‌పై కంపెనీ సాధించిన రాజకీయ అధికారము భారత వర్తకులపై నిర్బంధాలు చూపింది. 1813 సంవత్సరం దాకా భారతీయ పరిశ్రమలు, ముఖ్యంగా వస్త్ర పరిశ్రమలను కంపెనీ, ఆర్థిక దోపిడీకి (exploitation)కి గురిచేయటంలో అది క్రమక్రమంగా క్షీణించడానికి దారితీసింది. వర్తకులు (కంపెనీ) పాలకులు కావడం, వర్తక హక్కులు వారు పాలన సాగించడం దీనికి ప్రధాన కారణం. కంపెనీ తన రాజకీయ అధికారాన్ని ఉపయోగించి బెంగాల్ నేతగాండ్ర నుండి, వారికి బలవంతంగా చేసే బట్టలను తక్కువ ధరలకు అమ్మేటట్లు (కంపెనీకి) వత్తిడి చేసేది. ఒకసారి కంపెనీ నిర్ణయించిన ధరకు, నష్టమైనా సరే నేతగాండ్రు ~~అమ్మవలసి వచ్చేది.~~ నేతగాండ్ర సర్వహక్కుల భంగించి అత్యంత ~~దోపిడీ~~ చేసింది. కాగా వారి ప్రయాణానికి స్వేచ్ఛలేదు. నేతగాండ్రలో చాలామంది తక్కువ వేతనాలకు కంపెనీకి బానిసలై పనిచేసేట్లు, భారత వర్తకులకు పని చేసేవారు వీరందరూ బలవంతం చేసింది.

(3)

తనకు పాటి వర్తకులు (భారత వర్తకులు లేదా [93]
విదేశీ వర్తకులు) అందరినీ ఎవ్వరూ తీసుకోవడానికి,
వాళ్ళని ఎక్కువ లాభాలు గాని, ఎక్కువ ధరగాని
చెల్లించకుండా చేసింది. ఈ విధంగా తను
ఉపయోగించే వస్తువుల కొనుగోలు లేదా
తగ్గించుకున్నా, తన ఉత్పత్తుల లేదా,
అమ్మకాలు లేదా [illegible] ఎక్కువ ఉండేటట్లు
చూసుకొని, ఈవిధంగా వ్యాపారంలో
లాభాలు పెంచుకుంటూ వచ్చింది. కంపెనీ
ఉద్యోగులు కూడా (4) వ్యాపారంలో [illegible]
సాధించి, ఇంగ్లీషు వారికంటే అధిక ధరలు
చెల్లించేటట్లు బాధలు పెట్టేవారు. ఈ విధంగా
నేతగాళ్లు కొనుగోలు దారిగాను, అలా
వ్యాపారం దారిగాను రెండు విధాలుగా నష్టం
పోయారు. నేతగాళ్ళు [illegible] (5) [illegible] గా
[illegible]. ఈ బాధలు పడలేక వారిలో
అనేకులు కులవృత్తిని మానుకోవలసి వచ్చింది.
క్రమక్రమంగా దేశీయ వస్త్రాల క్షీణించింది.
తక్కిన పరిశ్రమలకు కూడా ఇదే గతి పట్టింది.
ఇంగ్లాండు నుండి వచ్చిన యంత్ర వస్తువులను
భారతీయులు కొనలేని [illegible]

పరిశ్రమల మీదా దెబ్బతీసి ప్రభావించినది.

ఇంగ్లాండులో శక్తివంతమైన

ఉత్పత్తిదారుల వర్గం పెట్టుబడిదారీ (ఇండస్ట్రియల్ వర్గం (ప్రభావం వల్ల), ఇండియా పరిపాలనమీద దాని విధానాలమీద బలమైన ప్రభావం చూపింది. ఈ వర్గం యొక్క లాభాలు పెరగాలంటే -గాక, ఉత్పత్తి మీద పెరగాలి కనుక, ఆ వర్గం ఇండియా ఉత్పత్తులు ఇంగ్లాండులోనికి దిగుమతి కాకుండా, తమ ఉత్పత్తులను ఇండియాకు ఎగుమతులు చేయాలన్నా, ఇండియానుండి ముడి సరుకులను దిగుమతి చేసుకోవడాన్ని కోరుకోవడం జరిగింది.

ఉత్పత్తిదారుల వర్గం ఈస్టిండియా కంపెనీపై బ్రిటిష్ ఉత్పత్తులను ఇండియాకు ఎగుమతి చేసేందుకు వత్తిడి తెచ్చింది.

ఉదాహరణగా (బ్రిటిష్ నూలు వస్త్రాల ఎగుమతుల విలువ 1794 లో కేవలం £156 నుండి 1813 లో £ 110,000 లకు అంటే దాదాపు 700 రెట్లు పెరిగింది.

ఇంగ్లాండులోని ఉత్పత్తిదారుల వర్గం, ఈస్టిండియా కంపెనీ ఇండియా వర్తకంపై గల గుత్తాధిపత్యాన్ని రద్దు చేయించడంలో (టీ వ్యాపారం మినహా) 1813లో సఫలీకృతమైంది.

~~నిర్వీర్యమైన~~ భారతదేశ పరిశ్రమలు

నిర్వీర్యానికి స్వేచ్ఛా వాణిజ్య విధానము. అంటే బ్రిటిష్ సరుకులు ఇండియాలో ఎటువంటి సుంకాలు లేకుండా దిగుమతి చేయబడే అవకాశం కల్పించింది. ఈ స్థితి ఫలితంగా యంత్రాల సాయంతో ఉత్పత్తి చేయబడిన వస్తువులు చౌకగా ఉన్న బ్రిటిష్ ఉత్పత్తులతో, చేతివృత్తులపై ఆధారపడిన ఇండియన్ ఉత్పత్తులు పోటీ చేయలేకపోయాయి. అంతేకాక బ్రిటన్ భారత ఉత్పత్తులపై బ్రిటన్ లో అధిక దిగుమతి సుంకాలు ఇండియా నుండి ఎగుమతులు తగ్గించటానికి విధించబడ్డాయి. ఉదాహరణకు 1824లో ఇండియన్ కాలికోస్ మీద 67½ శాతము, ఇండియన్ మస్లిన్ (muslins) ల మీద 37½ శాతము దిగుమతి సుంకం విధించబడింది. చక్కెర మీదైతే దాని ధరకు మూడు రెట్లు దిగుమతి సుంకం విధించబడింది. కొన్ని సరుకులపై (బ్రిటన్ లో దిగుమతి సుంకాలు) దిగుమతి సుంకం 400 శాతం విధించబడింది. ఇవి ఎలాంటివి గా, ఇంగ్లాండులో యంత్రాల పరిశ్రమలు అభివృద్ధి చెందిన కారణంగా, ఇండియా నుండి బ్రిటన్ కు ఎగుమతులు వేగంగా పడిపోయాయి. ⊗

ఇంగ్లాండ్ ఉత్పత్తులు భారతదేశం లోకి స్వేచ్ఛా వర్తకం వల్లను, భారతదేశ పరిశ్రమల

ఇంతవరకు రక్షితమైన వ్యవస్థను, ఇండియానుంచి బ్రిటిష్ ఎగుమతులు బాగా పెరిగాయి. ఉదాహరణకు 1813లో బ్రిటిష్ నూలు వస్త్రాల ఎగుమతులు ఇండియాకు £ 110,000 ఉంటే 1856 నాటికి అవి £ 6,300,000 లకు పెరిగింది. దీనిగా అభివృద్ధి చెందుతున్న బ్రిటిష్ యంత్ర పరిశ్రమలకు అవసరమైన ముడి సరుకుల ఎగుమతులు పెరిగాయి. ఇండియా నుండి ముడి ప్రత్తి, ముడి సిల్కు (బ్రిటిష్ పరిశ్రమలకు అవసరంగా కావలసిన ముడి సరుకులు), నూనె గింజలు, నీలి మందు, (బ్రిటన్‌లో కొరతగా ఉన్న) ఆహార ధాన్యాలు మొదలైనవి ఎగుమతి చేయడం మొదలైంది. 1856లో ఇండియా £ 4,300,000 విలువగల ముడి ప్రత్తిని ఎగుమతి చేయగా, నూలు వస్త్రాల ఎగుమతి కేవలం £ 810,000 మాత్రమే ఉంది.

ఈ విధంగా 1813 తర్వాత, ఈస్టిండియా కంపెనీ వర్తక విధానం (commercial policy) బ్రిటిష్ పరిశ్రమల ప్రయోజనాల కనుగుణంగా మలచబడింది. దాని ఫలితంగా ఇండియా బ్రిటిష్ వస్తువుల వినియోగదారు దేశంగా, ముడి సరుకులను సరఫరా చేసే దేశంగా మార్చబడింది.

[illegible] కాలంలో 97

తరంలో ప్రత్యేకమైన పరిణామాలు చోటుచేసుకున్నాయి. [illegible] ఒక విచిత్రమైన పరిస్థితి ఏర్పడింది. అది క్లుప్తంగా

i) 19వ శతాబ్దంలో ఇండియాలో వెలువడ్డ పత్రికలు ఎక్కువగా ఉద్యమించినవి. ఈ ధోరణి 20వ శతాబ్దంలో కూడా కొనసాగింది.

ii) [illegible] ఇండియాలో ఆంగ్ల పత్రికలు ఎక్కువగా అభివృద్ధి చెందలేదు. కాని [illegible] ఆంగ్ల పత్రికలు అభివృద్ధి చెంది [illegible] పత్రికల [illegible] బాగా పెరిగాయి.

పై రెండు ధోరణులు రెండింటి ప్రభావం పత్రికలలో పనిచేసే [illegible] సంఖ్య పెరిగింది [illegible] ప్రజల్లో [illegible] [illegible] కూడా [illegible].

బ్రిటిష్ పాలకులు సాధారణంగా [illegible] ఇండియాలో వెలువడ్డ పత్రికల [illegible] ఒకే సారి జరిగాయి. వేరువేరు ప్రాంతాలలో వేరువేరు కాలాలలో జరిగింది. ఉదాహరణకు [illegible] 1911లో [illegible] [illegible].

అచ్చయిన ఈ పత్రికల ప్రచురణ 1911 వరకూ
జరిగింది. కానీ అందులో వ్యాపార
ప్రకటనల పరిస్థితులన్నీ ఇంగ్లాండులో వలె
వ్యాపార పత్రికలు ప్రత్యేకంగా అభివృద్ధి చెందలేదు.
పైగా ఆంగ్లేయులు సంప్రదాయ బద్ధమైన
గ్రామీణ జనాభా, సొంతంగా నాయకత్వం లేని
చౌకగా లభ్యమయ్యే మిల్లు వస్త్రాలను,
గ్రామాల్లో తయారయ్యే ఇనుప, రాగి వస్తువులను
నాగరికతను ఇష్టపడని అలవాట్లు కలిగిన చాలామంది
తనదైన స్థాయిలో ఉన్నారు. 20 వ శతాబ్దం ప్రారంభంలో
మొదలైన ఉద్యమం "స్వదేశీ ఉద్యమం" స్వదేశీ
ఉత్పత్తులను, వ్యాపారాలను ప్రోత్సహించి,
వ్యాపార ప్రకటనలు కూడా వాటి ఉత్పత్తులను
కొంతమేరకు మార్కెట్ సృష్టించగలిగింది.
గాంధీ యుగంలో ప్రజల పత్రికలకు ప్రోత్సాహం
లభించింది. వాటికి లభించిన ప్రాచుర్యం,
ఆదరణ వ్యాపార ప్రకటనలకు సహాయంగా
నిలిచింది.

ఇంగ్లాండులోను, ఇతర యూరోప్ దేశాలలోను
పారిశ్రామిక విప్లవ ఫలితంగా పెట్టుబడిదారీ వ్యవస్థ,
ఆంగ్లేయుల పాలనలో ఉన్న పత్రికలు
వ్యాపార పత్రికలను ప్రపంచ వ్యాప్తంగా విస్తరింపచేశారు

Sep

తెరిచినది. పారిశ్రామిక విప్లవానికి బహుశ ఇదే
ఆరంభం అనవచ్చునేమో! ఇంగ్లాండులో
ఈ చేతివృత్తుల పరిశ్రమల క్షీణత, ఆధునిక
యాంత్రిక పరిశ్రమల అభివృద్ధిచే
భర్తీ చేయబడినది. కానీ ఇండియాలో చేతివృత్తుల
వారిలో సాంప్రదాయ పరిశ్రమలు క్షీణించి
పోయినప్పటికిని వాటి స్థానంలో ఆధునిక
యాంత్రిక పరిశ్రమల అభివృద్ధి జరుగలేదు.

ఇండియాలో మొదటి ప్రపంచయుద్ధం
వరకు, ఆధునిక యాంత్రిక పరిశ్రమల
అభివృద్ధి జరగకపోవడం వల్ల కూడా, పరిశ్రమల
క్షీణత ప్రక్రియ కొనసాగింది. పరిశ్రమలలో
పనిచేస్తున్న వర్కర్ల శాతం తగ్గిపోయి,
వ్యవసాయ రంగంలో పనిచేస్తున్న శ్రామికుల
శాతం పెరిగింది. ప్రసిద్ధ ఆర్థికవేత్త "కాలిన్ క్లార్క్"
అనుసరించి, ఉత్పత్తి, గనులు, నిర్మాణరంగాలలో
పనిచేస్తున్న శ్రామికుల శాతం
31% నుంచి, 1911 లో 17% కు పడిపోయింది.

separate short answer

క్షీణతకు కారణాలు: చేతివృత్తుల క్షీణత
యంత్రాలతో తయారైన నూలు, వస్త్రాల
దిగుమతి, స్వదేశీ వస్త్ర పరిశ్రమను దెబ్బతీసినవి
అభివృద్ధి చెందాయి. బ్రిటిష్ పాలకుల విధానాలు

ఇండియాలో రాజకీయ స్థిరత్వం పెరిగి, రవాణా

(1) సౌకర్యాలు అభివృద్ధి చెంది, మార్కెట్

విస్తృతి చెందటంవల్ల తలసరి వినియోగ ఉత్పాదకల

పెరగనారంభించాయి వారు వారివారు అలాగా

చూశారు. వారు బ్రిటిష్ వారిపట్ల విధే-

యులుగా, ఇండియాని పరిపాలనలో కీలకమైన,

(2) పౌర అధికారులు మూలు, స్వదేశీ

వస్త్రపరిశ్రమను పరిరక్షించడానికి వారు

కృషిచేశారు. అప్పుడే తలసరి (3) వస్త్ర వినియోగం

పెరుగుదల, నూతన యాంత్రిక కర్మాగారాలు

మొదటి సంవత్సరాలలో జరిగిన మార్పులను

పూర్తిస్థాయిలో వారు గ్రహించారు. ఇటీవల కాలంలో

కాలంలో పాశ్చాత్య చరిత్రకారులు

మోరిస్. డి. మోరిస్ వంటి, బ్రిటిష్ వారి రచయితలు

"బ్రిటిష్ పీడన సిద్ధాంతాన్ని" సవాలు చేశారు.

ఇండియాలో వస్త్ర ఉత్పత్తి స్థిరంగా ఉండటం లేదా

పెరగటమైనా జరిగి ఉండాలని, బ్రిటిష్

వస్త్ర దిగుమతి వినియోగం బాగా పెరిగినప్పటికీ

(4) ఇండియాలో వస్త్ర బాగా పెరిగిన డిమాండ్ వల్ల

ఇది సాధ్యమైందని మోరిస్ డి. మోరిస్

అభిప్రాయపడ్డారు. (5) నేత గాళ్ళ సంఖ్య

(5) తగ్గి పోవడం గాని, వారి జీవన ఆర్థిక[101]
స్థితిలో క్షీణత గాని లేదని బ్రిటిష్ వాదించారు.
కాని చారిత్రక ఆధార పత్రాల్ని పరిశీలించినట్లయితే
ఈ భావనలు సరికాదని తెలుస్తుంది. 19వ
శతాబ్దంలో నూలు వస్త్రాలకు ~~గిరాకీ పెరగడం~~
ఇండియాలో గిరాకీ పెరిగిందని కాని, అలాగే
వాస్తవ వేతనాలు పెరిగిందని కాని రుజువులు లేవు.
కాగా బ్రిటిష్ చౌక మిల్లు తయారీ వస్త్రాల దిగుమతుల వల్ల,
~~[illegible]~~ తగ్గుదల,
~~[illegible]~~ ఇక ఉత్పత్తి ధరలు తగ్గుదల కూడా
ఎక్కువ వేగంగా జరిగింది. దీనిలో ఇండియా
చేనేత పనివారికి ఏమీ లబ్ధి చేకూరలేదు.

పై చర్చ, స్థానిక, బ్రిటిష్ అధ్యయనా-
-నాలలో వెల్లడైన అంశాలను, ఈ అసమతుల్య
పరిస్థితి దృష్టిలో ఉంచుకొని
చూసినట్లయితే, బ్రిటిష్ వారి మొదటి
శతాబ్దంలో వారి విధానాల వల్లనే ఇండియాలో చేనేత వృత్తుల
పరిశ్రమలు మొత్తంగా క్షీణించి పోయినవని
తెలుస్తుంది. ఈస్టిండియా కంపెనీ, 1840లో
పార్లమెంటు కమిటీకి సమర్పించిన పిటిషన్ లో
ఉత్పత్తి దేశమైన ఇండియాను, ముడిసరుకు
సరఫరా చేసే దేశంగా మార్చాలనే బ్రిటిష్
విధానాన్ని స్పష్టంగా ప్రస్తావించడం

గమనార్హం.

(ప్రతి పాలన, సాంప్రదాయ [illegible]
పత్రికలను ప్రభావితం చేసింది సాధారణంగా
అంకితమైన వ్యాపారమైన, ఈ ప్రభావం
ఒక పత్రికను, గుంపు పత్రికలను లేదా
ఉంది. వ్యవసాయ [illegible] [illegible]
ఉన్నప్పటికీ, [illegible] [illegible]
[illegible], స్థానికంగా చేసిన [illegible] [illegible]
[illegible] [illegible] [illegible]. [illegible]
[illegible] [illegible] [illegible] మొదలైన [illegible]
[illegible] [illegible], [illegible]
[illegible] [illegible] [illegible] ప్రభావం
(1) [illegible]. [illegible], [illegible]
[illegible] [illegible] [illegible] ఉద్యోగాలు,
[illegible] [illegible] ఉద్యోగాల స్థానంలో [illegible] [illegible]
రావడంవల్ల (2) [illegible] ప్రభావితమయ్యాయి.
[illegible] [illegible] [illegible] [illegible] చేయడం
వల్ల, [illegible], [illegible] [illegible]
(3) ప్రభావితం అయ్యాయి. [illegible] [illegible]
[illegible] [illegible] [illegible], [illegible]
[illegible] [illegible] [illegible] [illegible]
[illegible]. సాంప్రదాయకంగా [illegible] [illegible]
[illegible], [illegible] [illegible] [illegible]

విదేశీ వస్తువులను బహిష్కరించడంలో

(4) బాగా దెబ్బ తిన్నాయి.

ఇండియాలో చేతివృత్తుల పరిశ్రమలు క్షీణించడానికి కారణాలు

1) ఇండియాపై బ్రిటిష్ విదేశీ స్వేచ్ఛా వర్తకమును రుద్దటం

2) ఇండియా ఉత్పత్తులపై ఇంగ్లాండులో భారీగా దిగుమతి సుంకాలు విధించటం

క్లిష్ట సమయంలో హేస్టింగ్స్ భారత దేశంలో ఆంగ్ల స్థితిని రక్షించాడు. మరియు వాస్తవమే గాని [illegible] మాత్రం చేత ఆంగ్ల రాజ్యం, ఉత్తర భద్రత పొందిందని చెప్పలేం. ఈ యుద్ధం ద్వారానే లేదా ఈ యుద్ధం తర్వాత జరిగిన సాల్బై సంధి ద్వారానే ఉండవని ఇంకా అనేక, శత్రువర్గాలు ఉన్న మరాఠాల్ని, టిప్పు ను ఎదుర్కోవాలి. ఇంకా పంజాబు, నేపాల్, బర్మాలలో తలెత్తుతున్న అధికారాల నుంచి తన రాజ్యాన్ని కాపాడుకోవాల్సి ఉంది.

~~అందువలన (సాల్బై సంధి)~~

"

వివాదాలకు అతీతంగా భారత రాజకీయాల్లో నియంత్రణ శక్తిగా ఆంగ్లేయులు అవతరించడం, ఆ తర్వాత 1818లో సార్వభౌమ శక్తిగా ఎదగడం ఉన్నది

సాలబై సంధి వల్ల పొందిన స్థితి కి

తప్పని సరి ఫలితం — Lt. Col: Luard

సాలబై సంధి ప్రాముఖ్యతను

కొంచెం అధికం చేసి / అతిశయించి చెప్పడం గా

అనిపిస్తుంది.

సాల్బాయి సంధిలోని ముఖ్యాంశాలు

ఈ సంధి ప్రధానంగా పరస్పరం

ఎవరి ప్రాంతాలు వారు తిరిగి పొందేవిధానం ప్రాతిపదిక
గా జరిగింది.

1) కంపెనీ బేసిన్ (Bassein) ను ; పురంధరుసంధి తర్వాత గెల్చుకున్న ఇతర ప్రాంతాల్ని వదులుకున్నది. అయితే కంపెనీ సాల్సెట్టి, థానా కోట, ఎలిఫెంటా దీవులను తన వద్దే ఉంచుకున్నది.

2) రఘునాథరావు విషయంలో కంపెనీ చేసిన ఖర్చులకు గాను కంపెనీకి 12 లక్షల రూపాయలు చెల్లించాలి

3) ఆంగ్లేయులు రఘోబా ను వదిలివేసి మాధవరావు నారాయణ్ ను పీష్వా గా గుర్తించారు.

4) రఘోబా రూ. 3,15,000 భృతిని సాలీనా పొందుతాడు. అతడు రాజకీయాలు నుంచి పూర్తిగా విరమించుకోవాలి.

5) ఆంగ్లేయులు గుజరాత్ లో గెల్చుకున్న ప్రాంతాలు వారి వద్దనే ఉంటాయి.

6) ఆంగ్లేయులు గైక్వాడ్ వ్యవహారాల్లో జోక్యం చేసుకోరాదు.

"సాల్బై సంధి భారతదేశ చరిత్రలోని గొప్ప మైలురాళ్లలో ఒకటి"

— స్మిత్.

అయితే హేస్టింగ్స్ మరాఠా విధానం నిందించబడింది. ఇది → సాల్బై సంధి ద్వారా ఆక్రమణలు అందరివుండే పురంధర సంధి ద్వారా పొందిన దాని కంటే ఏమీ ఎక్కువ సంపాదించ లేదు. అనవసరమైన ప్రాణ, ధన నష్టం మాత్రం మిగిలింది.

మరాఠాల దృష్టి నుంచి చూస్తే సాల్బై సంధి గొప్ప ఒప్పందం. ఇది సింధియా స్వార్థం, భయాల ఫలితం గా జరిగింది. యుద్ధమే కొనసాగి ఉంటే చరిత్ర మరో రకంగా రచించబడి ఉండేది.

సాల్బై సంధి ద్వారా వారన్ హేస్టింగ్స్ మరాఠాలతో ఏర్పరుచుకున్న శాంతి దౌత్యపరంగా గొప్పవిజయమైంది. దక్షిణాదిన యుద్ధాలను ఈ శాంతి నిలిపేసింది.

" ఈ సంధి చరిత్రలో ఒక గొప్ప ఘటన. (an epoch) ఈ సంధి వల్లనే ఆంగ్లేయులు చదరపు మైలు భూభాగాన్ని కూడా ఆక్రమించుకొని ఉండకనే భారత ద్వీపకల్పంలో చాలా మేరకు అధికారం సంపాదించారు. ఒక్క మైసూరు తప్ప దక్షిణ ప్రాంతమంతా కూడా ఆంగ్లేయుల్ని అతిగొప్ప ప్రపంచ శక్తి సార్వభౌములుగా గుర్తించింది"

— కీన్ (Keene)

" సాల్బై సంధి ఆంగ్లేయుల్ని భారత సార్వభౌములుగా గుర్తించకపోయినా నియంత్రణశక్తి గా ఎదగడాన్ని గుర్తించింది"

— (V.A. Smith) స్మిత్

" నా దినంలో మిక్కిలి నిస్పృహ దశలో ... విజయవంతంగా కఠిన శాంతి సంప్రదింపులు"

— వారెన్ హేస్టింగ్స్.

* పురంధరు సంధిలో పూనా దర్బారు ఇచ్చిన వప్పందాలన్నీ సాల్బాయి సంధిలో రద్దు చేశారు. ఈ సంధి ఫలితంగా ఆంగ్లేయులకు రెండవ రాజకీయ ప్రత్యర్థుల కొంతకాలం మధ్యలో చిచ్చుపెట్టినా కూడా అమెరికాకు స్వాతంత్ర్యంలో సగం ప్రాముఖ్యమిచ్చినా కొనసాగింది. మరాఠాలు తిరిగి తిరుగుబాటు ఆంగ్ల నౌకలపై దాడులు చేశారు. అయినా సాల్బాయి సంధి ద్వారా భారత ద్వీపకల్పంలో ఆంగ్లేయులు సార్వభౌములుగా చేయబడ్డారని మనమ్మ నమ్మవచ్చును.

— Jane and Banaji

" భారత చరిత్రలో సాల్బాయి సంధి గొప్ప మైలురాయి, ఎందుకంటే ఇది ఆంగ్లేయులకు మరాఠా గట్టి శత్రువుల "భాగస్వాములు"ను "స్నేహితులుగా" చేసింది. 18 వ శతాబ్దం చివరి భాగంలో ఆంగ్ల సామ్రాజ్యం ఏర్పాటు చేయబడ్డానికి ఆధారమైన పునాదులు

బలహీనమైనవి. స్త్రీవ సృష్టించిన సాహిత్యం మరాఠీల, మైసూరువాళ్ళ దాడుల్ని నిరోధించేటంత శక్తిగలవి గట్టివి కాదు. మది కట్టే కలి ప్రతిష్ఠించడం కోసం మరాఠీల్ని మైదానాల్లో ప్రాబల్యంగా ఆంగ్లేయుల పక్షం చేరిలా బలిష్ఠ బాధ్యుల వారి వెస్టెర్న్ లో వదిలి వెళ్లబడింది. ఇట్టి రాజకీయ చదరంగం లో వెస్టిండీస్ విజయం సాధించారు, ఈ దృష్ట్యా చూస్తే సొంత పై సంధి 'ఆంగ్లేయుల్ని భారత సార్వభౌమత్వంగా గాని పాలుగా నియంత్రణకర్తలుగా ఎదిగినట్లు గుర్తిస్తుంది.'"

— డా॥ శైలేంద్ర నాథ సేన్.

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

The Rowlatt Satyagraha

గాంధీజీ ని మొట్టమొదటి సారిగా
జాతీయస్థాయి నేత రంగస్థలంపై దింపింది,
అఖిల భారతీయ వేదిక పై తిరుగులేని
నాయకుడి గా మలిచింది "రౌలత్ సత్యాగ్రహం".

భారత ప్రభుత్వం 1917 లో
జస్టిస్ సిడ్నీ రౌలత్ అధ్యక్షతన భారతంలోని
'విప్లవాత్మక నేరాల' (revolutionary crime)
పై విచారణకు, దాన్ని అణచివేసేందుకు
శాసనాల కై సూచనలు చేసేందుకు ఒక
కమిటీ ని నియమించింది. ఈ కమిటీ సూచనల
ఆధారంగా ప్రభుత్వం రెండు బిల్లులు రూపొందించింది.
వీటిని 1919 ఫిబ్రవరి 6 న ఇంపీరియల్ లెజిస్లేటివ్
కౌన్సిల్ కు సమర్పించింది. ప్రభుత్వం వీటి ని
'ప్రభుత్వ వ్యతిరేక నేరాల్ని' నిరోధించేందుకు ఉద్దేశించిన
'తాత్కాలిక చర్యలు' గా అభివర్ణించింది.

ఈ కొత్త బిల్లులు యుద్ధకాల
నియంత్రణల్ని శాశ్వతం గా ఉంచేందుకు
ఉద్దేశించేవి గా ఉన్నాయి. ఇవి నేరాల్ని
ముగ్గురు హైకోర్టు జడ్జీలు గల (1) ప్రత్యేక కోర్టు

ద్వారా విచారించే వీలులు కల్పించాయి.
ఈ కోర్టు 'ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్'
అనుమతించని ఆధారాల్ని కూడా పరిగణన
లోకి(2) తీసుకోవచ్చు. పైగా అది రహస్య
సమావేశం(3) కావచ్చు. ట్రిబ్యునల్ ఇంచి
ఈ కోర్టు నిర్ణయాల కి వ్యతిరేకం గా
అప్పీలు చేసుకునే అవకాశం(4) లేదు.
ఈ బిల్లులు ప్రభుత్వానికి ఒక స్థలాన్ని వెదక
డాని కి ఒక వ్యక్తి ని అరెస్టు చేయడాని కి
'వారెంటు' లు(5) లేకుండా అధికారాన్ని దఖలు
పరుస్తాయి. అలాగే విచారణ (trial)
లేకుండా(6) గరిష్ఠంగా రెండేళ్ల పాటు నిర్బంధించ
డానికి కూడా ఇవి వీలు కల్పించాయి.
అందువల్ల ఈ బిల్లుల ను భారతీయ
నాయకులు మాంటేగు సంస్కరణల ప్రతిపాదనల్ని
నిరసించిన తెల్లజాతి అధికారులు, అనధికారుల్ని
సమాధానపర్చేందుకు ఉద్దేశించినవని తలచారు.

దేశవ్యాప్తం గా ఈ బిల్లుల
పట్ల తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. గాంధీజీ

కూడా ఈ బిల్లుల కి వ్యతిరేకంగా తన ఉద్యమాన్ని మొదలెట్టారు. ఆర్డినెన్సు ద్వారా పై ప్రాయి కి అత్యవసర అధికారాలు ఉన్న పరిస్థితుల్లో ఈ బిల్లులు ఏ విధంగా చూసినా ప్రమాదానికి & చాలా విపరీతమైనవని గాంధీజీ అభిప్రాయపడ్డారు. ఈ బిల్లులు ప్రతిపాదిత సంస్కరణల్ని ధ్వంసం చేసే అపనమ్మకం, అణచివేత (distrust and repression) సాధనాలని ఆయన చెప్పారు. గాంధీజీ కేవలం ఈ బిల్లుల్ని తిరస్కరించి మాత్రమే నిందించలేదు, ప్రజాభిప్రాయానికి ఏ మాత్రం విలువ లేకుండా వాటిని దేశం లో బలవంతంగా రుద్దిన తీరు మీద ఆయన వ్యతిరేక గళం ఎత్తారు.

రౌలట్ బిల్లుల కి నిరసన గా గాంధీజీ 1919 ఫిబ్రవరి 24 న బొంబాయి లో 'సత్యాగ్రహ సభ' ను ఏర్పరిచారు. ~~రౌలట్ చట్టాల~~ వీరు పరిస్థితుల్లో రౌలట్ చట్టాల(1) పట్ల అవిధేయత ప్రకటించడానికి, ~~ఈ~~ పోరాటం లో (2) సత్యానికి కట్టుబడడానికి, ఆస్థి-ప్రాణాల పట్ల (3) హింస చేయకుండా ఉండడానికి సత్యాగ్రహ సభ సభ్యులు ప్రతిన పూనారు.

రౌలట్ బిల్లుల కి వ్యతిరేకం గా సత్యాగ్రహ ఉద్యమాన్ని ఆరంభిస్తూ గాంధీజీ

మనం కేవలం ఆత్మశోధ ద్వారా

మాత్రమే గాక ఆంగ్లేయులు మనపై రుద్దించే

సంస్కరణాల వల్ల ముక్తి ని పొందలేము.

ఇది నా గట్టి నమ్మకం.

వాళ్ళు పశుబలాన్ని ప్రయోగిస్తారు, మనం

ఆత్మబలాన్ని ఉపయోగిస్తాం."

అని అన్నారు.

దేశవ్యాప్తం గా తీవ్ర వ్యతిరేకత

వెల్లడైనప్పటికీ ప్రభుత్వం గట్టిగా ప్రవర్తించింది. 6

అనధికారిక సభ్యులంతా వ్యతిరేకంగా ఓటు

వేసినా కేవలం ఒక బిల్లు ను ఆమోదించింది.

వైస్రాయి 1919 మార్చి 21 న ఆ బిల్లుకు

ఆమోదముద్ర వేశాడు.

డి.ఇ. వాచా, సురేంద్రనాథ్ బెనర్జీ,

టి.బి. సప్రూ, శ్రీనివాస శాస్త్రి వంటి ఎందరో

వ్యతిరేకులు ఉదారవాదులు సంస్కరణాల పక్షాలు

దెబ్బతింటాయని గాంధీ గారి సత్యాగ్రహా

న్ని వ్యతిరేకించారు. వారిలా ఎందరు

సాంఘిక విజయం కి పౌర పద్ధతుల్లో

శాంతియుతంగా శాసనానికి అవిధేయత చూపడం
సత్యాగ్రహమని తెలిపారు. అనిబిసెంటు కూడా
గాంధీ గారి సత్యాగ్రహాన్ని వ్యతిరేకించారు.
పౌర పద్ధతుల్లో (Civilly) నిరసించడానికి ఆ
చట్టంలో ఏమీ లేదని పైగా ఒకరి ఆదేశం
మేరకు చట్టాన్ని ఉల్లంఘించడం చాలా
ప్రమాదకరమైందని ఆమె అభిప్రాయపడ్డారు.
కానీ అనిబిసెంటు హోంరూలు లీగ్లని యువతరం,
అనుయాయులు తీవ్రవాద వర్గాలు గాంధీ గారిని సమర్థించారు.
దేశం లోని వివిధ ప్రాంతాల్లో వాళ్లే సత్యాగ్రహ
ఉద్యమానికి వెన్నెముక గా నిలిచారు. ~~ఈ~~
సత్యాగ్రహాన్ని నిర్వహించడం లో గాంధీ గారికి
కొందరు పాన్-ఇస్లామిక్ నేతలు కూడా తోడ్పడ్డారు.
వారిలో లిబ్యా కి చెందిన అబ్దుల్ బారి, ముస్లింలీగ్
లోని కొందరు తీవ్ర/అతివాద సభ్యులు ముఖ్యులు.
ఎమ్. ఎ. జిన్నా కూడా రౌలట్ బిల్లుని తీవ్రంగా
వ్యతిరేకించి, ప్రభుత్వం ఇలాగే ఆ బిల్లుని
ప్రజల పై బలవంతంగా రుద్దితే తీవ్ర
పరిణామాల్ని ఎదుర్కోవలసి ఉంటుందని
హెచ్చరించారు.

రౌలత్ చట్టానికి వ్యతిరేకంగా

ప్రజలు తమ వ్యాపారాలను(1) నిలుపుదల (suspend) చేసి, ఉపవాసం(2) చేయాలని, ప్రార్థనలు(3) చేయాలని

హర్తాల్

గాంధీజీ దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ విధమైన నిరసనలను 'హర్తాల్' దినాన్ని పాటించాలని కూడా సూచించారు. హర్తాల్ దినంగా తొలుత మార్చి 30 ని నిర్ణయించినా దాన్ని ఏప్రిల్ 6 కు మార్చారు.

హర్తాల్ విజయవంతమైన తీరు

దేశంలోని వివిధ ప్రాంతాల్లో వివిధాలుగా ఉంది. ఢిల్లీ లో మార్చి 30 న హర్తాలు పాటించారు, పోలీసు కాల్పుల్లో పది మంది మరణించారు. దేశంలోని దాదాపు అన్ని పెద్ద నగరాల్లో హర్తాలు ఏప్రిల్ 6 న పాటించారు, ప్రజలు మంచి ఉత్సాహం తో స్పందించారు. గాంధీజీ హర్తాలు ను 'దేదీప్యమానమైన విజయం' గా అభివర్ణించారు. గాంధీజీ నిషేధిత సాహిత్యం, వార్తా పత్రికల రిజిస్ట్రేషన్ లో వ్యవహరించడం ద్వారా సత్యాగ్రహులు చట్టాల పట్ల అవిధేయత ప్రకటించాలని ఏప్రిల్ 7 న ఉద్యమాన్ని ప్రారంభించడం ద్వారా

తీవ్రతరం చేశాయి. ఒక వ్యక్తి హింస ఏ దారిలోనూ
ఉండా రహితంగా ప్రయోగించబడాలి & రహస్యంగా ఉంటాయని
ఆ సూత్రాల్ని ఎన్నుకున్నారు. గాంధీ గారి 'హింద్
స్వరాజ్' లో సహా 1910 లో బొంబాయి ప్రభుత్వం
నిషేధించిన నాలుగు పుస్తకాల్ని ప్రభుత్వ వ్యతిరేక చర్య
గా అమ్మినారు & ఎన్నుకున్నారు.

గాంధీజీ సత్యాగ్రహ ఉద్యమాన్ని

ఢిల్లీ, పంజాబుల్లో ప్రచారం చేసేందుకు బొంబాయి
నుంచి బయలు దేరారు. కానీ పంజాబులో ఆయన
ప్రవేశం ప్రమాదకరమని తలచి ప్రభుత్వం ఆయన్ని
ఢిల్లీ వద్ద పల్వాల్ లో ఆయన్ని రైలు దించి తిరిగి
బొంబాయి తీసుకెళ్లారు. గాంధీజీ అరెస్టు వార్త
విపత్తును తీవ్రతరం చేసింది. బొంబాయి లో ఉద్రిక్త
వాతావరణం నెలకొంది. అహ్మదాబాదు, వీరంగాం లలో
హింస చెలరేగింది. అహ్మదాబాదు లో ప్రభుత్వం
మార్షల్ లా విధించింది.

పంజాబు మొత్తంగా రెండూ అమృతసర్
ముఖ్యంగా హింసాత్మక సంఘటనల్ని ఎదుర్కొన్నాయి.
అమృతసర్ లో గాంధీజీ అరెస్టు వార్త & డా|| కిచ్లూ
డా|| సత్యపాల్ లను స్థానిక నేతల అరెస్టు
ఒకేసారి ప్రబలాయి. ఇది మరింత హింస &

దాని తోడైంది. ప్రభుత్వ భవనాలకి నిప్పు
పెట్టించడం చేశారు. ఐదుగురు ఆంగ్లేయులు
చంపబడ్డారు. ఒక ఆంగ్ల స్త్రీ దాడికి గురైంది.
సైనిక అధికారం నగరం పై నియంత్రణ తెచ్చుకుంది.
ఏప్రిల్ 13, 1919 న జనరల్ డయ్యర్
జలియన్‌వాలా బాగ్ లో శాంతియుతంగా
సమావేశమైన నిరాయుధ జనసమూహం పై
కాల్పులకి తన దళాల్ని ఆదేశించాడు.
చాలా మంది ప్రజలకి సమావేశాల పై
నిషేధం గురించి తెలియదు. జనరల్ డయ్యర్ నుంచి
ఏ మాత్రం సూచన / హెచ్చరిక గాని లేకుండా
వారు కాల్చబడ్డారు. జనరల్ డయ్యర్ అది కేవలం
సమావేశాన్ని చెదరగొట్టే చర్య మాత్రమే కాదని
'నైతిక ప్రభావాన్ని కలిగించేందుకు' (producing
a moral effect) ఉద్దేశించిందని తన చర్యను
సమర్థించుకున్నాడు! అధికారిక లెక్కల ప్రకారం
379 మంది చనిపోయారు కాని అనధికార
లెక్కలు చాలా పెద్ద సంఖ్యని చెప్తాయి, ఇవి
అధికారిక లెక్కలకి మూడింతలున్నాయి. గాయాలు

లో అష్టగామి ఏప్రిల్ 13 రాత్రి మార్షల్ లా ను అమలు లో పెట్టారు.

లోపాలు

రౌలట్ చట్టాలు మీద నిరసన లో ఖిలాఫత్ లో చేసిన మొత్తం ఉద్యమమంతా గమనిస్తే అది సరిగా (1) వ్యవస్థీకరించబడలేదని అర్థమవుతుంది. సత్యాగ్రహ (2) సభ ప్రధానం గా ప్రచార సాహిత్యాన్ని ముద్రించబడం, సత్యాగ్రహ ప్రతిజ్ఞ మీద సంతకాలు సేకరించబడం మీదే దృష్టి కేంద్రీకరించింది. ఒక సంస్థ గా నాయకత్వం (3) సత్యాగ్రహ ద్వారా మీద దాదాపు గా ఈ ... చేయలేదు. చాలా ప్రాంతాల్లో (4) ప్రజలు వారి స్వంత సిద్ధాంత, ఆర్థిక బంధాల వల్ల కలిగిన ఆందు ఖిలాఫత్ కారణం గానే ఉద్యమం లో పాల్గొన్నారు.

ప్రభావ ఫలితాలు

గాంధీగారి రౌలట్ చట్టం సత్యాగ్రహం వివిధ వర్గాలు, మతాల ప్రజలందరికీ ఒక కేంద్ర సమైక్యతా బిందువు (rallying point) కల్పించింది. (X) పంజాబు లో రౌలట్ సత్యాగ్రహ ఉద్యమం లో పెద్ద ఎత్తున పాల్గొన్న ప్రజా

ప్రవాహం / జనసంద్రం ఉద్యమం యొక్క
ఈ లక్షణాన్ని స్పష్టపరుస్తుంది. ఉద్యమానికి
నాయకుడు గాంధీజీ పంజాబు ను ఎన్నడూ
సందర్శించలేదు కూడా! స్థూలంగా చూస్తే
ఉద్యమం గ్రామ ప్రాంతాల్లో కన్నా నగరాల్లోనే
ఉధృతంగా సాగింది.

ఏప్రిల్ 18 న గాంధీజీ
పెచ్చుమీరిన హింస ముఖ్యంగా తన సొంత రాష్ట్రం
లో అహ్మదాబాదు నగరం లోనే హింస చెలరేగడం
తో సత్యాగ్రహాన్ని విరమించాలని
నిర్ణయించారు. సత్యాగ్రహ పోరాటానికి
కావలసిన సన్నద్ధత లేని ప్రజల కి
శాసనోల్లంఘనాన్ని (Civil disobedience)
ప్రతిపాదించి తాను హిమాలయాలంతటి
ఘోరతప్పిదం (Himalayan blunder)
చేశానని గాంధీజీ బహిరంగంగా ఒప్పుకున్నారు.

ఈ రౌలట్ సత్యాగ్రహోద్యమం
యొక్క అతిముఖ్య ఫలితం గాంధీజీ

అఖిల భారత నాయకుడి గా ఎదగడమే!

భారత జాతీయోద్యమం లో ఆయన స్థానం దాదాపుగా ఖరారయి దక్కింది. అప్పటికే కాంగ్రెస్ సమావేశాల మీద కూడా ఆయన నిర్ణయాత్మకమైన ప్రభావాన్ని చూపించడం మొదలు పెట్టారు.

1919 అమృతసర్ కాంగ్రెస్ లో

గాంధీజీ ఇన్ని లోపాలున్నప్పటికీ సంస్కరణల అమలులో భారతీయులు సహకరించాలని ప్రతిపాదించారు. 1920 సెప్టెంబరు లో గాంధీజీ తన సహకార వాది విధానాన్ని మార్చుకుని సహాయ నిరాకరణోద్యమాన్ని ఆరంభించాలని నిర్ణయించారు.

Gist

- సిడ్నీ రౌలట్ కమిషన్ విప్లవాత్మక నేరాల్ని అణచివేసేందుకు సూచనలు
- దాని సూచనల ఆధారంగా రెండు బిల్లులు 1919 ఫిబ్రవరిలో
- ఆ బిల్లుల ప్రకారం ......
- దేశవ్యాప్తంగా వ్యతిరేకత Ex. గాంధీజీ బిల్లుల్ని + అవి బలవంతంగా
- 1919 ఫిబ్రవరి లోనే సత్యాగ్రహ సభ + వారి ప్రతిజ్ఞ
- పశుబలం Vs ఆత్మశోధన / ఆత్మబలం
- రౌలట్ చట్టం అమలైంది 1919 మార్చిలో
- ఉదారవాదులు & అనిబిసెంటు వ్యతిరేకత
  - మాంటేగ్ ఫోర్డ్ సంస్కరణలకి దెబ్బ అని
  - సామాన్యులు శాంతియుతంగా ఉండలేరని
- యువత, పాన్ ఇస్లామిక్ నేతల మద్దతు

- ఉపవాసం, ప్రార్థనలు > హర్తాల్ దినం నాడు చేయాలి
- Delhi Mar 30 న

మిగిలిన నగరాల్లో Apr 6th న హర్తాల్ దినం

దేశవ్యాప్త విజయం

నిషేధిత సాహిత్యాన్ని విక్రయించడం ద్వారా చట్టాన్ని ఉల్లంఘించడం

- గాంధీజీ ని పంజాబు రానీయకుండా అరెస్టు
- సత్యపాల్, కిచ్లూల అరెస్టులు, జలియన్‌వాలాబాగ్ దురాగతం
- లోపాలు
  - → సరైన వ్యవస్థీకరణ లేదు
  - → కాంగ్రెస్ వేదిక పై దాదాపుగా లేనే లేదు
  - → సత్యాగ్రహ సభ సభ్యులు సంఖ్యాపరంగా పరిమితం
  - → ప్రజలు వారి వ్యక్తిగత ఆ,సాం,.. సమస్యల చే కలిగిన అసంతృప్తి వల్లే పాల్గొన్నారు కాని
- వివిధ వర్గాలకు ఒక కేంద్రస్థానం అందించింది +
- గ్రామాల్లో కన్నా నగరాల్లోనే అధికం గా
- అహ్మదాబాద్ లో హింస ... Apr 18 న గాంధీజీ విరమణ.

Himalayan blunder

- అంతిమ ఫలితం గాంధీజీ అఖిల భారత నాయకుడిగా ఎదగడమే
- కాంగ్రెస్ లో సైతం నిర్ణయాత్మక ప్రభావం

1919 అమృతసర్ కాంగ్రెస్ సహాయం

1920 సహాయ నిరాకరణ

Q. మహాత్మా గాంధీ కి దక్షిణ ఆఫ్రికా లోని తన అనుభవాలు భారతదేశంలో తర్వాతి కాలంలో తను నడుపబోయే స్వాతంత్ర్యోద్యమానికి ఎలా తోడ్పడ్డాయి ?

see తె.అ. page : 166

Q. గాంధీజీ కి దేశంలోని ఇతర నాయకులకు ఆశయాల్లోనూ, వాటిని ఆచరణలో పెట్టే విధానాల్లోనూ ఎన్నో భేదాలున్నాయి. ~~ఈ నేపథ్యం~~ లో గాంధీజీ మన జాతీయోద్యమానికి విశిష్ట నాయకుడు ఎలా అయ్యాడో వివరించండి. 3 points

తె.అ. page : 168

1) సామాన్య ప్రజలచే స్వాతంత్ర్య సమరం చేయించాలి
2) సత్యాగ్రహం
3) స్వదేశీ, స్వభాష, ఆధ్యాత్మిక విలువ

1940 Satyagraha

రెండో ప్రపంచ యుద్ధం మొదలవగా
నే బ్రిటను భారతీయుల్ని సంప్రదించకుండానే
తన పక్షాన భారత పాల్గొంటున్నట్లు ప్రకటించింది.
కాంగ్రెసు వర్కింగ్ కమిటీ యుద్ధ లక్ష్యాలను స్పష్టంగా
ప్రకటించాలని ప్రభుత్వాన్ని, సామ్రాజ్యవాదాలపై
తన నిర్ణయాల్ని పునఃపరిశీలించాలని బ్రిటన్ ను కోరింది.
దానికి బ్రిటన్ నుంచి సరైన స్పందన కరువవడం తో
కాంగ్రెసు మంత్రివర్గాలు 1939 అక్టోబరు లో రాజీనామా
చేశాయి. (X) Ramgarh congress, 1940 March

1940 జూన్ 1 న బ్రిటను నాశనం తో
భారత్ కు స్వాతంత్ర్యం సంపాదించడం తనకు సమ్మతం
కాదని, యుద్ధం ముగిసే వరకు వేచి ఉంటానని
గాంధీజీ ప్రకటించారు. అయితే కాంగ్రెసు వర్కింగ్ కమిటీ
అహింసా సూత్రం అంతర్గత స్వాతంత్ర్య పోరాటానికే గాని
దేశరక్షణ, విదేశీ శత్రువుల ఎదుర్కోడానికి
వర్తించదని తీర్మానించింది. దాంతో గాంధీ కాంగ్రెసు
నుంచి విరమించుకున్నారు.

భారతీయుల్ని బుజ్జగించేందుకు
గనుక వైస్రాయి సిమ్లా నుంచి 1940 ఆగష్టు 8
న "ఆగష్టు ప్రతిపాదనలు" చేశారు. అందులో
ప్రధానంగా

ఆగస్టు ప్రతిపాదనలు

1) వైస్రాయ్ కార్యనిర్వాహక సంఘాన్ని అవసరమైతే విస్తరించడం, భారతీయ ప్రతినిధుల్ని చేర్చుకోవడం ద్వారా

2) బ్రిటిష్ ఇండియా ప్రతినిధులు, భారతీయ స్వదేశీ సంస్థానాల ప్రతినిధులతో యుద్ధ సలహా సంఘాన్ని ఏర్పాటు చేయడం

3) యుద్ధానంతర ప్రాతినిధ్య సభ ఏ రూపంలో ఉండాలో నిర్ణయించేందుకు భారతీయుల్లో ఒక సంస్థ ప్రాతినిధ్యానికి కూడా ఆచరణాత్మక స్ఫూర్తి కల్పించడం, రెండు విధాలా తీర్మానాలు చేయాలో, రాజ్యాంగ సూత్రాలు ఇతరాదులు ఏ విధంగా ఉండాలో నిర్ణయించేందుకు కూడా ఆంగ్లప్రభుత్వం అంగీకరిస్తుంది.

ఈ ప్రతిపాదనలు కాంగ్రెస్ ను సంతృప్తి పరచలేకపోయాయి. పైగా ఆగస్టు ప్రతిపాదనల్లో వైస్రాయ్ ముస్లిం లీగ్ ను ఇతర మైనారిటీలను (4) వారి మద్దతు లేని ఏ రాజ్యాంగాన్ని గాని ప్రభుత్వాన్ని గాని భారతదేశంలో అమలు / బ్రిటిష్ ప్రభుత్వం ఎన్నటికీ అంగీకరించదని ప్రమాణపూర్వకంగా చెప్పాడు. ఈ ప్రతిపాదనల్లో

- జాతీయ ప్రభుత్వానికి సూచనలు లేవని
- ఇవి కాంగ్రెస్ వ్యతిరేక శక్తుల్ని (ముస్లిం లీగ్ వంటి) ప్రోత్సహించేలా ఉన్నాయని

కాంగ్రెస్ వాటిని తిరస్కరించింది.

దీనిలో సెప్టెంబరు 15 న అఖిలభారత కాంగ్రెసు కమిటీ గాంధీజీ ని కాంగ్రెసు కు తిరిగి నాయకత్వం వహించమనీ, శాసనోల్లంఘనాన్ని ప్రారంభించమని కోరింది.

సెప్టెంబరు, 1940 లో గాంధీజీ సిమ్లా లో వైస్రాయి తో సుదీర్ఘ చర్చలు జరిపారు, దానిలో ఆయన కూడా భారతదేశం లో ఆంగ్లేయులు తమ విధానాన్ని మార్చుకోరని గమనించారు. (convinced) గాంధీజీ వ్యక్తిగత సత్యాగ్రహాన్ని ప్రారంభించాలని నిర్ణయించారు. ఒక పూర్తిస్థాయి ప్రజా ఉద్యమం ఆంగ్లేయుల యుద్ధకృషి ని అది ఆటంక పరిచే అవకాశం ఉంటుంది, కాని అది గాంధీగారికి గాని కాంగ్రెసు కు గాని సమ్మతం కాదు. అందువల్ల ఉద్యమాన్ని వ్యక్తిగతం గా పరిమితం చేశారు. ఈ సత్యాగ్రహం ఆశయం కూడా పరిమితమైనదే — భారత యుద్ధ కృషి కి ప్రజలు ఉత్సాహం గా మద్దతిస్తున్నారన్న ఆంగ్లేయుల వాదన ని తప్పుని నిరూపించడమే దీని ధ్యేయం.

ఈ సత్యాగ్రహం నైతిక చర్య కాబట్టి దాని ధ్యేయం కూడా నైతికమైందై ఉండాలి. గాంధీజీ దృష్టి లో వాక్స్వాతంత్ర్యం మాటే

నైతిక హక్కు: దాని మీదే మొత్తం ప్రజాస్వామ్య విధానం
ఆధారపడి ఉంటుంది. గాంధీజీ సెప్టెంబరు 27 న
వైస్రాయి ఎదుట వాక్‌స్వాతంత్ర్యాన్ని గుర్తించడమో
లేదా వ్యతిరేకించి దాని పర్యవసానాల్ని ఎదుర్కోవడమో
చేయమన్నారు. వైస్రాయి సమాధానం అసంతృప్తికరంగా
ఉండడం తో కాంగ్రెసు వర్కింగ్ కమిటీ అక్టోబరు 11 న
"వ్యక్తిగత సత్యాగ్రహం" ఆరంభించాలని నిర్ణయించింది.

ఎంపిక చేసిన సత్యాగ్రహులు ముందుగా
మాజిస్ట్రేటు కి యుద్ధ వ్యతిరేక ఉపన్యాసం సమయం,
స్థలం తెల్పుతూ ఉపన్యాసమివ్వాలి. ఒకవేళ ప్రభుత్వం
వారిని అరెస్టు చేయక పోతే వారంతా ఢిల్లీ పయన
మవ్వాలని (ఢిల్లీ చలో ఉద్యమం) నిర్ణయించారు.

1940 అక్టోబరు 17 న వినోబా
భావే తొలి సత్యాగ్రహి అయ్యారు. గాంధీజీ
ఎంపిక చేసిన వల్లభాయి, నెహ్రూలు సత్యాగ్రహం చేయక
ముందే అరెస్టయ్యారు.

1940 అక్టోబరు 17 నుంచి 1941
డిసెంబరు దాకా ఈ వ్యక్తిగత సత్యాగ్రహ ఉద్యమం
నాలుగు దశలు గా సాగింది.

1) మొదటి దశలో గాంధీజీ స్వయంగా ఎంపిక చేసిన
వినోబాభావే వంటి కొందరు మాత్రమే సత్యాగ్రహం

చేయువ్యక్తిగా కోరబడ్డారు.

2) 1940 నవంబరు నుండి 1941 జనవరి దాకా సాగిన రెండవ దశలో కాంగ్రెసు వర్కింగ్ కమిటీకి, అఖిల భారత కాంగ్రెసు కమిటీకి, కేంద్ర, ప్రావిన్షియల్ శాసనసభలకు ప్రాతినిధ్యం వహించేలా సత్యాగ్రహులను ఎన్నుకున్నారు, వారి సంఖ్య 607. వారిలో పటేలు, రాజగోపాలాచారి, ఆజాద్ వంటి ప్రముఖులున్నారు.

3) 1941 ఏప్రిల్ దాకా సాగిన మూడవ దశలో విస్తృతత పెరిగింది. స్థానిక కాంగ్రెసు సంస్థలు జాబితాలను తయారు చేశాయి. 2200 మంది కాంగ్రెసు మనుషులు జైలు(పాలయ్యారు) కెళ్లారు.

4) నాల్గవ దశలో సామాన్యులు (rank and file) కూడా చేర్చుకోబడ్డారు, 1941 వేసవి మధ్య నాటికి 20,000 మంది అరెస్టయ్యారు.

జపాన్ ఉత్పాతం[1] దేశాన్ని చుట్టు ముట్టే దాకా ఈ వ్యక్తిగత సత్యాగ్రహ ఉద్యమం కొనసాగింది. అప్పటికల్లా 25,000 మందిని అరెస్టు చేశారు. 1941 డిసెంబరు లో కాంగ్రెసు వర్కింగ్ కమిటీ ఉద్యమాన్ని ఆపివేయాలని[2] నిర్ణయించింది. పైగా ఈ కొత్త పరిస్థితుల్లో వర్కింగ్ కమిటీ

విదేశీ (శత్రు దాడి) సామ్రాజ్య పట్ల కూడా ప్రత్యేక రక్షణ లేని గాంధీజీ స్వాతంత్ర్య (3) అంగీకరించడం లేదని ప్రకటించింది. (35)

దాంతో, గాంధీ ఉద్యమ నాయకత్వాన్ని రాజీనామా చేశారు. ప్రభుత్వం (4) ఖైదీల విడుదల చేసి ఉద్యమం తగ్గించేందుకు ప్రయత్నించింది.

1940 నవంబరు - 1941 ఫిబ్రవరి మధ్య అనేక మంది ప్రముఖ కాంగ్రెసు నాయకులు జైలుకెళ్లారు, కాని పరిమితంగా (1) పాల్గొనే ప్రభావం, కాంగ్రెసు వారి పై గాంధీజీ (2) విధించిన నియంత్రణలు వల్ల ఉద్యమం పెద్దగా ఏమీ సాధించలేదు. ఈ సందర్భంలో కాంగ్రెసు వారే తగిన ఆసక్తి (3) చూపలేదు. ఉదాహరణకు బీహారు లో సత్యాగ్రహం చేసేందుకు ఎంపికైన అనేక మంది కాంగ్రెసు వారు మున్సిపల్ సంస్థల్లోని వారి పదవుల్ని వదిలేందుకు ఇష్టపడలేదు. వారు నిరాకరించడమో లేదా అయిష్టంగానో అతి నెమ్మదిగా వ్యవహరించడమో చేశారు.

ఈ కాలవ్యవధిలో ప్రపంచయుద్ధం కొత్త మలుపు తిరిగింది. జపాను ఆగ్నేయాసియా ని జయించింది. రష్యా, అమెరికా, చైనా లు బ్రిటన్ పై దాని భారతవిధానాన్ని పునస్సమీక్షించాల్సింది గా ఒత్తిడి తెచ్చాయి. ప్రభుత్వం అనేక మంది ఖైదీల్ని విడుదల చేసింది. రంగూన్ జపాన్ వశం పడగానే బ్రిటిషువారు భారత్ కు క్రిప్స్ మిషను పంపాలని నిర్ణయించారు.

(X) బ్రిటిష్ ప్రభుత్వ మొండి వైఖరి, కార్యకలాపాలకై వామపక్షం వారి ఒత్తిడులు మరింత తీవ్ర విధానం పై చర్యలు తీసుకోవాల్సిందిగా ఒత్తిడి తెచ్చారు. 1940 మార్చి లో జరిగిన రాంగఢ్ కాంగ్రెస్ లో కాంగ్రెస్ సంస్థ శాసనోల్లంఘనానికి సిద్ధమని నిర్ణయించబడిన వెంటనే శాసనోల్లంఘనం ఉంటుందని ప్రకటించింది. దాని ఉద్యమ రూపం, సమయం మొదలైనవి పూర్తిగా గాంధీజీ వ్యక్తిగత విచక్షణ కే వదిలేసింది.

Gist

- WW II కాంగ్రెస్ రాజీనామా 1939 అక్టోబరు
- Ramgarh Congress 1940 మార్చి
- 1940 జూన్ గాంధీ కాంగ్రెస్ నుంచి విరమించుకోవడం
- August proposals 1940 Aug 8 ... Cong తిరస్కారం
- 1940 Sept. Cong గాంధీని ఆహ్వానించి నాయకత్వం కోరడం
- 1940 Sept. గాంధీ-వైస్రాయ్ చర్చలు -- వ్య. స. నిర్ణయం
- "వ్యక్తిగత" 1) WW II లో బ్రిటన్ ని ఇబ్బంది పెట్టకూడదని
  2) అదే సమయం లో భారత మనస్ఫూర్తిగా వెల్లడించడం వేదని
- వాక్ స్వాతంత్ర్యం 1940 అక్టో 17 న
- ⊙ Delhi చలో ఉద్యమం
- నాలుగు దశలు ← 1940 అక్టో / 1940 Nov - 1941 Jan / 1941 Apr / 1941 Dec
- ఉద్యమ స్వభావం
- స్వభావం & పరిణామాలు
- బ్రిటన్ పై మిత్రదేశాల ఒత్తిడి -- క్రిప్స్ రాయబారం

"Gandhiji's mystique consisted of a union of original ideas with a remarkable flair for tactics and an uncanny insight in the mass mind." Elucidate.

(1999)

"గాంధీ గారి మార్మికత లో (సొంత మౌలిక) భావజాలం సామాన్య ప్రజల మనోగతాన్ని అవగతం చేసుకోవడం లాంటి లో పాటు ప్రజల నాడి పట్టడం లాంటి అపూర్వ ప్రావీణ్యం, కొత్త ఎత్తుగడలు మేళవించి ఉన్నాయి"

మోహన్‌దాస్ కరంచంద్ గాంధీ

అవశ్యం గా ఒక మార్మికుడు. ఆయన తన మార్మిక అనుభవాల గురించి అంతగా మాట్లాడకపోయినా ఆత్మ విమర్శల్లో, బాధాకరమైన అంతర్గత సంఘర్షణల్లో ఆయన సందిగ్ధాన్ని తొలగించి మనసుకు ప్రశాంతతను అందించడంలో అంతర్గత / అంతరంగ వాణి దోహదపడిన సందర్భాలు కోకొల్లలు. ఆయన రాజకీయ చర్యలన్నీ ఆయన మతదృక్పథం చేత ప్రభావితమయ్యాయి. ఆయన గాంధీ (అన్ని) సర్వమత సమానత్వాన్ని నమ్మారు. ఆయన మతం కేవలం ధార్మికమో, భగవద్దర్శన తపనో కాదు. ఆయన మతమంటే సార్వజనీన, సదా విస్తరించే సత్యస్వరూపాన్ని అన్వేషించడం. ఆయన కు తెలుసుకోవడమంటే చేయాలని తపన పడటం, నమ్మడమంటే

సత్యం లో ప్రమేయమవడం, నిరంతరంగా
నిర్విరామంగా జీవితాంతం. సత్యం యొక్క ధ్యేయం
ఆత్మ వివేచన, పరిపూర్ణత్వం లేదా అన్వేషణ,
ఆత్మ యొక్క అందరి యొక్క పరిపూర్ణత్వం. దీన్ని
చేరుకోవడానికి ఆయన సత్యాన్వేషణల మార్గాన్ని
ప్రవచించారు. దీన్నే ఆయన 'సత్యాగ్రహం' అని
పిలిచారు.

అన్వేషణ లో అహింస, అన్వేషణ ను
ఆటంకపరిచే వారిని ప్రేమించగలగడం, ఆత్మ త్యాగం
ద్వారా వారిని ఒప్పించడం, సత్యం లేదా
స్వాతంత్ర్యాన్ని, ఆస్తిని కడకు జీవితాన్నైనా త్యాగం
చేయగలగడం అవసరం. థోరియు, టాల్‌స్టాయ్ లు
చెడు కి నిరోధించేయరాదని చెప్పిన పద్ధతి/
చెడు కి నిరోధించేయరాదని చెప్పిన పద్ధతి
బాధించిన విధానం కాదు. సత్యాగ్రహం ద్వేషాన్ని వారించి,
ప్రత్యర్థుల్లో పవిత్రత ని, మానసిక స్థిరత్వాన్ని సాధిస్తే
తద్గ్రాహ్యసత్యులలో పెడదోవ పట్టినవాళ్ళు ఎదుటి పక్షం
వారిని సరైన మార్గం లో పెట్టగలవని నమ్మేవారు
గాంధీగారు. (సరైన) ఉన్నతాశయాల కోసం
ఉన్నత మార్గాల్ని అవలంబిస్తే నిజమైన విజయం
లభిస్తుందని ఆయన నమ్మారు.

(1) సత్యాగ్రహి తాను తప్పని నమ్మిన

దానికి లొంగడాన్ని పూర్తిగా నిరాకరించాలి. తప్పుచేసే వాడికి వ్యతిరేకంగా జరిపే పోరాటంలో అతడు బాధల్ని ఇష్టపూర్వకంగా అనుభవించాలి. ఈ పోరాటం అతని సత్యం పై ప్రేమలో భాగమవ్వాలి. చెడుని వ్యతిరేకిస్తున్న అతడు చెడుని చేసేవారిని ప్రేమించగలగాలి. అతడు ద్వేషానికి ఎట్టి తావూ ఇవ్వరాదు. దీని కై అతడు పూర్తి నిర్భయుడుగా ఉండాలి. ఎలాంటి పర్యవసానానికైనా భయపడక చెడుకి తలవొంచరాదు.

సత్యాగ్రహ

శాంతి భావజాలం

గాంధీగారి ప్రకారం బలహీనులు హింసకి వారి ఆయుధం కాదు. కేవలం బలవంతులు శక్తిమంతులు మాత్రమే దాన్ని ఆచరించగలరు. అదే సమయంలో ఆయన పిరికితనాన్ని వ్యతిరేకించారు. 1926 లో 'యంగ్ ఇండియా' లో 'ఎక్కడైతే హింస (క్రూరుల-పశువుల) జంతు న్యాయమో అక్కడ అహింస మన మానవ జాతి కి న్యాయం' అని రాశారు. అయితే పిరికితనం, హింస ల మధ్య దేన్నైనా ఎన్నుకోవాల్సి వస్తే నేను హింసనే ఎంచుకుంటానన్నారు. భారతదేశం తన గౌరవాన్ని తానే నిస్సహాయంగా పిరికితనంలో చూస్తూ ఉండిపోవడం కంటే తన గౌరవాన్ని కాపాడుకోవడం కోసం ఆయుధాలు స్వీకరించడాన్నే నేను సమర్థిస్తానని అన్నారు. ఆయన జీవిత

అహింస

అహింసల రూపంలో ఆయన సత్యం, అహింస లను
సదా తలుచుకోవడంలోనే ఉంది.

చరిత్రలో మును పెన్నడూ లేనంత విస్తృతంగా
లో గాంధీజీ సత్యాగ్రహాన్ని వాడారు. ప్రపంచ చరిత్ర
లో దేశ స్వాతంత్ర్యం కోసం సత్యాగ్రహం ఆయుధాన్ని
ప్రయోగించడం విలక్షణమైంది. గాంధీ గారి మతం
సత్యం, అహింసలనే స్తంభాల పై నిలబడింది. ఆయన
దృష్టి లో (దైవం) సత్యం ఏ ఒక్క మతస్థుల
స్వత్వాధిపత్యం లోనిది కాదు. సత్యం విశ్వజనీనమైంది.
అన్ని మతాల్లో ఉన్న సారూప్యతల ను గ్రహించి
వాటి విస్తృత ని బోధించేందుకే ఆయన తన
జీవిత కాలం లో కృషి చేశారు. విశ్వ మానవ
విస్తృత & సత్యాన్వేషణ లే సాధనాలని ఆయన
నమ్మారు.

(2) (తనకు ● సత్యం, అహింస ల పట్ల
గల భావజాలాన్ని సారూప్య జనుల మనోగతాన్ని
అవగాహన చేసుకోవడం లోని ఔన్నత్య ప్రావీణ్యం, చక్కని
యుక్తులతో మెప్పించడం లోనే గాంధీ గారి
విజయం దాగుంది. ఈ విషయం ఆయన
దక్షిణాఫ్రికా లోని సత్యాగ్రహాల &

భారత దేశం లో అహింసా విధాన కి ప్రయోగంగా (41)
నిర్వహించిన పోరాటాల్ని వివిధ ఘటనల ద్వారా
తెలుసుకోవచ్చు)

దక్షిణాఫ్రికా లోని గాంధీ 22 ఏళ్ల
పోరాటం లో రెండు ముఖ్య దశలున్నాయి —

1) 1894 - 1906 మధ్య దక్షిణాఫ్రికా ప్రాంతాలు
బ్రిటిష వలసలు గా పరిగణించబడ్డ రోజుల్లో తొలిదశ

2) 1906 నుంచి దక్షిణాఫ్రికా ప్రాంతాలు ఏకీకృతమై
స్వేచ్ఛా రాజ్యం ఏర్పాటైన 1914 లో గాంధీ-స్మట్స్
ఒప్పందం అమలు దాకా సాగిన రెండో దశ

(3) తొలిదశ లో భారతీయుల ఆత్మగౌరవాన్ని
కించ పరిచే చట్టాల నిరాకరణ, పోల్-టాక్సు లపై పోరాటం
జరిపారు. ఈ పోరాటాన్ని గాంధీగారు సత్యాగ్రహానికి
కేంద్రీకృతమవడం ద్వారా సాధించిన శక్తి తో నిష్క్రియాత్మకంగా
ఉధృతమైన శక్తి తో ముందు వివరాల పరిగణన లో సాధించారు.
ఫలితంగా ట్రాన్స్‌వాల్ లో చట్టాలు నిలిపివేయ
బడ్డాయి. కాని ఈ ఉద్యమం తాత్కాలికమైంది.
ట్రాన్స్‌వాల్, ఆరెంజ్ ప్రాంతాలు స్వేచ్ఛా ప్రభుత్వం
సంపాదించాక తిరిగి రిజిస్ట్రేషన్ చట్టాన్ని చేశారు.
గాంధీజీ దీనికి స్పందన గా సామూహిక సత్యాగ్రహాన్ని
చేపట్టారు. వేలమంది భారతీయులు స్త్రీలు, పిల్లలు

సత్యాన్వేషణ లో 'మార్పు' చిహ్నాలు.

1914 లో భారతీయులు విముక్తి పొందారు.

1914 లో ఇండియన్ రిలీఫ్ చట్టం చేయడం తో దక్షిణాఫ్రికా పోరాటం సమసింది. గోఖలే ఈ విజయాన్ని గాంధీ గారి ఇంద్రజాలం గా చెప్పారు, ఆయన లోని అద్భుత శక్తి సామాన్య ప్రజలని వీరులు గా మార్చిందని అన్నారు. "గాంధీ తనలో అద్భుతమైన ఆధ్యాత్మిక శక్తి కలిగి ఉన్నారు, అది తన చుట్టూ ఉన్న సాధారణ మనుషుల్ని గొప్ప నాయకులు గా త్యాగవీరులు గా మార్చే శక్తి" అని గోఖలే అన్నారు.

తన పోరాటం లో వ్యక్తిగత

అనుభవాల్ని ఎదుర్కొన్న ప్రతిసారి ఆయనలో ఒక మానసిక స్పందన, జీవన విధానం లో ఒక మార్పు, ఒక వైరాగ్య భావం కలిగి చూసేవి. వాటిలో వ్యక్తిగత ప్రవర్తన కి చెందిన భోజనం, దుస్తులు, ఆరోగ్యం, నమ్రత, ఉపయోగకరమైన పనులు, ప్రార్థనలు వంటివి ఉండేవి. వీటి వివరాలు, పద్ధతులు ఫీనిక్స్ పార్కు, టాల్‌స్టాయ్ ఫార్మ్ లలో పరీక్షింపబడ్డాయి. దక్షిణాఫ్రికా లో

(4) పోరాటం ముగిసే నాటికి ప్రభుత్వ నిర్బంధనల వల్ల (43)

జీవితం క్లిష్టం గా రూపొందింది. ఈ వ్యూహం (tactic)

ఆయుధాలు లేని ప్రజల హృదయాలకు

మరింత చేరువ చేసింది.

భారత దేశం కు తిరిగొచ్చాక

ఆయన అహ్మదాబాదు లో 1916 లో సబర్మతి

ఆశ్రమాన్ని నెలకొల్పారు, ఇక్కడ ఆయన స్నేహితులు,

అనుచరులు సత్యం, అహింసల్ని పాటించడం, శ్రమించడం

(5) చేసేవారు. సిద్ధాంతాల్ని ఆచరణలో సాధించేందుకు ప్రయోగాల్ని చేపట్టడం

ఆయన యుక్తి. భారతదేశం లో తన మొదటి సత్యాగ్రహ

ప్రయోగాన్ని 1917 లో చంపారన్ లోని నీలిమందు

రైతుల కష్టాల్ని తీర్చడానికి ప్రయోగించారు. (అతని)

ఆయన ప్రతిష్ఠకి భయపడిపోయి ప్రభుత్వాధికారులు ఆయన్ని

చంపారన్ విడిచిపొమ్మని ఆజ్ఞాపించారు. ఆయన దాన్ని

ధిక్కరించి విచారణ కు జైలుకు సిద్ధమయ్యారు. చివరికి

ప్రభుత్వం దిగొచ్చింది, రైతుల కష్టాలు తీరాయి. 1918 లో

అహ్మదాబాదు మిల్లు కార్మికుల కోసం ఆయన

ఉపవాసం / ఆమరణ నిరాహార దీక్ష చేశారు.

ఈ సందర్భం లోనే ఆయన సైకిల్ తొక్కారు

కారు లో తిరగడం మాని ఇసుక దిబ్బల పై నడిచి రావడం

చేశారు. ఇలా అన్ని విధాలా కార్మికుల కష్టాల్ని

స్వయంగా అనుభవించారు. 1918 లోనే ఖేడా

ప్రాంత క్షేత్రాలలో సత్యాగ్రహం చేయించారు.

ఈ [ప్రాంతీయ] స్థానిక విజయాలన్నీ

గాంధీజీ ని సాంప్రదాయ ప్రజల కు చేరువ చేశాయి.

గాంధీ సాంప్రదాయ మేధావుల కు ప్రాధాన్యం చూపడంలేదని

సానుభూతి కాదు సహానుభూతి గాను తన జీవితాన్ని, తన జీవన విధానాన్ని

(7) సాంప్రదాయ మేధావుని లో మమేకం చేసుకున్నారు.

క్రమంగా ఆయన పేద భారతీయులకి చేరువయ్యారు.

కాంగ్రెస్ కార్యకర్తల్ని గ్రామాలకు వెళ్ళమని చెప్పి

భారతదేశం గ్రామాల్లోనే నివసిస్తుందని చెప్పారు.

ఆయన వ్యక్తిగత శైలి కూడా ఆయన యుక్తి ఫలితమే. యుక్తి

శ్రమ శక్తి గౌరవాన్ని చాటేందుకు గాను ఆయన

నిత్యం నూలు వడికే వారు. ఖద్దరు వస్త్రాలనే

కాంగ్రెస్ వాదుల యూనిఫారం గా మారింది.

1919 లో రౌలత్ చట్టాల కు వ్యతిరేకంగా

ఆయన దేశ ప్రజలందరి కి సత్యాగ్రహ పిలుపునిచ్చారు.

ప్రజలు ఉత్సాహంగా స్పందించారు.

ఖిలాఫత్ ఉద్యమం గాంధీజీ

హిందూ ముస్లిం ఐక్యత కు సువర్ణావకాశం గా

భావించారు. ఖిలాఫత్, పంజాబు తప్పిదాల కు

వ్యతిరేకం గా గాంధీజీ కాంగ్రెస్ చేత 1920

లో సహాయనిరాకరణోద్యమం ఆరంభింప

చేశారు. ఈ ఉద్యమం నింమళ్యవం లోకిలోనూ జాగృతి అయింది. 1922 ఫిబ్రవరి లో గాంధీజీ తాను ప్రజా శాసనోల్లంఘనాన్ని మొదలుపెడతానని ప్రకటించారు. కానీ ఫిబ్రవరి 5 న చౌరీచౌరా సంఘటన జరిగింది. ఇది, దేశంలోని వివిధ ప్రాంతాల్లో ముందు జరిగిన ఇతర హింసాత్మక సంఘటనల వల్ల ఉద్యమం సులువుగా హింసాత్మకంగా ప్రజా చైతన్యం వెల్లువలా

(9) మారిపోతుందని ఉద్యమాన్ని బట్టి గాంధీజీ భావించారు. అందుకే ఆయన ఉద్యమాన్ని నిలిపి వేయాలని నిర్ణయించారు. ఇది ప్రజల నాడిని పసిగట్టడం లో ఆయనకున్న నిరుపమాన ప్రావీణ్యాన్ని చాటుతుంది. అనేకమంది ఈ నిర్ణయాలు గాంధీజీ వ్యక్తిగతంగా భాగమేనని నమ్మారు. ఫలితంగా ప్రజా శాసనోల్లంఘనం నిలిపి వేయబడింది. సహాయనిరాకరణోద్యమాన్ని ఇలా అర్థాంతరంగా నిలిపి వేయడాన్ని సుభాష్ చంద్రబోస్ 'జాతీయ విపత్తు' గా అభివర్ణించారు. ఎవరెన్ని విమర్శలు చేసినా జనుల మనోగతం అవగాహనైన అవగాహన చేసుకున్న గాంధీజీ మాత్రం ఉద్యమం నిలిపి వేయాలన్న తన నిర్ణయాన్ని మార్చుకోలేదు.

1930 లో గాంధీజీ జరిపిన

ఉప్పుసత్యాగ్రహం లో కూడా ఆయన ?

సామాన్య ప్రజల పట్ల తన అభిమానం వెల్లడించింది.

ఉల్లంఘించడానికి ఉప్పు సంబంధం ఎందుకు

(10) ఎన్నుకున్నారో మొదట్లో అందరికీ అర్థం కాకపోయినా

తర్వాత దానిలోని మర్మం అర్థమై గాంధీగారి

చాతుర్యానికి అంతా ముగ్ధులయ్యారు. 1931 లో

గాంధీ-ఇర్విన్ ఒప్పందం జరగడం ఉద్యమం

తాత్కాలికంగా నిలిపి వేయబడింది. గాంధీగారి

సత్యాగ్రహ సిద్ధాంతం లో ఎదుటి వారికి

హృదయ పరివర్తన చూపడానికి తగిన టైం

(11) అవకాశం ఇవ్వాలన్నది నియమం గా కనబడుతుంది.

ప్రజా ఉద్యమాలు నిర్వహించడం

లో గాంధీజీ గొప్ప నేర్పు చూపారు. అందుకు

నిమ్న ప్రజానీకం పై వారి మనస్తత్వం పై

ఆయనకు ఉన్న అవగాహన ఉండడమే కారణం.

ప్రజా ఉద్యమాలు తప్పనిసరిగా పరిమితకాలానికే

(12) చెంది ఉండాలి, అవి అపరిమితం గా నిరంతరం

సాగవు, ఎందుకంటే ప్రజల త్యాగాల

త్యాగ సామర్థ్యం అనంతమైనదేమీ కాదు.

~~విద్యార్థుల~~/ విద్యార్థుల్ని ఉపయోగించి గాంధీగారి ప్రజాఉద్యమాలు
S-T-S ప్రాముఖ్యతని గమనించవచ్చు. కాంగ్రెసు సోషలిస్టులు
1934 లో కాంగ్రెస్‌సోషలిస్టుపార్టీ ఏర్పాటు చేసింది. ఈ
ఉద్యమం స్వాతంత్ర్యాన్ని సాధించలేక పోయినా 26
జనవరి ఆగస్టు రెళ్లు ఒక వారి (ప్రజల) స్వాత
మనస్సుల్లో స్వాతంత్ర్యం పండేలా చేసింది, వారు
వారి హృదయాల్లో స్వాతంత్ర్యం పొందారు.

1940 లో కూడా ప్రజల నాడి
గమనించిన గాంధీజీ ఈ పరిస్థితుల్లో ప్రజాఉద్యమం
(13) చేపట్టే ఒక తప్పు ఆక్షేపాల యుద్ధయత్నాల్ని
నిరోధిస్తుందని గ్రహించి వ్యక్తిగత సత్యాగ్రహాన్ని
ప్రవేశపెట్టాడు.

తర్వాత 1942 లోనూ ప్రజలలో
ఏదో సాధించాలన్న గమనించి ఆయన క్విట్ఇండియా
ఉద్యమాన్ని 'చేయండి లేదా చావండి'
(14) (Do or Die) అనే నినాదాన్ని ఇచ్చాడు,
ప్రజలవర్షం చేసుకోవడం లో ఆయన పరిపక్వత ఒక దర్పణం.

ఈ విధంగా గాంధీజీ జీవితం
లో దక్షిణాఫ్రికా కాలం నుంచి భారత
స్వాతంత్ర్యసంపాదన వరకూ ఆయన

చరిత్రల వెనుక ఆయన మార్గాల్లో అందులు
మొదలు లక్ష్యాల భావాలు, సామ్రాజ్యవాదుల
మనగలిగిన వివాదం చేసినా ప్రతిభ విషయాలు
సమ్మిళితమై ఉన్నాయి.

(x) రాజకీయ ధ్యేయాల కోసం కాక సామాన్య ప్రజల
కష్టాలు తీర్చడమే ధ్యేయంగా గల ఉద్యమాల్లో
(6) మొదట నిర్వహించి తద్వారా వారి మనస్సుల్లో
తనకు శాశ్వత స్థానం ఏర్పరుచుకొని ఆ తర్వాత
వారందర్నీ రాజకీయ ధ్యేయ సాధన దిశగా
తన వెంట నడిపించుకొనిపోగలగడం ఆయన
యుక్తి.

ఆలోచనపరంగా ప్రాంతీయ ఉద్యమాలు
నిర్వహించినా శాసన చట్టాలపై దేశప్రజలందరికీ గల
తీవ్ర నిరసన ని గమనించి ప్రజల మనసు బాగా చదివి
(8) ఆ సమయంలో "దేశద్రోహం" సత్యాగ్రహానికి పిలుపునిచ్చి
సరైన సమయంలో జాతీయ వేదికపై తిరుగులేని
నాయకుడిగా పైకి రాగలగడం ఆయన చాకచక్యానికి
తార్కాణం.

ప్రత్యక్ష రాజకీయాలకి విరామం కావాల్సి
వచ్చినప్పుడు గాంధీజీ నిర్మాణాత్మక కార్యక్రమాల ద్వారా
(15) ప్రజానీకానికి చేరువలో ఉండేవారు. ఇలా సదా ప్రజానీకం
ను విడిచిపెట్టకుండా ఉండటమనేది వారి మనసు దోచిన
నాయకుడిగా మిగిలిపోవడానికి తోడ్పడిన ఆయన యుక్తి
అని చెప్పవచ్చు.

---

1. సొంత భావజాలం – సత్యం & అహింస
2. link para
3. దక్షిణాఫ్రికా 1894 – 1906
   1906 – 1914 గోఖలే → ఆధ్యాత్మిక శక్తి
4. స్వీయ నిర్బంధాలు -- జీవితం సాదాసీదాగా -- ప్రజలకి చేరువ
5. సబర్మతి -- సిద్ధాంత ఆచరణలో సొంత ప్రయోగాలయాన్ని
6. మొదటి సంవత్సరాలలో ఉద్యమాల్లో [illegible] గా గల ఉద్య--
7. సామాన్యులతో మమేకం
8. నైతిక సమయాల్లో <u>దేశప్రేమ</u>
9. స.ని.ఉ. మధ్యలో నిలిపివేయడం
10. ఉప్పు సత్యాగ్రహం
11. హృదయ పరివర్తన & అవకాశం ఇవ్వడం
12. ప్రజా ఉద్యమ పరిణామ కాలానికి S – T – S
13. వ్యక్తిగత సత్యాగ్రహ
14. ఓపిక నశించిపోవడాన్ని గమనించి Do or Die
15. నిర్మాణాత్మక కార్య. ద్వారా సదా ప్రజలతో ఉండటం...

The Appeal of Gandhi

— Sumit Sarkar

* దక్షిణాఫ్రికా లోని ప్రత్యేక పరిస్థితుల వల్ల వైవిధ్య మతాల, కులాల, వర్గాల ప్రజలు- హిందూ, ముస్లిం, పార్శీ, క్రైస్తవులు ; గుజరాతీలు దక్షిణ భారతీయులు ; ఉన్నతవర్గాల వ్యాపారులు ఒప్పందపు కూలీలు గని కార్మికులు అందరి చేతా గాంధీజీ 1913 లో దేశవ్యాప్త నడక (march) (మార్చ్) చేయించారు. ఇలా అన్ని వర్గాల వారిని ఏకత్రాటిపైకి తీసుకురాగల నేర్పు గాంధీజీ అక్కడే సంపాదించారు.

① దక్షిణాఫ్రికా అనుభవం గాంధీజీని మన దేశం లో మొదటి నుంచే అఖిల భారత నాయకుని గా భారత్ లో ఆయన రాక ఆది నుంచే అఖిల భారత నాయకుని గా చలామణించడం తోడ్పడింది. తిలక్, లాజపతిరాయ్, పాల్ వంటి ఇతర నాయకులంతా అవశ్యంగా ప్రాంతీయ (ప్రాంతాలు) ఆధారాలు కలిగిన వారే.

దక్షిణాఫ్రికా ఆయన్ని ఓ విధంగా అంతర్జాతీయ వ్యక్తి ని చేసింది. అనేక మంది దక్షిణాఫ్రికా భారతీయులకు & ఇంకా భారత్ లోని వివిధ ప్రాంతాల్లో ఉన్న తమ కుటుంబ సభ్యులతో సంబంధాలుండడం వల్ల గాంధీగారి పేరు

భారత దేశమంతటా వ్యాపించబడాలి & ప్రచారం చేయాలి.
సబర్మతి ఆశ్రమం (1915) లో తొలి పాలకవర్గంలోని
సభ్యుల్లో 13 మంది తమిళనాడు నుంచి వచ్చినవారు —
ఇది నాటి మరే భారతీయ నాయకుడికైనా
ఊహకు కూడా అందని విషయం.

2) గాంధీజీ జీవితాంతం హిందూ-ముస్లిం ఐక్యత ఆవశ్యకతని గుర్తించడం, అది ఆచరణసాధ్యమని విశ్వసించబడాలి & కారణం దక్షిణాఫ్రికా అనుభవాలే. దక్షిణాఫ్రికా ఉద్యమాల్లో ముస్లిం వ్యాపారులు ఎంతో ఉత్సాహంతో పాల్గొన్నారు.

ప్రాథమిక గాంధీయ శైలి :

ప్రాథమిక గాంధీయ శైలి 1906 తర్వాత దక్షిణాఫ్రికాలో రూపుదిద్దుకుంది. ఇందులో క్రమశిక్షణ గల కేడర్ను ఫీనిక్స్ సెటిల్మెంట్ లో టాల్‌స్టాయ్ ఫార్మ్ లో కఠిన జాగ్రత్తగా శిక్షణ ఇవ్వడం ఇమిడి ఉంది. ఆశ్రమాలయాల సహాయంతో సత్యాగ్రహంలో

- నిర్దిష్ట చట్టాలని (తప్పనిసరి రిజిస్ట్రేషన్, ప్రవేశ పర్మిట్లు, వర్తక లైసెన్సులు మొ॥) శాంతియుతంగా ఉల్లంఘించడం
- సామూహికంగా అరెస్టవ్వడం
- అప్పుడప్పుడు హర్తాళ్ చేయడం

• spectacular marches
• సంభ్రమం గొల్పే మార్చ్ లు చేయడం.

అందులోని పైన చెప్పిన పద్ధతులతో పాటుగా వ్యవస్థాపరమైన ముఖ్యంగా ఆర్థిక సంబంధ వివరాల పట్ల సూక్ష్మ ఏకాగ్రత(1) కనబర్చడం జరిగేది. చర్చలకి, రాజీలకి(2) సన్నద్ధత వ్యక్తమయ్యేది. ఒక్కొసారి ఆకస్మికంగా(3) ఏకపక్షం గా విరమించిన సందర్భాలూ ఉండేవి, ఇవి ఏ మాత్రం ప్రజాదరణ పొందే విరమణలు కావు. (1908 జనవరి లో లాంటి సత్యాగ్రహాన్ని స్మట్స్ వాగ్దానం పై విరమించు కోవడం, వెంటనే ఆ వాగ్దానం ఉల్లంఘించబడటం జరగడం లో మీర్ ఆలం పఠాను గాంధీ పై ఆకస్మికంగా విరమించినందుకు దాడి చేశాడు)

వీటితో పాటు సత్యాగ్రహం లో భాగం గా శాకాహారం, ప్రకృతి వైద్యం, బ్రహ్మచర్యం వంటి వాటిని అలవర్చుకోవడం ఉంటాయి.

మొత్తం గా సత్యాగ్రహం లేదా మార్గం గాంధేయ శైలి ద్వంద్వ ప్రభావం కలిగింది – సామాన్య ప్రజల్ని ఆకర్షించడం, ఒకే సమయం లో ప్రజా చర్చల్ని నాయకుడు ముందుగానే నిర్ణయించిన కొన్ని పద్ధతులకు రూపాలకు కఠినంగా

కట్టుబడి ఉండేటట్లు చేయడం ముఖ్యంగా అధికారుల నిబద్ధులై ఉండేట్లు చేయడం.

— o —

అహింస, సత్యాగ్రహాలు గాంధీ విమర్శన, ధోరణి, లౌకికతత్వం ల ప్రభావం దేశం ప్రధానంగా గాంధీజీ వ్యక్తిగతంగా లోతుగా భావించి రూపొందించిన అతని (వాస్తవ) స్వంత ఆలోచనలు ప్రతిఫలించిన లౌకికత నిష్పత్తి.

సత్యం కోసం అన్వేషణే మానవ జీవిత ధ్యేయం. అయితే ఎవరూ పూర్తిగా సత్యం తెలుసుకోవడం కష్టమని చెప్పి ఇతరులు తమకు అర్థమైన హింసా సత్యాన్ని ఇతరుల పై పెట్టేందుకు హింసను ఆచరించడం పాపం. అయితే గాంధీజీ జీవితం తత్వ గురువే గాక రాజకీయవేత్త కూడా కాబట్టి పూర్తి రాజకీయ అవసర కాలంలో సైన్యంలో చేర్చారు. (యుద్ధానంతరం రాజకీయ సదుపాయాల కోసం 1918 లో సైనిక నియామకాల కోసం ప్రచారం చేయడం) తరచుగా రాజకీయాలు హింసాత్మకంగా మారినందున వెంటనే ఉద్యమాన్ని ఆపడం కూడా మినహాయించి ఆయన పలుమార్లు ఉద్యమించడం కూడా వ్యక్తుల్లో గుప్పెడు సమస్యల్ని సృష్టించింది.

చారిత్రకంగా శిష్ట వ్యక్తులతో లౌకికవాద

కలిగి వస్తున్నది — ఆదాయ సంక్షోభ

'నియంత్రిత ప్రజా ఉద్యమం' చాలా చక్కగా

నాటి సాంఘికంగా నిర్లక్ష్యానికి లోనైన భారతీ

ప్రజా వర్గాల వారి ఆకాంక్షల లా నియంత్రించ

ఒదిగిపోయింది.

గాంధీ నాయకత్వ రాజకీయ

[illegible] లేదు [illegible] [illegible]

[illegible] [illegible] [illegible] [illegible]

[illegible] ప్రధాన వర్గాల వారికి

నియంత్రిత ప్రజా ఉద్యమాల పేరిట గానే.

కాని గాంధీగారిచ్చిన నమూనా ప్రకారం

వర్గాల వారికి, సాంఘికంగా బలీయమైన

శ్రేణులకే అంగీకారమైంది. పక్కా

రాజకీయ వాదులు నియంత్రిత, వర్గాంతర

సాంఘిక విప్లవం గా మలుపు తిరిగితే లాభం

నష్టపోయే వర్గాలు. మరింత స్థూలంగా

చూస్తే, ఉపాంత సిద్ధాంతం ప్రధానంగా

పెద్దగా లేదా వర్గీకరణ ప్రక్రియ ను

హృదయంగా ఉంటుంది. గాంధీజీ, గాంధీయ కాంగ్రెస్
అంతర్గత సాంఘిక ఘర్షణల కి మధ్యవర్తిత్వం వహించి
లేదా ఒకే గొడుగు కింద కి తెచ్చే పాత్ర పోషించడం
లా, విదేశీ పాలన కి వ్యతిరేకం గా ఉమ్మడి పోరాట
పోరాటం సల్పడం లా అలాగే హింసాత్మకత గా
వెనక్కు మరలడం లా ఇవ్వ పెద్ద విరమణల్లో కీ
అహింసా సిద్ధాంతం కేంద్రస్థానం వహించింది.

గాంధీజీ తన "హింద్ స్వరాజ్" లో
భారతీయుల నిజమైన శత్రువు బ్రిటిష్ రాజకీయ ఆధిపత్య
కాదని, మొత్తం ఆధునిక పాశ్చాత్య నాగరికతే శత్రువని
చెప్పారు. పాశ్చాత్యీకరణ పై వచ్చిన 19 వ శతాబ్దం
ఆంగ్ల రచయితలు కార్లైల్, రస్కిన్ వంటి వారి విమర్శలని
మరింత విస్తృతం చేస్తూ గాంధీజీ కేవల రాజకీయ స్వరాజ్
అంటే 'ఆంగ్లేయులు లేకుండా ఆంగ్ల పాలన' అని తిరస్కరించా
పడ్డారు. రైల్వేలు, లాయర్లు, డాక్టర్లు బాగా
భారత దేశం నాశనం చేశాయని తెలిపారు. రైల్వేలు ప్లేగు వ్యాప్తికి
ఆహార ధాన్యాల ఎగుమతులు ప్రోత్సహించడం ద్వారా
కరువుల కి కారణమయ్యాయి. లాయర్లు తమ లాభాల
కోసం వివాదాలకి ఆజ్యం పోయడం, ఆంగ్ల
న్యాయస్థానాలని బలపరచడం ద్వారా ఆంగ్ల పాలనని

అవలంబించడం చూస్తారు. పాశ్చాత్య వైద్యం శరీరాన్ని ప్రకృతిక వైద్య విధానాల్ని వెలివేస్తుంది. వైద్యులు, టెలిగ్రాఫులు, హాస్పిటల్స్, లాయర్లు, డాక్టర్లు లాంటివన్నీ విపరీతాలని; ఉద్రేకపూర్వకంగా పలుకబడుతున్న వారు విదేశంలో, మత దార్శనికులలో, శాస్త్రీయంగా తెలుస్తూనే సంపూర్ణ జీవితం గడపాలని గాంధీజీ కోరారు. గాంధీగారి ఈ సిద్ధాంత దేశకాలం నిస్సందేహంగా అవాస్తవికమైంది. కానీ నాటి విలక్షణ పరిస్థితుల్లో ఆధునికీకరణ కలిగించే దుష్ప్రభావాల ను అది అద్దం పట్టింది. పత్రికల వల్ల నష్టమైన చేతివృత్తుల వారు, కోర్టుల విధానపరిస్థితుల్లో చిక్కిన బాధితులు, హాస్పిటల్ కి వెళ్ళడమంటే ప్రాణాపాయమని భావించే రోజులు, ఆధునిక విద్య [illegible] అన్నీ పాశ్చాత్య నాగరికత భావాలు కలిగించే కొంత నష్టమైనా

MM

ప్రజల్ని ఆకర్షించాయి.

భారతదేశం తిరిగొచ్చిన గాంధీజీ

ఖాదీ, గ్రామ స్వరాజ్యం, హరిజన సంక్షేమం ల ద్వారా తన ఆశయాల్ని ఆచరణలో పెట్టి చూపించారు. ఇవి సమస్యల్ని నిజంగా తొలగించలేకపోయాయి [illegible]

అవి ఇంత వరకు అందరి మహాత్ముల్ని మోసగించాయి.
అందువల్ల స్వీకరించబడిన, స్వీయ సహాయం లేదా
స్వదేశీ కాల్పు సందేశాలు విస్తృత అర్థం ఇందాయి.

గాంధీజీ శైలుల్ని ఆకర్షించడానికి

ఆయన రాజకీయ శైలి ఎంతో ప్రభావం చేసింది.
మూడో తరగతుల(1)లో ప్రయాణం చేయడం, సామాన్య
ఇంటివాళ్ళ(2) లా మెల్లగా ఉండడం, 1921 నుంచి కేవలం
చిన్న(3) లంగోటీ ధరించడం, ఉత్తర భారత హిందూ
గ్రామీణ(4) ప్రజానీకం మెచ్చుకున్న లోకమూ తెలుగు
తెలుపు తులసీదాసు రామాయణాన్ని తన అభిమాన
గ్రంథం గా చేసుకోవడం మొ॥వి.

గాంధీయ అద్భుతాల్ని కేవలం

గాంధీజీ వ్యక్తిత్వ లక్షణం ద్వారానే కాదు ఆయన వాస్తవంగా
చేసిన దాని ద్వారా మాత్రమే చెప్పలేము. ఆ రోజుల్లో
ఆయనని ప్రజలు అద్భుత శక్తులు గల పవిత్ర మహాపురుషుడి
గా తలవడం కూడా ఆయన అద్భుతాలకి కేవలం
కలగడానికి ముఖ్య కారణమైంది.

శైలులు గాంధీ కమిందార్

దేపిడలను రంతమొందించారని నమ్మారు. యు.పి.
లో ప్రమాణాల ప్రకారం గాంధీ లేదా holdings
ఇచ్చారని నమ్మారు. ఉత్తరం లో కూలీలు 1921 లో
లో గాంధీగారి ఆజ్ఞ వినిపిస్తున్నారని సంబోధించారు
గా [illegible] వదిలేశారు. ఔరంగాబాద్ లో ఒక
కేసు విచారణ లో సి.ఐ.డి. అధికారి లో
ఎవరికీ గాంధీ ఎవరో, ఏంటో తెలిసినట్లు కనబడదు,
కాని ఆయన ఆజ్ఞాపించాడని చేయాలని మాత్రం
కేవలం నమ్ముతున్నారని అంటారు.

ఈ యుగం లో గాంధీ తర్వాత
తీవ్ర మత ప్రభావాలు గల నాయకత్వం చూపిస్తూ
అవసరంగా ఉన్నది. బీహారు లో స్వామి
విద్యానంద, అవధ్ లో బాబా రామచంద్ర
వీరి ఎందరో స్థానిక నాయకులు ఇందుకు నిదర్శనం.

రైతులు గాంధీ గారి ఉద్యమ
శక్తుల పై గల ఆశల్ని జమీందారీ వ్యతిరేక
ఉద్యమాలు కల్పించడమే గాక తమ సొంత
నాయకులను కూడా ఆయన కి
ఆపాదించడం చేశారు. ఉదాహరణకి

ప్రతాపగఢ్ లో బేదాఖ్లీ (అక్రమ తొలగింపు) (illegal eviction) బాధితులకు స్థానిక నేతలైన బాబా రామచంద్ర వంటి వారి ఆధ్వర్యాన రైతులు జరిపిన పోరాటం గొప్పది. అయితే కాంగ్రెస్ గాని గాంధీజీ కి గాని ఏ ప్రత్యక్ష పాత్ర లేదు. అయినా ఆ విజయం ఆయనకే ఆపాదించారు.

MM

గాంధీగారికున్న ఈ సమ్మోహన శక్తి వల్లనే ఏమో 1922 నుంచి పలుమార్లు ఆయన ఉద్యమాన్ని నిలుపుమని, ఆపేయమని పిలుపునిచ్చినప్పుడు ప్రజలు దాన్ని విధేయతతో అంగీకరించారు.

→ దక్షిణాఫ్రికా అనుభవాలు

→ మౌలిక గాంధేయ శైలి.

→ MM

- అహింస
- పాశ్చాత్య వ్యతిరేకత
- ఆయన రాజకీయ శైలి
- సమ్మోహన శక్తి

క్విట్ ఇండియా ఉద్యమం

Q. "The Quit India Movement was a spontaneous revolt of the people against British rule." Comment (2001)

1942 క్విట్ ఇండియా ఉద్యమం లాంటి అద్భుతంగా ఇంతవరకు ఏ ఉద్యమాలలోనూ ఆవశ్యం గా అధికమైంది.

గాంధీగారి ప్రజా ఉద్యమాలన్నింటిలో సాధారణం గా కన్పించే పద్ధతి- నాయకత్వం స్థూల కార్యాచరణ ప్రణాళిక ని రూపొందించడం, దాని అమలు ను స్థానిక రాజకీయ కార్యకర్తలు, ప్రజానీకం యొక్క చొరవ కి వదిలి వేయడం. కాని ఈ 1942 ఆగష్టు విప్లవం లో కనీసం ఆ స్థూల కార్యక్రమం కూడా స్పష్టం గా రూపొందించబడలేదు. నాయకత్వం అధికారికం గా ఏ ఉద్యమాన్ని ఆరంభించాల్సి ఉండడమే లేదన్న కారణం. అయితే ఒక విధంగా అద్భుతల ని ప్రజానీకం వాస్తవంగా తీసుకున్న (ప్రవర్తించిన) చొరవనే నాయకత్వమే ఆమోదించినట్లయింది. 1942 ఆగష్టు 8 న ఎ.ఐ.సి.సి. చేసిన తీర్మానం ఇలా సాగింది ...

"-- ఆదేశాలు ఇచ్చేందుకు వీలు లేని

సమయం రావచ్చు లేదా ఆదేశాలు

ప్రజల్ని చేరకపోయే సమయం రావచ్చు.

ఏ కాంగ్రెసు కార్యకర్తలు పనిచేయలేక పోవచ్చు.

ఎప్పుడైతే ఇలా జరుగుతుందో ప్రతి స్త్రీ,

పురుషుడూ - ఎవ్వరైతే ఈ ఉద్యమంలో పాల్గొంటున్నారో

వారు స్వంత ఆదేశాల నాయకులుగా మధ్య

తమ కోసం పని చేయాలి. స్వాతంత్ర్యాన్ని

కోరుకునే, దాని కోసం కృషిచేసే ప్రతి

భారతీయుడూ తనకి తానే మార్గదర్శకుడూ

కావాలి.”

అయితే కాంగ్రెసు లాంఛనంగా

రాజకీయంగా వ్యవస్థాపరంగా ఒక పోరాటం కోసం

ఎప్పటినుంచో సన్నాహాలు చేస్తున్నది. 1937 నుంచీ

1932-34 లో జరిగిన ఉద్యమవేళ కలిగించిన గాయాల్ని

మాన్పాలని సంస్థని పునరుద్ధరించడం చేస్తున్నారు.

1942 లో తీవ్రపోరాట స్థలాలుగా కొనసాగిన తూర్పు

(1)

యు.పి., బీహారు లు ప్రధానంగా 1937 నుంచీ

చెప్పుకోదగ్గ సమీకరణ (mobilization)

సంస్థాగత వృద్ధి జరిగిన ప్రాంతాలు కావడం గమనించ

దగింది. గుజరాతు లో సర్దారు పటేలు

జూన్ 1942 ప్రారంభం లో బొంబాయి లో తదితర ప్రాంతాలు
పటేల్ (2)
పర్యటించి ప్రజల్ని రాబోయే పోరాటం పై ప్రోత్సాహించడం,
అందులో శస్త్ర నిరాకరణోద్యమం భాగం కావచ్చునని
తెలియజెప్పడం చేశారు. 1942 జూన్ నుంచే (3) ప్రజా
లో కాంగ్రెసు సోషలిస్టులు వాలంటీర్ల కు శిక్షణా కేంద్రాలు
నిర్వహిస్తున్నారు. గాంధీజీ ఏ (4) వ్యూహం 1940-41
లలో వ్యక్తిగత సత్యాగ్రహం ద్వారా, 1942 ఆగష్టులో
మరింత ప్రత్యక్షంగా గాను ప్రజల్ని రాబోయే పోరాటానికి
సన్నద్ధం చేశారు, అది స్వల్పకాలమే జరిగినా చాలా చురుగ్గా
ఉంటుందని ఆయన చెప్పారు. (short and swift)

ఏదేమైనా, ప్రాథమికంగా ఇది
ఆధిపత్య పోరాటం (hegemonic struggle) అయిన
భారత జాతీయోద్యమం లో పోరాటాని కి సన్నద్ధత
అన్ని తక్షణ సంస్థాగత వ్యవస్థాగత చర్యల ద్వారా మాత్రమే
గెలవలేనిది. ఉద్యమం ప్రజలపై సాధించిన ఆధిపత్యం
ప్రభావం మీద అది ఆధారపడి ఉంటుంది.

(5) భూగర్భ ఉద్యమం p.73

[Read in BT also set 8 page : 91]

(1) కాంగ్రెసు ముందుముందే సిద్ధం చేయడం (అప్పుడు కార్యాచరణ ప్రణాళిక ఇవ్వకపోయినా)

(2) విప్లవ కార్యాల వెనుక వ్యవస్థీకరణ లేదనలేము.

కాంగ్రెసు మార్గదర్శకత్వం, తీర్మానాల సూచనలు

తెలియవడమే యుద్ధేచ్ఛత అనుకుంటే ఆ మేరకు యుద్ధేచ్ఛలు ఉండవచ్చు.

See page : 73

Gist

① ఎంతకు ముందు ఉద్యమాలు అంటే యుద్ధాలు ఎక్కువే...

② ఎంతకు ముందు ఉద్య ఉద్యమాలు ... ప్రత్యక్ష సంబంధాలు, మార్గదర్శ, నియంత్రణ but క్వి. ఇం. అది లేదు---

1942 Aug 8th AICC తీర్మానంలో యుద్ధేచ్ఛలని ప్రజా పోరాటాని Cong ముందే అంగీకరించి

③ కాంగ్రెసు 1937 నుంచి [illegible]

- (a) U.P., Bihar
- (b) Bardoli
- (c) Puna
- (d) Gandhiji – short & swift

④ విప్లవ కార్యకలాపాలు రహస్య రేడియో, బాంబులతో మొ. ఎంత నిర్మాణాత్మక & వ్యాప్తి

⑤

How did the use of violence by the people in this struggle (1942, Quit India) square with the overall Congress policy of non-violent struggle?

కాంగ్రెస్ లో చాలా మంది హింసాత్మక మార్గాల్ని ఉపయోగించడానికి నిరాకరించడమో లేదా ఆలోచించడానికి నిరాకరించడమో చేసారు. వారు కాంగ్రెస్ సంప్రదాయ ~~ఆయుధాలకే~~ సత్యాగ్రహంపు ఆయుధాలకే పరిమితమయ్యారు. కానీ 1942 లో హింసాత్మక మార్గాల్ని అవలంబించిన పలువురు కొన్ని మంది తీవ్ర గాంధేయవాదులలో సహా అప్పటి విశేష పరిస్థితుల వల్ల వాటిని తప్పక చేయాలని భావించారు. చాలా మంది టెలిగ్రాఫ్ తీగల్ని తెంపడం, వంతెనల్ని కూల్చడం వంటివి ప్రాణాలకి హాని కల్గించనంత వరకు సమర్థనీయమైనవే అని తలచారు. అయితే నేతలు అందరు మాత్రం తాము ఉపయోగించిన హింస వారికి అహింసా సిద్ధాంతం పై గల నమ్మకాలతో సరిపడనిదని నిజాయితీ గా (frankly) ఒప్పుకున్నారు, కానీ ఆచరణ లో హింసాత్మక పద్ధతుల్ని మానలేదు.

గాంధీజీ ప్రజల హింస ని తప్పుపట్టడానికి నిరాకరించారు, ఎందుకంటే ఆయన దాన్ని ప్రభుత్వం యొక్క మరింత భారీ హింస కి ప్రతిచర్య గా చూసారు కాబట్టి. ఫ్రాన్సిస్ హచిన్స్ (Francis Hutchins) అభిప్రాయం ప్రకారం,

హింస కి గాంధీ గారి ప్రధాన ఆక్షేపణ దాని ఉపయోగం వల్ల ఉద్యమం లో విశాల ప్రజానీకం పాల్గొనడానికి ఆటంకం గా మారుతుందన్న అభిప్రాయం, కాని, 1942 లో గాంధీజీ హింస వల్ల విశాల ప్రజానీకం పాల్గొనడం ఆటంక పరచ నియంత్రించబడదన్న అభిప్రాయానికి వచ్చారు.

ఈ కాంగ్రెస్ ఉద్యమం యొక్క గొప్ప ప్రాముఖ్యత జాతీయోద్యమానికి తప్పకుండా ఎజెండా గా సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని పెట్టడమే. 'క్విట్ ఇండియా' తర్వాత ఇక వెనుదిరిగి చూడలేదు. బ్రిటిష్ ప్రభుత్వం లో ఇక మిగిలింది ఏ పరిస్థితులైనా అధికార మార్పిడి తేదీ పై చర్చించవలసి మాత్రమే. స్వాతంత్ర్యం ఇంకెంత మాత్రం అడిగి తీసుకోవలసింది కాదు. యుద్ధానంతరం ఇది మరింత స్పష్టమయ్యింది.

విప్లవ వాద భావాలు గల కొందరు నాయకుల ఉద్యమ చర్యలు ప్రధాన ఉద్యమ ప్రవాహం లో కలిసి పోవడం వలన హింస కనిపిస్తుంది.

కాంగ్రెస్ ఈ ఉద్యమ తీర్మానం మాత్రమే చేసింది గాని ఉద్యమ కా.చ.ప్ర.ని అందించలేక పోయింది(x) దాంతో ప్రజలు ఉద్యమ నిర్మాణాలని స్వయంగా వహించారు. కాబట్టి ఉద్యమం లో హింస కి కాంగ్రెస్ అహింసా సిద్ధాంతానికి వైరుధ్యం ఏమీ లేదు.

(x) నాయకుల అరెస్ట్ వల్ల

Q. The summer of 1942 found Gandhi in a strange and uniquely militant mood. Comment.

1942 వేసవి గాంధీజీ ని వింతైన/ అద్వితీయమైన విలక్షణమైన తీవ్రవాద మానసిక స్థితి లో చూసింది. ఆయన భారతదేశాన్ని భగవంతునికో అరాచకానికో వదిలేయమని బ్రిటీష్ వారిని పదే పదే కోరారు. 'ఈ క్రమబద్ధమైన క్రమశిక్షణాయుతమైన అరాచకం పాలు లోపల, ఫలితం గా ఒకవేళ పూర్తి స్వేచ్ఛారాహిత్య స్థితి (lawlessness) వచ్చినా నేను దానికి తెగిస్తాను/ సాహసిస్తాను' అని ఆయన 1942 మే లో అన్నారు. బ్రిటీష్ వారు వెళ్లిపోతే జపనీయులు తమ పథకాన్ని తప్పక విరమించుకుంటారన్నారు. తమ సొంత మార్గం లో వదిలేయమని, ఆ సమస్యని పరిష్కరించుకోవడానికి భారతీయుల్ని వదిలి వేయాలని చెప్పారు.

ఎ.ఐ.సి.సి. 1942 ఆగస్టు 8 న ఆమోదించిన క్విట్ ఇండియా తీర్మానం లో వ్యక్తమయ్యేది అహింస ని ప్రకటించినా కొంత కొత్త స్వరం లో కనిపించింది. ఆ తీర్మానం లో 'అహింసా మార్గం లో ప్రజా పోరాటం సాధ్యమైనంత మేర' 'తప్పనిసరిగా' గాంధీ గారి నాయకత్వాన నడవాలని చెబుతూ ఒకవేళ కాంగ్రెస్ నాయకత్వం అరెస్టుల ద్వారా తొలగించబడితే 'స్వాతంత్ర్యం

లేకున్నా దాని కోసం కృషి చేసే ప్రతి భారతీయుడూ తనను తానే మార్గదర్శకుడుగా వ్యవహరించాలి.' ...

* 'ప్రతి భారతీయుడూ తనను స్వతంత్ర జీవి గా పరిగణించుకోవాలి ... కేవలం జైలుకెళ్లడం సరిపోదు' ... లాంటివి అదే రోజు గాంధీ గారు తన (గాంధీ తన పత్రికలో) 'కృషిలో - మృత్యువులో' ఉపన్యాసం లా చెప్పారు.' ... ఒకవేళ నిరాహారం సమ్మె తప్పనిసరి

(4) అవసరం అయితే నేను వెనుదీయను' అనడం గాంధీజీ (ఆగస్టు 6 న ఒక ఇంటర్వ్యూ లో) చేసిన మరో అస్వాభావికమైన వ్యాఖ్య.

page: 389
Sumit

జులై 14 న వార్ధా వర్కింగ్ కమిటీ
చేసిన తీర్మానం లో కూడా అసాధారణ సాంఘిక తీవ్రవాదం
కన్పిస్తుంది. 'రాజులు, జాగీర్దార్లు, జమీందార్లు, ఇతర
(5) స్థితిమంతులు వారి ఆస్తి సంపదలు, పొలాలు, ఫ్యాక్టరీల్ని
శ్రమజీవుల నుంచే పొందారు, ఈ శ్రమజీవులకే చివరికి
శక్తి, అధికారం దక్కాల్సి ఉంది,' అని అందులో ఉంది.

ఆగస్టు 7 న గాంధీజీ తాను డ్రాఫ్టు
చేసిన ఆదేశాల్ని వర్కింగ్ కమిటీ ముందుంచారు. అందులో
ఆయన ఏ రైతులకైనా సాహసం ఉంటే తమ సర్వస్వం
పణంగా పెట్టడానికి సిద్ధంగా ఉన్నారో వారు భూమిశిస్తు కట్టడానికి
(6) నిరాకరించాలని చెప్పారు. కాంగ్రెసు దున్నేవాడిదే భూమి
అని మరెవరికీ అది చెందదని విశ్వసిస్తుందని కౌలుదార్ల
tenants కి చెప్పారు.

ఈ విధంగా 1942 లో క్విట్ఇండియా
ఉద్యమ ఆరంభ సమయంలో అంతకు ముందు రోజుల్లో గాంధీగారి
వివిధ ప్రకటనలు వెల్లడి చేసిన భావాలు 1942 వేసవి
ఆయన్ని విలక్షణమైన కొత్త తీవ్రవాద మానసిక స్థితి లో
చూసిందని చెప్పడానికి ఆధారాలు.

Parallel governments during Quit India

క్విట్ ఇండియా ఉద్యమం యొక్క ప్రాముఖ్య లక్షణం దేశం లోని కొన్ని ప్రాంతాల్లో సమాంతర ప్రభుత్వాలు ఏర్పడడం.

మొదటిది తూర్పు యు.పి. లోని బల్లియా లో 1942 ఆగస్ట్ లో చిత్తూ పాండే నాయకత్వం లో ఏర్పడింది. ఇది కలెక్టరు అధికారాన్ని బదిలీ చేసిందని, అరెస్టయిన స్థానిక కాంగ్రెస్ నేతల్ని విడిపించిందని. అయితే ఇది దీర్ఘకాలం మనలేదు. సమాంతర ప్రభుత్వం ఏర్పడిన వారంలో సైన్యాలు అక్కడికి రాగా నాయకులు పారిపోవాల్సి వచ్చింది.

బెంగాల్ లోని మిద్నాపూర్ జిల్లాలో గల తామ్లుక్ లో 1942 డిసెంబర్ 17 న జాతీయ సర్కార్ ఏర్పడి 1944 సెప్టెంబర్ దాకా కొనసాగింది. తామ్లుక్ లో గాంధియన్ నిర్మాణాత్మక కార్యక్రమాలు కొనసాగాయి, ఇది మిడ్నపూర్ ప్రజా ఉద్యమాల కేంద్రం గా ఉండింది. ఇక్కడ 2 లేదా మూడు కేంద్రాలు ఉండేవి. జాతీయ సర్కారు తుఫాను ఉపశమన చర్యలు చేపట్టింది. పాఠశాలలకు గ్రాంట్లు ఇచ్చింది. సాయుధ విద్యుత్ వాహిని ని ఏర్పాటు చేసింది. • విచారణ

ప్రారంభమైనాయి విస్తరించింది. ధనికుల మిగులు ధాన్యాన్ని
పేదలకు పంచింది. దూర ప్రాంతంలో ఉండడం ద్వారా ఇది
దాని కార్యకలాపాల్ని నిరాటంకంగా కొనసాగించగలిగింది.

మహారాష్ట్ర లోని సతారా

అతి సుదీర్ఘ, శక్తివంతమైన సమాంతర ప్రభుత్వంగా ఎదిగింది. క్విట్ ఇండియా ఉద్యమ ఆరంభం నుంచి ఈ ప్రాంతం చురుగ్గా పాల్గొంది. లాఠీదళ లో 1942 ఆగస్టులో స్థానిక ప్రభుత్వ కేంద్రం పైకి నడకలు నిర్వహించారు (వేలమంది) కదం తొక్కారు. అధికార యంత్రాంగం పై దాడి, బ్రాంచి టపాలు, టెలిగ్రాఫ్ తీగలు తెంచడం జరిగాయి. అచ్యుత్ పట్వర్ధన్ లాంటి భూగర్భ నాయకులతో సంబంధాలు గల Y. B. చవాన్ ఈ ప్రాంత నాయకుడు. 1942 చివర్లో అరెస్టుల వల్ల ఈ కార్యకలాపాలు మందగించాయి. 1943 లో తిరిగి భూగర్భ గ్రూపులు చురుగ్గా పని చేశాయి.

1943 మొదలు నుంచి భూగర్భ కార్యకర్తలు చేసిన కృషి వల్ల సంవత్సరం మధ్యభాగానికి వాళ్లు 'ప్రతి సర్కార్' ఏర్పాటు చేయగలిగారు. దీనికి నానా పాటిల్ ముఖ్య నాయకుడు. ఈ దశలో ప్రభుత్వ పక్షం చేరిన వారిపై దాడి చేయడాలు జరిగాయి. ప్రజా న్యాయస్థానాల ద్వారా న్యాయం అందించారు. మద్య నిషేధం అమలు చేశారు. గాంధీ పెళ్లిళ్లు జరిపించారు.

గ్రామ గ్రంథాలయాలు నెలకొల్పి విద్యని ప్రోత్సహించారు. ~~[illegible]~~ Aundh ప్రదేశసంస్థానాధిపతుడు ప్రతిసర్కార కార్యకర్తలకి శరణు, స్థావరాలు కల్పించి గొప్ప సాయం చేశాడు. ప్రతిసర్కార్ 1945 దాకా పనిచేసింది.

Underground networks during Quit India

ప్రభుత్వం అవలంబించిన క్రూర విధానాల వల్ల ప్రజాందోళన దశ మరుగున పడింది. కాని రహస్యంగా భూగర్భ కార్యకలాపాలు దేశంలోని వివిధ ప్రాంతాల్లో జరిగాయి. అఖిల భారత భూగర్భ నాయకులుగా అచ్యుత పట్వర్ధన్, అరుణా అసఫ్ అలీ, రామమనోహర్ లోహియా, సుచేతా కృపలాని, ఛోటుభాయి పురాణిక్, బిజూపట్నాయక్, ఆర్.పి. గోయెంకా, తర్వాత జయప్రకాష్ నారాయణ్ వంటి వారు ఎదిగారు.

ఈ నాయకులు భూగర్భ ఉద్యమం ప్రజా ఉత్సాహాన్ని (morale) కొనసాగించడం లో కీలక పాత్ర వహించారని చెబుతారు. దేశవ్యాప్తంగా కార్యకర్తలకు ఓ ఆదేశాల కేంద్రాన్ని, మార్గదర్శకత్వాన్ని, నాయకత్వాన్ని అందించడం ద్వారా దీన్ని సాధించగలిగారు. వాళ్లు ధనాన్ని సంపాదించారు, పంచారు. లేదా దేశవ్యాప్త భూగర్భ సమూహాలకు బాంబులు, ఆయుధాలు, డైనమైట్లు అందించారు. అయితే వారు వారి పాత్రని స్థానిక స్థాయిలో కార్యకలాపాల నిర్దిష్టమైన పద్ధతిని నిర్దేశించేదిగా చూడలేదు. ఎక్కడ స్థానిక సమూహాలే తమ చొరవని నిలబెట్టుకున్నాయి. స్థానిక భూగర్భ సభ్యులు బొంబాయి, పూనా, సతారా, బరోడా ఇతర గుజరాత్ ప్రాంతాలు, కర్ణాటక, కేరళ, ఆంధ్ర, యు.పి, బీహార్, ఢిల్లీ

ఇలా ప్రత్యేక వర్గాలుగా ఏర్పడింది. కాంగ్రెసు మహాసభలు సాధారణంగా జరుగుతున్నాయి, కానీ గాంధీ ఆశ్రమవాసులు, ఫార్వర్డ్ బ్లాక్ సభ్యులు, విప్లవ ఉద్యమాలు, ఇతర కాంగ్రెసు వారూ ఉద్యమం గాక నిర్వహిస్తారు.

వాస్తవంగా రహస్య కార్యకలాపాల్లో

పాల్గొన్నవారు అద్దె మందే అయినా వారు విస్తృత వర్గాల ప్రజల నుంచి రకరకాల మద్దతు పొందారు. వ్యాపారవర్గాలు ఉదారంగా విరాళాలిచ్చాయి. కొందరు రహస్యస్థావరాలు కల్పించారు. విద్యార్థులు అతిరహస్య సమాచార వాహకులు గా వ్యవహరించారు. నిరుపేద గ్రామీణులు పోలీసులకు చెప్పకుండా సాయం చేశారు. రైల్లో రైలు ప్రయాణికులు బాంబులు ఇతర వస్తువులు చేరవేసే వారు. పోలీసు రంగంలో సహా ప్రభుత్వాధికారులు రహస్యాలకు సంబంధించిన కీలక సమాచారాన్ని ముందుగా అందించేవారు.

భూగర్భ ఉద్యమ కార్యకలాపాలు

సాధారణంగా వంతెనలు పేల్చడం, టెలిగ్రాఫ్-టెలిఫోను లైనులు తెంచడం, రైల్వే మార్గాలు నిర్వీర్యం చేయడం వంటి వాటి ద్వారా సమాచారానికి అంతరాయం కలిగించడం గా ఉండేవి. అనేకమంది ప్రభుత్వ

ఉద్యోగుల మీదా పోలీసుల సమాచారం అందించే
వారి మీదా దాడులు చేశారు.

వీళ్ళ (సమాచార) ఉద్యమాన్ని కేసులని
ఆటంకపరిచిన దాడిని నిస్సహాయంగా చూసే ఉత్సాహాన్ని
ప్రభుత్వ ఆయుధ అధికారుల చేత బహిరంగ ప్రసా
పోరాటం దుష్పరిణామమైన సమయంలో ప్రజల చైతన్యాన్ని
ఉత్సాహాన్ని నిలిపి ఉంచడం లో విజయం సాధించారు.
బొంబాయి నుండి రహస్యంగా నడిపిన కాంగ్రెసు రేడియో
(రాం మనోహర్ లోహియా) చెప్పుకోదగింది.

సుభాష్ చంద్రబోసు దీని ఉద్యమాన్ని
“ అహింసాయుత గెరిల్లా యుద్ధం ” గా అభివర్ణించారు.
కాంగ్రెస్ రేడియో నిర్వాహకులు వారికి రెండు లక్ష్యాలు చెప్పారు.
భారతదేశం లో యుద్ధ ఉత్పత్తుల్ని నాశనం చేయడం,
దేశంలో బ్రిటిష్ పరిపాలనని స్తంభింపచేయడం అనేవే
ఆ రెండు లక్ష్యాలు.

క్విట్ ఇండియా ఉద్యమానికి దారితీసిన పరిస్థితులు

* గాంధీజీ క్రిప్స్ ప్రతిపాదనలపై తీవ్రంగా అసక్తి చూపక పోవడం క్రిప్స్ మిషను వైఫల్యం (1) ఉద్యమంగా రూపొందుటకు గతి చేసింది.

ఆగ్నేయాసియాలో జపానీయుల విజయాలు కూడా ఆయుధ్యం అలజడి పెట్టాయి. మలయా, సింగపూర్, బర్మా ల నుండి బ్రిటీషువారు విరమించగా స్థానికుల ఎదుర్కొనే శక్తి లేనందున (2) కొందరు జపాను వారికి ఆహ్వానం పలికారు. ఇలాంటి ఘోరమే ఫిలిప్పీన్స్, ఇండోనేషియా లోనూ జరిగింది. రష్యా జర్మనీపై ఉపయోగించిన 'స్కార్చ్‌డ్ ఎర్త్ (3) విధానం' ద్వారా మొత్తంగా నాశనం చేసింది. బెంగాల్ లోపల నదీ పడవల్ని ధ్వంసం చేసి ఇప్పటికే భారత్ లో ఆ విధానం రుచి చూపించారు. గాంధీ ఇతర కాంగ్రెసు నాయకులు బర్మా, మలయాల్లో జరిగింది మన దేశంలో పునరావృత్తం కారాదని భావించారు. దేశ ప్రజలు శత్రువుని ధైర్యంగా ఎదుర్కోలేరు, భారత లో ఇది కూడా జరగనివ్వకూడదు.

భారత ప్రజలు తాము భయాలన్నీ విడిచి శత్రువుని ధైర్యంగా ఎదుర్కోవాలి అంటే

వారు తమ కు తామే యజమానులమని భావించేట్లు
చేయడమే గాక తమ దేశ రక్షణ తమ కర్తవ్యమే
అని భావించేలా చేయాలని గుర్తించారు. దేశరక్షణ
బాధ్యతలు బ్రిటిష్ వారు భారాన్ని వదిలి పెట్టాల్సి
ఉంది. అందువల్ల గాంధీజీ బ్రిటిషువారు అధికారం
భారతీయులకు అప్పగించి దేశం విడిచి పోయేలా
పిలుపునిస్తూ ఒక ఉద్యమం ఆరంభించాలని నిర్ణయించు
కున్నారు.

* 1942 ఏప్రిల్ లో క్రిప్సు రాయబారం
విఫలమవడం లో యుద్ధానంతర బ్రిటను గౌరవప్రద
ఒప్పందానికి, రాజ్యాంగ పరిషత్తుకు సుముఖంగా లేదని
తేలింది. యుద్ధంలో భారత్ కు ఇష్టం లేకపోయినా
బలవంతంగా పాల్గొనేలా కొనసాగింపు చేస్తుందని స్పష్టమైంది.
ఫాసిస్టు వ్యతిరేక యుద్ధప్రయత్నాల్లో భాగం చేయడం
ఇష్టం లేకపోయినా ఇంకా (1) మౌనం గా ఉంటే అది
భారతప్రజల ఇష్టాలతో సంబంధం లేకుండా వారి
తరఫున నిర్ణయాలు తీసుకునే బ్రిటిషు ప్రభుత్వ అధికారాన్ని
అంగీకరించినట్లు అవుతుందని కాంగ్రెసు నాయకులు భావించారు.

బ్రిటిషు వారి మొండి వైఖరి గాక
మరెన్నో కారణాలు ఉద్యమాన్ని తప్పనిసరి గానూ
అవసరం గానూ మార్చాయి.

పెరుగుతున్న ధరలు[4], ఆహారాల కొరతల shortages వల్ల ప్రజల అసంతృప్తి పెరగసాగింది. బెంగాలు, ఒరిస్సా లలో జమీను దారు దారుణాదన్న ప్రభావం లో ప్రజల పడవల్ని ధ్వంసం చేయడం ప్రజల్లో ఆగ్రహావేశాలు రగిల్చింది.

మిత్ర పక్షాల[5] ఓటమిపాలవుతున్న భావన, ఆగ్నేయాసియా నుండి బ్రిటీషు వారి విరమణలు, గాయపడ్డ సైనికుల్ని నౌకాశ్రయాల నుండి తెస్తున్న రైలు బోగీలు ఇవన్నీ బ్రిటీషు ప్రభుత్వం కూలిపోతుందన్న భావన ని బలపరిచాయి. ఈ భావన ప్రజల తీవ్ర అసంతృప్తి ని వెళ్లగక్కేందుకు మరింత ఊతమిచ్చింది.

మలయా, బర్మా లలో బ్రిటీషు వారు కేవలం తెల్లవారికే భారతీ చేయించి నల్లవారిని వారి ఖర్మ కు వారిని వదిలివేసిన తీరు వారి జాత్యహంకారాన్ని[6] బట్టబయలు చేసి మనవారిని మరింత రగిల్చింది.

బ్రిటీషు పాలన స్థిరత్వం పై ప్రజల విశ్వాసం ఎంతగా[5] సడలి పోయిందంటే బ్యాంకుల నించి పోస్టాఫీసు పొదుపుల నించి తమ డిపాజిట్లు ను పెద్దఎత్తున వెనక్కి తీసేసుకున్నారు. బంగారం, వెండి, నాణాల ను దాచుకోడం మొదలు పెట్టారు. ఇది ముఖ్యంగా తూర్పు యు.పి., బీహారు, మద్రాసు ప్రెసిడెన్సీ

అలా జరిగింది.

గాంధీజీ ప్రజా ఉద్యమాల కాలం పరిపక్వత సాధించిందని గాఢంగా విశ్వసించారు.

* అగ్నియుగంలోనూ ఉదార తీవ్రవాదాల కు బహువిశేష భారతీయులు ఎక్కువగా బొంబాయి యు.పి. బీహారు కు చెందిన వారు. ఈ ప్రాంతాల్లోనే క్విట్ ఇండియా ఉద్యమం బలపడ్డానందునోవటం గమనించదగింది.

(7) మిత్రపక్షాల సైనికుల దౌర్జన్యం

విశృంఖల అత్యాచార చర్యలు, మానభంగాలు పెచ్చుమీర సాగాయి. విదేశీ సైనికుల ఈ చర్యల్ని కాంగ్రెసు తీవ్రంగా ఖండించింది.

* క్విట్ఇండియా ఉద్యమానికి ముఖ్యకారణం

(8) రెండో ప్రపంచయుద్ధం అని చెప్పాలి. బ్రిటిష్ వారు భారతీయులతో సంప్రదించకుండా యుద్ధం లో చేరడం వారికి ఇష్టం ఉందో లేదో / యుద్ధంలో ఉంటే బాగుండేది. వైస్రాయి ఇలా చేయడం భారతీయులకు నచ్చలేదు.

యుద్ధకాలంలో అవసరమైతే భారతదేశంలో రాష్ట్రాలకిచ్చిన అధికారాలను కూడా వైస్రాయ్ (9) రద్దుచేసి తానే దేశానంతా పరిపాలించడం గా ఉండవచ్చుని 1935 చట్టానికి ఒక సవరణ కూడా ప్రవేశపెట్టింది. దీనివల్ల

1935 చట్టం నిష్ప్రయోజనం అయ్యింది. భారతదేశానికి

అంతేకాకుండా స్వతంత్ర్యం ఇవ్వమంటూ ప్రగల్భాలు పలికిన

బ్రిటిష్ ప్రభుత్వాన్ని ఈ చర్య భారతదేశానికి ఎంతో

అవమానకరమనిపించింది.

ఈ సందర్భంలో మిగతా వలస

దేశాలలో బ్రిటన్ ఎలా వ్యవహరించిందో పోల్చిచూస్తే

అది భారతన్ను ఎంత వేరుపర్చిందో అర్థమౌతుంది.

(8) కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండు, ఐర్లాండు వంటి

వాటి విషయం లో వాటి ఇష్టానికి గౌరవం ఇచ్చి

బ్రిటను మసులుకొంది. భారత్ విషయం లో కనీసం

మన ఇష్టాన్ని తెలుసుకునే ప్రయత్నమే చేయలేదు.

పోలెండు పక్షాన ఏ ప్రజాస్వామ్యాన్ని రక్షించదలచి

ఇంగ్లాండు యుద్ధంలోకి దిగిందో ఆ ప్రజాస్వామ్యం

తమ దేశానికి నిరాకరించబడ్డం వల్ల బ్రిటిష్ సామ్రాజ్యవాదా

(10)

నికి భారతదేశం ఇంకా బానిసగానే ఉండాలని

వల్సింగ్ రాయలా అభిప్రాయపడుతోంది.

Quit India Movement కి దారి తీసిన పరిస్థితులు (81)

1. క్రిప్స్ రాయబారం విఫలమవడం
2. ఆగ్నేయాసియా పరిస్థితి భారత్ లో పునరావృతం కారాదని
3. స్కార్చ్‌డ్ ఎర్త్ విధానం
4. పెరుగుతున్న ధరలు, యుద్ధకాల కొరతలు... ప్రజల ఆవేశం
5. మిత్రపక్షాలు ఓడిపోతాయని... బ్రిటీష్ వారి ఓటమి భావన
6. మలయా, బర్మా లని ఖాళీ చేయడం లో జాతి వివక్షత
7. మిత్రపక్ష సైనికుల అఘాయిత్యాలు
8. 1935 చట్టానికి సవరణ... రాష్ట్రాలకిచ్చిన అధికారాల్ని వైస్రాయ్ రద్దు చేసి తానే నిరంకుశంగా పాలించడం
9. Canada, Australia, Newzealand, Ireland ల దేశాలు లో వారి ఇష్టానికి గౌరవం ---- WW II మన ఇష్టాన్ని తెలుసుకునే ప్రయత్నమే చేయలేదు.... యుద్ధం లో దించేశారు!
10. భారత్ వెలుపాదాని & బలి

క్విట్ ఇండియా ఉద్యమ దశలు

ఉద్యమ నేపథ్యం

- క్రిప్స్ రాయబార వైఫల్యం
- భారత సరిహద్దుల్లో జపాను సేనల రాక
- పెరుగుతున్న ధరలు, ఆహార సప్లయిల్లో కొరత
- కాంగ్రెసు లో విభిన్న అభిప్రాయాలు

1942 ఆగష్టు నాటికి దాదాపుగా కాంగ్రెసు నాయకులు ఒక అభిప్రాయానికి (కొద్ది మంది నాయకులు మినహా) రాగలిగారు. కాంగ్రెసు ఉద్యమం ఆరంభించాలని నిర్ణయించింది. అయితే క్విట్ ఇండియా డిమాండు ను స్పష్టంగా వివరించింది. క్విట్ ఇండియా అర్థం బ్రిటన్ దాని మిత్రదేశాల సేనలు భారత్ నుంచి తప్పకుండా వెళ్లిపోవాలని కాదని అయితే దానర్థం బ్రిటన్ భారత స్వాతంత్ర్యాన్ని తప్పకుండా గుర్తించాలని స్పష్టం పరిచారు. (Imp *)

కాంగ్రెసు వర్కింగ్ కమిటీ జూలై 14 న క్విట్ ఇండియా తీర్మానాన్ని ఆమోదించింది. దాన్ని అఖిల భారత కాంగ్రెసు కమిటీ 1942 ఆగష్టు 8 న ఆమోదించింది.

ఉద్యమం 'అహింస' ఆధారంగానే సాగాలని చెప్పింది. గాంధీజీ 'Do or Die' నినాదాన్ని ఇచ్చారు.

క్విట్ ఇండియా ఉద్యమం లో స్థూలం గా మూడు దశల్ని గమనించవచ్చు.

మొదటి దశ:

ఈ దశలో ఉద్యమం విస్తారం గా పెద్దయెత్తున హింసాత్మకం గా సాగినా వెంటనే అణచివేయబడింది. ప్రముఖం గా నగరాల్లో సాగింది. హర్తాళ్లు, సమ్మెలు, పోలీసు-మిలిటరీలతో ఘర్షణలు చాలా నగరాల్లో ప్రధానం గా సాగాయి. ఆగస్టు 9-14 మధ్య బొంబాయి ప్రధాన క్షేత్రమైంది. కలకత్తా లో పెద్ద హర్తాళ్లు ఢిల్లీ లో ఘర్షణలు సాగాయి. పాట్నా లో రెండు రోజుల పాటు నియంత్రణ నశించింది. ఢిల్లీ లో విరంప ఈ సమ్మెని క్రూరంగా అణచివేయడమే జరిగింది. మిల్లులు లక్నో, నాగ్‌పూరు, బొంబాయి, నాగపూరు, అహ్మదాబాదు లలో కూడా సమ్మెలు జరిగాయని తెల్పారు. జాతీయప్రభుత్వం ఏర్పడే దాకా పనిలో చేరమని టాటా స్టీలు ప్లాంటు కార్మికులు 13 రోజులు సమ్మె చేశారు. అహ్మదాబాదు టెక్స్‌టైలు సమ్మె 3½ నెలలు సాగింది, తర్వాత ఈ పట్టణ 'స్టాలిన్‌గ్రాడ్ ఆఫ్ ఇండియా' గా అభివర్ణించింది. దాన్ని

మొదటి దశ లో విద్యార్థులు ముందుండగా (spearheaded) పట్టణ మధ్యతరగతి అతి ప్రధాన పాత్ర పోషించింది.

రెండవ దశ :

ఏదేమైనా ఆగస్టు మధ్య నుంచి ఉద్యమ కేంద్రం పల్లె ప్రాంతాలకి మళ్ళింది. తీవ్రవాద విద్యార్థులు బెనారస్, పాట్నా, కటక్ లాంటి నగరాల నుంచి గ్రామాలకి మళ్ళారు. వారు కమ్యూనికేషన్ల ని పెద్ద ఎత్తున ధ్వంసం చేశారు. ఆంగ్ల అధికారానికి వ్యతిరేకంగా వివిధ రైతు తిరుగుబాట్లు కు నాయకత్వం వహించారు. ఇవి చాలా వరకు 1857 నాటి సంఘర్షణలని పోలినవి. ఉత్తర, పశ్చిమ బీహారు, తూర్పు యు.పి., బెంగాలు లో మిడ్నాపూర్, మహారాష్ట్ర, కర్నాటక్, ఒరిస్సా లో కొన్ని ప్రాంతాలు ఈ రెండవ దశ కి ముఖ్య స్థానాలు. వీటిలో పలు 'జాతీయ ప్రభుత్వాలు' అవతరించాయి, కాని సాధారణంగా స్వల్ప కాలమే ఉన్నాయి.

మూడవ దశ :

ప్రభుత్వ తీవ్ర అణచివేత కారణంగా బలహీన పడి, ఉద్యమం సెప్టెంబరు చివరి నుండి దాని సుదీర్ఘమైన, గాని

అంత భయంకరం కానటు వంటి (longest but also least formidable phase) దశ లోకి ప్రవేశించింది. ఈ దశలో విధ్వంసాత్మకమైన యువత కమ్యూనిస్టులు, మావోయిస్టు - స్టైల్ స్థావరాలు, ఇతర ప్రభుత్వ బలగాల పై ఉగ్రవాద చర్యలకు పాల్పడడం లో నిండింది. ఇది ముఖ్యంగా గెరిల్లా యుద్ధ స్థాయి కి చేరింది, (ఉత్తర బీహారు నేపాలు సరిహద్దుల్లో జయప్రకాష్ నారాయణ్ ఆధ్వర్యంలో సాగినవి ఉదా.) పగలు వ్యవసాయ పనుల్లో ఉంటూ రాత్రిళ్లు విధ్వంసం చర్యలు చేపట్టే పార్ట్ టైం వ్యవసాయదారుల గుంపులు (కర్షక దళాలు) పని చేసేవి. తామ్లుక్, మిడ్నాపూర్, బెంగాల్ ; మహారాష్ట్ర లో సతారా ; ఒరిస్సా లో తాల్చేర్ వంటి ప్రాంతాల్లో సమాంతర జాతీయ ప్రభుత్వాలు పని చేయడం జరిగింది.

ఏ విధంగా చూసినా వీరోచితంగా గొప్పగా కన్పించే ఈ చర్యలు ఏమైనా బ్రిటీష్ పాలనను ఏ మాత్రం ముప్పుగా పరిగణించలేదు. తామ్లుక్ లాంటి మారుమూల ప్రాంతాల్లోని జాతీయవాదుల సమాంతర ప్రభుత్వానికి ఏ ఆదరణ లభించలేదు.

అణచివేత :

ప్రభుత్వం అరెస్టులు, నిర్బంధాలు, పోలీసు కాల్పులు, కాంగ్రెసు ఆఫీసుల్ని తగలబెట్టడం లాంటివే గాక మరెన్నో క్రూరమైన అణచివేత విధానాల్ని అవలంబించింది.

- 1942 చివరి నాటికల్లా ఒక్క యు.పి. లోనే 16,089 మంది అరెస్టయ్యారు. 1943 చివరి నాటికి దేశం మొత్తం మీద అధికారిక లెక్కల ప్రకారం 91,836 మంది అరెస్టయ్యారు.
- 1942 సెప్టెంబరు వరకు 658 మంది పోలీసు కాల్పుల్లో మరణించారు, 1943 చివరికి అది 1060. ఇవి అధికారిక లెక్కలు. వాస్తవంలో అవి మరెన్నో రెట్లు ఉండి ఉంటాయి.
- పాట్నా వద్ద గిరియాక్, భాగల్‌పూర్ జిల్లా, నడియా జిల్లాలోని రాణాఘాట్, మొంఘియర్ జిల్లా, తాల్చేరు ప్రాంతాల్లో ప్రభుత్వం విమానాల ద్వారా కాల్పులు జరిపినట్లు రికార్డయింది.
- లాఠీఛార్జీలు, కొరడా దెబ్బలు, నిర్బంధాలకు అంతు లేదు. లెక్క లేదు.
- జరిమానాలుగా చేసిన వసూళ్లు ఒక్క యు.పి. లోనే 1943 ఫిబ్రవరి నాటికి రు. 25,00,000.

ఉద్యమం అణచివేత కి రెండు రకాలుగా లొంగిపోయింది.

• కాని వారిని ఎదుర్కోవడానికి ఉంచిన భారీ బలగాలు ఉద్యమాన్ని అణచేందుకు లోనైనాయి.

• యుద్ధకాల సెన్సారుషిప్ ద్వారా ఉద్యమాన్ని పూర్తిగా ఆపి వేయగలిగారు. వారి పద్ధతుల పై దేశం లోపల గాని అంతర్జాతీయంగా గాని విమర్శలు ఎదుర్కొనే భయం లేదు. మిత్రపక్షాలు యుద్ధంలో మునిగి ఉన్నాయి, భారత్ లో బ్రిటిష పద్ధతుల్ని గమనించే స్థితిలో లేవు.

మొదటి దశ : విస్తృతమైన, భారీస్థాయి, హింసాత్మక, నగరాల్లోనే ప్రధానంగా, తీవ్రంగా అణచబడిన
(42 Aug 8 to 14) విద్యార్థులు ముందుండగా పట్టణ మధ్య తరగతి ప్రధాన పాత్ర
బొంబాయి, కలకత్తా, ఢిల్లీ, [illegible], లక్నో, నాగపూర్, కాన్పూర్, అహ్మదా

రెండవ దశ : ముఖ్యకేంద్రాలుగా పల్లెలు, విద్యార్థులు గ్రామాలకు వెళ్ళి రైతు ఉద్యమాకి నాయకత్వం వహించారు
(Aug 15) బీహారు, యు.పి,

మూడవ దశ : సుదీర్ఘమైన దశ, విప్లవవాద ఉగ్రవాదం,
(Sept చివరి నుండి) సమాంతర జాతీయ ప్రభుత్వాలు

క్విట్ ఇండియా ఉద్యమం
వివిధ ప్రాంతాల్లో దాని తీరుతెన్నులు

(1) పంజాబు, వాయువ్య సరిహద్దు ప్రావిన్సులు సాధారణంగానే & భిన్నంగా ప్రశాంతంగా ఉన్నాయి. రెండు ప్రాంతాల్లోను, ఒక్క దాడిలో 2,500 రోజులు మాత్రమే జరిగాయి. పంజాబు లో మత రంగు వల్ల రాష్ట్రంలో సంక్షోభాలు క్షేమమయ్యాయి. ధాన్యం ధర పెరగడం లో సంపన్న 'ఫుల్' తరహా రైతులు మిన్నకున్నారు. N.W.F.P. లో ముస్లిం మద్దతు కోల్పోవడం వల్ల కాంగ్రెసు బలహీనత కనిపించింది.

(2) మద్రాసు ప్రెసిడెన్సీ లో కూడా తులనాత్మకంగా చూస్తే ఉద్యమం బలహీనంగానే కన్పిస్తుంది. ఆంధ్రా లోని గుంటూరు, పశ్చిమ గోదావరి తమిళనాడు లోని కోయంబత్తూరు, రామనాడు మాత్రం ఉద్యమంలో ముందున్నాయి. రాజాజీ ఉద్యమాన్ని వ్యతిరేకిస్తుండడం తమిళనాడు లో ప్రభావం చూపి ఉండొచ్చు.

(3) కేరళ లో కమ్యూనిస్టుల వ్యతిరేకత ఉద్యమాన్ని ఎదగనీయకుండా దోహదపడి ఉంటుంది.

(4) భూగర్భ కాంగ్రెసు, సోషలిస్టు నాయకులు ఎంత విస్తరించినా ఉద్యమం స్వదేశీ సంస్థానాల్లో 1938-39 నాటి తీవ్రత లో పోలిస్తే చాలా తక్కువ స్థాయి

లో ఉందని చెప్పాలి. పెద్ద సంస్థానాల్లో మైసూరు బాగా ప్రభావితం అయింది. కాలేజి విద్యార్థులు మొదట ఉద్యమం తరువాత కూడా 3 దశల్లో నడిచింది: నగర ప్రదర్శనలు, సమ్మెలు బెంగుళూరులో జరిగాయి; హాసన్, షిమోగా జిల్లాల్లో గ్రామ ఉద్యమాలు జరిగాయి; రహస్య విద్యార్థి సంఘాల ద్వారా విధ్వంసక కార్యకలాపాలు సాగాయి.

(5) నాలుగు ప్రధాన కేంద్రాలు: బీహారు-తూర్పు యు.పి.; మిద్నాపూర్; ఒరిస్సా; మహారాష్ట్ర-కర్ణాటకలు మాత్రం భయంకరమైన ప్రజా తిరుగుబాట్లు జరిగాయి.

— o — o — o —

ఇది అవసరం లేదు

బీహారు లో తీవ్రత, విస్తృతి రెండూ అత్యధికంగా ఉన్నాయి. 1930ల నుంచీ కిసాన్ సభ ఉద్యమాలు బలపడ్డాయి. కమ్యూనిస్టులు, సహజానంద యుద్ధానుకూలురుగా ఉన్నప్పటికీ కిసాన్ సభ కార్యకర్తలు మాత్రం సోషలిస్టుల వైపు మొగ్గి క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారు. ఈ సందర్భం లో విద్యార్థి ఇతర జిల్లాలతో సంబంధాలు తెగిపోయాయి. బీహారులో రైతుల పాత్ర కూడా గణనీయమైనది. ఉద్యమ తరంగం మొదట భోజపూర్ మొదలైన పశ్చిమ బీహారు నుంచి ఉత్తరాన నిరాటంకంగా విస్తరించి యు.పి. లోని

బెనారస్ ప్రాంతాలకి పాకింది. బల్లియా లోని మొత్తం 10 పోలీసుస్టేషన్లనీ స్వాధీనం చేసారు. ఇటువంటి స్థావరాలకి జాతీయ ప్రభుత్వాలు పలు వెలిశాయి.

ఒరిస్సా లోని బాలాసోర్ జిల్లా లో కాంగ్రెసు ఉప్పు డిపోల్ని స్వాధీనం చేసుకోవడం, కమ్యూనికేషన్లని ధ్వంసం చేయడం, ధాన్య నిల్వల్ని బలవంతంగా గాను గ్రామ స్వరాజ్ పంచాయితీల్ని ఏర్పర్చడం చేసింది. గర్హ్వాల్ ప్రాంతం లో తాత్కాలికం జాతీయ ప్రభుత్వం పనిచేసింది. కటక్ లో ప్రబంచర్ల కన్నా స్థానిక విప్లవకారులు ఏర్పడిన "రక్త వాహిని" బాగా పేరొందింది. కోరాపుట్ లో (పెద్ద గిరిజన బలగం) ప్రజాతిరుగుబాటు, లక్ష్మణ్ నాయక్ నాయకత్వం కి వ్యతిరేకంగా నిరంతర ఉద్యమాలు, ఠాణాలపై ఆక్రమణ, ధాణాలపై దాడులు జరిగాయి.

తూర్పు ప్రాంతంలో 1943 మే దాకా గెరిల్లా కార్యకలాపాలు సాగాయి.

బొంబాయి లో మొదట నగర ప్రాంత ఆందోళనలు అణచివేయబడిన తర్వాత బొంబాయి ప్రెసిడెన్సీ లో ఉద్యమం రెండు రూపాలు పొందింది. కొన్ని ప్రాంతాల్లో మహారాష్ట్ర దుర్గ్ గెరిల్లా యుద్ధాలు జరిగాయి. రెండవది మరింత విస్తృత ప్రాంతానికి సాగిన విప్లవకారుల ఉద్యమం. విద్యార్థులు ఆవిష్కరించిన ఈ రహస్య కార్యకలాపాలు, విధ్వంస కార్యాల కి సమాచారం గానే

గొప్ప ప్రజా మద్దతు లభించింది. రైతుల తిరుగుబాట్లు కు ప్రధాన కేంద్రాలుగా ఖాందేష్, సతారా (మహారాష్ట్ర); గుజరాతులోని బ్రోచ్ జిల్లాలోని జంబుసర తాలూకా ని చెప్పవచ్చు. ప్రెసిడెన్సీ లోని తక్కిన ప్రాంతాల్లో సోషలిస్టులు బొంబాయి నగరం నుండి నియంత్రించబడే రహస్య విప్లవోద్యమాన్ని నడిపారు.

క్విట్ ఇండియా ఉద్యమం

– వివిధ వర్గాల వారి పాత్ర

వ్యాపార వర్గాలు :

యుద్ధం మొదటి దశలో పారిశ్రామికవేత్తలు, వర్తకులు, వ్యాపారులు యుద్ధ కాంట్రాక్టుల వల్ల లాభాలు పొందారు. ఇలాంటి లాభాలు యుద్ధకాలమంతా కొనసాగాయి. కాంట్రాక్టులన్నీ, బ్లాక్‌మార్కెట్లు చేసేవారంతా భారతీయులైన లేదా సంస్థలు. ~~అయితే~~ 1942 లో కొద్దికాలం పాటు భారతీయ వ్యాపార వర్గాల వారిని ఇతర భయాలు కూడా ప్రభావితం చేసినట్లు కన్పిస్తుంది. మలయా, బర్మా లలో ఓటములు బనియాలను, మార్వాడీలను భయకంపితుల్ని చేసింది. ఓ వైపు అధిక లాభాల పన్ను మరోవైపు లాభాలు ఇవ్వని యుద్ధం లేదా సింగపూర్, రంగూన్ లాంటి ప్రాంతాల్లోని ఆస్తులు వారికి మిగలడం లేదు. కాంగ్రెసు వర్గం గెలిచినా లేదా పెట్టుబడిదారీ వర్గాలు తమని, తమ ఆస్తిని రాగల జపాను దాడి నుంచి రక్షించుకోవడానికి ఏమైనా చేస్తారని సెంట్రల్ ప్రావిన్సు గవర్నరు లిన్‌లిత్‌గో కి రాసిన లేఖలో చెప్పాడు.

ఖాళీ చేయడం, సార్వత్రిక వర్తక విధానం ద్వారా ఆస్తి నష్టాలు, బాంబు దాడి లేదా వాస్తవ యుద్ధం ద్వారా ఆర్థిక నష్టాలు భయపడుతున్నప్పుడు వెంటనే బ్రిటిషు వారిని వెళ్లగొట్టడానికి తద్వారా శాంతి వస్తుందన్న ఆశ వల్లా

భారతీయ ప్రాంతర వర్గాలు కూడా అంతర్లీనంగా క్విట్ ఇండియా ఉద్యమాన్ని ? (ఇది వాస్తవమే అయినా) రహస్య మద్దతు అందించి ఉండవచ్చు. ఒకవైపు ఉద్యమం కొనసాగించబడ్డాక, కొన్ని సమావేశాల్లో కొన్ని దశలు నిలువరించబడిన తర్వాత సమావేశం గాంధీ భారత ప్రాంతర వర్గాలు [illegible] (సమర్థించి) ల & మద్దతిచ్చి లంచాలు [illegible].

(1)

క్విట్ ఇండియా ఉద్యమంలో ప్రాంతర వర్గాల పాత్ర గురించి లోతైన అధ్యయనం నిలవలేదు. సహాయ రచనల్లో బొంబాయి లో వారి పాత్ర గణనీయంగా ఉన్నట్లు పేర్కొన్నారు.

పెట్టుబడిదారులు FICCI ద్వారా గాంధీగారి విడుదల కోసం కోరినా దాని ఉద్దేశం వేరు. ప్రభుత్వాధికారులపై దాడులు ప్రమాదం ప్రైవేటు ఆస్తులపై మళ్ళీ వచ్చే భయం లో గాంధీ గారైతేనే ఆ దాడుల్ని ఆపగలరని ఆయన విడుదలను కోరారు.

② రైతాంగం :

ఆగస్టు విప్లవాన్ని రైతు భయంకరం చేసింది ఇన్ని ప్రాంతాల్లో భారీ ఎత్తున చెలరేగిన రైతు ఉద్యమాలతే! ప్రభుత్వాధికారులే స్వయంగా ఉద్యమం లో కౌలు దార్లు మరికొన్ని గ్రామాల్లో గంత నిలంగాకే చిన్న రైతులు తిరుగుబాట్లు చేస్తాయని తెల్లు ప్రధానంగా చెప్పారు.

అయితే క్విట్ ఇండియా ఉద్యమం లో 'శిస్తు' నిరాకరణ, పన్ను నిరాకరణోద్యమాలు పెద్దగా సాగలేదు. ఖేడా, బార్డోలీ లాగా కూడా శిస్తు-నిరాకరణ సాగలేదు. ఇక్కడ ఉన్నత పటిదార్ కుటుంబ యువకులు కొందరు విప్లవకార్యాలు మాత్రం చేపట్టారు. దిగువ తరగతి పటిదార్ల ఉద్యమ చైతన్యం తగ్గడానికి వారు అధిక సౌభాగ్యం పొందడమే కారణమని హార్డిమన్ అభిప్రాయం. తూర్పు ఆఫ్రికా నుంచి రెమిటెన్సెస రావడం, పొగాకు సాగు లాభాలు, వ్యవసాయ ఉత్పత్తుల ధరలు యుద్ధం వల్ల పెరగడం, పైగా 1928 నుంచి శిస్తు పెంపుదల లేకపోవడం పటిదార్ రైతుల సౌభాగ్యానికి కారణాలై ఉండొచ్చు.

వ్యవసాయ కూలీలతో, సౌభాగ్యవంతమైన ఉన్నత రైతాంగం ఎదిగిన చోట రైతులు 1942 ఉద్యమానికి దూరంగా ఉండి ఉండొచ్చు. పంజాబు, పశ్చిమ యు.పి, గుజరాతు, తమిళనాడు లోని తంజావూరు డెల్టా వంటివి ఆ ప్రాంతాలు.

రెండుకు విరుద్ధం గా రైతుల ఉద్యమాల ప్రధాన కేంద్రాలు మొత్తం భారతం లో ఉన్నాయి.
పైన ఇచ్చిన గణాంకాల ప్రకారం ఈ ప్రాంతాల్లో వ్యవసాయ ఉత్పత్తి స్థబ్దుగాను లేదా పడిపోవడము జరిగి కన్పిస్తుంది.

కాంగ్రెసు బలహీనత వల్ల చివరికి రైతాంగం అణచబడింది ప్రాబల్యం గల రైతులే ఇవి ఉండవచ్చు. కాని వ్యాపార సమూహాల్లో గుండె దాకా ఉద్యమంలో పాల్గొన్న రైతులు సాధారణంగా చిన్న-మధ్య స్థాయిల్లో బడుగు స్థాయికి చెందిన వారే.

③ కార్మికులు :

కార్మికులు ఉద్యమ ఆరంభదశలోనే పాల్గొన్నది స్వల్పకాల పాత్ర మాత్రమే ఉన్నది. అసలు అలాగా ఆగస్టు 14 నాటికే కార్మికుల ప్రభావం తగ్గిపోతున్నట్లు రిపోర్టు లో ప్రకటించారు. 'బొంబాయి' నగరంలో మొత్తం కార్మికులు మొత్తంగా టెక్స్టైలు మిల్లు కార్మికుల పాత్ర చాలా పరిమితమైందని గోవింద సహాయ్ పేర్కొన్నారు. 'కలకత్తా' పారిశ్రామిక ప్రాంతం అన్నా చాలా వరకు శాంతంగానే ఉంది. ఈ రెండు ప్రాంతాల్లోనూ కమ్యూనిస్టుల ఉద్యమ వ్యతిరేకత స్పష్టంగా కార్మికుల్ని నియంత్రించి ఉంటుంది.

జంషెడ్‌పూర్, అహ్మదాబాదు మినహా అహ్మదనగర్, పూనా తదితర చిన్న కేంద్రాల్లో కార్మికులు పాల్గొనడం కొన్ని నెలల పాటు గణనీయంగా సాగింది. ఈ ప్రాంతాల్లో కమ్యూనిస్టుల ప్రభావం అంతగా లేకపోగా గాంధేయ ప్రభావం వల్ల కార్మికులు పెట్టుబడిదార్ల మధ్య సత్సంబంధాలు నెలకొని ఉన్నాయి. మిల్లు యజమానులు వారి కార్మికులు పని మానివేయడాన్ని నిరోధించలేదు.

జంషెడ్‌పూర్‌లో కాంగ్రెసు నాయకుడు K.T. భాష్యం పెద్ద తరహా ట్రేడ్ యూనియన్ లో చైతన్యంగా ఉండడం వల్ల దాదాపు 30,000 మంది కార్మికులు 13రోజుల సమ్మె చేశారు.

(4) "ఉన్నత వర్గాల వారు", భారతీయ ఉన్నత ప్రభుత్వోద్యోగులు" రహస్యం గా ఉద్యమానికి మద్దతిచ్చారని తెలుస్తుంది.

కాంగ్రెస్ నాయకులందరూ జైళ్లలో ఉండగా 1942 ఉద్యమం లో (5) "మధ్య తరగతి విద్యార్థులు" ఉద్యమం నడిపారు. పట్టణ ప్రాంత ఘర్షణల్లో గానీ, విధ్వంసకాండ విధానాలు గానీ, రైతు ఉద్యమాల ప్రోత్సాహకులుగా గానీ విద్యార్థులు ముందు వరుస లో నిలిచారు.

(6) "ముస్లింలు" ప్రత్యేకంగా దాదాపు గా 1942 ఉద్యమానికి దూరంగా ఉన్నారు. అయితే వారు బ్రిటిష్ వారికి మద్దతివ్వడమూ వ్యతిరేకించడమూ చేయక తటస్థం గా వ్యవహరించారు. ఉద్యమ సమయం లో పెద్ద మత ఘర్షణలేమీ జరగలేదు.

(7) "హిందూ మహా సభ" క్విట్ ఇండియా ఉద్యమాన్ని నిందించింది.

కాలేజీ విద్యార్థులే గాక (8) "పాఠశాల విద్యార్థులు" కూడా ఉత్సాహం గా పాల్గొన్నారు ఉద్యమం లో. మునుపటి ఉద్యమాలన్నింటి కంటే ఈ క్విట్ ఇండియా ఉద్యమం లో ఉద్యమకారుల సగటు వయస్సు తక్కువ గా ఉండడం గమనించదగింది.

(9) "స్త్రీలు" గుర్తింపుగా కాలేజీ, పాఠశాల విద్యార్థినులు ముఖ్య పాత్ర పోషించారు. అరుణా అసఫ్ అలీ, సుచేతా కృపలానీలు ముఖ్య రహస్య సంఘాల

నాయకులందర్లు. ఏకం మహాలో కాంగ్రెసు రహస్య శిబిరం స్థాపించారు.

కమ్యూనిస్టు నాయకుల భాగస్వామ్యం

భూస్వాములని ఆమోదించారు పలువురు కమ్యూనిస్టులు ఆదేశ పత్రిక, గ్రామ పెద్దల్లో స్ఫూర్తినింపడం ద్వారా స్ఫూర్తి నింపి తప్పించుకుని పారిపోయారు. చాలామంది

(10) "కమ్యూనిస్టులు" అజ్ఞాతంలో ఉద్యమంలో పాల్గొనడం చేశారు.

క్విట్ ఇండియా ఉద్యమ స్వభావం లో ముఖ్యాంశాలు

* కాంగ్రెసు నడిపిన అన్ని ఉద్యమాల కంటే బలంగా వ్యతిరేకత ఉద్యమాల్లో ఉంది. 1857 తరువాత విదేశీ బ్రిటిష్ వ్యతిరేకతలో అన్ని అంతర్గత వర్గ, సాంఘిక ఘర్షణలను మరుగు పర్చింది.

* ఈ ఉద్యమం మరో ముఖ్య స్వభావిక లక్షణం ప్రజలు ఆస్తుల పై దాడులకు దిగపోవడం.

* రైతుల పోరాటాల్లో ముఖ్యాంశం గా బ్రిటిషు వారి అధికార చిహ్నాలని మాత్రమే దాడి చేయడం, జమిందారు వ్యతిరేకం గా వారు పాల్పడిన సంఘటనలు పూర్తి గా లభించకపోవడం గమనించదగింది. బీహారు, తూర్పు యు.పి., సతారా, మిడ్నాపూర్ లాంటి ప్రాంతాలలో ప్రభుత్వాధికారం లోపించినా కూడా అరాచకం కల్పించినా కూడా రైతులు కౌలు చెల్లింపులకు పాల్పడలేదు.

* కింది స్థాయి ప్రభుత్వోద్యోగులు పెద్ద ఎత్తున, పై స్థాయి అధికారులు కొందరూ ఉద్యమానికి రహస్యంగానైనా సాయం చేశారు. నిజానికి బ్రిటిష్ ప్రభుత్వానికి దాని సొంత అధికారుల నుంచే విధేయత కొరవడమన్నది క్విట్ ఇండియా ఉద్యమంలో ఒక ముఖ్యమైన అంశం.

* ఉద్యమం అధికారికం గా మొదలు పెట్టక ముందే ఉద్యమ కార్యక్రమాన్ని కాంగ్రెస్ వెలువరించక ముందే నాయకులంతా అరెస్టు చేయబడ్డారు. దాంతో ఇది ఒక విధంగా ప్రజలే నడిపిన ఉద్యమం అయ్యింది.

* ప్రజలే నడిపిన ఉద్యమం కావడం వల్ల తక్కిన జాతీయ ప్రజా ఉద్యమాల కంటే క్విట్ ఇండియా ఉద్యమం లో యథేచ్ఛత అధికమనే చెప్పాలి.

* ఈ ఉద్యమానికి పిలుపిచ్చింది కాంగ్రెస్సే అయినా ఉద్యమం కేవలం కాంగ్రెస్ కే పరిమితం కాలేదు. కాంగ్రెస్ తో పాటు సోషలిస్టులు, ఫార్వర్డ్ బ్లాకు వారు, వంటి ఇతరులు కూడా ఎంతో చైతన్యంగా ఈ ఉద్యమంలో పాల్గొన్నారు.

* క్విట్ ఇండియా ఉద్యమ ముఖ్య లక్షణం గా మునుపటి ప్రజా ఉద్యమాల కంటే ఇందులో హింసాయుత పద్ధతులు అధికం గా కన్పించడాన్ని పేర్కొంటారు. కాంగ్రెస్ నాయకులంతా ఒక్క సారిగా అరెస్టవ్వడం వల్ల ప్రజలే ఉద్యమాన్ని నడపడం పైగా ఉద్యమంలో కాంగ్రెసేతరులు కూడా చురుగ్గా పాల్గొనడం దీనికి కారణమై ఉండొచ్చు. మునుపటి ఉద్యమాల్లో కంటే ఎక్కువగా క్విట్ ఇండియా ఉద్యమంలో విద్యార్థి యువత అధికంగా పాల్గొనడం పట్టణ, గ్రామాల్లో వారు ముందుండడం కూడా అందుకు దోహదం చేసి

ఉండొచ్చు.

క్విట్ ఇండియా ఉద్యమ ప్రాముఖ్యత

నిరాయుధులైన, నాయకత్వం కూడా లేని ప్రజలు సరైన వ్యవస్థీకరణ లేని ప్రజలు బలీయమైన సామ్రాజ్యవాద ప్రభుత్వ శక్తి తో పోరాడితే ఓడిపోవడం సహజమే. క్విట్ ఇండియా ఉద్యమంలో అదే జరిగింది. కాని 1942 ఆగస్టు విప్లవం కొన్ని ప్రాంతాల్లో విజయం సాధించింది.

- (సామ్రాజ్యవాదానికి భారతీయుల వ్యతిరేకతను బలంగా వినిపించింది. తన స్వతంత్రేచ్ఛను భారత్ స్పష్టంగా ప్రకటించింది.)
- సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా భారతదేశపు నిరసనను బాహాటంగా వ్యక్తం చేసింది. స్వేచ్ఛ సాధించాలన్న కృత నిశ్చయాన్ని తిరుగులేని విధంగా స్పష్టం చేసింది. శ్వేత జాతి వారి తీరును ఎదుర్కోవడానికి భారతీయవాదులు ఏ మేరకు సన్నద్ధమయ్యారో, తమకు గల స్వాతంత్ర్యాన్ని హక్కును ఉపయోగించుకోవడానికి బాధలోర్చి, త్యాగాలు చేయడానికి ప్రజలు ఎంతవరకు సన్నద్ధమయ్యారో రుజువు చేయడానికి ఇది సజీవ ఉదాహరణగా నిలిచింది.
- 1942 తిరుగుబాటు తర్వాత భారతదేశంపై సామ్రాజ్యవాదుల ఆధిపత్యం అంతమయ్యే రోజులు దగ్గర పడ్డాయని బ్రిటిష్ పాలకులకు తేటతెల్లమైంది.

ఈ విధంగా 1942 తిరుగుబాటు

p. 39 Sumit

భారత స్వాతంత్ర్య ఉద్యమం పరాకాష్ఠ నందుకోవడం సూచించింది. 1942 తరువాత బ్రిటిష్ అధికారాన్ని నిర్దిష్టంగా ఎలా బదలాయించాలి, స్వాతంత్ర్యం తర్వాత దేశానికి ఏ పద్ధతి ప్రభుత్వం ఉండాలి అన్న విషయాల్ని నిర్ణయించింది. ఎప్పుడు స్వాతంత్ర్యమివ్వాలి, అన్నదే ముఖ్యప్రశ్న అయింది. 1942 తరువాతనుంచి 1947 లో వాస్తవంగా స్వాతంత్ర్యం రావడానికి మధ్య ఎన్ని రాజకీయ పరిణామాలు, సమావేశాలు, చర్చలు జరిగినప్పటికీ సందేహం లేదు. అయితే స్వాతంత్ర్య సమరం విజయం సాధించవాల్సిందన్న విషయంలో మాత్రం ఎట్టి సందేహానికీ తావు లేకుండా పోయింది.

— o —

* కాంగ్రెసు నాయకత్వం ప్రజలు అహింసా సూత్రాన్ని దాటి ప్రవర్తించడాన్ని నిందించడానికి నిరాకరించింది. అయితే ప్రజల హింసాయుత చర్యలకి ఎట్టి బాధ్యతా కాంగ్రెసు వహించదని స్పష్టం చేసింది.

→ క్విట్ ఇండియా ఉద్యమంలో చెలరేగిన హింసకి ఎవరు బాధ్యులు — ?

see page: 391 in Sumit Sarkar

P.391 Sumit

103

(1) హింస కి కారణం ఆంగ్లేయుల భారీ అణచివేత పద్ధతులే
ఆంగ్ల ఇండియా ప్రభుత్వము Aug 9 కి ముందే కాంగ్రెస్
వాస్తవం గా హింసాత్మక తిరుగుబాటు కు పథకాలు వేసిందన్న
దానిని నిరూపించలేకపోయింది.

టోటెన్హాం నివేదిక లో పేర్కొనబడ్డ ఆంధ్ర PCC
రహస్య సర్క్యులర్ లో కూడా అంతిమ దశ లో మాత్రమే
శస్త్ర నిరాకరణ, వైర్లు లాగడం ద్వారా మాత్రమే రైళ్ళని
నిలుపు చేయడం వంటివే ఉన్నాయి.

కాంగ్రెసు పెద్ద నాయకులని అరెస్టు చేయడం లో
యువ, తీవ్రవాద కార్యకర్తలు ... ప్రజలు వారి చొరవ కి వదిలి
వేయబడడం లో హింస కి అవకాశం పెరిగింది. Pressure from below
కి ఎక్కువ అవకాశం ఏర్పడింది.

వాస్తవం లో అనేక భూగర్భ సమూహాలు అనేక
'instructions' ని AICC పేరు మీద ఇవ్వడం జరిగింది,
అయితే AICC నేతలు చాలామంది జైళ్లలోనే ఉన్నారు!

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

Congress Ministries, 1937-1939

1937 ఎన్నికల్లో విజయం తర్వాత కాంగ్రెసు మంత్రిమండళ్ళ ఏర్పాటుకు షరతు పెట్టింది. మంత్రి మండళ్ళ పరిధిలో పనుల్లో జోక్యం చేసుకోనందుకు గవర్నరు తన ప్రత్యేక అధికారాల్ని వినియోగించరాదన్నదే ఆ షరతు. చివరికి బ్రిటిషు వారి సమాధానం సంతృప్తిగా లేకపోయినా పరిస్థితుల రీత్యా గవర్నర్లు ప్రత్యేక అధికారాల్ని వినియోగించడం సులువైంది కాదన్న నమ్మకంతో కాంగ్రెసు యు.పి., బీహారు, ఒరిస్సా, సి.పి., బొంబాయి, మద్రాసు తర్వాత వాయువ్యసరిహద్దు ప్రావిన్సులలోనూ మంత్రిమండళ్ళనేర్పరచింది. తర్వాత అస్సాం లో కూడా కాంగ్రెసు మంత్రిమండలి ఏర్పడింది.

కాంగ్రెసు మంత్రిమండళ్ళ కార్యకలాపాలు :

పౌరస్వేచ్ఛ :

ఈ విషయంలో కాంగ్రెసు మంత్రిమండళ్ళకి విజయం సాధించాయనే చెప్పవచ్చు. 1932 లో పబ్లిక్ సేఫ్టీ చట్టం ద్వారా ప్రావిన్షియల్ ప్రభుత్వాలు పొందిన అత్యవసర అధికారాల్ని తొలగించబడ్డాయి. హిందుస్థాన్ సేవా దళ్, యూత్ లీగ్స్ వంటి సంస్థలు, రాజకీయ పుస్తకాలు కర్పత్రాల పై నిషేధం ఎత్తివేశారు. వార్తాపత్రికలపై నియంత్రణల్ని ఎత్తివేశారు. పత్రికల నుంచి తీసుకున్న సెక్యూరిటీలు తిరిగి ఇచ్చి వేశారు. స్వాధీనం చేసుకున్న ఆయుధాలు, ఆయుధ లైసెన్సులు తిరిగి ఇచ్చేశారు.

కాంగ్రెసు విజయం లేది పాలితుల్ని, సైనికుల్ని స్వేచ్ఛ వర్తనం లోనే ఉంటుందన్న గాంధీగారి మాట వెంట చెప్పించుకుని కాంగ్రెసు ప్రావిన్సులన్నింటిలో పాలితుల అధికారాన్ని తగ్గించేశారు. ఉదాహరణ ఉద్యమాల పై సి.ఐ.డి. రిపోర్టులు, రాజకీయ కార్యకర్తల పై సి.ఐ.డి. నిఘాలు వగైరా నిలుపు చేశారు.

రాజకీయ ఖైదీల విడుదల :

కాంగ్రెసు ప్రభుత్వాల లోని చర్యల్లో రాజకీయ ఖైదీల విడుదల ప్రముఖమైంది. రాజకీయ ఖైదీలు, నిర్బంధింపబడ్డవారు విడుదల చేయబడ్డారు. డిపోర్టేషన్ ఆర్డర్లు రద్దు చేశారు. కాకోరి తదితర కేసుల్లో చిక్కిన విప్లవకారుల్ని విడుదల చేశారు. యు.పి, బీహారు ల్లో కాలాపానీ నుండి వచ్చిన ఖైదీల్ని విడుదల చేయడానికి గవర్నరు నిరాకరించటంతో ఆ రెండు మంత్రిమండళ్లు రాజీనామా చేశాయి. చివరికి చర్చల ద్వారా 1938 మార్చి నాటికి అందరు ఖైదీల్ని విడుదల చేశారు ఆ ప్రావిన్సుల్లో.

వ్యవసాయ సంస్కరణలు :

బొంబాయి లో 1930 శాసనోల్లంఘనోద్యమం లో శిస్తు నిరాకరణ కారణంగా ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న భూముల్ని తిరిగి పాత యజమానులకు ఇచ్చారు.

యు.పి. లో శాసనబద్ధ కౌలుదార్లకు వారి భూముల్లో పూర్తి వారసత్వ హక్కుల్ని గుర్తించేందుకు శాసనం చేశారు. వారసత్వ కౌలుదార్ల కౌలు (rents) కేవలం పదేళ్ళకొకసారి మాత్రమే పెంచవచ్చు, అలా పెంచేప్పుడు కూడా భూస్వాముల పై పలు నియంత్రణలు ఏర్పర్చారు. కౌలుదార్ల ని ఇకపై కౌలు చెల్లించలేదని అరెస్టులు, జైలు చేయడం కుదరదు. చట్టవిరుద్ధ 'నజరానాలు' 'బేగార్' వంటివి నిషేధించబడ్డాయి.

బీహారు లో 1911 నుంచి కౌలు లో వచ్చిన పెరుగుదల అంతా రద్దు చేశారు. భూమిని పన్నెండేళ్ళపాటు సాగు చేసినట్లయితే రైతులకు ఆ భూమిని స్వాధీనం చేసుకునే హక్కు కల్పించింది. భూస్వాములు కౌలుదార్లని కౌలు కోసం నిర్బంధించడం, చట్టవిరుద్ధ వసూళ్లు చేయడం వంటివి నిషేధించింది.

ఒరిస్సా లో ఆక్యుపెన్సీ హోల్డింగులను స్వేచ్ఛ గా బదిలీ చేసుకునే హక్కు ను కల్పించింది. బకాయి పడ్డ కౌలు పై వడ్డీరేట్ల ను తగ్గించింది. కౌలుదార్ల పై అన్ని చట్టవిరుద్ధ వసూళ్ళ ని నిషేధించింది.

మద్రాసు లో టంగుటూరి ప్రకాశం కమిటీ శాశ్వత జమిందారీ శిస్తుపద్ధతి గల ప్రాంతాల్లో భూమి యజమాని రైతే గాని జమిందారు కాదని అందువల్ల కౌలు ను 1802 లో ఒప్పందం జరిగిన నాటి స్థాయి కి తగ్గించాలని చెప్పింది. దీన్ని మద్రాసు శాసన సభ ఆమోదించినా అమలయ్యే లోగా మంత్రిమండలి రాజీనామా చేసింది.

కౌలు సంస్కరణాల ఈ చర్యలు సాధారణంగా కౌలుదార్లకు కౌలుకిచ్చే కాలం పై భద్రత, కౌలు (rent) విపరీతంగా పెంచకుండా చర్యలు మొదలైనవి బొంబాయి, సెంట్రల్ ప్రావిన్సు, వాయువ్య సరిహద్దు ప్రావిన్సు లలో కూడా శాసన సభలు చేశాయి.

ఈ విధంగా కాంగ్రెసు మంత్రివర్గాల్లో చేసిన ప్రయత్నాలు కొన్నాళ్ళు జమీందారీ ప్రాంతాల్లోని లక్షల మంది కౌలుదార్ల స్థితిని పెంపొందించడం, రక్షించడం చేశాయి.

కార్మికుల కోసం చర్యలు:

సాధారణంగా కాంగ్రెసు ప్రభుత్వాలు కార్మికుల ఆసక్తులు కాపాడుతూనే పారిశ్రామిక శాంతిని కాపాడేందుకు ప్రయత్నించాయి. సాధారణంగా సమ్మెలకు దిగకుండా చూడ్డం, సర్దుబాటు యంత్రాంగాలు ఏర్పరచడం, సమ్మెలకు ముందు తప్పనిసరి ఆర్బిట్రేషన్, కార్మికులు-పెట్టుబడిదార్ల మధ్య సంబంధాల్ని పెంపొందించడం వంటివి చేశాయి.

బొంబాయి ప్రభుత్వం నియమించిన టెక్స్‌టైల్ విచారణా కమిటీ కోటి రూపాయల మేర వేతనాల పెంపు సూచించింది. ఈ సూచనల్ని మిల్లు యజమానులు వ్యతిరేకించినా వాటిని అమలు పర్చింది.

1938 నవంబరులో కాంగ్రెసు ప్రభుత్వాలు 'ఇండస్ట్రియల్ డిస్ప్యూట్స్ యాక్ట్'ను చేశాయి.

ఇది 'వర్గాల సమన్వయమే గాని వర్గ పోరాటం కాదు' అనే గాంధేయ తత్వం పై ఆధారపడ్డ శాసనం. ప్రత్యక్ష చర్య బదులు ఈ చట్టం సామరస్యం, మధ్యవర్తిత్వం, సంప్రదింపుల్ని ప్రోత్సహించింది. అలాగే సమ్మెల్ని, లాకౌట్లనీ నిరుత్సాహపర్చి నివారించేందుకు యత్నించింది. కాని ఈ చట్టాన్ని కాంగ్రెసువాదమున్నవారు, కమ్యూనిస్టులు, కాంగ్రెసు సోషలిస్టులు అంతా వ్యతిరేకించారు. ఇది సమ్మె చేసే స్వాతంత్ర్యాన్ని కాలరాస్తుందన్నారు. అలాగే ట్రేడ్ యూనియన్ల రిజిస్ట్రేషన్ ను కష్టతరం చేయడం వల్ల యజమానులు ప్రోత్సహించిన యూనియన్లే ఎదుగుతాయని విమర్శించారు.

మద్రాసు ప్రభుత్వం ప్రభుత్వ ప్రయోజిత నియామక చర్యల ద్వారా కార్మిక వివాదాల్ని తీర్చే 'అంతర్గత సర్దుబాటు' విధానం ప్రవేశపెట్టింది.

యు.పి. లో రాజేంద్ర ప్రసాద్ రూపొందించిన 'లేబర్ ఎంక్వయిరీ కమిటీ' వేతనాల పెంపు, ప్రసూతికాల సదుపాయాలు వంటివి సూచించింది. వీటిని లేబర్ యజమానులు నిరాకరించారు. చివరికి ప్రభుత్వ ఒత్తిడికి లొంగి ఆమోదించారు.

అలాగే బీహారులో కూడా రాజేంద్రప్రసాదు రూపొందించిన 'లేబర్ ఎంక్వయిరీ కమిటీ' నివేదిక సమర్పించింది.

సాంఘిక సంస్కరణలు, నిర్మాణాత్మక చర్యలు :

హరిజనుల ప్రగతికి ఉద్దేశించిన పలు చట్టాలు చేశారు. దేవాలయ ప్రవేశం, ప్రభుత్వోద్యోగాలు, బహిరంగ స్థలాల్లో హరిజనులు కూడా వాడుకునే వీలు కల్పించడం రవాణాసాధనాలు, హోటళ్ళు, విద్యాలయాలు, హాస్టళ్ళ వంటివాటిలో వారికి ప్రవేశం వీలు సాధ్యమయ్యేందుకవి ఉద్దేశించబడ్డాయి. ఏ ప్రభుత్వ కార్యాలయం - సంస్థలు కూడా హరిజనులని విడదీసి ప్రత్యేకంగా చూసే తీరును పాటించరాదు. ప్రభుత్వ సర్వీసుల్లో హరిజనుల సంఖ్య పెంచే యత్నాలు చేశారు.

కాంగ్రెసు మంత్రిమండలి ప్రాథమిక, సాంకేతిక, వయోజన విద్య, ప్రజా ఆరోగ్యం - సౌకర్యాల పెంపుదలకు కృషి చేసింది. బాలికల, హరిజనుల విద్యని ప్రోత్సహించారు. వృత్తి విద్యని, శారీరక శ్రమ ప్రాధాన్యాన్ని గుర్తించే వార్ధా విద్యా విధానానికి ప్రోత్సాహం అందించారు. వయోజన విద్యా ఉద్యమం ప్రచారం చేశారు.

ఖాదీ నిల్వ ప్రోత్సహించేందుకు నూలు వడకడం, గ్రామ పరిశ్రమలకు సబ్సిడీలు ఇచ్చారు.

కాంగ్రెసు ప్రావిన్సులన్నింటిలో మద్య నిషేధం ఉద్యమం చిత్తశుద్ధితో అమలుచేశారు.

డా॥ జాకీర్ హుస్సేను రూపొందించిన "బేసిక్ విద్యావిధానం" ను దాదాపు అన్ని కాంగ్రెసు ప్రావిన్సులు అమలు పెట్టేందుకు ప్రయత్నించారు.

కాంగ్రెసు మంత్రివర్గాల ఇతర విజయాలు (111)

- మంత్రుల జీతాల్ని తగ్గించడం
- ప్రాథమిక హక్కుల ప్రకటన
- కార్మికుల కోసం సంక్షేమ పథకాలు
- జైళ్ల సంస్కరణలు
- 'మోప్లా అత్యాచారాల చట్టాన్ని' ఎత్తివేయడం
- వాణిజ్య, ఆర్థిక సర్వేలు నిర్వహించడం మొ॥వి.

బొంబాయి ప్రభుత్వం చేసిన 'గ్రామ పంచాయతీల చట్టం' ఫలితంగా దాదాపు 1500 పంచాయతీలు ఏర్పడ్డాయి. వాటికి స్థానిక అవసరాల కోసం పన్నులు విధించి వసూలు చేసేందుకు, చిన్న చిన్న సివిలు, క్రిమినలు నేరాల్ని విచారించేందుకు అధికారాలు ఇచ్చారు.

యు.పి., బీహారు లో తప్ప మిగిలిన కాంగ్రెసు ప్రభుత్వాలు వడ్డీ వ్యాపారుల వ్యాపారాన్ని నియంత్రించే కఠినమైన రుణగ్రహీతల ఉపశమన చట్టాలు చేశాయి.

బొంబాయి లో 40,000 'దుబ్లాలు' (కట్టు బానిసలు) విడుదల చేయబడ్డారు. అడవుల్లో పశువులు మేపుకునే వాళ్లపై పన్ను బొంబాయిలో రద్దు చేశారు, మద్రాసు లో తగ్గించారు.

కాంగ్రెసు మంత్రి మండలి లోపాలు, బలహీనతలు

* బీహారు లో కాంగ్రెసు ప్రభుత్వం జమీందారీ బిల్లు కౌలుదారుల గురించి జమీందార్లతో ఒప్పందం కుదుర్చుకుంది. బీహారు కిసాన్ సభ దీని పూర్తిగా విమర్శించింది. ఈ ఒప్పందాన్ని కాంగ్రెసులోని లెఫ్ట్ వింగ్ వారితో పాటు రైతుల పట్ల సానుభూతి గల కాంగ్రెసు వారందరూ విమర్శించారు. ఈ సమయంలోనే బీహారు లో కిసాన్ సభ కార్యక్రమాల్లో కాంగ్రెసు వారు పాల్గొనరాదని నిషేధం విధించారు. ఈ విధంగా బీహారులో కాంగ్రెసు ప్రభుత్వ విధానం జమీందారుల పక్షం వహించిందని చెప్పవచ్చు.

* సాధారణంగా 6 రాష్ట్రాల్లోనూ రైతుల్ని వడ్డీ వ్యాపారుల నుంచి కాపాడటానికి, నీటి పారుదల సదుపాయాల్ని పెంచడానికి చర్యలు తీసుకున్నారు. కాని చాలా ప్రాంతాల్లో కౌలుదార్ల పరిస్థితి క్షీణించింది. ఉదాహరణకు ఒరిస్సా లోని కల్లికోట లో కౌలుదారు లందర్ని రాజు పొలాల్ని వేరేడు చేయించి లేదా కాంగ్రెసు వర్గాల లో కూడా ఎప్పటిలాగానే శక్తివంతులుగా ఉన్నారని చెప్పవచ్చు.

* బొంబాయి 'పారిశ్రామిక వివాదాల బిల్లు' వాస్తవంలో సమ్మెల్ని మాత్రమే నిరోధిస్తుందని లాకౌట్లని నిరోధించడం కల్లదని ఈ కార్మికులు నిరసనగా సమ్మె చేశారు. కాంగ్రెసు దీన్ని అణచివేసింది పోలీసుల సాయంతో.

కాన్పూరులో జీతాలు పెంచమని, జీవన ప్రమాణాలు మెరుగుపర్చమని కోరుతూ 24,000 మంది కార్మికులు సమ్మె చేశారు. దీన్ని కాంగ్రెసు నేతలు నిందించారు.

కొటి బెంగాలులో కాంగ్రెసేతర వామపక్ష ప్రభుత్వం జూటు మిల్లు కార్మికుల సమ్మెని అణచివేయడాన్ని మాత్రం ఆ రోజు కాంగ్రెసు తప్పు అని విమర్శించింది.

* కె. ఎమ్. మున్షీ వంటి అందరు కాంగ్రెసు రైట్ వింగ వాదులు కమ్యూనిస్టులని, ఇతర లెఫ్ట్ వింగ కాంగ్రెసువారిని గమనించేందుకు సి. ఐ. డి. ని వినియోగించడాన్ని నెహ్రూ విమర్శించారు.

* దాదాపుగా అన్ని కాంగ్రెసు పాలిత ప్రావిన్సుల్లో ఎగువ సభలో భూస్వాములు, పెట్టుబడిదారులు, వడ్డీవ్యాపారుల ఆధిపత్యం ఉండి వారి సంస్కరణ కార్యక్రమాలకి ఆటంకం కలిగించింది.

* కాంగ్రెసు ప్రభుత్వాలు చేపట్టిన వ్యవసాయసంస్కరణల వల్ల కేవలం స్టాట్యుటరీ, ఆక్యుపెన్సీ కౌలుదార్లే లాభం పొందారు గాని వ్యవసాయ కూలీలు, ఆక్యుపెన్సీ కౌలుదార్ల ఉపకౌలుదార్లు ఈ చట్టాల ద్వారా ఏ లాభాలు పొందలేదు.

* వ్యవసాయదారులైనా కార్మికులైనా ఏ ప్రజాఉద్యమమైనా సమాజం గానీ కాంగ్రెసు ప్రభుత్వంలో ఘర్షణ

ఏర్పడింది. చివరగా ప్రాంతీయ కాంగ్రెస్ ల
కిసాన్ సభల మధ్య స్పర్థ, సంబంధాలు చెడిపోవడం జరిగాయి.
అనేక కార్మిక సమ్మెల్లో కాంగ్రెసు వాలంటీర్ల బలగాలతో
అణిచి వేయటంలో వచ్చింది. కాంగ్రెసు మంత్రి మండళ్లు
వాలంటీర్లు, సైనిక బలం లేకుండా పాలన నడపలేని స్థితిలో
ఉన్నాయి, ఉద్యమ రంగంలో చూస్తే ఇవి రాజీనామా
చేయటం మేలని గాంధీకి తోచింది.

* కాంగ్రెసు మంత్రి మండళ్ల కాలంలో కాంగ్రెసులో
లోపల బలహీనతలు బయటపడుతున్నాయి. సిద్ధాంతాలకు,
వ్యక్తిగత ముఠాలతో పెరిగిపోయింది. ముఠాతగాదాల
వల్ల సి.పి.లో N.B. ఖరే రాజీనామా చేశారు.
బాగసు స్వార్థం ఆవిర్భవించి పెరగసాగింది. అధికారంలో
ఉన్న వాళ్ళే కాబట్టి క్రమంగా అవకాశవాదులు, స్వార్థపరులు,
నిలకడలేని వాళ్లు కాంగ్రెసులో పెరగసాగారు. కాంగ్రెసు
లో పెరుగుతున్న ఈ అవినీతి పట్ల గాంధీ, నెహ్రూ
లాంటివారు మథనపడసాగారు.

కాంగ్రెసు మంత్రి మండళ్ల విజయాలు, ప్రాముఖ్యత

* కాంగ్రెసు వారు ప్రభుత్వాలు ఏర్పరచాక ప్రజలు వారి నుంచి ఎన్నో ఆశించారు. వారి మీద ఉన్న బాధ్యతలు పెద్దవి. కాని వారి అధికారాలు, ఆర్థిక వనరులు పరిమితమైనవి. వారు సామ్రాజ్యవాద పాలనా విధానాన్ని ఎలాగూ మార్చలేరు. వాళ్లు తీవ్ర పరిణామాలు సాధించలేరు. అయితే ఉన్న కొద్ది అధికారాలు, కొద్ది సమయంలో వారు పలు విజయాలు సాధించ గలిగారు.

* కాంగ్రెసు ప్రభుత్వాలు ఏర్పడడం, పౌరస్వేచ్ఛలు లభించడం లా ప్రజాశక్తులు వెల్లువెత్తాయి. దేశమంతా కిసాన్ సభలు అనేకం తలెత్తాయి. ట్రేడ్ యూనియన్ల సభ్యత్వం, కార్యకలాపాలు విపరీతంగా పెరిగాయి. విద్యార్థి, యువత ఉద్యమాలు కూడా ఊపందుకున్నాయి. స్వదేశీ సంస్థానాల ప్రజా ఉద్యమాలకి మంచి చైతన్యం వచ్చింది. వామ పక్షాల వారి విస్తృతి బాగా ఉంది.

* "భారతీయ సాంఘిక సాంస్కృతిక వెనుకబాటు పై నిజమైన తీవ్రమైన దాడి చేయడానికి భారతీయుల స్వయం పాలన అవసరమన్న పాత వాదన దీంతో రుజువైంది"

అని కూప్లాండ్ అనే చరిత్రకారుడు కాంగ్రెసు మంత్రి మండళ్ల పాలన గురించి వ్యాఖ్యానించాడు.

* కాంగ్రెసు మంత్రిమండలి ఒక ఘన విజయం మత ఘర్షణల పట్ల కఠినంగా వ్యవహరించడం. మత ఘర్షణల పట్ల గట్టి చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లా మెజిస్ట్రేటులకు, పోలీసులకు తెలియజెప్పారు.

* కాంగ్రెసు ప్రభుత్వాలవల్ల జాతీయ భావన, జాతీయ చైతన్య ప్రభావ ప్రాంతాల్ని విస్తృతం చేయడానికి సమర్థంగా ఉపయోగించింది. ఫలితంగా భవిష్యత్తులో ప్రజాదరణ బలం పెంచింది.

* ఉద్యమ ప్రభావం [illegible] ఉద్యోగులపై ముఖ్యంగా కింది స్థాయి ఉద్యోగులపై పడింది. ఆంగ్ల సామ్రాజ్య సిద్ధాంతాలైన ICS ఆఫీసర్ల మానసిక బలం పతనమవడం మొదలైంది.

* స్వాతంత్ర్యోద్యమం తర్వాత కాంగ్రెసు మళ్లీ అధికారం లోకి వస్తుందన్న భయంలో కింది నుండి పైస్థాయి [illegible] గొప్పగా లొంగినట్లుగా వ్యవహరించారు. అందుకు కాంగ్రెసు యొక్క శక్తే కారణం.

* నిర్బంధం వస్తే ఏ పరిస్థితులు ఎలా ఉంటాయో ప్రజలు కాంగ్రెసు ద్వారా ప్రత్యక్షంగా తెలుసుకోగలిగారు.

* ప్రావిన్షియలిజం లేదా ప్రాంతీయతత్వం పెరగడం గాని భారతీయ ఐక్యత దెబ్బతినడం గానీ జరగలేదు. భారత ప్రభుత్వానికి కాంగ్రెసు మంత్రివర్గాలు ఉమ్మడిగా ప్రత్యామ్నాయం గా నిలవగలిగాయి. సమాఖ్యతత్వం ఉన్నా మొత్తం మీద కాంగ్రెసు సంస్థ ఏకోన్ముఖంగానే

గర్వి ఉంది.

* కాంగ్రెసువారు అక్టోబర్ లో ప్రావిన్సుల్లో రాజీనామాలు చేయడం ద్వారా వారి విశ్వసనీయతను చాటడమే గాక కాంగ్రెసు లక్ష్యం పదవులూ కేవలం కాదని దేశ ప్రజలకు విరక్తిని చాటారు.

* 1934 నుంచి ఆంగ్లేయులు ప్రోత్సహిస్తున్న నాయకుల్ని రైట్ వింగ్ - లెఫ్ట్ వింగ్ చీలిక కూడా కాంగ్రెసు లో జరగలేదు.

* అప్పటి నుంచి అన్ని వర్గాల/తరగతుల ప్రజల్ని ప్రభావితం చేయడం ద్వారా కాంగ్రెసువాదులో లాభ పడింది. భారత సమాజం పై కాంగ్రెసు, జాతీయవాదం అధికారిత పెరగడం వృద్ధి చెందింది.

* భారతీయులు అధికారాన్ని చెలాయించే దృశ్యం ఇన్నాళ్లూ భారతీయులు పరిపాలనకు సరిపడరని మన్ని బానిసత్వం లో ఉంచిన ఆంగ్లేయులు సృష్టించిన భ్రమ పటాపంచలయిపోయింది.

* కాంగ్రెసు మంత్రిమండళ్లు మొదట్లో సామ్రాజ్యవాద వ్యతిరేకులందర్నీ గొప్ప గా ఉత్సాహ పరిచాయి. కాంగ్రెసు సభ్యత్వం 1936 లో అర్థ మిలియను ఉన్నదల్లా 1937 లో 3.1 మిలియన్లు & 1938 లో 4.5 మిలియన్లకి చేరుకుంది.

* ప్రజా మంత్రిమండళ్లు ఏర్పడడం వల్ల వెంటనే స్వదేశీ సంస్థానాల్లో నిరంకుశ వ్యతిరేక, ఫ్యూడల్ వ్యతిరేక ఆందోళనలు ప్రజ్వరిల్లాయి.

కాంగ్రెస్ - బ్యూరోక్రసీ

కాంగ్రెస్ కు అధికారులకు మధ్య పెద్ద ఘర్షణలు లేకపోవడం ఆశ్చర్యకరమే అయినా బ్రిటిష్ వారి అధికారుల కార్యక్రమంలో ఇమిడిపోగడం వల్ల అంత ఆశ్చర్యమనిపించదు. రాజకీయ ఖైదుల విడుదలకు సంబంధించి మాత్రం యు.పి, బీహార్లల్లో ఘర్షణ తలెత్తినా చివరికి సద్దుమణిగింది. కాంగ్రెస్ ప్రభుత్వాలు కార్మికుల సమ్మెల్ని అణచివేసిన తీరు చూసి అనేకులు శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో 1937 ఎదురున్న ఉద్యోగస్వామ్యానికీ కాంగ్రెస్ ప్రభుత్వాలకీ పెద్ద తేడా ఏమీ లేదని అభిప్రాయ పడ్డారు.

మతతత్వ సమస్య:

1937-39 ల మధ్య కాంగ్రెస్ విధానాలు ముస్లింలు కాంగ్రెస్ కు దూరమవడానికి కారణమని అంటారు. ఈ సందర్భంగా చర్చించబడే విషయాలు -

* యునైటెడ్ ప్రావిన్సులో ముస్లింలీగ్ తో కలిసి సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పరచడానికి కాంగ్రెస్ తిరస్కరించింది. నెహ్రూ, కాంగ్రెస్ సోషలిస్టులైన నరేంద్రదేవ్, K.M. అష్రఫ్ వంటి వారు లీగ్ భాగస్వామిగా ఉండబోయే సంకీర్ణంలో ఎలాంటి తీవ్ర సాంఘిక-ఆర్థిక సంస్కరణలు చేయడం సాధ్యం కాదని అందువల్ల ముస్లింలను 'ప్రజా సంబంధాల' ద్వారానే (Mass Contact) తమ వైపు తిప్పుకోవాలని తలచి ఆ బాధ్యత అష్రఫ్ కి అప్పగించారు.

ఇదే కాంగ్రెస్ తప్పిదమని పలువురి చరిత్రకారుల. భారత రాజనీతి-రాజకీయాల విద్యార్థులందరికీ యు. పి. ముస్లిం లీగు ప్రవర్తించిందని స్పష్టంగా తెలుసు ఖచ్చితముగా ఉన్నారు. అయితే విపరీత పర్యవసానాలకు కారణం సంకీర్ణాన్ని నిరాకరించడం కాదు, యు.పి. లాగా ఇతర ప్రాంతాల్లో గానీ నిజమైన సాంఘిక ఆర్థిక తీవ్ర సంస్కరణల్ని వృద్ధిపరచి రైతుల పెట్టలేకపోవడమే ముఖ్య కారణమని చెప్పవచ్చు. అలాగే నెహ్రూ ప్రవచించిన ముస్లిం ప్రజాసంబంధాల కార్యక్రమం కూడా పేపరు కే పరిమితమైపోయింది. చివర్లో చేసిన కొన్ని తీవ్రవాద ప్రకటనలు కేవలం ముస్లింల ఆసక్తిని అప్రమత్తం చేసి భయపెట్టాయంతే.

ప్రావిన్సుల్లో కాంగ్రెసు పాలన సాగినంతకాలం లీగు పీర్పూరు, షరీఫ్ నివేదికలు; ఫజులుల్‌హక్ రాసిన 'కాంగ్రెసు పాలనలో ముస్లింల బాధలు' వంటి వాటి ద్వారా నిరంతర విమర్శ సాగించింది. దాని విమర్శల్లో మతఘర్షణల్ని నిరోధించడంలో విఫలమవడం, బక్రీదు గోహత్యలపై నిషేధం, వందేమాతర గీతాన్ని దాని విగ్రహారాధన సంబంధం గా పాడడం, ఉర్దూని పక్కనగా పెట్టి దేవనాగరి లిపి లో ప్రోత్సహించడం వంటివి ఉన్నాయి.

ఒక అఖిల భారత రాజకీయ పక్షం దాని సంస్థని సరిచేసుకోవడం, చక్కబెట్టుకోవడాన్ని కాంగ్రెసు హైందవమైందని నిరంకుశం గా చెప్పడం హాస్యాస్పదం గా ఉంటుంది.

మెజారిటీ ప్రాంతాలు కాంగ్రెసు ప్రావిన్సుల్లో నిర్ధారణగానే జరిగినా ఇతర ప్రాంతాలతో పోలిస్తే ఎక్కువగా ఏమీ జరగలేదు. 8 కాంగ్రెసు రాష్ట్రాల్లో 1937 అక్టోబరు - 1939 సెప్టెంబరుల మధ్య 60 జరిగితే 3 కాంగ్రెసేతర ప్రావిన్సుల్లో 25 జరిగాయి.

1937 అక్టోబరు లో కాంగ్రెసు వర్కింగ్ కమిటీ ముస్లిం సభ్యుల విజ్ఞప్తి మేరకు వందేమాతరగీతం లో వారికి అభ్యంతరకరమైన చరణాన్ని పాడరాదని నిర్ణయించింది.

[illegible] వార్ధా విద్యావిధానం మరో వివాదాస్పదంగా ఉండి విమర్శించింది. హిందూ మహాసభ [illegible] నిరసించింది. ముస్లిం విద్యావేత్త జాకీర్ హుస్సేన్ వార్ధా విద్య రూపొందించడం లో ప్రధాన పాత్ర వహించడం గమనించ దగింది.

కాంగ్రెసు పాలన లో ముస్లిం మైనారిటీ ల [illegible] రాజ్యం లో [illegible] [illegible] ముస్లిం [illegible] మద్దతు [illegible]. [illegible], [illegible], [illegible] [illegible] [illegible] [illegible] [illegible] కారణం.

[illegible] సెంట్రల్ ప్రావిన్సు లో కాంగ్రెసు వారు ముస్లింలీగ్ చేరరాదు గాని హిందూమహాసభ లో

మాలవ్యా లాంటి వ్యక్తులు విమర్శించారు. 1938 డిసెంబరు లో వర్కింగ్ కమిటీ మహాసభ సభ్యత్వం కాంగ్రెసు సభ్యత్వానికి విరుద్ధంగా ప్రకటించింది.

పెట్టుబడిదారులు - కాంగ్రెస్సు :

కాంగ్రెసు పాలనా కాలం లో ఒక ముఖ్యమైన అంశం భారతీయ పారిశ్రామిక వర్గాలకి కాంగ్రెసు పార్టీకి మధ్య క్లాడ్ మార్కోవిట్జ్ లెక్క 'మన్నికగల అనుబంధం' (durable alliance) ఏర్పడడమని చెప్పొచ్చు.

1937 అక్టోబరు లో కాంగ్రెసు వర్కింగ్ కమిటీ రూపొందించిన సంక్షేమ శాసన ప్రక్రియ; యు.పి. మంత్రిమండలి 'మజ్దూర్ సభ' ని [illegible] ఆమోదించాల్సింది గా/ గుర్తించాల్సిందిగా ఒత్తిడి చేయడం వంటివి 1937, 38 లలో కాన్పూర్ టెక్స్టైల్స్ లో పలు భయంకరమైన సమ్మెలకి దారి తీశాయి.

మరో వైపు యు.పి. లో కాంగ్రెసు అధికారం లోకి రాగానే ముఖ్య పారిశ్రామిక వేత్తలందరూ (ముఖ్యంగా మార్వాడీలు [?]) కలిసి జిన్నా ని ముస్లిం లీగ్ ని, మహాసభ ని ప్రత్యామ్నాయ పార్టీలుగా కాంగ్రెసు ను వ్యతిరేకించేందుకు ఆర్థిక సాయం ద్వారా ప్రోత్సహించాలని నిర్ణయించుకున్నారు. కాంగ్రెసు వారి లాభాల కి గండి కొట్టే చర్యలు చేయవచ్చుని భయపడ్డారు. బొంబాయి ప్రభుత్వం మధ్యవర్తిత్వం వల్ల వచ్చే నష్టాన్ని

భరించేందుకు పెట్టిన ఆస్తి పన్ను, వస్త్రాలపై ఆబ్కారీ పన్ను విధించడం వంటివి వారి భయాలకు కారణాలై ఉండొచ్చు.

ఇలాంటి సమస్యలు ఉన్నా భారతీయ పెట్టుబడి దార్లకీ కాంగ్రెసులోని నిర్ణయాత్మక వర్గాలకీ మధ్య సన్నిహిత అవగాహనలు 1938 మధ్య ఆ తర్వాత స్పష్టమవసాగాయి. వ్యాపార వర్గాలు కాంగ్రెసు ప్రభుత్వాల 'స్వదేశీ' విధానం వల్ల లాభపడ్డాయి. ముఖ్యంగా బొంబాయిలో పెట్టుబడిదార్లతో సంబంధాలు వృద్ధి చెందసాగాయి.

లాంక్‌షైర్ ఉత్పత్తులపై దిగుమతి సుంకం కొనసాగడం జాతీయవాదులకి ప్రత్యేకించి చెందిన విషయం. అయినప్పటికీ కాంగ్రెసు ఒత్తిడి మీద 1938 సెప్టెంబరు లో భారత ప్రభుత్వానికి అనధికారిక సలహాదారులుగా కొందరు వ్యాపారస్తులు (దిగుమతి సుంకం తగ్గించే విషయంలో) ఉన్న బిర్లా వంటివారు ఆ పదవి నించి విరమించుకున్నారు. 1933 లో మాదిరి గా కాక భారతీయ పెట్టుబడిదార్లలో ప్రముఖ వర్గమేది 11 లో 8 ప్రావిన్సుల్లో పాలిస్తున్న జాతీయ పార్టీని దూరం చేసుకునే సాహసం చేయడానికి సిద్ధంగా లేదు. 1939 లో లాంక్‌షైర్ ఉత్పత్తులపై దిగుమతి సుంకం తగ్గించే బిల్లు ఓటింగ్‌కి రాగా కాంగ్రెసు లో కొందరు వ్యాపార శాసన సభ్యులూ చేతులు కలిపి దానికి వ్యతిరేకంగా ఓటు వేశారు.

మరింత ప్రాథమిక ఆర్థిక మార్పులు

మరింత దగ్గరి సంబంధాలు ఏర్పడ్డ విషయమై వ్యాపార-కాంగ్రెసు వర్గాలు ఇద్దరిలో గణనీయ మార్పును దోహదం చేశాయి.

అప్పటి పరిస్థితుల్లో వలసపాలక పరిశ్రమల్ని ప్రభుత్వ జోక్యం, పెట్టుబడి, ప్రణాళికల ద్వారా వృద్ధి ఏర్పడటం తమందరికీ లాభదాయకమని వ్యాపార వర్గాలు భావించాయి. అయితే నెహ్రూ నాయకత్వం లో సుభాష్ బోస్ తో ఏర్పడిన జాతీయ ప్రణాళికా కమిటీ ని భారతీయ వర్తక వ్యాపార వర్గాలు ఆసక్తి తో ఆమోదించాయి.

'సోషలిస్టు ప్రణాళికా విధానం' వంటివి అప్పటి వ్యాపార వర్గాల్ని భయపెట్టలేదు, ఎందుకంటే వారు కాంగ్రెసు ప్రావిన్సుల్లోని మంత్రివర్గాల సోషలిస్టు విభిన్న / సోషలిస్టేతర పాలన ని బట్టి కాంగ్రెసు ను అంచనా వేశారు. దీంతో 1938-39 లలో గణనీయమైన కొత్త సంబంధాలు నెలకొన్నాయి. భారతీయ పెట్టుబడిదార్లు ఒక వైపు గాంధీయ 'రైట్' వర్గం వారైన పటేలు, రాజాజీ వంటి వారితో దగ్గరి సంబంధాలు నెరపుతూనే కాంగ్రెసు లోని లెఫ్ట్ వారితో కూడా సంబంధాలు మెరుగుపర్చుకొన్నారు.

కాంగ్రెసు - కార్మికులు :

ప్రజా ~~[illegible]~~ మంత్రి మండళ్లు ఏర్పడిన మొదట్లో కార్మిక సంస్థలు, తీవ్రవాదం చైతన్యం పొందాయి. ట్రేడ్ యూనియన్ల సభ్యత్వం 1937 లో కంటే 1938 లో 50% పెరిగింది.

ఈ మంత్రి మండళ్ల కాలంలో పెద్ద వివాదాలు గా: బెంగాలు జూట్ మిల్లు సమ్మె, కాన్పూరు దుస్తుల మిల్లు సమ్మెలు, అమృతసర్, అహమ్మదాబాదుల్లో నూలుమిల్లు సమ్మెలు, మద్రాసు సమ్మెలు చెప్పదగినవి.

కాంగ్రెసు నాయకత్వం కార్మికుల్ని తనవైపు తిప్పుకోవడానికి యత్నించినా ట్రేడ్ యూనియన్ ఉద్యమం చాలా వరకు లిబరల్ లేదా లెఫ్టిస్ట్ (చాలా వరకు కమ్యూనిస్టు) నాయకత్వం లోనే సాగింది.

కాంగ్రెసు వర్కింగ్ కమిటీ బెంగాలు జూట్ మిల్లు కార్మికుల లో (విభజించి) నిరుద్యోగం వహించి [illegible] చర్యల్ని (ఫజ్లుల్ హక్ మంత్రివర్గం వారి) వ్యతిరేకించింది.

కాని మొదట్లో కాంగ్రెసు మంత్రి మండళ్ల తీరును అంత కార్మిక పక్ష విధానాలు తీవ్ర పెట్టుబడిదారీ ఒత్తిడికి గురయ్యాయి. బొంబాయి కాంగ్రెసు ప్రాంతముల్లో తీవ్రత మరింత రాజకీయాన్ని ఎదుర్కొన్నారు, కాంగ్రెసు పాలక భాగంగా, యు.పి. లో నించి పెట్టుబడిదారులు

ప్రదర్శనలు, పికెటింగులు మొదలయ్యాయి, (కార్మిక సంఘాల దాదాపుగా వేరే స్వదేశీ సంస్థానాల్లో వాటిని పెడదాము).

కాంగ్రెస్ మంత్రులను సమర్థించాలని, కమ్యూనిస్టులు బలంగా ఉన్న బొంబాయిలో కార్మికుల ఉద్యమాన్ని అణచి వేయాలని తలచడం వల్లనే బొంబాయి ట్రేడ్

బొంబాయి వర్తక వివాదాల చట్టం లో అతి తీవ్రమైన లోపాలు చోటుచేసుకున్నాయి. మొత్తం ట్రేడ్ యూనియన్ ఉద్యమమంతా ఈ Act ని వ్యతిరేకించింది.

N.C. బార్డొలాయ్ మంత్రివర్గం ఒక ICS అధికారి రూపొందించిన కార్మిక సంక్షేమ నివేదిక అమలు చేయ నిరాకరించింది.

చివరికి కాంగ్రెస్ మంత్రివర్గం కొత్తగా వచ్చిన యుద్ధకాల డిఫెన్స్ ఆఫ్ ఇండియా నియమాల్ని అంతా సమ్మెల్ని అణచివేయడానికే స్వేచ్ఛగా వినియోగించింది.

కాంగ్రెస్ – రైతులు :

బెంగాల్ కాంగ్రెసు రాష్ట్రాల్లో భూమిశిస్తుని తగ్గించేందుకు వడ్డీరేట్లు నిర్ణయించటానికి పాటుపడి చేసారు. అవధ లోని చట్ట బద్ధ కౌలుదార్లకి వారసత్వ హక్కునిచ్చి రైతులుగా పెంచారు. యు.పి. లో కౌలు పెంపుదల్ని నియంత్రించి కౌలుని బాగా తగ్గించారు. (కౌలు = rents) ఆర్థిక మాంద్యం కాలంలో బకాయి భూముల్ని వెలివేసిన హక్కు పెట్టే రైతులకి వాటిని తిరిగిచ్చారు. బొంబాయిలో త్రైమాసిక విధానం గల చట్టం ఖోటి ఉప-కౌలుదార్లకి కూడా వర్తింపజేశారు. అదనే స్వల్పాగ్రహాల వల్ల బొంబాయిలో పుల్లరి రద్దు చేయబడగా మద్రాసులో తగ్గించబడింది. ఏమైనా కాంగ్రెసు నాయకులు ఫైజ్‌పూర్ సమావేశంలో తీసుకున్న మితవాద ధోరణుల్ని కూడా అమలు చేయలేక పోయారు.

జమిందార్ల నించి 'పౌర అవిధేయతల' బెదిరింపుల వల్ల 1937 సెప్టెంబరులో బీహారు మంత్రిమండలి తన బకాస్త బిల్లు ని ఆమోదయోగ్యంగా చేసుకుంది.

కాంగ్రెసు చేసిన ఈ పరిమిత వ్యవసాయక సంస్కరణల వెనుక కూడా భారీ రైతు ఉద్యమాల ఒత్తిడి ముట్టడించాల్సి వచ్చింది. బీహారు రైతులు అసెంబ్లీ లోకి నడిచారు. ఒరిస్సా తీర ప్రాంతాలలో కృతనిశ్చయమైన

రైతు ఉద్యమాలు సాగాయి. అసంఖ్యాక స్థానిక పోరాటాలు సాగాయి.

సహజానంద క్రమంగా కాంగ్రెసు మంత్రిమండళ్ల మీద ఆరోపణలు లేవనెత్తి తప్పుపట్టసాగారు. కాంగ్రెసు మంత్రివర్గాలు, నాయకులు కిసాన్ సభ తీవ్రవాదంపై వ్యతిరేకత పెంచుకున్నారు. 1938 AICC 'వర్గ పోరాటాన్ని' వ్యతిరేకిస్తూ తీర్మానించడం ముఖ్యంగా కిసాన్ సభ వారి ఉద్యమాల నేపథ్యంలోనే.

కాంగ్రెసు మంత్రిమండళ్లు 1939 నవంబరులో వైదొలిగాయి. కాంగ్రెసును సంప్రదించకుండానే సామ్రాజ్యవాదుల యుద్ధంలో భారత్ పాల్గొంటుందని ప్రకటించడాన్ని నిరసనగా రాజీనామా చేశాయి.

* 1936-39 లలో కాంగ్రెసు ఘర్షణ మార్గం వీడి రాజ్యాంగబద్ధ రాజకీయాలు చేపట్టింది. అంటే మునుపటి స్వరాజ్య పార్టీ దశ మాదిరిగానే కాంగ్రెసు ప్రస్తుత ధ్యేయం రాజ్యాంగయుత పద్ధతులకి ఒక అవకాశం ఇచ్చి చూడడం. కాంగ్రెసువారు వాటి విజయం కోసం ఈ దశలో కృషి చేశారు.

S-T-S policy of Cong → Struggle-Truce-Struggle

[illegible]

Rea
Und

శాసనోల్లంఘనోద్యమం

Read Underlines only

ఉద్యమ నేపథ్యం:

1922 చౌరీ చౌరా దుర్ఘటనతో సహాయ నిరాకరణ ఉద్యమం ముగిసిన తర్వాత కాంగ్రెస్, జాతీయోద్యమం బలహీన పడ్డాయి. స్వరాజిస్టులు కౌన్సిల్స్ ద్వారా ప్రతిఘటించడంలో గాంధేయవాదులు నిర్మాణాత్మక చర్యల్లో మునిగిపోయారు. సహాయనిరాకరణోద్యమం నాటి మత విశ్వాస వలయమై 1924 లో కోహాట్, 1926 లో కలకత్తా వంటి చోట్ల మతకల్లోలాలు చెలరేగాయి. ప్రత్యామ్నాయ రాజ్యాంగం కోసం నెహ్రూ నివేదిక మీద చర్చలు విఫలమయ్యాయి. కాని 1928 నుంచి సామ్రాజ్యవాద వ్యతిరేక ఆందోళనలు వేగం పుంజుకోసాగాయి.

- (1) సైమన్ కమీషన్ కు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు, హర్తాళ్లు.
- (2) బొంబాయి, కలకత్తాలలో కమ్యూనిస్టుల ప్రాబల్యం పెరిగిన తీవ్ర వాద కార్మిక ఉద్యమాలు భారతీయ వ్యాపారవర్గాల్ని ఆర్థికపరంగా పెనుసవాలుగా భయపెట్టాయి.
- (3) బెంగాల్, ఉత్తర భారతదేశ ప్రాంతాల్లో విప్లవకారులు మళ్లీ విజృంభిస్తున్నారు.
- (4) వివిధ ప్రాంతాల్లోని రైతు ఉద్యమాలు, ముఖ్యంగా 1928 లో గుజరాత్ లో బార్డోలీ లో శిస్తు పెంపుదల వ్యతిరేకంగా

వల్లభాయి పటేలు సారథ్యంలో విజయవంతమైన రైతుల బార్డోలీ ప్రచారం.

ఈ దశలో కాంగ్రెసులో వామపక్షం (Left) వృద్ధి చెంద సాగింది. జవహర్‌లాల్ నెహ్రూ, సుభాష్‌బోసు వంటి యువతరం సామ్యవాదం గాక పూర్ణ స్వరాజ్యమే ధ్యేయం గా ఉండాలని పట్టుబట్ట సాగింది. చాలా సమయం సందేహించిన గాంధీజీ చివరికి 1929 డిసెంబరు లాహోరు కాంగ్రెసు సమావేశం లో నెహ్రూ, బోసు వంటివారి కోరికని మన్నించడం జరిగింది. ఇది జాతీయోద్యమం లో మరో భారీ ప్రజా ఉద్యమానికి వేదికని సిద్ధం చేసింది.

Tag

ఉద్యమానికి ముందు దేశ ప్రజల్లో జాతీయ ఉత్సాహం బలహీనం గా ఉండడం, విస్తృత ప్రజల్లో రైతాంగ చైతన్యం లేకపోవడం ఉన్నా ఉద్యమం ఎలా నిర్వహించబడింది దానికి కేంబ్రిడ్జి స్కూలు చరిత్రకారులు ఇలా చెప్పారు. బ్రిటిష్ వారి విధానాలకి భారతీయ జాతీయోద్యమం లోని ఎగుడు దిగుడులకి వారు సంబంధం కల్పించారు. 'సైమన్ కమిషన్ నియామకం శిథిలావస్థ లో ఉన్న జాతీయత'ని పునరుద్ధరించిందని అన్నారు. అలాగే ఇర్విన్ గాంధీ తో సమాన హోదా లో మాట్లాడి కాంగ్రెసు కు ప్రాముఖ్యత కల్పించారు అని వాదిస్తారు. కాని సూక్ష్మంగా పరిశీలిస్తే ఈ సిద్ధాంతం లోని

విషయాలు సందేహాస్పదంగా ఉంటాయి. ఎందుకంటే వాస్తవం లో జరిగింది వేరు చెప్పే దానికి విరుద్ధమైంది. జాతీయవాదుల ఒత్తిడుల కారణం గా తరచూ ఆర్థికపరమైన విధానాలు మారాయన్నది వాస్తవ విషయం. ఉదాహరణకు భారతీయుల డిమాండ్ల కారణం గానే [illegible] పైనున పెరిగిన మార్కెట్ల-భౌగోళిక ప్రాంతాల నుంచి కూడా [illegible] ఆలోచించింది. కాని 1930 లో ప్రజాస్వామ్య వేల్స్ బ్రిటీష్ వారి కేంద్రం లో ఒక విధమైన బాధ్యతాయుత ప్రభుత్వాన్ని ఏర్పరుస్తామని చెప్పేలా చేసింది. జాతీయోద్యమ ఒత్తిడులు, ప్రజల ఆకాంక్షలే మళ్ళీ ఇర్విన్ గాంధీజీ తో సమాన హోదాలో చర్చించేలా చేశాయి.

1928-29 ల మధ్య ఉన్న అధికారుల & భారతీయుల ఆసక్తుల & మధ్య రాజకీయ, ఆర్థిక ఘర్షణలు పెరిగాయి.

- 1929 నుంచి ప్రపంచ ఆర్థిక సంక్షోభం వల్ల విరుద్ధాలు పెరుగుతాయి. లాంకషైర్ టెక్స్‌టైల్ దిగుమతులు మళ్ళీ పెరిగాయి. కలకత్తా లో బిర్లాల & బ్రిటీష్ జూట్ ఆసక్తులకి ఘర్షణలు పెరిగాయి. బొంబాయి లో తీర నౌకలపై వివాదాలు పెరిగాయి.
- పెద్ద పరిశ్రమ ఉపాధి కల్పించిన కార్మికులు ముమ్మరంగా తీవ్రవాదం లో వ్యవస్థీకరణతో ఆందోళనలు చేయసాగారు.

• ప్రవహించాయి ఉద్యమాల్లో స్తబ్దత వల్ల, రైత్వారీ ప్రాంతాల్లో శిస్తు పెంచడానికి అధికారులు చేసిన ప్రయత్నాల వల్ల గ్రామీణ ఆందోళనలు పెరిగాయి.

కాని సాంఘిక, ఆర్థిక ఘర్షణలు తప్పనిసరిగా వాటంతటవే జాతీయోద్యమ ప్రవాహంగా మారాలని ఏమీ లేదు.. ఎందుకంటే తరచుగా దోపిడీదార్లు చాలా సందర్భాల్లో భారతీయ జమిందార్లు, వడ్డీ వ్యాపారులు, మిల్లుయజమానులు, జాతీయవాదులతో సంబంధాలు కలవారు లేదా జాతీయవాదులు తమ పక్షంలో ఉండాలని కోరుకునే వారు కూడా ఉన్నారు. అయినా 1930 లో దేశవ్యాప్తంగా భారీ ఉద్యమం ఎగసింది.

— • —

లాహోరు కాంగ్రెసు, 1929 పూర్ణస్వరాజ్ కోసం చేసే తదుపరి పోరాటం ఉచితమైన పద్ధతుల్ని గాంధీజీ ఇష్టానికే వదిలి వేసింది. దేశవ్యాప్తంగా 1930 జనవరి 26 న స్వాతంత్ర్య ప్రతిజ్ఞ చేయాలని ప్రజలందరికీ తీర్మానం ద్వారా పిలుపిచ్చారు.. దాన్ని స్వాతంత్ర్య దినోత్సవంగా ప్రకటించారు.

గాంధీజీ కార్యాచరణ ప్రణాళిక గురించి ఇంకా ఏమీ నిర్ణయించుకోలేదు. అలవాటు

ప్రకారం ఉద్యమాలకు ముందు బ్రిటిష్ వారికి ఒక అవకాశమివ్వాలని '11 ప్రాతిపదికల్ని' పరిపాలనా సంస్కరణలు కోరుతూ వైస్రాయి ఇర్విన్ కు పంపారు. వాటిని ఒప్పుకుంటే ఉద్యమం విరమిస్తానని చెప్పారు. అందులో రూపాయి - స్టెర్లింగ్ నిష్పత్తిని 1s 4d గా మార్చడం, భూమిశిస్తు సగానికి తగ్గించడం దళ్ళ సైనిక వ్యయాలను లోబరచడం, రాజకీయ ఖైదీల విడుదల వంటివి ఉన్నాయి. ఇందులో కనీసం గౌరవప్రదమైన ప్రతిపాదన్ని కూడా తేవడం, పూర్ణస్వరాజ్ ధ్యేయానికి భిన్నంగా గాంధీజీ ప్రవర్తించడం నెహ్రూ లో సహా పలువుర్ని కలవరపెట్టింది.

ప్రభుత్వం గాంధీజీ ప్రతిపాదనల్ని అంగీకరించలేదు. దాంతో గాంధీజీ ఉద్యమాన్ని ప్రారంభించాలని నిశ్చయించుకున్నారు. 1930 మార్చి 12 న గాంధీజీ సబర్మతి ఆశ్రమం నుంచి 78 మంది ఎంపిక చేసిన అనుచరులతో దండి గ్రామానికి చారిత్రాత్మక యాత్ర నిర్వహించి అక్కడ "ఉప్పు" చట్టాన్ని ఉల్లంఘించారు. తర్వాత దేశవ్యాప్తంగా శాసనోల్లంఘనానికి పిలుపు ఇచ్చారు.

ఉద్యమ కార్యక్రమాలు :

- ప్రతిచోటా ఉప్పు శాసనాన్ని ఉల్లంఘించాలి.
- విద్యార్థులు కళాశాలలు విడిచిపెట్టాలి, ప్రభుత్వోద్యోగులు రాజీనామా చేయాలి.
- విదేశీ వస్త్రాలను తగుల బెట్టాలి.
- ప్రభుత్వానికి పన్నులు చెల్లించ రాదు.

స్త్రీలు విదేశీ షాపుల ముందు ధర్నాలు చేయాలి

మొదలైనవి ఉద్యమ కార్యక్రమం లో ఉన్నాయి.

శాసనోల్లంఘన ఉద్యమ దశలు :

స్థూలంగా రెండు దశలు గమనించవచ్చు.

1930 సెప్టెంబరు- అక్టోబరు ముందు మొదటి దశ కాగా తర్వాతది

రెండవ దశ అని చెప్పవచ్చు.

మొదటి దశ లో పట్టణాల్లో బూర్జువాల ప్రాముఖ్యం

పాత్ర అధికంగా పెరగడం ; గ్రామాల్లో గాంధేయవాదులు ఆశ్రమం

ఎన్నిక చేసిన అంశాలపై నియంత్రిత రైతుల ఉద్యమాలు ముఖ్యంగా

కన్పిస్తాయి.

సహాయ నిరాకరణోద్యమం మాదిరిగా మద్దతు తెలపగా

ఇప్పుడు వ్యాపార వర్గాలు కూడా ఇప్పుడు గాంధీజీ కి మద్దతు

ఇచ్చాయని ఇర్విన్ తన నివేదిక లో పేర్కొన్నాడు. పెట్టుబడిదారుల్లో

పూర్తిస్థాయి కాంగ్రెసు కార్యకర్త గా జమునాలాల్ బజాజ్

ఒక్కడే అయినాడు. అయితే వాల్‌చంద్ హీరాచంద్ వంటి

వారు కూడా 1930 చివరలో FICCI సమావేశం లో గోడమీది

పిల్లి లా ఉండక బహిష్కారోద్యమాన్ని సమర్థించాలని

నిర్ణయించారు. వస్త్రాల పై అధిక ధరలు ఉండటం వ్యాపారుల్లో

కాంగ్రెసు తో బలంగా ఉన్న వ్యాపారుల తో సంబంధాలు

చిల్లర్లో పడ్డాయని ఏదేమైనా బహిష్కారోద్యమం

లో [illegible] వ్యాపారులు, చిన్న వర్తకులు పారిశ్రామికవేత్తల కంటే చాలా ఉత్సాహం తో పాల్గొన్నారని చెప్పాలి. విదేశీ వస్త్రాల కి ఆర్డర్లు ఇవ్వమని వ్యాపారులు వర్తకులు సామూహిక ప్రతిజ్ఞలు చేయడం బొంబాయి, అమృతసర్, ఢిల్లీ, కలకత్తా లలో సర్వసాధారణమైంది. ఇది కనుల వేడుక గా సాగిన వాలంటీర్ల పికెటింగుల కంటే చాలా సమర్థమైన బహిష్కరణ పద్ధతి గా రూపొందింది. ఫలితంగా 1929 లో £ 26 మిలియన్లున్న బ్రిటిష్ వస్త్ర దిగుమతులు 1930 లో £ 13.7 మిలియన్ల కి పడిపోయాయి.

గ్రామీణ ప్రాంతాల్లో మొదట్లో 'అధికార' గాంధేయ శాసనోల్లంఘనం ప్రధానం గా స్థానిక ఆశ్రమాల ద్వారా ముందే రాజకీయ నిర్మాణాత్మక చర్యల్ని చవి చూసిన బార్డోలి, ఖేడా (గుజరాతు) బంకూరా, ఆరాంబాగ్ (బెంగాలు) వంటి గ్రామాల్లోనే ప్రముఖం గా సాగింది. మొదట్లో ఉప్పు కానూనులు ఉల్లంఘించారు. క్రమంగా రుతుపవనాలు రావడం, తీరాలు లేని ప్రాంతాల్లో ఉద్యమం పాకడం వల్ల మద్య దుకాణాల్ని పికెటింగు చేయడం, ఎక్సైజు లైసెన్సుల వేలాన్ని బహిష్కరించడం, శిస్తులు చౌకీదారీ పన్ను ని నిరాకరించడం పెరిగాయి. గ్రామ అధికార్లు పెద్ద ఎత్తున రాజీనామాలివ్వడం తో గ్రామీణ పరిపాలన స్తంభించిపోయింది. ఖేడా లో 655 ముఖ్యులలో 224 మంది రాజీనామా చేశారు.

సెంట్రల్ ప్రావిన్సులు, మహారాష్ట్ర, కర్నాటక లలో అటవీ సత్యాగ్రహాలు బాగా సాగాయి.

శాసనోల్లంఘనోద్యమ ఆందోళన యొక్క బలం ఎరవాడ జైలు సంప్రదింపుల్లో కాంగ్రెసు నాయకుల కఠినవైఖరి, ఆ చర్చలు విఫలమవడం వల్ల కూడా తెలుస్తుంది. అలాగే 1930 సెప్టెంబరు లో శాసనసభల ఎన్నికల్ని విజయవంతంగా బహిష్కరించడం ద్వారా కూడా వెల్లడి అవుతుంది. [ఎరవాడ చర్చల కోసం 1930 జులై - ఆగష్టుల్లో సప్రూ, జయకర్లు ప్రయత్నించారు.]

1930 సెప్టెంబరు తర్వాత నుంచి అధికారుల నివేదికల్లో పట్టణ ప్రాంతాల్లో ఉద్యమం పట్ల ఉత్సాహం ఉద్యమానికి మద్దతు తగ్గుముఖం పట్టాయన్న వార్త పదేపదే కన్పిస్తుంది. ఢిల్లీ రాష్ట్రం విధించిన నిబంధనలు కాదని విదేశీ వస్త్రాల్ని బెనారస్, అమృతసర్ మొదలైన చోట్ల అమ్మడం చేశారు. వర్తకులే గాక మిల్లు యజమానులు కూడా ఉద్యమానికి మద్దతు తగ్గించారు. స్వదేశీ డిమాండు వల్ల కలిగే లాభాలు కొన్నా, తరచూ జరుగుతున్న హర్తాళ్లు కలిగించే అస్థిరత వల్ల ఆకర్షణీయం కాలేక పోయాయి.

...siness pressures ...158

వ్యాపార వర్గాల నుంచి రాజీ కోసం ప్రమాద ఘంటికలు మోగుతుండడం, క్రమంగా కాంగ్రెసువాదులు వాటికి స్పందించడం బహుశా

గ్రామపెత్తందారుల వ్యవహారాల వల్ల కూడా ప్రభావితమై ఉండవచ్చు. గ్రామాల్లో కొంచెం స్థిరంగా పెరుగుతున్న రైతువర్గాల వారి స్వచ్ఛమైన గాంధేయవాద్య ఆందోళనలు కూడా మునుపటి శక్తిని కోల్పోయాయి. అందుకు ఆంగ్లేయుల నిర్దాక్షిణ్యమైన కఠిన విధానాలే కారణం. అదే సమయం లో 'రెండవ తరగ' చిహ్నాలు కూడా కన్పించసాగాయి. ఇది నిర్వచించబడాలి: స్పష్టమైన సిద్ధాంతపరంగా ప్రమాదకరమైన కౌలు నిరాకరణ (no-rent), శిస్తుల ఎగవేతలు వంటి రూపాల్లో వెల్లడయ్యింది.

* 1930 ఏప్రిల్ లో చిట్టగాంగ్ లో సూర్యసేన నాయకత్వాన సంచలనాత్మకమైన విప్లవ ఆక్రమణ జరిగింది. 1919-29 ల మధ్య 47 ఘటనలు జరగ్గా ఒక్క 1930 లోనే 56 విప్లవ ఘటనలు [బెంగాల్ లో] చోటు చేసుకున్నాయి.

పంజాబు లో 1930 లో 26 ఘటనలు నమోదయ్యాయి.

పెషావర్ లో ప్రజా నాయకుడు (సరిహద్దు గాంధీ) అబ్దుల్ గఫార్ ఖాన్ అరెస్టు తర్వాత జరిగిన ప్రజా ఆందోళనలు హింసకు దారితీశాయి.

షోలాపూర్ లో కార్మికుల చర్యలు హింసకు దారి తీశాయి.

కాని గాంధీజీ ఈ సారి ముందుగానే హింసాత్మక సంఘటనలు ఒకవేళ జరిగితే ఉద్యమం

నిలిపి వేయటాని వారమీ ఇచ్చి ఉన్నారు. అందుకనుగుణంగా గాని చిట్టగాంగ్, పెషావర్, షోలాపూర్ లలో జరిగినట్టు ఘటనలు జరిగినా అహింసా ఉద్యమ ప్రధాన స్రవంతి ఆగకుండా సాగిపోవాలని ఆచరణలో ఇలాంటి చెదురు మదురు దుర్ఘటనలు లేకపోతే అయిన ఉద్యమాన్ని కొనసాగించాలని

ప్రాంతీయ విభిన్నతలు

(1) మెట్రోపాలిటన్ బొంబాయి పట్టణం

1930 లో శాసనోల్లంఘనోద్యమానికి పెట్టుబడిదారులు భాసించింది. ఇక్కడ ముస్లింలు ఉద్యమానికి దూరంగా ఉన్నారు. తగ్గుతున్న ధరలు, భయపెట్టే నిరుద్యోగిత, లేబర్-వామపక్ష కమ్యూనిస్టు రాజకీయాలు వల్ల వ్యాపారులు కూడా చాలావరకు దూరంగా జరిగి ఉన్నారు. కాని ఇక్కడ గుజరాతీ ప్రజానీకం, ప్రాంతీయ వర్గాలు ఉద్యమంలో ప్రధాన పాత్ర వహించారు. కమ్యూనిస్టుల బదులు నేతృత్వంలో నూతన గాంధీయ వర్గం, కాంగ్రెసు యువకుల వల్ల తీవ్రవాద మార్గం రెండూ కన్పిస్తాయి.

(2) గుజరాతులో వ్యాపించిన గాంధీయ

నియంత్రిత ప్రజా ఉద్యమాలు ఆనంద్, బోర్సద్, ఖేడా వంటి తాలూకాల్లో 1930-31 లలో ఉద్యమం వల్ల, రెవెన్యూ నిరాకరణోద్యమంగా సాగాయి. గుజరాతీలు కూడా పెద్దగా వసూళ్లు గణనీయంగా పడిపోయాయి. 1931 చివరినాటికి అందరు పాటీదార్లలో అహింసా నుంచి

హింస కి మారేదాక మొదలైందని హార్డిమన పేర్కొన్నారు

(3) ముస్లింలు ఉద్యమాలకి దూరంగా ఉండడం వల్ల సింధ్ లో శాసనోల్లంఘనం బలహీనంగా ఉన్నది.

(4) మహారాష్ట్ర, సెంట్రల్ ప్రావిన్సు, కర్ణాటక లలో శాసనోల్లంఘనం విస్తృతంగా వ్యాప్తి చెందిన, తీవ్రమైన అటవీ సత్యాగ్రహాల ద్వారా సాగింది. దీంతో పాటు రైతులనుంచి సాయుధులు బయటకు వెళ్ళి అటవీ ఉద్యమాలు చేయడం మొదలైనాయి. 1931 తొలినాళ్ళ నాటికి కర్ణాటక లో శిస్తు నిరాకరణోద్యమాలకి సన్నాహాలు జరిగాయి.

(5) బ్రిటిష్ ఇండియా లోని ఉద్యమ ప్రభావం కొన్ని స్వదేశీ సంస్థానాల మీద కూడా పడింది. మైసూరు నుంచి అనేకమంది వాలంటీర్లు కనరా ఉద్యమం లో పాల్గొన్నారు. మధ్యభారతం లోని బుందేల్ ఖండ్ లో ఛత్తర్ పూర్ లో శక్తివంతమైన పన్నునిరాకరణోద్యమం సాగింది.

(6) తమిళనాడు లో రాజాజీ గాంధీగారిని అనుసరించి త్రిచినాపల్లి నుంచి వేదారణ్యం దాకా యాత్ర నిర్వహించి 1930 ఏప్రిల్ లో ఉప్పు చట్టాన్ని ఉల్లంఘించారు. తర్వాత విస్తృతంగా విదేశీ వస్త్ర దుకాణాల్ని పికెటింగు చేయడం, మద్య దుకాణాల్ని మూసేయించడం, మద్యవ్యతిరేక ప్రచారం కోయంబత్తూరు మదుర వంటి అంతర్భాగాలలో సాగాయి. రాజాజీ శాసనోల్లంఘనోద్యమాన్ని అహింసాయుతంగా నడపడానికి సాధు వృత్తిలో యత్నించారు. కాని అక్కడక్కడ మాదిరి తమిళనాడులో కూడా ఉద్యమంలో ప్రజల హింసాత్మక ఘటనలు

మాపిల్లల పోరాటంలో తిరుగుబాటు పరిపాలన ఏర్పడింది.

(7) మలబారు తీరంలో ఉప్పు సత్యాగ్రహాలు కాంగ్రెసు నాయకుడు కేలప్పన్ ఆధ్వర్యంలో సాగాయి.

(8) ఆంధ్రా లో జిల్లా ఉప్పు సత్యాగ్రహాలు తూర్పు-పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు లలో జరిగాయి - వర్తకులు / వ్యాపారులు కాంగ్రెసు నిధి & భూరి విరాళాలు ఇచ్చారు. నీటిపారుదల నిలిపివేయడం మాట తిరుగుబాటు [illegible] [illegible] రాజు లేఖలు [illegible]. ఏదైనా 1921-22 లలో ఉన్నంత పరాక్రమ శక్తి ఆంధ్రలో ఉద్యమ కాలంలో తిరిగి ఉప్పొంగలేదు.

(9) ఒరిస్సా లో ఉప్పు సత్యాగ్రహం [illegible] ప్రాంతాలైన బాలాసోర్, కటక్, పూరీలలో చాలా శక్తిమంతమైన ఉద్యమం గా వెలుగొందింది.

(10) అస్సాం లో ఆంధ్రా మాదిరి సహాయ నిరాకరణోద్యమం 1921-22 ల ఉచ్ఛ స్థితి ని పొందలేక పోయింది. అస్సాం మత, భాషా పర విభేదాలే అందుకు కారణం. ఇక్కడ కాంగ్రెసు నాయకుల్లో చెలరేగిన [illegible] ఉద్యమం & [illegible] గా ఉన్నాయి, కానీ బార్డోలాయి ఉత్సాహం చూపలేదు. అయితే ఇక్కడ విద్యార్థులు [illegible] పాల్గొనడాన్ని నిషేధించిన కన్నింగ్‌హామ్ సర్క్యులర్ ని మొత్తం విద్యార్థులు [illegible] గా వ్యతిరేకించారు. సిల్హెట్ ఉద్యమాలు & ప్రధాన స్థావరం అయింది.

(11) బెంగాలు లో కాంగ్రెసు ముఖ్యత్వం బాధపడింది. అయినప్పటికీ 1930-31 లో అత్యధిక అరెస్టులు బెంగాల్ లో ఆదరించింది. అత్యధిక హింస కూడా ఇక్కడే జరిగింది. సమర్థవంతమైన కేంద్ర నాయకత్వం 1921 లో C.R. దాస్ అందించినట్లు ఈసారి ఎవరూ లేరు. పార్టీలోని కార్యకర్తలు అంతా స్తబ్దుగా ఉండడం, మాలిక - జిరాన - పేదరైతుల ఉద్యమాలు 1920 ల్లో లాగా జరగలేదు. ఈ ప్రాంతంలో కొన్ని హిందూ ఊరేగింపులు మతఘర్షణల్లా మారిపోయాయి.

(12) పంజాబు లో లౌకిక పార్టీల మద్దతు బహిష్కరణ ని బాగా సమర్థవంతం చేసింది. కాని మిగతా ప్రాంతమ్ముల మాదిరే సెప్టెంబరు నెల్లో వస్త్రవ్యాపారులు బాగా అలిసిపోయారు. దీనికి తోడు విరుద్ధంగా పట్టణయువత లో భగతసింగ్ కి ఉరిశిక్ష వేయడం తీవ్రవాదాన్ని ప్రజ్వలించింది. సోనిపర్ అవితర ప్రాంతాల్లో రైతులు యధేచ్ఛగా విరుచుకుపడి భూస్వాముల పంటల్ని ఆక్రమించారు. జాటులు కొందరు కింది కులాల వారు కలిసి భూస్వాములు, ధిల్లాండిలర్ల ఆక్షేపించుకుపోవడం, ఖాతా పుస్తకాలు తగుల బెట్టడం చేశారు.

(13) బీహారు లో లాయర్లు, విద్యార్థుల నించి దాదాపుగా స్పందన లేదు. ఉద్యమం దాదాపు గా గ్రామాలు జిల్లాల్లో గ్రామాల్లోకే పాకింది. మొదట్లో ఉప్పు కూడా అంత తీవ్రంగా లేకపోయినా 1930 నవంబరు కి పుంజుకుంది. మొత్తం జిల్లా జిల్లాలే చౌకీదారి పన్ను నిరాకరించాయి. విదేశీ వస్త్రాల, మద్య అమ్మకాలు గణనీయంగా పడిపోయాయి. కొన్ని ప్రాంతాల్లో పరిపాలన స్తంభించిపోయింది.

(14) యునైటెడ్ ప్రావిన్సు లో శాసనోల్లంఘనోద్యమ

రెండు దశలు స్పష్టంగా కన్పిస్తాయి. 1930 అక్టోబరు

మధ్యలో నైపు — నగరాలు, మధ్యతరగతి వారు

వర్తకుల్లో బహిష్కరణల పట్ల గొప్ప ఉత్సాహం ఉన్నారు.

కాని ఉద్యమ రక్తంలో అత్యుత్సాహం రైతుల నుంచి

వస్తుందని వ్యాఖ్యానించారు. 1930 అక్టోబరులో పన్ను

నిరాకరణ & రాష్ట్ర కాంగ్రెస్ అంగీకరించిన తర్వాత కాంగ్రెస్

వారు ఉత్సాహవంతంగా దాన్ని చేపట్టగలిగారు. కాని 1931

మార్చి లో ఉద్యమం తాత్కాలికంగా నిలిపి వేసినపుడు

రైతుల్ని మళ్లీ పన్నులు చెల్లించాల్సింది గా కోరాల్సి వచ్చింది.

ఈ విధంగా అనేక స్థానిక వైవిధ్యాలు

ఉన్నా స్థూలంగా చూసినపుడు 1930 autumn నుంచి

ఉద్యమం తగ్గుముఖం పడుతుండడం, తీవ్రవాదమార్గం పట్టడం

అంతటా కన్పించే రూపంగా గుర్తించవచ్చు. బూర్జువా

వర్గాలు, రైతుల్లోని పై వర్గాల వారు పట్టణాల్లో చేసిన

బహిష్కరణలు, శిస్తు నిరాకరణలు వంటి పోరాట రూపాలు

బలహీనపడడం, ఎదురు మదురుగా కొంత విస్తృతం

గా ప్రారంభించిన నియంత్రణాత్మక & హింసాయుత కౌలు-నిరాకరణ,

గిరిజనుల తిరుగుబాట్లు, వీరుల/ప్రజల వీరు వంటివి పెరుగు

తుండడం జరిగాయి. ఇలాంటి పరిస్థితుల్లో నియంత్రిత

ప్రజా ఉద్యమాల్ని విశ్వసించే గాంధేయ నాయకత్వానికి &

ఆసక్తులు గల

గాని, భూస్వాముల్లోనూ లాయర్లలోనూ

✓ పెద్ద ప్రాదేశిక వర్గాల వారికి గానీ రాష్ట్ర ఒప్పందం వల్ల ముస్లింలను కోల్పోవడం సహజమే.

—— ० ——

* 1930 లో లండన్ లో బ్రిటిష్ వారు ఏర్పాటు చేసిన సమావేశాల లో రాజ్యాంగ చర్చల పై ముస్లింలీగ్, హిందూ మహాసభ, ఉదారవాదుల ప్రతినిధులు లండన్ వెళ్లారు.

మహాసభ	మూంజే, జయకర్
ఉదారవాదులు	సప్రూ, చింతామణి, శ్రీనివాస శాస్త్రి

కాంగ్రెసు ఈ సమావేశానికి దూరం గా ఉంది. అయినా చాలామంది భారతీయ ప్రాదేశిక వర్గ నాయకులు కూడా దీనికి దూరంగానే ఉన్నారు. మహాసభ, లీగుల మధ్య వివాదం కారణం గా ఈ సమావేశం విఫలమయ్యింది.

ఈ సమావేశాల్లో కాంగ్రెస్ పాల్గొనడం అవసరమని బ్రిటిష్ వారు ఈ దిశగా చర్యలు మొదలు పెట్టారు. ఇటు సప్రూ, జయకర్ వంటి వారు కాంగ్రెసు ను ఒప్పించే చర్యలు ప్రారంభించారు. శాసనోల్లంఘన ఉద్యమం కూడా కొంత విరామం తీసుకోవాల్సిన స్థితి లో ఉంది. ఈ పరిస్థితుల వల్ల 1931 మార్చి లో గాంధీ-ఇర్విన్ ఒప్పందం కుదిరింది.

గాంధీజీ ఇర్విన్ ప్రతిపాదించిన

- సమాఖ్య
- భారతీయుల బాధ్యతాయుత ప్రభుత్వం
- రిజర్వేషన్లు, రక్షణ సదుపాయాలు (safeguards)

అని వెంటనే తిరస్కరించారు.

గాంధీజీ బదులుగా నాసు ప్రాధాన ఖైదీల విడుదల, ఉప్పు కి సంబంధించిన కొన్ని మినహాయింపులు, రాజకీయం కాని స్వదేశీ ప్రచారానికి అనుమతి వంటివి పొందారు. అయితే భగత్‌సింగ్ ప్రాణాల్ని రక్షించడానికి తీవ్రంగా ప్రయత్నించినట్లు చెప్పడు. ఇక పోలీసుల దౌర్జన్యంపై విచారణ, మొదటి వర్గం వారికి కల్పించిన భూములు తిరిగిచ్చే విషయం వంటివి గాంధీజీ వదిలేసుకోవాల్సి వచ్చింది.

1930 లో కాంగ్రెసు చెప్పిన 'కడదాకా పోరాటం' (fight to the finish) చివరకు ఇలా చర్చల నాయకత్వ ఒప్పందానికి భిన్నంగా ఉంది ఇలా నీరుగారి పోవడం చాలామందికి నిరాశ కల్గించింది. నెహ్రూ ఈ సందర్భంగా

'ప్రపంచం ముగిసేదిలాగే,

'This is the way the world ends, Not with a bang but a whimper' (An Autobiography)

అని రాశారు.

Business pressures

గాంధీజీ ధోరణి లో ఈ మార్పుకు గల కారణం ఈ చారిత్రాత్మక ఒప్పందం కేవలం ఉదారవాద నాయకుల ఒత్తిడి వల్లనని చెప్పడం లో పసలేదు. అలాగే గాంధీజీ ఇర్విన్ సమ్మోహన శక్తి కి ఆకర్షితులయ్యారనడమూ సరికాదు. కేంద్రం లో బాధ్యతాయుతమైన ప్రభుత్వాన్ని కల్పిస్తామని RTC చర్చలు చెప్పినదాని కి ఆయన లొంగిపోయారనడమూ సబబు కాదు. ఆ బాధ్యతాయుతమైన ప్రభుత్వ నిబంధనలేవీ ఇంకా రూపొందలేదు.

అసలైన కీలక పాత్ర వ్యాపారవర్గాల ఒత్తిడులు అనడానికి ఈ క్రింది ఆధారాలున్నాయి. 1931 ఫిబ్రవరి లోనిర్విన్ లో బ్రిటిష్ క్యాబినెట్ నుంచి లేక వ్యతిరేకత వ్యక్తమయినా, ఆర్థిక మాంద్యం చే ప్రభావితమైన లాంకషైర్ నుంచి గట్టి నిరసన వ్యక్తమయినా కాటన్ పీస్ గూడ్స్ దిగుమతుల పై 5% సర్‌ఛార్జీ ని విధించడం జరిగింది. ఈ నాటి ప్రభుత్వం బ్రిటిషేతర దిగుమతుల పై ఎలాంటి అదనపు ఛార్జీ ని విధించలేదు, ఫలితం గా అప్పటినుంచీ ఉన్న 'ఇంపీరియల్ ప్రిఫరెన్సు' ను పాటించలేదు. ఇదంతా రాజకీయ కారణాల వల్లే జరిగిందన్నది స్పష్టం.

బొంబాయి గవర్నరు 'చాలమంది గాంధీ అనుచరులు ముఖ్యంగా వ్యాపార వర్గాలు ఆయన గనుక సరసమైన (reasonable) ధోరణి ప్రదర్శించక పోతే ఆయన తో సంబంధాలు తెంచుకోవాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు' అని వైస్రాయి కి చెప్పాడు. ఇర్విన్ ఫిబ్రవరి 11 న

పెద్ద పెద్ద బెస్ లో 'పురుషోత్తందాస్ వాణిజ్య పెట్టుబడి ని గాంధీజీ (లేఖను) మీద పెట్టేందుకు బదులు గాంధీ ని గెలవాలంటాడు లో గెలవవచ్చు' అని తెల్పాడు. సంప్రదింపుల కాలం లో ఠాకురదాస్ ఢిల్లీ లోనే ఉన్నారు, మార్చి 4 న గుజరాతు లో స్వాధీనం చేసుకున్న భూముల మీది వివాదాన్ని పరిష్కరించడం లో సాయం చేసారు. ఫిబ్రవరి 11 న కలకత్తా ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్సు అధ్యక్ష ప్రసంగం లో ఖైతాన్ 'మహాత్మాగాంధీ కీ కాంగ్రెసు కు గౌరవనీయమైన ఒప్పందం కోసం అవకాశాన్ని వెదకాల్సిన సమయం ఆసన్నమైందని చెప్పడం తప్పుకాదు .... మనందరికీ శాంతి కావాలి' అని అన్నారు. రెండు సందర్భాల్లో తేదీలు ఒకటే ఉండడం యాదృచ్ఛికంగా కనబడడమే గాక ప్రాముఖ్యం గలిగినవి కూడా.

—o—

1931 మార్చి, కరాచి సమావేశంలో కాంగ్రెసు గాంధీ-ఇర్విన్ ఒప్పందాన్ని ఆమోదించింది.

ఈ ఒప్పందం సోషలిస్టు భావాలు గల తీవ్రవాద వర్గం వారికే గాక మరెందరికో తీవ్ర ఉద్వేగం కలిగించింది. చాలా మంది 'ఒప్పందాన్ని ఒక ద్రోహం' గా భావించారని హార్డిమన్ పేర్కొన్నాడు.

ఎందుకంటే శిస్తును తగ్గించలేదు, ఆక్రమిత భూమి చాలా వరకు తిరిగి ఇవ్వలేదు ఇది బార్డోలి విజయానికి (1928) పూర్తి విరుద్ధమైంది. 'మా రైతుల లాఠీల కంటే ఈ ఒప్పందమే వారి దార్ల ఆత్మస్థైర్యాన్ని, బలాన్ని బద్దలు చేసిందని' వార్డిమన్ అభిప్రాయపడ్డాడు.

బ్రియాన్ స్టొడ్డార్ట్, జ్ఞాన్ పాండే లు గూడా గుంటూరు ఆంధ్ర, యు.పి. ల గురించి ఇలాంటి తీర్మానాలకే వచ్చారు. ఈ రెండు ప్రాంతాల్లో ఉద్యమం ప్రభావం వల్ల విస్తృతంగా, రైతు నిరాకరణ ఉన్నతస్థాయి లో మంచి మానసిక బలం లో సాగుతున్న పోరు దశ లో ఒప్పందాన్ని గౌరవించేందుకు కాంగ్రెస్ వారిని వెనక్కి లాగింది. గుంటూరు ఆంధ్రా లో ప్రభుత్వపు రాజీవేత చర్యలు గాక గాంధీ-ఇర్విన్ ఒప్పందమే కాంగ్రెసు ప్రాబల్య స్థితి ని దెబ్బతీసిందని స్టొడ్డార్ట్ పేర్కొన్నాడు.

గాంధీ-ఇర్విన్ ఒప్పంద ప్రముఖ ప్రాధాన్యత —

మన జాతీయ నాయకుడి కి ఒక్కరి గా గొప్పదైన మర్యాద సమాన హోదా ఇప్పించి మాట్లాడడం. దీని మానసిక ప్రభావం ఎంత గొప్పదంటే ఆంధ్ర రైతులు (భారతదేశం లో చాలా) మొదటి నుంచి దీన్ని విజయంగా పరిగణించారు.

• రైతు నించి వాడుకలైన సగటు కాంగ్రెసు కార్యకర్త దాకా గాంధీజీ ఒక విజేత లా వెళ్లాడట. ఇది 1922 లో చేసిన పూర్తి ఉపసంహరణకి చాలా విరుద్ధమైంది.

• బార్డోలీ విరమణ తర్వాత కాంగ్రెస్ సంస్థ దాదాపుగా విచ్ఛిన్నం కాగా 1931 లో మాత్రం పలు ప్రాంతాల్లో పార్టీ యంత్రాంగం గణనీయంగా విస్తరణ చెందడం కన్పిస్తుంది. (*) ఈ ఆధారాల ద్వారా జాతీయవాద చరిత్రకారుల

గాంధీ ఒప్పందం చేసుకోవడం వల్లనే రైతుల్లో కాంగ్రెస్ ప్రాబల్యస్థితి మారిందనడం తప్పని
కి ప్రభుత్వ అణిచివేత
ఉద్యమాన్ని అంటారు.

ఆర్థిక ఒత్తిడులు, సగటు కాంగ్రెస్ కార్యకర్త ఆత్మబలం పెరిగి ఉండడం, అధికారుల పైన తీవ్రవాద కార్యక్రమాలు చేపట్టడానికి సిద్ధంగా లేకపోవడం, సామ్రాజ్యవాదం పట్ల అంత విస్తృత వ్యతిరేక సమ్మోహనం ప్రభావం ఒప్పందాన్ని మరింత బలహీనం చేస్తూ కింది నుంచి అనేక ఒత్తిడులని తీవ్రతరం చేసింది. అలాగే అట్టడుగు అధికార్ల భూస్వాములతో ముందుదాడి కి రహస్య యత్నాలు చేయడానికి దారి తీసింది.

Pressures from below : దిగువ నుంచి ఒత్తిడులు

① బెంగాలు లో గాంధీ ఇర్విన్ ఒప్పందం వల్ల గాంధేయ అహింసా సిద్ధాంతం పై విద్వేషంతో ఉన్న యువతలో క్రైమాలు మరింత ఎక్కువ నష్టపడింది. 1931 లో విప్లవకారుల చర్యలు మునుపటి రికార్డులన్నింటినీ మించిపోయాయి. 92 ఘటనలు (9 హత్యలతో సహా) చోటుచేసుకున్నాయి. విప్లవ ఉద్యమం లో స్త్రీల పాత్రని చాటుతూ స్టీవెన్స్ ని శాంతి, సునీతి చౌదరిలు హత్య చేశారు. ఈ మొదట తీవ్రవాదం పట్టణాలకే పరిమితం కాలేదు, చిట్టగాంగ్ లో 52 గ్రామాల్ని disturbed (కల్లోలిత) ప్రాంతాలు గా ప్రకటించారు.

భయపడిన ప్రభుత్వం తీవ్రమైన క్రూరమైన అణచివేత చర్యలకు పాల్పడింది.

(2) రెండవ రౌండు టేబుల్ సమావేశం లో కాంగ్రెస్ భాగం చేయబడ్డ (1931 ఆగస్టులో) ఇర్విన్ విల్లింగ్డన్ల చర్చలు, కాంగ్రెస్ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తున్నదని వారి ఆరోపణ కూడా.

బ్రిటిష్ వారికి కాంగ్రెస్ నాయకత్వం తలొగ్గి రాజీ మార్గానికి గొప్ప ప్రమాదం గా గ్రామీణ ఉద్యమం తీవ్రమైనదని చెప్పవచ్చు. ధరలు తీవ్రస్థాయి లో పడి పోవడం, రెవెన్యూ-కౌలు-రుణ భారాలు మోయలేనివిగా తయారవడం రైతుల ఉద్యమాన్ని రగిల్చాయి. ఖేడా బార్డోలీ లలో జప్తు చేయబడ్డ భూముల కొనుగోళ్లు, కొత్త గ్రామాధికారుల ని బహిష్కరించారు; రెవెన్యూ వసూళ్లు పడిపోయాయి. ఇది

(3) యు.పి. లో గ్రామీణ దృశ్యం మరింత విస్ఫోటం గా ఉంది. ఇక్కడే వ్యవసాయదారుల తీవ్రవాదం రాయబరేలి లో గాక బారా బంకీ, సుల్తాన్‌పూర్ లలో కూడా గాఢమైనదై ఉంది. ప్రజా ఒత్తిడి కారణం గా 1931 డిసెంబరు లో రాష్ట్ర కాంగ్రెస్ ఆరు జిల్లాల్లో కౌలు నిరాకరణ (no rent) కి పిలుపునిచ్చింది. మొత్తం మీద యు.పి. రైతులు ఇతర ప్రావిన్సుల కి ఇచ్చిన మినహాయింపుల కంటే ఎక్కువే పొంది కొంత విజయం సాధించారు.

ఉద్యమ విరామ కాలం లో మరెన్నో ప్రాంతాలు తిరుగుబాట్ల లో నిండాయి.

(4) కాశ్మీరు లో (నియంతృత్వ) నిరంకుశత్వ వ్యతిరేక, భూస్వామ్య వ్యతిరేక తిరుగుబాట్లు పెరగసాగాయి. జమ్మూ లో మిర్పూర్, కోట్లి, రాజౌరి లలో వడ్డీవ్యాపారులకి వ్యతిరేకంగా తిరుగుబాట్లు సాగాయి. (5) త్రిచినాపల్లి లో కొత్త పన్నుల్ని వ్యతిరేకించే ప్రజాసమూహాలు పోలీసుల, మిలటరీ వారి శక్తిని మించిపోయాయి. (6) బీహారు లో కాంగ్రెసు జమీందారు పక్షీయంగా ఉన్న గయ లో జదునందన శర్మ నేతృత్వంలో శక్తివంతమైన కిసాన సభా ఉద్యమం ఎదగసాగింది. (7) బెంగాలు లో శైలజ బిశ్వాస్ మీద రాష్ట్ర కాంగ్రెస 'కృషక్ సంఘాల' ని రాష్ట్రమంతటా ఏర్పాటు చేసింది. (8) ఆంధ్రా లో వెంకటగిరి ఎస్టేటు లో అటవీ సత్యాగ్రహం జరిగింది. కృష్ణా, గుంటూరులలో మహాజన వ్యతిరేక తిరుగుబాట్లు సాగాయి. (9) కేరళ లో గురువాయూర్ ఆలయ సత్యాగ్రహం 1931 నవంబరు లో కేలప్పన్ ఆధ్వర్యాన సాగింది. ఇది 1932 సెప్టెంబరు లో గాంధీ కోరిక మీద నిలుపు చేయబడింది.

Official Attitudes

విరామపు నెలల్లో విపరీతంగా పెరిగిన ప్రజా ఉద్యమాలు బ్రిటిష్ అధికార్ల లో సమ్మెల విషయం / దాని ని సూచించే పేరులో భారీ గా "ముందు దాడి" కి ప్రోత్సాహం చేస్తున్న ఆలోచనలకి మరింత బలాన్నిచ్చాయి. బ్రిటిష్ అధికార్ల ధోరణి లో మార్పు కి కారణం ఇర్విన్ వారసుడు విల్లింగ్డన్ అని D.A. లో D.A. Low ఒక చోట పేర్కొన్నారు. నిజానికి ఈ ధోరణి 1930 కొనసాగింపు నిర్ధ్వంసు కాలం నుంచే అందరు అధికార్ల ఆలోచనల్లో మెదులుతూ ఉన్నది. ముఖ్యంగా ఇర్విన్ గాంధీకి కి సమానహోదా ఇవ్వడం లాంటి వ్యక్తిగతమైన ఉద్దేశ్య ప్రత్యేకతల వల్ల కాదా అని చెప్పవచ్చు. Low మాటల్లో చెబితే ఒక కొత్త ఆలోచన 'సివిల్ మార్షల్ లా' - ఇది సివిలు అధికారులు కి సంపూర్ణ దాదాపు మిలటరీ అధికారాలిస్తుంది. 1919 అమృతసర్ లో లాగా ప్రత్యక్షం గా మిలటరీ అధికార్లనే పిలువకుండా. 1932 జనవరి లో వాస్తవ అణిచివేత మొదలు పెట్టడానికి ఇన్ని నెలల ముందే డ్రాఫ్టు 'ఎమర్జెన్సీ పవర్సు ఆర్డినెన్సు' (అత్యవసర అధికారాల ఆర్డినెన్సు) రూపొందించడం జరిగింది.

[ఆర్థిక, రాజకీయ విషయాల్లో అధికారుల ధోరణి కావాలంటే page: 318 Sumith Sarkar లో చూడు]

రౌండు టేబుల్ కాన్ఫరెన్సు రెండవ సమావేశం

లో గాంధీజీ ఒక్కరే కాంగ్రెసు ప్రతినిధిగా వెళ్ళినారు. ఈ సమావేశం మైనారిటీల విషయమై విఫలమైంది. ఒట్టి చేతులతో గాంధీజీ 1931 డిసెంబరు 28 న భారత్ కు తిరిగొచ్చారు. అప్పటికే నెహ్రూ, గఫార్ ఖాన్ లు బంది చేయబడ్డారు. బెంగాలు, యు. పి, వాయువ్య సరిహద్దు రాష్ట్రాల్లో అప్పటికే కొన్నివేల చర్యలు మితిమీరుతున్నాయి. గాంధీజీ ఇంటర్వ్యూ కోసం చేసిన విన్నపాన్ని వెల్లింగ్టన్ అమర్యాదగా తోసిపుచ్చారు. దాంతో వర్కింగ్ కమిటీ శాసనోల్లంఘనాన్ని పునః ప్రారంభించడం మినహా మరో గత్యంతరం లేక పోయింది. 1932 జనవరి 4 న అనేక ఉత్తర్వుల నియమాలతో (అత్యవసర అధికారాలు, చట్టవిరుద్ధ అణచివేతలు, చట్టవిరుద్ధ ప్రేరేపణలు, వాకనాలు, బహిష్కరణల ఉత్తర్వులు) ఎప్పటి నుంచో పథకాల్లో ఉన్న మొండి దాడి అమలు పెట్టింది ప్రభుత్వం. కాంగ్రెసు ను అన్ని స్థాయిల్లో నిషేధించింది. నెహ్రూ, కస్తూర్బా, వల్లభాయి పటేల్ని అరెస్టు చేసింది. ఆస్తుల ఆక్రమణ కు అధికారుల కు అనుమతి ఇచ్చింది. అణచివేత ఏ స్థాయిలో ఉండేదో ఒక్క బెంగాలు లోనే మొట్టమొదటి రోజే 272 అణచివేతల ను

నిషేధించారు.

1932-34 Second Civil Disobedience Movement

మునుపెన్నడూ లేనంత తీవ్రస్థాయి లో ప్రభుత్వ అణచివేత ని ఎదుర్కొంటూ కూడా కాంగ్రెసు నాయకత్వంలోని జాతీయోద్యమం ఏడాదిన్నర పాటు పోరాటం సాగించింది. 1932 జనవరి - 1933 మార్చి ల మధ్య 1,20,000 మంది అరెస్టయ్యారు. ఏమైనా 1932 నవంబరు నాటికే ప్రభుత్వం వెల్లింగ్టన్ శాసనోల్లంఘనోద్యమం దాదాపుగా శిథిలావస్థ లోకి చేరుకుందని నివేదిక లో పేర్కొన్నాడు.

మొత్తం మీద ముస్లిముల పాత్ర సాధారణంగా తక్కువగానే ఉంది. 3630 మంది మహిళలు, అరెస్టయ్యారు. వేల మంది నిరక్షరాస్యులు కూడా అరెస్టవడాన్ని బట్టి కాంగ్రెసు బాగా ప్రజా సంస్థ గా ఎదిగిందని తెలుస్తుంది.

1932-33 శాసనోల్లంఘనోద్యమం చాలా విస్తృతమైన కార్యకలాపాలకు విస్తరించింది. దీనికి ముఖ్య కారణం ఇప్పుడు చాలా ఎక్కువ విధానాలు చట్టవిరుద్ధమని ప్రకటించబడడం, పౌరస్వేచ్ఛ మొత్తంగా ఆవిరైపోవడం.

* అసలు భారతదేశం ముస్సోలినీ గా మారిపోతున్నది స్వయంగా వెల్లింగ్టనే ఒప్పుకుంటున్నాడు (Hoare కు రాసిన లేఖ లో)

ఈ శాసనోల్లంఘనోద్యమం లో ప్రధానంగా విదేశీ వస్త్రాలు, మద్య దుకాణాల పికెటింగ్, సమావేశం,

మొత్తాన్ని మూసివేయడం, తెల్ల దొరల విధులను ప్రతిఘటించడాన్ని
బహిష్కరించడం, కాంగ్రెస్ జెండాను ప్రతీకగా ఎగరవేయడం,
బహిరంగంగా ఆ చట్టవిరుద్ధమైన కాంగ్రెస్ సభలను నిర్వహించడం,
ఉప్పు సత్యాగ్రహాలు, జమీందారీ పన్ను నిరాకరణ, లేదా
కౌలు, రెవెన్యూ నిరాకరణలు; అటవీ చట్టాల ఉల్లంఘనలు;
రహస్య రేడియో లో సహా అన్ని చట్టవిరుద్ధ కాంగ్రెస్
కార్యకలాపాలు, బాంబుల ని ఉపయోగించడం — చివరి
రెండూ గాంధీజీ తీవ్రంగా వ్యతిరేకించారు.

1932 ఏప్రిల్ లో వెల్లింగ్టన్ తన రెండు
బొంబాయి, బెంగాలు లను ఉద్యమ తీవ్రత చేత 'two
black spots' గా పేర్కొంది. బొంబాయిలో గల
మధ్యభాగం నాటి గుజరాత్ ప్రాంతాల్లో స్పందన 1930
కంటే తక్కువగానే ఉంది. విరామ కాలంలో శిస్తు నిరాకరణోద్యమం
నిలిపివేసి తిరిగి మొదటికి ఉద్యమాన్ని కాంగ్రెస్ ఆగ్రహించి
వెళ్ళిపోయింది. అయినా గాని ఖేడా లోని రాస్ లాంటి
గ్రామాల్లో 1933 దాకా శిస్తు నిరాకరించారు. కర్ణాటక
లోని ఉత్తర ప్రాంతాల్లో శక్తివంతమైన పన్ను నిరాకరణోద్యమం
జరిగింది. మధ్య, దక్షిణ భారతాల్లో పలుచోట్ల ఎన్నో
అటవీ సత్యాగ్రహాలు జరిగాయి.

తమిళనాడు, ఆంధ్రలో 1930 లో జాతీయ
ఉద్యమం బలహీనంగానే ఉంది. అయితే 1932 నాటి కల్లు
దుకాణాల పికెటింగులు బాగా సాగాయి.

కలిగాయి. యు.పి. లో 1930 లో గల శాసనోల్లంఘనోద్యమం ఇప్పుడు పన్నుల నిరాకరణ గా మారింది. బెంగాలు లో తీర (ప్రాంతాలల్లో ఉప్పు సత్యాగ్రహాలు కొనసాగుతున్నాయి. చౌకీదారీ నిరాకరణ, యూనియన్ బోర్డు బహిష్కరణ లాంటివి చేశారు. బెంగాలు ఉగ్రవాదం ద్వారా బ్రిటిషు వారికి సవాళ్ళు ప్రయోగించింది.

రెండవ శాసనోల్లంఘనోద్యమం కాలంలో కాశ్మీరు లో ఉద్యమం పెరగసాగింది. రాజస్థాన్ లోని అల్వార్ లో 1933 లోనూ లో మహారాజా జైసింగ్ నాయక్ కి వ్యతిరేకం గా లేచి రెవెన్యూ పన్ను, బేగార్, పుల్లరి, లేదన్లి నేల కోసం తిరుగు చేయడం మొదలు వారికి వ్యతిరేకంగా తిరుగుబాట్లు కలిగాయి.

1932 చివరిలో శాసనోల్లంఘనోద్యమం దిగజారసాగింది. గుజరాతు, ఆంధ్ర, యు.పి. లలో రైతులు పాల్గొనడం తగ్గడం కి బ్రిటిషు వారి తీవ్ర అణచివేత కారణం గాని కాంగ్రెసుపై నమ్మకం సడలించడం వల్ల కాదన్నది నిజం.

సహాయ నిరాకరణోద్యమానికి & శాసనోల్లంఘనోద్యమానికి గల భేదాలు :

* స.ని.ఉ. లో లాగా (చౌరీ చౌరా దుర్ఘటన వెంటనే ఉద్యమాన్ని నిలిపివేసినట్లు గా) కాకుండా శా.ఉ.ఉ. లో చిట్టగాంగ్, పెషావర్, షోలాపూర్ లలో హింసాత్మక ఘటనలు జరిగినా ఉద్యమాన్ని కొనసాగించారు గాంధీజీ.
* శా.ఉ.ఉ. ధ్యేయం 'పూర్ణ స్వరాజ్యమే' గాని కొన్ని నిర్దిష్ట 'డిమాండ్ల' నివారణా, అస్పష్ట స్వరాజ్ కాదు.
* ఇందులో పద్ధతులు మొదటి నుంచి ఉద్దేశపూర్వక శాసన ఉల్లంఘనమే గాని కేవలం విదేశీ పాలన తో సహాయ నిరాకరణ కాదు.
* ఉద్యమంలో పాల్గొనడం 1920-21 కన్నా 1930 లో చాలా విస్తృతమయింది, ప్రభుత్వం తీవ్రమైనంగా క్రూర అణచివేత కు పాల్పడింది.
* ఇంతకు ముందు ఉద్యమాల్లో కేవలం కొందరు కాంగ్రెస్ నాయకుల కుటుంబాల్లోని స్త్రీలు, పట్టణాల్లో ని చాలా విద్యార్థులు ఉద్యమాల్లో పాల్గొన్నారు. కాని ఈ శా.ఉ.ఉ. లో సామాన్య స్త్రీలు కూడా పెద్ద సంఖ్య లో పాల్గొనడం గొప్ప మార్పు.
* 1920-22 లలో హిందూ-ముస్లిం ఐక్యత 1930 నాటికి

దశాబ్దాలుగా గుర్తుగా మారిపోయింది. తె.దే.దే. లో ముఖ్యంగా దాదాపుగా పెల్లోలేదనే చెప్పవచ్చు.

---

* స.వి.ఛ. లాగా కాక తె.దే.దే. సమయం లో ఎలాంటి గొప్ప / పెద్ద కార్మికుల ఉద్యమాలూ జరగలేదు.

(8) * మరొ ముఖ్య వైరుధ్యం ఏంటంటే, చాలా వరకు మేధావి వర్గానికి చెందిన లాయర్లు వారి ప్రాక్టీసు త్యజించడం, విద్యార్థులు అధికారిక సంస్థల్ని విడిచి పెట్టడం, జాతీయ పాఠశాలలు, కళాశాలలు ఆరంభించడం వంటివి దాదాపుగా లేవనే చెప్పవచ్చు. అయితే కార్మికులు, నగర పట్టణ మేధావి వర్గాలు వెనుకబడినా ప్రాంతవర్గాలు, రైతుల్ని ఓటేసే రైతాంగం నుంచి మద్దతు లభించడం ఈ ఉద్యమ ప్రత్యేకత.

Business pressures

* గాంధీజీ వైఖరిలో మార్పుకు కారణాలు ఉదారవాద సంఘాల[1] ఒత్తిడి మూలంగానే అని చెప్పవచ్చు. అలాగే గాంధీజీ ఇర్విన్[2] తో సమావేశాలు అంగీకరించడమూ సరైనది. అలాగే కేంద్రంలో ఒక విధమైన బాధ్యతాయుత ప్రభుత్వాన్ని అందించేందుకు ఏర్పాటు చేస్తామన్న R.T.C.[3] వల్లే ఆసక్తులు వ్యాపారవర్గాల సమాంకనమరువించబడు.

నిజానికి ఆయన వ్యాపార వర్గాల[4] ఒత్తిడుల ప్రభావితం చేయబడినట్లు ఎన్నో ఆధారాలు లభిస్తున్నాయి. 1931 ఫిబ్రవరి[a] లోనినాళ్ళలో క్యాబినెట్ సమావేశంలో, లాంకాషైర్ నిరసన ప్రదర్శించినా అప్పటి భారత ప్రభుత్వం పత్తి తయారీ ఉత్పత్తుల దిగుమతులపై 5% సర్‌ఛార్జి విధించింది. అంతేగాక ఇంపీరియల్ ప్రిఫరెన్సు విధానాన్ని[b] తిరస్కరించింది. రాజకీయ కారణాల వల్లనే పత్తిన చెల్లి బ్రిటిషేతర దిగుమతులపై అదనపు ఛార్జీలు విధించలేదు.

గాంధీ గారు కొంత సరసమైన ధోరణి ప్రదర్శించక పోతే ఆయన ఉద్యమాల్లో చాలావరకు ముఖ్యంగా వర్తక వ్యాపార వర్గాల వారు ఆయనతో సంబంధాలు వదులుకునే దిశలో ఉన్నారని కాంగ్రెస్ వర్గాల పేర్కొంటూ & హిందూ పత్రిక[c] లో తెల్పాడు.

పురుషోత్తమదాస్ గాంధీకి

అలహాబాదులా రేపటికి వెళ్తున్నారు, ఇదంత మీద వాణిజ్యవర్గాల ఒత్తిడి తెమలరావడానికి - అని ఇర్విన్ వెడ్జ్‌వుడ్ బెన్ కి రాశారు — ఫిబ్రవరి 11న.

సంప్రదింపుల సమయంలో ఠాకూర్‌దాస్ ఢిల్లీ లోనే ఉండి గుజరాతు భూమి ఆక్రమణల విషయంలో చివరికి రాజీకి రావడానికి సహాయం చేశారు — మార్చి 4న.

బిర్లా దగ్గరివాడు D.P. ఖైతాన్ కలకత్తా ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షోపన్యాసం లో మహాత్మాగాంధీ - కాంగ్రెసు గౌరవప్రదమైన ఒప్పందానికి దారులు వెదకాల్సిన సమయం ఆసన్నమైందని ప్రకటించారు --- మనందరికీ శాంతి కావాలి - అని అన్నారు - ఇది కూడా ఫిబ్రవరి 11నే జరగడం గమనించదగింది.

శాసనోల్లంఘన ఉద్యమం – వివిధ వర్గాల పాత్ర

- స.ని.ఉ. తో పోలిస్తే నగర మధ్యతరగతి వర్గం గాంధీజీకు జాతీయత కి మద్దతు ఇవ్వడం తక్కువగా కన్పిస్తుంది. లాయర్లు ప్రాక్టీసు వదలడం, విద్యార్థులు ప్రభుత్వ విద్యాసంస్థలు వదలడం ఈ ఉద్యమంలో పెద్దగా కన్పించవు.
- తీవ్రవాద నగర విద్యావంతులైన యువత విప్లవోద్యమ ఉగ్రవాదం వైపు ఎక్కువగా ఆకర్షితులయ్యారు.
- వాయువ్య సరిహద్దు రాష్ట్రంలో మినహా మొత్తం మీద ముస్లింలు ఉద్యమానికి దూరంగానే ఉన్నారు. ఉదాహరణకు అలహాబాదులో 1930 – 33 ల మధ్య శా.ఉ.ఉ. కోసం అరెస్టయిన 679 మందిలో కేవలం 9 మందే ముస్లిములు.
- స.ని.ఉ. లో మాదిరిగా గాని శా.ఉ.ఉ. కాలంలో పెద్ద కార్మిక ఉద్యమాలేవీ జరగలేదు. పట్టణాల్లో తరచూ హర్తాళ్లు జరిగేవి, కాని కాంగ్రెసు దాని కార్యక్రమం లో పారిశ్రామిక, కమ్యూనికేషన్ సమ్మెల్ని చేర్చలేదు.
- శా.ఉ.ఉ. లో పెద్ద సంస్థలు శ్రేణులు, వ్యాపార వర్గాలు మద్దతు అందించారు.
- అహ్మదాబాదు మిల్లు యజమానులు, బొంబాయి వర్తకులు, చిన్న వ్యాపారులు, కలకత్తా లో జి.డి. బిర్లా లాంటి పారిశ్రామికులు అందించిన మద్దతు పెట్టుబడిదార్ల & జాతీయోద్యమం లో ఈ దశలో గల సమన్వయాన్ని తెల్పుతుంది. [బొంబాయిలో పెద్ద పారిశ్రామిక వేత్తలు

విద్యార్థినీవేత్తలు మాత్రం అంత ఉత్సాహం చూపలేదు.
ఉదారవాదుల చాలా వర్గాల్లో ప్రాంతాలు విదేశీ వస్త్రాల
దిగుమతుల్ని త్యజించాలని (కొన్ని నెలల పాటు) సాంకేతికం
గా ప్రతిజ్ఞలు చేశారు.

• శ్రీ. ఏ. లా కల్పించిన మౌలిక, గుర్తించదగ్గ అంశం
✓ విస్తృత మహిళల పాత్ర. ఎక్కువమంది హాజరైనట్టు
విద్యార్థినులు తరగతులకు హాజరైనా చాలా మంది
సాంఘికంగా సంప్రదాయకమైన (Conservative)
వృత్తులు, స్థానిక, వ్యాపారుల కుటుంబాల నుంచి
అనేక మంది స్త్రీలు ఉత్సాహంగా ముందుకు వచ్చి దుకాణాల
పికెటింగ్ చేయడం, లాఠీ దెబ్బలు తినడం, జైళ్ళకెళ్ళడం
చేశారు. మిస్ యు.పి. వాలేసు రచించిన "భారతీయ
మహిళ తన కుటుంబం, జాతీయ స్వేచ్ఛలు రెండింటి కోసం
ఒకే సారి పోరాడుతుంది" అని వ్రాసింది.

ఏమైనా రాజకీయాల్లో మహిళలు ఈ విధంగా
సార్థకంగా చైతన్యవంతమైన పాత్ర పోషించినందువల్ల అది
వారి కుటుంబం లోపల, వెలుపల జీవితాల్లో గణనీయమైన
మార్పులేమీ సృష్టించలేకపోయింది. గాంధీజీ అహింస
విధానానికి సంప్రదాయకంగా స్త్రీ పాత్ర మీద ఉన్న అభిప్రాయాన్ని
తీవ్రంగా ఏమీ మార్చలేదు. నిజంగా చెప్పాలంటే
అది స్త్రీత్వంగా (feminized) మార్చబడ్డ పురుష
చర్య, ఇందులో ఆత్మత్యాగం, బాధని భరించడం ల

మీద ప్రాధాన్యతని కేంద్రీకరించడం ద్వారాగా
చెప్పవచ్చు.

గాంధీగారి ని దైవాంశ గా భావిస్తూ చాలామ
మత ఆలోచనలు కూడా మహిళల్ని ప్రభావితం చేసి ఉండొచ్చు.
కాంగ్రెస్ లో చేరడం ఇప్పుడు మొత్తం మహిళా కార్యం
అయ్యింది. కలాంబుల వెనుక మీరా ఉంటుంటూ కలువబడ్డట్టే
ఇవి వైభవీకరణాలు ఈ కాలంలోనూ కనాలు.

స్త్రీలు ప్రత్యక్షం గా జాతీయవాద చర్యల్లో పాల్గొన
దాన్ని చాలా మంది నిరసించారు. వెనకాల లో స్త్రీలు,
బాలికలు పాల్గొను చేసిన సంఘటనలు కూడా ఉన్నాయి.
సాంప్రదాయం గా స్త్రీల పాత్ర విషయంలో లభించిన వారి
చర్చ ఎలా ఉండాలో రవీంద్రనాథ్ ఠాగూర్ కూడా
ఆ సందర్భం లో ఒక నవల Char Adhyay (1934)
రాశారు, దానిలో బెంగాల్ 'unfeminine' ప్రవర్తన
ని ఆయన నిందించారు.

* ఉప్పు సత్యాగ్రహాన్ని ఎన్నుకోవడం ఎందుకు? *

మొదట్లో ఉప్పు సత్యాగ్రహం ఎవరికీ అర్థం కాలేదు. బ్రిటీషువారలతో ఉద్యమం దాని వెనుక ఉన్న అపారమైన శక్తిని వెల్లడించింది. "మీరు ఉప్పు చుట్టూ చాలా చక్కని పథకం అల్లారు" అని ఆ తర్వాత ఇర్విన్ గాంధీని మెచ్చుకున్నారు. ఉప్పు సర్వ స్థిరమైన, విశ్వజనీనమైన గ్రామీణ పేదల అందరి బాధ, ఏ విధమైన నిషేధ విభజనలకు తావివ్వని విలక్షణ వస్తువు. (1) మన ఆహార అలవాట్లకి సంబంధించి భారతీయులందరికీ ఉప్పు నిత్యావసరం. అందువల్ల సంప్రదాయకంగా భారతీయుల్లో నమ్మకం, ఆతిథ్యం, పరస్పర బంధాలకు వంటివి ఉప్పుతో ముడిపడి ఉన్నాయి. ఈ విధంగా ఉప్పులో చాలా లోతైన (2) భావావేశ విషయాలున్నాయి. అందుకు ఉప్పు చట్టాన్ని ఉల్లంఘించడమంటే ప్రభుత్వం చెప్పుకుంటున్న ప్రజల (3) అస్థాధారతత్వం దగా లో చిక్కుచున్నట్లవుతుంది. తీరప్రాంతాల్లో ఎక్కడైతే నాల బెంగాల్ లాగ దేశీయ ఉప్పు ఉత్పత్తి ఆంగ్ల దిగుమతుల వల్ల నాశనమైపోయిందో అక్కడ చట్టవిరుద్ధ ఉప్పు ఉత్పత్తి ప్రజలకి కొంత (4) ఆదాయాన్ని అందించగలుగుతుంది. ఉప్పు ఉత్పత్తి కుటీర ఉత్పత్తి లాగా గాంధేయ నిర్మాణాత్మక కార్యక్రమం లో భాగమైంది.

కోస్తా గ్రామీణ గాంధేయ స్థావరాలు ఉప్పు సత్యాగ్రహాల కి లోకల్ వాలంటీర్స్ ని అందించారు.

నుండి ఉప్పు సత్యాగ్రహం, దేశవ్యాప్తంగా ఉప్పు చట్టాన్ని ఉల్లంఘించడం అసంఖ్యాకమైన ప్రజానీకాన్ని బలంగా ఉద్యమం గా చూశారు.

(significance) ప్రభుత్వం యొక్క మొత్తం వైఖరి బలమైందని తెలియజెప్పింది వాస్తవంగా. దానివల్ల పేద వారిలో పెన్నిధి వంటి చైతన్య గౌరవ భావం (self-image) కనుమరుగవ సాగింది. మద్రాసులో ఒక అధికారి 1930 నవంబరు లో "తుంటరిగా — సాధారణ రైతు గాంధీ కూర్చుని నవ్వుతూ ఉత్సాహంగా ఉన్నాడు, 'సర్కారు ఎంత శక్తివంతమైందో మాకు తెలుసు'".

— o —

1930 సెప్టెంబరు - అక్టోబరుల ప్రాంతం లో శా.ఉ. రెండవ దశలో ప్రవేశించింది. మాంద్యం వల్ల కౌలు నిరాకరణ ఉద్యమాలు పెరిగాయి, ఆ.ప. కాంగ్రెసు అనుమతిని అటువంటి అక్టోబరు లో ప్రకటించింది. పేద రైతులు, గిరిజనుల తీవ్రవాదం, పోరాట శక్తి బొల్లు పెరిగాయి. అదే సమయంలో లో ఆర్థికాభివృద్ధికలు పట్టణ/నగర వ్యాపారుల్లో తగ్గిన ఉత్సాహం, మద్దతు పెరిగిపోయింది. వేసవి కాలం నుండి ప్రముఖ వ్యాపారులు విదేశీ వస్త్రాల్ని అమ్మడం మొదలు పెట్టారు. ఠాకూర్‌దాస్ మోతీలాల్ నెహ్రూ తో 'వాణిజ్యవర్గాల ఓపిక సామర్థ్యం' దాని పరిమితుల్ని చేరుకుందని అన్నారు. వారితో పాటు మొండి వంటి పారిశ్రామిక వేత్తలు 'వ్యాపార వర్తకాల్ని పరిశ్రమల్ని కొల్లగొడుతున్న (dislocate) తరచూ జరుగుతున్న హర్తాళ్'ని

ఉపసంహరించాడు. బహుశా బ్రిటిషువారి క్రూర అణచివేత వల్ల చాలామంది శ్రేణుల్లోనూ ఉత్సాహం తగ్గటం ఉండొచ్చు. కాంగ్రెస్ నేతలు జైళ్లో పెట్టబడ్డారు. దాదాపుగా ఇది గాంధీ గారు వ్యక్తిగతంగా ఉద్యమాన్ని వెనక్కి మళ్లించటానికి సందర్భం అయి ఉంటుంది.

గాంధీజీ 1933 మే లో ఉద్యమాన్ని తాత్కాలికంగా నిలుపు చేశారు. 1934 ఏప్రిల్ లో ఉద్యమాన్ని అధికారికంగా విరమించుకున్నారు. గాంధీజీ హరిజన సంక్షేమం లాంటి నిర్మాణాత్మక కార్యక్రమాల మీద కేంద్రం చేసుకున్నారు. కాంగ్రెస్ లో మరో వర్గం వారు కౌన్సిలు రాజకీయాల లోనికి వెళ్లాలని అభిలషించారు.

→ Aftermath of the movement: if you want this see EHI - 01 Block 5 page : 40.

→ Business realignments
Sumit Sarkar page : 325

→ Significance
BT Set 8 page : 56

శాసనోల్లంఘనోద్యమ ప్రాముఖ్యత :
(Significance)

శాసనోల్లంఘనం దాని ధ్యేయమైన "పూర్ణ స్వరాజ్" ను సంపాదించలేకపోయినా అది భారత చరిత్ర మార్చివేసింది. గాంధీగారి దండియాత్ర లో ప్రమాదంలేని చిన్న ఉప్పు చట్ట ఉల్లంఘనగా మొదలైనా అందరిలో అది విప్లవమై ఉద్ధృతమైన విస్తృత శాసనోల్లంఘనమై భారీ స్థాయిలో దావానలంలా వ్యాప్తి చెందింది. (1) ప్రభుత్వం దాన్ని అణగద్రొక్కాలని తీవ్ర చేసేందుకు చేపట్టిన యుద్ధంగా పరిగణించింది. జాతీయ వార్తా పత్రికలు దాని విషయాల్ని యుద్ధ విషయాల్లాగానే ప్రచురించేవి. అరాచకత్వంగా చూస్తే ప్రభుత్వం ఏకాకి పొందినట్లు భావించవచ్చు. ఉద్యమాన్ని ప్రభుత్వం ఉక్కుపాదం తో అణచివేసింది. గాంధీజీ ప్రజాస్వామ్యాన్ని వెనక్కి తీసుకోవాల్సి వచ్చింది. కానీ (2) ఉగ్రవాద ఉద్యమం వృద్ధి చెందడం, (3) రాష్ట్రాల్లోనూ సంస్కృతి తరచూ సమ్మెలూ వెల్లువెత్తడం, (4) మధ్యతరగతి యువత విప్లవోద్యమాల ఆకర్షితులవడం — ఇవన్నీ ప్రమాదకర పరిణామాలు. ప్రజల ఆత్మగౌరవాన్ని నవారు చేసి ప్రభుత్వం అదుపు తప్పిపోదుగా భారతీయుల ప్రాతినిధ్యం, రాజ్యాంగ వ్యవహారాల్లో పెద్ద మార్పు కు కారణమైంది. సుడిగాలి లాంటి ఉద్యమం ప్రజలు విదేశీ పాలకుల గాక వారు ఎదుర్కొన్న వారి నేతలకే విధేయుల

చూపాలా చేసింది, ఫలితం గా వారి స్వరాజ్య కోరికని ముగ్గించినట్లయ్యింది.

(5) స్త్రీ పోరాట సమయంలో నిర్భయత్వం, స్వావలంబన, త్యాగం మరియు గుణాలు ప్రజల్లో పెంపొందాయి. నాయకుల మాటల మీద నమ్మకం, వారి మంచితనం పై విశ్వాసం పెరిగాయి. అన్ని వర్గాల ప్రజలూ స్వాతంత్ర్యాన్ని గాఢంగా కోరుకున్నారు. (6) స్త్రీ పోరాటానికి ప్రజల సాంఘిక జీవితం మీద ప్రగాఢ ప్రభావం ఉంది. మనుషులందరూ సమానులేనన్న చైతన్యం కలిగింది, అందువల్ల అంటరానితనాన్ని ఆచారం సూత్రప్రాయంగానైనా తిరస్కరించారు.

(7) స్త్రీ ఉద్యమ చరిత్రలో ప్రాముఖ్యత స్త్రీలు పెద్ద ఎత్తున ఉద్యమంలో పాల్గొనడం. 'యంగ్ ఇండియా' లో 1930 ఏప్రిల్ లో గాంధీజీ స్త్రీలు చరఖా మీద మాట వడకాలని, ఇళ్ళల్లోంచి బయటికి వచ్చి విదేశీ వస్త్ర, మద్య దుకాణాల్ని పికెటింగు చేయాలని పిలుపునిచ్చారు. మునుపటి కాలం C.R. దాసు, మోతీలాల్ నెహ్రూ వంటి పెద్ద నాయకుల కుటుంబాల్లోంచి మాత్రమే లేదా పెద్ద నగరాల్లోని కొందరు విద్యార్థినులు మాత్రమే ఉద్యమాల్లో పాల్గొనేవారు. కానీ ఈ ఉద్యమంలో పెద్ద సంఖ్యలో స్త్రీలు పాల్గొని అరెస్టులకు కూడా వెనుకాడలేదు. ఆ రోజుల్లో సాంఘికంగా సంప్రదాయ నగరమైన ఢిల్లీ లోనే 1600 మంది స్త్రీలు రాజకీయ కారణాలపై అరెస్టయ్యారు. మొత్తం

దేశంలో 1933 ఫిబ్రవరి నాటికి జరిగిన అరెస్టుల్లో/ నేరం మోపబడ్డవారిలో దాదాపు 20% స్త్రీలు వున్నట్లు ఉంది.

బొంబాయి లో మధ్యతరగతి స్త్రీలు ఉద్యమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బ్రిటిష్ పరిశీలకులు కూడా శాసనోల్లంఘనోద్యమం మరేది సాధించకపోయినా అది భారతీయ మహిళల బంధవిముక్తికి తోడ్పడింది అని పేర్కొన్నారు.

(8) * ఇంతకు ముందు ఉద్యమాల్లాగా కాక ఈ ఉద్యమం ధ్యేయమే ప్రాముఖ్యత గలిగింది. ఎందుకంటే అది 'తప్పుల' పరిహారంగా ఉద్దేశించింది కాదు. 'పూర్ణ స్వరాజ్యమే' ధ్యేయం గా గలిగింది.